SYMROZ B192

ప్రబంధమణిభూషణము

సంపాదకులు

విద్వాన్ శ్రీ విప్పగుంట వేంకటరావు

డా॥ పోణంగి శ్రీరామ అప్పారావు



ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవనం : హైదరాబాదు – 4

A SYMROIB192

ప్రబంధమణిభూషణము

(పూర్వకవి సంచితము)

సంపాదకులు

విద్యారత్న శ్రీ నిడుదవోలు వేంకటరావు

డా॥ పోణంగి శ్రీరామ అప్పారావు



ప్రచురణ :

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవనం : హైదరాబాదు – 4

ప్రథమముద్రణ :

జూలై, 1971

వెల : రూ. 5-00

ముద్రణ :

న్యూస్టేట్ ప్రింటర్స్,

నారాయణగూడ, హైదరాబాదు-29

విజ్ఞప్తి

ఈ ప్రబంధమణిభూషణము పూర్వకవిసంచితము. ఇది సంకలనగ్రంథశాఖకు చెందినది. ఇందులో పూర్వాంధ్రకవులు తమ గ్రంథాలలో వివిధవిషయాలపైన వ్రాసిన పద్యాలను యేరి కూర్చినైనది. ఈ కూర్పరి యెవరో తెలియదు. అకాడమి ప్రచురించిన సంకలన గ్రంథాలలో ఇది రెండవది. ఇంతకుముందు మడికి సింగన కూర్చిన సకలనీతిసమ్మతము అకాడమి పక్షాన ప్రకటితమైనది.

మొట్టమొదటిసారి శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు ఈ గ్రంథమును సంపాదించి వనపర్తి సంస్థానాధీశుల సహాయముతో క్రీ. శ. 1910 లో ప్రకటించినారు. ఇప్పుడు ఆ పుస్తకము ప్రతులు దొరకుట లేదు. శ్రీరామ కృష్ణకవిగారు వ్రాసిన విపుల పీఠిక గూడ యిందులో చేర్చనైనది.

ఇప్పుడు సాధారణముగా లభ్యముకాని యీ గ్రంథమును శ్రమపడి సంపాదించి దీనికి ప్రశస్తమైన పీఠిక వ్రాసి యిచ్చిన శ్రీ విడుదవోలు వేంకటరావుగారికి. దీని సంపాదకత్వములో అత్యంతముగా తోడ్పడిన డా॥ పి. యస్. ఆర్. అప్పారావుగారికి ధన్యవాదాలు.

హైదరాబాదు,
1-7-1971

దేవులపల్లి రామానుజరావు,
కార్యదర్శి.

ه

ద్వితీయముద్రణము

పీఠిక

1. పరిచయము

తెలుగుభాషలో సంకలనగ్రంథశాఖకు జెందిన 'ప్రబంధమణిభూషణము' అను నీ గ్రంథమును నిప్పటికి అరువదేండ్ల క్రిందట క్రీ.శ. 1910 లో శ్రీ మానవల్లి రామకృష్ణకవి మహోదయులు ప్రకటించిరి.[1] ఆకాలమునాటికి తెలుగులో "సంకలనగ్రంథములు" అనునొకశాఖాగ్రంథము లున్నట్లెవ్వరికి తెలియదు. విస్మృత ప్రాచీనకావ్యప్రకటనకే గాక-సంకలనశాఖాగ్రంథప్రచురణమునకు-ఆద్యులు రామకృష్ణ కవిగారే.

తెలుగున సంకలనగ్రంథములలో ప్రబంధమణిభూషణము కాలము ననుసరించి ప్రథమముగాక పోయినను, ఆశాఖలో ప్రచురణమైన గ్రంథములలో ప్రథమమనిచెప్పవచ్చును. ఇది ప్రకటించిన మరి పదుమూడేండ్లకు,అనగా క్రీ.శ.1923లో రామకృష్ణకవిగారే, తెలుగుసంకలనగ్రంథములలో మొదటిదియైన మడికిసింగన సకలనీతిసమ్మతము ప్రకటించిరి.[2] ఈ నడుమననగా క్రీ. శ. 1918 లో కీర్తిశేషులు వేటూరి ప్రభాకరశాస్త్రిగారు 'ప్రబంధరత్నావళి'ని ప్రకటించిరి - అది జగ్గన ప్రబంధరత్నాకరము-ఆంధ్రసాహిత్యపరిషత్తు వారి ఉదాహరణపద్యములు-అనురెండు సంకలనగ్రంథముల సంపుటీకరణము.

2. గ్రంథముద్రణహేతువు

తెలుగున సకలనీతిసమ్మతము ప్రథమసంకలనగ్రంథమని కవిగారికి తెలియకపోలేదు- వారేపీఠిక మొదటిపుటలో నిట్లు వ్రాసినారు- "ఇట్టి సంచిత

---

1. వనపర్తి. బ్రహ్మవిద్యావిలాసముద్రాక్షరశాల.

2. ఆంధ్రగ్రంథమాలాప్రచురణము-మద్రాసు. 1923. ఈ ప్రథమ సంకలనగ్రంథము నేడు విపులపీఠికాదులతో పరిష్కృతమై పునర్ముద్రణమునందినది.

కృతులు సంస్కృతములో విస్తారముగాగలవు. ఆంధ్రభాషలో నాకులభించినంత వట్టుపరికింపనట్టి కృతి కర్త ల మడికిసింగనయే ప్రథముడు. అరడు ప్రాచీన పంచతంత్రి, ప్రాచీన కామందకము, ముద్రామాత్యము, నీతిభూషణము, బద్దెన నీతి, కుమారసంభవము, భారతము, మంచిభట్టు నశ్వశాస్త్రము మొదలగు గ్రంథ ములలోని రాజనీతి పద్యములనన్నియు నేఱి సకలనీతిసమ్మతమను గ్రంథమును గూర్చెను." కాని దానిని వారు ప్రకటింపలేదు-కారణమిది.

కవిగారీ ప్రబంధమణిభూషణము ముద్రించుటకు రెండేండ్లకుముందే-నన్నెచోడమహాకవి కుమారసంభవము మొదటిభాగ మేడాశ్వాసములు ప్రకటించిరి. వారందు కుమారసంభవ మూలతాళపత్రప్రతి యెచ్చట నున్నది తెలుపలేదు-ఆపైగా గ్రంథముఖపత్రమున- నన్నెచోడకవి, క్రీ. శ. 940 లో మృతు డయ్యెను-అని ముద్రింపబడినది. ఆంగ్లేయభాషలో కూడ- **Nannichoda Kavi (died in 940 Ac)**-అని ముద్రించినారు. దీనితో దేశమునందెచ్చట లేని సంచలనము కలిగినది. వందల కొలది యేండ్లుగా ఆంధ్రకవితాపిత యని, ఆదికవి యని కీర్తింపబడిన నన్నయభట్టు కన్న ముందు కవియే యుండడని యానాటి పండితుల యభిప్రాయము. ఆ కాలమున నిప్పటివలె గాదు. ఏదో ఒక యపూర్వకావ్యముగాని, అపూర్వ శాసనముగాని, యెవ్వైన బయలు పెట్టినపుడు, దానిపై నొక్కమారుగా పండితులు తర్జన భర్జనలు చేసెడివారు-ఆనాటి పత్రికలలో నిట్టివానిగూర్చిన వాదోపవాదములే తప్ప రెండవ విషయమే లేదని చెప్ప వచ్చును.[1] కొందఱు నన్నయకు ముందు కావ్యమే లేదని, ఇది యాతనితరువాతి దని అనిరి, కొందఱింత కాలమువఱకు వాఙ్మయ ప్రపంచమునందు యెట్లునిలిచినది? ఈ తరువాతికవు లెవ్వరో రచించి, పూర్వకవి పేరుపెట్టి యుందురని, ప్రాచీన తను తెలుపుటకై విలక్షణమైనభాష ప్రయోగింపబడినదని యనిరి-కొందఱు ముఖ్యముగా గ్రంథప్రకటనకర్తలైన - శ్రీరామకృష్ణకవిగారే స్వయముగా కుమారసంభవమును రచించి నన్నెచోడుని పేరుపెట్టి ప్రచురణ చేసిరని యపవా దమును వ్యాప్తిచేసిరి.

---

1. నన్నయకన్న నూఱేండ్లుముందు వద్యకవితయున్న దని నిర్వివాదముగా నిరూపించుయుద్ధమల్లుని బెజవాడశిలాశాసనము వెలువడినపుడాకాలపు పత్రికలన్నింటి యందీ చర్చలేగాని వేఱు విషయమునుగూర్చి లేనేలేవు.

కుమారసంభవమను ప్రాచీనకావ్యమును తాము ముద్రించుచున్నామని ప్రకటించినప్పుడే-కవిగారిపై నీయభాండము పడినది-కాబట్టియే వారాగ్రంథ పీఠికలో-తనకట్టిశక్తి లేదనియు, నిది ప్రాచీనకావ్యమేయనియు, తరువాతి కవులు కుమారసంభవము ననుసరించిరనియు, సోపపత్తికముగా నిరూపించిరి. కాని వారు చూపించిన కావ్యములును నాకాలమున నెవ్వరికీ దెలియవు. అందువలన నది కవిగారి రచనయేయన్నవారే ప్రాయికముగా హెచ్చుగానుండిరి.

కవిగారు తమపై సాహిత్యలోకమునగల నీయపనిందను బాపుకొనుటకై మరిరెండేండ్లలోనే ప్రబంధమణిభూషణమును ప్రకటించిరి. ఇందు నన్నెచోడుని కుమారసంభవమునుండి ఒకటిగాదు-రెండుకాదు - పదునేడు పద్యములున్నవి. కుమారసంభవముతోపాటు దేశమున ప్రచారమునన్న మనుచరిత్ర, వసుచరిత్ర విజయవిలాసములనుండి పద్యము లుదాహృతములగుటచేత, సాహిత్యలోకము నన్నెచోడకవి కుమారసంభవము రచ్చకయున్నదనియు, దాని కొఅకుగవేషణ చేయవలెననియు, నిశ్చయించినది-రంజావూరి పుస్తకభాండాగారములో కుమార సంభవమున్నట్లు తెలిసిన తరువాత కవిగారిపై యపప్రథ పూర్తిగా మాసిపోయెను. నాటినుండియే కుమారసంభవ కాలనిర్ణయ చర్చలు ప్రారంభమైనవి.

ప్రస్తుత ప్రబంధమణిభూషణ పీఠికలో గూడ కవిగారీ గ్రంథమూల ప్రతిప్రస్తావనకైతెచ్చియుండలేదు. వారిట్లుతెలిపిరి- " ఈ గ్రంథమును వనపర్తి సంస్థానాధీశ్వరులగు సవై రాజారామేశ్వరరావు బహిరీబల్వంతు మహాభూపాల బహద్దరువారుచితముగా నాకొఅకు ముద్రించి యిచ్చినందులకెంతయుగృతజ్ఞుడ నగు చున్నాను". (పీఠిక పుట ii)

3. గ్రంథమూలము

కవిగారు తెలుపక పోయినను - శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రులవారీ గ్రంథమూలప్రతినిగూర్చి యిట్లు తెలివిడి చేసినారు-

"పొన్నాడపెద్దిరాజు ప్రబంధమణిభూషణపుఁ బీఠికలో శ్రీరామకృష్ణ కవిగారిట్లు వ్రాసిరి- 'విన్నకోట పెద్దన కావ్యాలంకార చూడామణియుఁ బ్రద్యుమ్న చరితయు రచించెను. రెండవ కృతి చాలప్రౌఢమైనది. దానిలో నుండి 113వ పద్యము మాత్రమే గ్రహింపఁబడినది." కావ్యాలంకారచూడామణి కర్తయింటి

పేరు విన్నకోటగదా: ప్రద్యుమ్న చరిత్రకర్త యింటిపేరు పొన్నాడయని యిందున్నది. కవిగారిట్లు వ్రాయుట కేమియాధారమో? ప్రద్యుమ్నచరిత్రము వారికడ సమగ్రముగా నుండెను గాబోలు: లేనిచోనదిచాల బ్రౌఢమైనదనియు నన్నాటయేబదికి బైబడిన పద్యములు యత్ర్తకములో, యేకృతులలోనివో తమకెబ్బగరాకపోయినను ప్రబంధమణిభూషణమున. 113 వ పద్యమొకటి మాత్రమే ప్రద్యుమ్నచరిత్ర నుండి గ్రహింపబడిన దనియు నెట్లుచెప్పగల్గుదురు?

కవిగారు ప్రబంధమణిభూషణమను పేరితోబ్రచురించిన సంధానమునకు బ్రతులు నాల్గయిదు తంజాపురప్ర బుస్తకశాలలో నున్నవి. కాని వాని యందులేని పద్యములనేకములు వీరిముద్రణమున జేరినవి. వీరేయేప్రతులను బట్టి యాగ్రంథమును ముద్రింపగల్గినారో తెలియదు."[1]

పైవాక్యములనుబట్టి ప్రబంధమణిభూషణమునకు మూలమైన తాళపత్ర ప్రతి తంజావూరు పుస్తకభాండాగారమున నున్నదని మనకు స్పష్టమైనది. నేడు తంజావూరిలో—ప్రబంధరత్నాకరము, ప్రబంధసారశిరోమణి అనుపేరితో రెండు సంకలనగ్రంథములున్నవి—వానిలో నేదియోయొకటి దీనికి మూలమై యుండవచ్చును.[2]

---

1. ప్రబంధరత్నావళి. పీఠిక (xvi)

2. తంజావూరిపుస్తకశాల. గ్రంథసూచి సంఖ్య- R. 189, ప్రబంధరత్నాకరము: R. 190-193-ప్రబంధసారశిరోమణి. నాలుగుప్రతులు-వీనిలో ప్రబంధరత్నావళిలో, ప్రభాకరశాస్త్రులుగారు ప్రబంధరత్నాకరమును సంపూర్ణముగా నుపయోగించినారు. నేటి ప్రబంధమణిభూషణములో నున్న చాలా పద్యములందు లేవుకాబట్టి యిది మూలముకాదు. ఇక ప్రబంధసారశిరోమణి మూలమనుటకాధారము లున్నవి. "R 192లో గ్రంథాంతమున నీవిధముగామన్నది."

"కళావతివ్రాసిన ప్రబంధసారము."

1. తంజావూరి నాయకరాజుల కాలములోను, మహారాష్ట్రరాజుల కాలములోను కవయిత్రులు, విద్వాంసులైన కళావంతులుండెడి వారు - ప్రబంధసారశిరోమణి మూడు ప్రతులను, తంజావూరిలో నుండుట-ఒకదానిలో కళావతి వ్రాసినది యుండుటయు పైయంశమును ధ్రువపఱచు చున్నవి.

2. ప్రబంధమణి భూషణమున నితర సంకలనగ్రంథము లందెందును లేని తంజావూరి రఘునాథరాయని కృతులు, వాల్మీకిచరిత్ర, రామాయణము మున్నగునవి కలవు-

ఈ విషయములన్నియు బర్యాలోచింపగా, కవిగారే తంజావూరి పుస్తకభాండాగారము నుండి దీనినిప్రాసి వనపర్తి రాజావారిచే ముద్రింపజేసిరని స్పష్టమగుచున్నది. ఏది యెట్లున్నను గ్రంథమును మొదట ప్రకాశింపజేసిన కీర్తి కవిగారిదే యనుట నిర్వివాదాంశము.

4. గ్రంథవివరణ.

కృతికర్త.

ఈ సంకలనమునకు కర్త యెవ్వరో గ్రంథమునలేదు-కాని యిందు దాహరించిన కావ్యములను బట్టి యాతని కాలమును మాత్రము మనము తెలిసికొన

అందుచే నీసంకలనమునకు తంజావూరిలోని ప్రబంధసారశిరోమణి మూలము కావచ్చును.

శి. ప్రభాకరశాస్త్రులవారానాడు-1918లో- ప్రబంధసారశిరోమణికి నాలుగు ప్రతులుండుటచే-వానిని ప్రబంధరత్నాకరముతో కలిపి నాలుగైదు అని స్థూలముగా వ్యవహరించి యుందురు-

మూలమునుగూర్చిన పైవివరములను బట్టి ప్రబంధసారశిరోమణి యెట్టనే ముద్రింపదగిన సంకలనగ్రంథమని తెలియగలదు-ప్రబంధసారశిరోమణికే ప్రబంధసారము అని మారుపేరు-వాఙ్మయ పరిశోధకుల యుపయోగార్థము గ్రంథసూచికా విషయములు తెల్పుచున్నాము.

R 109	M. 353.	S–16×$\frac{1}{8}$; L–147–11.5.	G. 2940.
R 191	U. 354.	16×1$\frac{3}{8}$	94.
R 192	U. 358.	15×1.	75.
R 193	U. 355.	—	51.

ఇవియన్నియు సమగ్రమైనప్రతులే.

గలము. ఇందుదాహరింపబడిన కావ్యములన్నియు క్రీ. శ. 1700 లకు ముందువి కాబట్టి యీ సంధానకర్త క్రీ.శ. 1700 ప్రాంతము వాడని మనము నిశ్చయింవ వచ్చును. అయితే ఇందలి పద్యములు చాలవఅకు నే ప్రబంధములలోనివో గుట్టించుట కవకాశము లేకున్నది-అట్టి సందర్భములో "నీసంధానకర్త క్రీ.శ. 1700 ప్రాంతమువాడనియే యెట్లు నిర్ధారింపనగును" అన్న ప్రశ్న వచ్చును. కాని దానికి ప్రత్యుత్తరము గ్రంథమునందే యున్నది. ఆపద్యములలో పోకడలు, పదబంధము, వానిరచన క్రీ.శ. 1700 కి ముందని విశదము చేయుచున్నవి. ఇప్పుడు గ్రంథము ప్రకటితమైనది కాబట్టి పాఠకలోకము పై విషయమునుగూర్చి విచారణ చేయవచ్చును.

సంకలనపద్ధతి

ఈ సంకలనగ్రంథ మితరసంకలనగ్రంథములవంటిది కాదు. ఇందలి పద్యములేయే గ్రంథములనుండి గ్రహింపబడినవో ఆసూచన లేదు-గ్రంథము పేరే కాక, కవిపేరు కూడ లేదు-ఈ సంధానకర్తకు ముందువారందఱును గ్రంథముల నుదాహరించుటయేగాక కవిపేరులను నిచ్చిరి-అయితే తక్కినవాని కన్న యిందొక చిత్రమున్నది-సంధానకర్త పలుప్రబంధములనుండి పద్యములను గ్రహించి వానినొక కథాసూత్రము నందిమిడ్చియున్నాడు. ఉజ్జయినీనాథుడగు సుకీర్తియను భూపతికి కుమారుడగు రాజశేఖరుడను రాజు-పాండ్యభూపతి పుత్రియైన రత్నసుందరిచే స్వయంవరమున వరింపబడుట యను నితివృత్తమును తీసికొని-పూర్వకవుల పద్యములను సమయానుగుణ్యముగా నాయాసందర్భములలో సంధానించి, యీ సంకలనము సమకూర్చి యున్నాడు- దీనివలన మనము దీనిని చదువు చున్నప్పుడొక నూతనకథావస్తువుతో గూడిన ప్రత్యేక ప్రబంధమనియే తోచును గాని సంకలనగ్రంథమని తోచదు. ఇట్లితరకవుల పద్యములన్నింటినేకాకారముగా గూర్చిన-యీ సంధానకర్త సంగ్రథనచాతుర్యము శ్లాఘనీయమైయున్నది. పద్యములన్నియు సిద్ధహస్తులైన కవులు రచించినందువలన-గ్రంథమంతయు సరసభావవర్ణనాపద్యవిరాజితమైయున్నది-నీరసపద్యముల కిందు నిలువనీడలేదు.

5. విషయవిభాగము

ఇందు 867 పద్యములున్నవి_ఎడనెడ వచనములుగలవు. ఇందాశ్వాస విభాగములేదు_ గ్రంథస్థ పద్యములనుబట్టి విషయవిభాగము గావించబడినది.

1.	అవతారిక	1_40 ప.
2.	పురవర్ణన	40_151
3.	నాయకవర్ణన	151_173
4.	సముద్రవర్ణన	174_177
5.	సుకీర్తి తపస్సు. గ్రీష్మఋతువర్ణన	178_194
6.	వర్షఋతువర్ణన	195_204
7.	శరదృతువర్ణన	205_211
8.	హేమంతము	212_218
9.	వసంతము	219_264
10.	మన్మథాగమనము	265_271
11.	అప్సరోవతరణము	272_328
12.	హరిదర్శనము	329_333
13.	పుత్రోదయము	334_354
14.	పట్టబంధనము	355_363
15.	నారదాగమనము	364_372
16.	రత్నసుందరివర్ణన	373_457
17.	విరహవర్ణన	458_472
18.	స్వయంవరప్రయాణము	473_489
19.	వధూదర్శనవర్ణన	490_511
20.	స్వయంవరాగతరాజవర్ణన	512_560
21.	వరవర్ణనము	560_567
22.	వివాహము	568_591
23.	వరప్రయాణము	592_600
24.	సాయంకాలవర్ణన	601_615
25.	నక్షత్రవర్ణన	616_630

26.	చంద్రోదయవర్ణన	631_642
27.	వెన్నెల వర్ణన	643_664
28.	స్మరవిజృంభణము	665_684
29.	మదనపూజ	685_706
30.	ఉపాలంభములు	707_716
31.	శిరకృత్యము	717_749
32.	వరోపసర్పణము	750_776
33.	నిధువనవిహారము	777_798
34.	రతాంతవైలక్ష్యము	799_807
35.	ప్రత్యూషవర్ణన	808_823
36.	సూర్యోదయము	824_838
37.	మేలుకొలుపులు	839_845
38.	నాయికోపాలంభము	846_860
39.	నాయికానాయకసమాగమము	861_867

6. గ్రంథసూచికావివరణ

ఇందు 867 పద్య సంఖ్యలుగలవు. కాని వానిలోనన్నియు పద్యములు కావు. అందు 54 వచనములును, 2 ద్విపదలునుగలవు. 867 లో నీ 56 పోగా 811 పద్యములున్నవి. వీనిలో 3 చాటువులు; కాబట్టి కావ్యములనుండి యుదాహరించినవి 808_ఆ కావ్యముల వివరము—

అలభ్యగ్రంథములు

గ్రంథము పేరు	కవిపేరు	ఉదాహృతపద్య సంఖ్య
	నన్నయ పూర్వయుగము	
ఆదిపురాణము	పంపకవి	1
	శివకవియుగము	
నృసింహపురాణము	వేములవాడ భీమకవి	2
భేతాళ పంచవింశతి	కవిభల్లటుడు	1
	తిక్కన_ఎఱ్ఱనయుగము	
కాదంబరి	భాస్కరునికేతన	2

విజయసేనము	తిక్కన	4
అంబికాశతకము	రావిపాటి తిప్పన	1
విక్రమసేనము	చిమ్మపూడి అమరేశ్వరుడు	11
	శ్రీనాథయుగము	
గాథాసప్తశతి	శ్రీనాథుడు	2
కువలయాశ్వచరిత్ర	ఏర్చూరిసింగన	1
మదనసేనము	సింగన-(మలయమారుతకవి)	1
క్రీడాభిరామము	వినుకొండ వల్లభరాయడు	1
అరుణాచలపురాణము	పెదపాటి సోమనాథుడు	4
సావిత్రి చరిత్ర	తులసిబసవన	1
	కృష్ణరాయ యుగము	
రాజరాజాభిషేకము	అంగరన్నసింహకవి	2
ప్రద్యుమ్నచరిత్ర	పొన్నాడ పెద్దిరాజు	1
పురాతన చరిత్ర	.....	1
	ఉత్తర ప్రబంధయుగము	
శ్రీకృష్ణ విలాసము	వెన్నెలకంటి వెంకటాచలకవి	1

లభ్యగ్రంథములు-అముద్రితములు

కృష్ణరాయయుగము

ఉదయనోదయము	నారనసూరన	19
వనమాలీవిలాసము	,,	45
సకలకథాసారసంగ్రహము	పుత్తేటి రామభద్రకవి	2

ముద్రిత కావ్యములు

గ్రంథము పేరు	కవిపేరు	ఉదాహృత పద్య సంఖ్య
	నన్నయయుగము	
మహాభారతము	నన్నయ-ఆదిఅరణ్య	3
	శివకవి యుగము	
కుమారసంభవము	నన్నెచోడ కవిరాజు	18

	తిక్కన-ఎఱ్ఱన యుగము	
మహాభారతము	తిక్కన (విరాట)	2
	ఎఱ్ఱన-(ఆరణ్య. శే.)	1
నృసింహపురాణము	ఎఱ్ఱన	15
దశకుమారచరిత్ర	కేతన	3
కేయూరబాహుచరిత్ర	మంచన	11
ఉత్తరహరివంశము	నాచనసోమన	9
భాస్కర రామాయణము	భాస్కరాదులు	10
	శ్రీనాథ యుగము	
విక్రమార్క చరిత్ర	జక్కన	3
శృంగారనైషధము	శ్రీనాథుడు	36
క్రీడాభిరామము	వల్లభరాయడు	1
భాగవతము	పోతన	16
వీరభద్ర విజయము	పోతన	1
సింహాసనద్వాత్రింశిక	కొఱవి గోపరాజు	3
శృంగారశాకుంతలము	పిల్లలమఱ్ఱి పినవీరన	23
శ్రీరంగమహాత్మ్యము	భైరవకవి	23
రుక్మాంగదచరిత్ర	ప్రౌఢకవిమల్లన	4
ధనాభిరామము	నూతనకవిసూరన	4
నాసికేతూపాఖ్యానము	దగ్గుపల్లి దుగ్గన	9
	కృష్ణరాయ యుగము	
కవికర్ణరసాయనము	సంకుసాల నృసింహకవి	23
మనుచరిత్ర	పెద్దన	4
రాజశేఖర చరిత్ర	మాదయగారి మల్లన	4
పారిజాతాపహరణము	నంది తిమ్మన	1
శ్రీకాళహస్తి మాహాత్మ్యము	ధూర్జటి	4
వసుచరిత్ర	రామరాజభూషణుడు	3
సాంబోపాఖ్యానము	రామరాజు రంగప్పరాజు	1

కళాపూర్ణోదయము	పింగళిసూరన	12
	దక్షిణాంధ్రయుగము	
వాల్మీకి చరిత్ర	రఘునాథనాయకుడు	13
రామాయణము	రఘునాథనాయకుడు	1
విజయవిలాసము	చేమకూర వెంకటకవి	8

ఇక పైవాని వివరణ

7. అలభ్యగ్రంథములు

ఆదిపురాణము – (క్రీ.శ. 930)

150 ఉ. కాలివనాలిగ్రాలి, జలజాతపరాగము దూలి, పద్మినీ
కూలలతాంచసౌరభముగ్రోలి, మధూలితపక్షిజాతవా
తూలమునేలి, వాఃకణము దోలి, మదేభమదాంబుధారలన్
దేలి, వనాంతరాళములఁ ద్రిమ్మఱుగాలి ప్రమోదకాలియై.

ఆదిపురాణము. సర్వదేవకవికృతము. ఈతడు కన్నడ రత్నత్రయమున నొకడగు పొన్నకవి [1]

నృసింహ పురాణము. (క్రీ.శ. 1150)

253 ఉ. మరువము పొందిపొంది, విరిమల్లియపూవులఁజెందిచెంది కే
సరములఁ గ్రాలిక్రాలిజలజాతపరాగముదూలి తూలి క
ప్పురమున నేచియేచి సురపొన్నల వాసన మోచిమోచి తె
మ్మెరలు నిరంతరంబును భ్రమించుచునుండు తదంతరంబుగన్.

ఇది వేములవాడ భీమకవి నృసింహపురాణములోనిది. [2]

బేతాళ పంచవింశతి. (క్రీ.శ. 1150.)

643 శా. చోరవ్రాత గజాంకుశంబు, నళినీశుంభన్మదేభంబు, ది
జ్నారీమౌక్తిక దర్పణంబు, రజనీకాంతామనోహారి, వి

---

1. తెలుగు కవుల చరిత్ర – పుటలు 91–96.
2. ,, ,, ,, ,, 238–239. (అనుబంధము)

స్వారాంభోధి తరంగకారి, గిరిజాప్రాణేశ భాస్వజ్జటా
శ్రీరమ్యాభరణంబు, చంద్రుడుదయించెన్ సుప్రభాభాసియై.

ఇది కవిభల్లట రచితము.[1]

పై గ్రంథములలో ఆదిపురాణము అప్పకవికాలము (క్రీ. శ. 1656) వఱకు ప్రసిద్ధిలోనుండెనని – అప్పకవీయమున – "ఆదిపురాణము" నుండి అని యొక పద్యముదాహరింపబడుటచే తెలియుచున్నది. అప్పకవి యుదాహరించిన పద్యము – నాచన సోమని యుత్తరహరివంశములోనిది. ఉదాహరించిన పద్యము సరికాకపోయినను, గ్రంథము పేరు – "ఆదిపురాణము" అని యుండుటచేతను, తెలుగున మఱియే పురాణగ్రంథమునకు "ఆదిపురాణము" అను పేరు లేకపోవుటచేతను అప్పకవి పేర్కొనినది సర్వదేవుని ఆదిపురాణమే యని చెప్పనొప్పును. ఆదిపురాణము నుండి రెండు పద్యములు ప్రబంధ రత్నావళిలో నుదాహృతములైనవి. నవీనవాఙ్మయ చారిత్రకులు సర్వదేవుడు క్రీ.శ. 16వ శతాబ్దివాడనుట సరికాదు. నన్నయకు పూర్వుడని నిర్ణయమైనది.

కేతన కాదంబరి (క్రీ.శ. 1220)

36 సీ. ఆనక యమృతంబుఁ దా నిట్టిచవియని
జనుల కేర్పఱుపఁగాఁ జాలువారు
చూడక మన్మథు సుందరాకారంబు
గరిమచూపఁగఁ జాలుకడఁకవారు
వినకయ పరతత్త్వవిపులనినాదంబు
వినుతింపఁజాలెడు వెరవువారు
యంటక మెఱుపుల యందంబు వ్రేగును
గణుతింపఁజాలు ప్రఖ్యాతివారు

గీ. కంపుగొనకయ కల్పవృక్షముల పుష్ప
సౌరభంబిట్టిదని చెప్పఁ జాలువారు

---

1. తెలుగుకవుల చరిత్ర – పుటలు – 306–307.

నెందుఁజూచిన ధాత్రిలో హృదయదృష్టిఁ
గవులు గానని మర్మంబుగలదె జగతి [1]

189 సీ. కడువేఁడిపెల్లెండ పుడమిఁ ద్రవేల్చిన ఘ్రౌద్ది
లాకాశగతియ మేలని తలంప
వాత్యాభిహతి లగ్గ వాడి వియచ్చరు
లవనిపైఁ జనుటమేలని తలంప
వడవడఁగా నీళులుడికిన జలచరుల్
వనచరవృత్తి మేలనితలంప
వనములఁ గార్చిచ్చుఁదనరిన వనచరు
లంబు సంచరణమేలని తలంప

ఆ. వాఁడియెండగాసె వడిగొనె సురగాడ్పు
లెసఁగె వడయగాలి నెగసెఁజాల
దావదహనమడరె జీవులకధిక సం
తాపకాలమగు నిదాఘవేళ.[2] 189

---

1. 2. ఈరెండు పద్యములను కవిగారు కుమారసంభవ ప్రథమ భాగానుబంధమున నుదాహరించియున్నారు. చూ.పుటలు 9_11.

పై పద్యములలో "సీ. ఆనక యమృతంబు" అన్నపద్యము ననుసరించి నేను నామించుపల్లి తెలుగుపొలుపు కావ్యములో నీ క్రింపిపద్యము రచించినాను—

సీ. ఆనక వేలుపుందేనియ తరితీపు
చవియిట్టిదని చెప్పఁజాలువారు
అంటక లొలుకారుచుంచంపు క్రొమ్మించు
లతకిట్టిదయటంచుఁ దెలుపువారు
చూడక యెల్లరఁజొక్కించు మరుమించు
సొగసిట్టిదయటంచుఁ జూపువారు
వినకయ చదలేటివెల్లువ లోపలి
జలజలయులిపును దెలుపువారు

గీ. మూఁడురూపులు మొదలైన మొదటిరూపు
వలుకువలుమించ నెదయసు పలకమీద
చిత్తరువ్రాయు వస్నవచేపవారు
తెనుఁగు కైసరులసు తలఁపులకుఁదెత్తు.

తాము చిరకాలము క్రిందట ప్రకటించిన పూర్వకవి కృతులలో పై పద్యము ననుకరించినందులకు నన్నెంతయో కవిగారభినందించినారు.

ఈ కేతన, తిక్కనకు పెదచంద్రి - ఇతనిని కవిగా దశకుమార చరిత్రము పేర్కొనుచున్నది.

కవితకు ముఖ్యుఁడనఁ గామిత వస్తువులిచ్చువాఁడునా
నవరసభావుకుండితఁడనన్ బురుషార్థపరాయణుండునా
నవునన రాజనీతి విషయజ్ఞుఁడితండన గీర్తిచంద్రికా
ధవళితదిక్కుఁడైనెగడె ధన్యుఁడు కేతన మంత్రియిమ్మహిన్.

విజయసేనము (క్రీ. శ. 1250)

-తిక్కన-

30 ఉ. అల్లనఁ దొండమెత్తి శివునొద్దలయేటి జలంబుపీల్చి సం
పుల్లతఁ బాదపీఠమున పొంచనయున్న సహస్రనేత్రుపైఁ
జల్లి శివార్చనాకమలసంహతిఁ బ్రోక్షణ సేయునట్టు రా
జిల్లు గజాననుండు, మదభీప్సితసిద్ధికరుండుగావుతన్.

85 సీ. అమ్మొదననినఁ బద్మాక్షుఁ గౌస్తుభమైన
వెలువక కొనియెడు వెరవుగలిగి
విలువ యిచ్చెదమని వేఁడినఁ బులిజున్నుఁ
గప్పసిండియునమ్మఁగలిగి
యే వస్తువెంత ప్రొద్దెందఱుఁ జనుదెంచి
యెంతటికడిగిన నెదురఁగలిగి
తన యింటలేని యర్థములర్థపఁ యింట
నైన వెదకిన లేవగుట గలిగి.

గీ. తపకులాచార చారువర్తనము కొఱకు
నంగడుల యొప్పునకును బేహార మాట
గాని లాభంబునకు నాట గాచనంగ
వరలుదురు ప్రవరంబున వైశ్యవరులు.

100 సీ. ఉన్నచో గతిమాలి యునికి యిష్టంబని
గ్రుమ్మఱనేర్చిన కొండలనఁగ

గాలిచేఁదూలెడు కష్టంబువోవఁగ
ఘనమైన నీలమేఘములసంగ
వినురూపమై యున్కివెల్లదనంబని
కడునల్లనైన దిగ్గజములనఁగ
తిమిరారి యటయని ద్యుమణితో మార్కొని
నిలిచిన యిరుల మన్నీలనంగ.

ఆ.వె. దానవారినాభిదఘ్నమై వీథుల
నేఱులట్లపొంగి పాఱుచుండఁ
బవనిఁబోయివచ్చు ప్రథమకేళీజయ
సారణములుపరము వారణములు.

144 సీ. ఘనసారకస్తూరికాగంధముల నన్య
గంధబంధంబులఁ గలిపిగలపి
కుసుమితవల్లికాలసిత పీథులఁజొచ్చి
చని సరోగృహముల ముసిఁగిముసిఁగి
సమధికాహార్యాంగ సంగీతములతోన
కిన్నెతీగలకాట గఱపిగఱపి
కుముదకుట్మలకుడ్మలకోరకంబులు దూఁబీ
యలిదంపతుల నిద్ర తెలిపితెలిపి

ఆ.వె. యనుదినమ్మ సప్పురాంతికమ్మున గట్టి
వాలువోలె విప్రవరుఁడువోలె
నట్టువొజ్జవోలె నచ్చిన చెలివోలె
పులయుచుండు మందమారుతంబు.

అంబికాశతకము

రావిపాటి త్రిపురాంతకుడు (క్రీ. శ. 1300)

త్రిపురాంతకోదాహరణమను నద్వితీయోదాహరణముగ్రంథము రచించిన మహాకవి - సంస్కృతమున పేర్మిమాభిరామము, తెనుగున మదన విజయము, అంబికాశతకము, చంద్రతారావళి యను కృతులు రచించెను. వానిలో అంబికాశతకమునుండి యొక పద్యమిందుగలదు.

16 ఉ. కూడెడి వెండ్రుకల్ నిడుదకూఁకటిబ్రోవఁగ బొడ్డుపైవఱుల్
జాడలు దోపఁగ్రొమ్మొలకచన్నులు మించుదొలంక సిగ్గునం
జూడఁగనేరముల్ మెఱుఁగు జూపులు నీనహిమాద్రి యింటనీ
వాడుటశూలికిన్ మనము వాడుటగాదె తలంపనంబికా.[1]

విక్రమసేనము (క్రీ.శ. 1350)
(చిమ్మపూడి అమరేశ్వరుడు)

ప్ర.మ.భూ	ప్రబంధరత్నావళి.[2]
41. గీ. ప్రత్యగ్రరచనాతిభాసుర...	49 ప.
84. గీ. నూఱుక్రతువులు సేయని	40 ప.
117. ఉ. పూవుల ప్రోవులై	47 ప.

- ప్రబంధరత్నావళిలో లేనివి -

137 మ. శరధిప్రఖ్యము వేదమూర్తులు కుభృత్సంకాశముల్ మారుతో
ద్ధురవేగంబులు కిన్నరేశధను లుద్భూతారు లభ్రంకష
స్ఫురణోన్నత్యము లభ్రగేహనిభముల్ ప్రజ్ఞాప్తముల్ తత్పురీ
పరిఖావిప్రగజాశ్వ వైశ్యసుభట ప్రాకారసౌధోన్నతుల్.

147 సీ. వికచారవిందదీర్ఘికలలో విహరించి
నలిగమ్మఁదావులననఁగి పెనఁగి
కుసుమితనవలతావిసరంబుఁ గదలించి
యలఁదేనియలసోన నలముకొనుచు
సహకార పాదపచ్ఛాయలకై యేఁగి
శశికాంతవేదుల సంచలించి
సురతకేళీక్లాంతి సొగియుముద్దియలపై
చిట్టాడు తనువుల చెమటలార్చి

---

1. అంనికాశతకమునుండి లభ్యమైన మఱిమూఁడు పద్యములను, నేను ప్రకటించిన త్రిపురాంతకోదాహరణమున ప్రకటించి యున్నాను. (1935)

2. ప్రబంధరత్నావళిలో చిమ్మపూఁడి అమరేశ్వరుని విక్రమసేనము నుండి 53 పద్యము లుదాహరింపబడి యున్నవి.

గీ. చంచరీకంబురీతిఁ బర్వన్యఖ్యాతి
విరహపరితాపహరు మాడ్కిఁసురటిపోల్కిఁ
నప్పురంబున సకలజనానుమోద
కరణదక్షుఁడు దక్షిణగంధవహుఁడు.

492 గీ. రత్నసుందరి వక్త్రేందు రమ్యలీలఁ
గాంచి విలసిల్లె నృపనేత్రకైరవములు
పొంగెరాగాంబుధులు నిట్టఁబుష్పధన్వ
నగ్గమగు వారిచేష్టల నభినుతించు.

493 క. కప్పురపు ధూళి యొక్కఁడు
గుప్పిం బ్రస్వేద మొడలఁగూరక యున్నన్
మెప్పువడఁ గుండలద్వయి
నొప్పుఁగ వీడ్వడఁగఁదాల్చి నొక్కొఁకొండొఱిమన్.

494 క. మంచాంతరమ్ము దన పా
దాంచలమున మెట్టిగర్వహాసవికాసా
భ్యంచిత వదనుండై యా
డించున్ కరవాలమలపు డిగ్గంద్రోచున్.

కువలయాశ్వచరిత్ర.

(ఏర్చూరి సింగన)

345 సీ. తిమిరమంతయుఁబాసె దిక్కులు తెలివొందె
నమృతాంశువులుఁ జెందె నభ్రవీథిఁ
గువలయానందమై కోరిక లిగురొత్తె
విబుధుల మదిలోన వెట్ట లొదవె
నక్తంచరశ్రేణి నయమెల్ల దిగజాఱె
జిత్తజోల్లాసఁబు చెవులు మిగిలె
దివ్యనీరంబుల తేఁటలల్లనఁ బర్వె
భువనాధిపతి వేడ్కఁ బొంగిపొరలె

గీ. దీపికాజాలమెల్లఁ జిత్రించినట్టి
రమణఁదోఁపంగ దృక్చకోరములు మెచ్చ
నమితతేజోవిరాజమానాత్మఁడగుచుఁ
బుత్ర చంద్రుండు జననఁబు వొందుసవుడ.

విక్రమసేనము.

104 సీ. సుందరీ సమితికి మండయానములయి
యిరవులఁ గఱపెడు గురువులనఁగ
మధుకర బృందఁబు మదజలక్షేపణఁ
జేసియాకర్షించు సిద్ధులనఁగ
జనులచూడ్కికిఁ గులశైల భావంబులు
చూపి యాడెడు బహురూపులనఁగ
బరవీగభటుల నుద్దురభీషణాకృతి
భంగుల వెఱపించుఁ గొంగలనఁగ

గీ. గతులయొప్పును దానాఁబుగంధములును
మున్నతులయొప్పు జేష్టాసమున్నతులును
నతిశయిల్లును బురిఁబొలుపారు చిత్ర
రంజనాకృతులగు భద్రకుంజరములు.

171 గీ. రమణీవంశక్రమాగత రాజ్యలక్ష్మిఁ
గీర్తిలక్ష్మి సపత్నిగాఁగీఱుకొలిపి
యేలఁగలపటిలేమికి నీమనఁబు
కలఁగు నోడకంబమీఁది పులుగువోలె.

172 క. లావణ్యమెల్ల ప్రతిబిం
బావహమయిరూపుదాల్చి యాత్మజుఁడంక
శ్రీవహిఁయిచుటకంటెను
భావింపఁగనొండు గలదె పరమప్రియమ్మై.

శ్రీనాథుఁడు

గాథాసప్తశతి

31 ఉ. ఇంచిన బాలకేళిఁబరమేశ్వరు జూటకిరీటకోటిఁ గీ
లించిన చంద్రరేఖఁగబళింప మదిం దిలకించి కాళికా
లాంచిత ఫాలవీథి వికటాకృతిగాఁ గదియించి ముద్దులన్
మించి నటించు దంతిముఖునిం బ్రణుతించెద నిష్టసిద్ధికిన్.

671 ఆ.వె. భాగ్యవతులు మున్ను ప్రాణేశ్వరునిఁజూచి
వడఁకువారు నూర్పు విడుచువారు
పులకలొత్తువారు బోలంగ ననుఁబోటి
తన్ను మఱుచునదియుఁదడవఁగలదె.

శ్రీ నాథునిగాథా సప్తశతినుండి వేఱొక పద్యమును కవి గారు కుమారసంభవ ప్రథమభాగమున నుదాహరించియున్నారు. ఇది యీవఱకు సాహిత్యలోకమున ప్రచారమైనదే. అదియిది. (పుట 73).

ఉ. వారణ సేయదావగొనవా, నవవారిజమంచుతేఁటి క్రొ
వ్వారుచునుంట నీవెఱుఁగవా ప్రియవాతెఱ గంటి గంటికె
వ్వారికిఁ గెంపురా దెతగవా మగవారలదూఱ నీ విభుం
డారసి నీ నిజంబెఱుఁగు నంతకు నంతకు నోర్వునెచ్చెలీ.

కవిగారీ పద్యము- శ్రీనాథునిసప్తశతి ఆ.ళ. అని యుదాహరించి నారు దీనినిబట్టి కవిగారియొద్ద శ్రీనాథుని గాథాసప్తశతి సంపూర్ణప్రతి యుండనో పును.[1] పైపద్యము సాహితీ విమర్శకులను నాకర్షించినది- దీనినిగూర్చిన చర్చకు చూడుఁడు-డాక్టరు తిమ్మావర్ఝుల కోదండ రామయ్యగారి తెలుఁగుమఱుఁ గులు. కవిగారు ళవ ఆశ్వాసమన్నారు; అది యెన్ని యాశ్వాసములకృతియో ?

---

1. కవిగారియొద్ద సంపూర్ణప్రతియున్నదో లేదో మనకు తెలియదుగాని క్రీ. శ. 1931 లో బరిగిన కాకతీయ చారిత్రక మహోత్సవములలో గ్రంథప్రదర్శ మున శ్రీనాథుని గాథాసప్తశతి గ్రంథమున్నట్లు తెలుపఁబడి యున్నది- చూడుఁడు. కాకతీయ సంచిక.అనుబంధము-ఉత్సవము ప్రదర్శించిన గ్రంథములు.

సింగన్న

మదన సేనము

342 సీ. తనకుముందఱనింకఁ దలవంపులౌనని
నాతిచన్మొక్కఁలు నల్లనయ్యెఁ
దనయౌవనార్థమింతట దీరునోయని
పల్లవాధరి మోమువెల్లనయ్యెఁ
దనయులులేమికిఁ దరుణీరోసినమాడ్కి
నంతంతకునునోకిలింతపుట్టె
దనవంశమెల్ల వర్ధనమొందుకైవడి
పొలిఁ తినెన్నఁడుమింత పొదలఁదొడఁగె

గీ. నడపుజడనయ్యె వెడనిద్రదొడరఁజొచ్చెఁ
జప్పివాతెఱజాలంగ నుప్పతిల్లె
గాంతకప్పుడు నవమాసగౌరవమునఁ
బుత్రుఁడుదయించెయౌవనశత్రుఁడగుచు.

చివరపాదము మార్పుతోనిది ఱుకసప్తతి యందున్నది.

ఈ సింగన్న మలయమారుతము సింగన్న-నందిమల్లయ, ఘంటసింగయ జంటలో సింగయ యితఁడే.

పెదపాటి సోమనాథుడు. (క్రీ. శ. 1500)

అరుణాచల పురాణము

ఇతనికి కవిలోకబ్రహ్మయని బిరుదు. అరుణాచలపురాణము, శివజ్ఞానదీపిక, కేదారఖండము మున్నగు కృతులు రచియించెను. బెజవాడ సమీపమున కొండపల్లినివాసి. క్రీ. శ. 1500 లో నుండినవాడు.[1]

ఈతని యరుణాచలపురాణము నుండి రెండుపద్యము లిందుగలవు.

37 మ. ఉదయప్రాణవిహారమై, వినుతవర్ణోద్యద్విభక్తిక్రియా
సదనంబై సదలంకృతిప్రభవమై సద్విక్రమావాసమై

---

1. ఈ కవిప్రశంస కుమారసంభవ ప్రథమభాగపీఠికలో గలదు. పుట. 4. "కవిలోక బ్రహ్మయను బిరుదుతో శతాధికకావ్యకర్తయగు పెదపాటి సోమనాథకవి నెవ్వరెఱుంగుదురు."

విదితార్థకరమై ప్రసన్నపదమై వృద్ధశ్రవోవైభవా
స్పదమై రాజునుబోలె గ్రిలవలదా పద్యంబుహృద్యస్థితిన్.

73 సీ. అంగయుక్తంబుగా నామ్నాయములునాల్గు
సదువంగ నేరని సద్విజాతి
బ్రిహ్మపద్మాది పురాణేతిహాసముల్
చక్కనెఱ్ఱనిబ్రహ్మసంభవుండు
భాట్టవైశేషిక ప్రాభాకరాది కా
ప్రములాఱుఁజూడని ధరణిసురుఁడు
స్వకులోచితములైన సప్తతంతువునెల్లఁ
బ్రౌఢితో నెఱుఁగని బ్రాహ్మణుండు

గీ. కావ్య నాటకలసదలంకార ముఖ్య
విద్యలన్నియునెఱుఁగని విప్రివరుఁడు
పంచయజ్ఞంబులునులేని బ్రాహ్మణుండు
వెదకిఁజూచినఁ బొడమడవ్వీటిలోన.

78 ఉ. రాజులు విక్రిమోగ్రిమృగరాజులు విఖ్రితదివ్యకాంతిరే
రాజులు రూపరేఖరతిరాజులు మానగుణంబునందురా
రాజులు దానశక్తిధనరాజులు వైభవభోగవృద్ధి స్వా
రాజు లనంగనొప్పుదురు రాజితతేజులు తత్పురంబునన్.

80 చ. ద్విచరణకేసరుల్ మనుజవేశసువర్ణమహీధరంబు ల
ప్రిచలితసాగరంబు లనపాయమనోహరచంద్రిబింబముల్
సుచరితచిత్రిరూపము లశోకసముజ్వలరాఘవాకృతుల్
ప్రిచురమహానిధుల్ పురవరంబున రాజకుమారులందఱున్.

తులసి బసవన

హవిత్రిచరిత్ర

ఈతని సావిత్రిచరిత్రినుండి యొకపద్య ముదాహరింపఁబడినది.

సీ. సంతతిలేని సంసారంబు నిస్సార
మొగినర్భకులులేని యొప్పుదప్పు

కొడుకుతోఁగూడని కూడు గీడు తనూజు
లెప్పుడు గీర్తింపని యిల్లుపొల్లు
పుత్రరత్నములేని భోగంబు రోగంబు
తనయుఁగా ననివాని రగవు నగపు
పిన్నబిడ్డలులేని పెక్కువ తక్కువ
సూనుమైసోఁకని మేనుమార్గిను

గీ. కాననెబ్బంగినైన సంతానలబ్ధిఁ
గాననగు తోర్వఁబరికించి కానవలయుఁ
గానియూరకయున్కి యుక్తంబుగాదు
జగతి సంతతిలేకున్న జన్మహాని. 167

పీఠికలో కవిగారిట్లువ్రాసిరి– "తులసి బసవనసావిత్రి చరిత్రము ఇది భావగాంభీర్యమునకు మనోహర పదబంధమునకునుఁ బ్రఖ్యాతమైనది. ఈతఁడు క్రీ శ. 1460లో నుండెను. ఇదడే కవిసర్వగారుడము రచించెనని తోచుచున్నది." కాని, కవిసర్వగారుడకర్త తాను కొచన బసవన యని చెప్పుకొన్నాడు. కాబట్టి యిద్దఱు వేఱు. కొచన బసవన శైవుడు అతనికి తులసిబసవన అనుపేరుండదు– బసవనామధేయుడై వేఱొకశాఖకు జెందినకవి కాదగును.

అంగర నృసింహకవి.

(క్రీ శ. 1500)

ఈతడు రాజరాజాభిషేకము అను ప్రబంధము రచించెను. ఇందుండి రెండుపద్యము లిందుగలవు.

664 సీ. సౌధజాలకములు సాధించిచొచ్చి రా
జాంగనాగారముల్ తొంగిచూచి
చిగురాకుఁబోఁడుల చిఱునవ్వుఁదొలఁకాడు
నిద్దంపుఁజెక్కిళ్లనీడఁ జూచి
చంచలాళుల గుబ్బచనుదోయి మీఁదిక
ట్టాడిముత్తెపుఁబేరు లంటిచూచి
రాజీవముఖుల కర్ణవతంసనీలాబ్జ
విందకోరకముల విప్పిచూచి

గీ. యేచి చకచకవిలసిల్లు నిందుకీరణ
జాలమాలాంతరంగము లోలి డాయ
విరహిలోకంబు పూఁదామ్పుళరణుఁజొచ్చెఁ
బ్రళయమొప్పింగ సొరకాయు వట్టినట్లు.

865 సీ. వర్ధిల్లుదురుగాక వసుమతీజనులెందు
వెసఁబుత్తి పౌత్రాభివృద్ధినొంది
మేలొందుదురుగాక బాలగోబ్రాహ్మణుల్
ధాత్రిలోనాచంద్రితారకముగఁ
బావింపుదురుగాకఁ బరమధార్మికవృత్తి
రాజులన్యోన్యవైరంబు మాని
యూరగింతురుగాక చేరిబృందారకుల్
కృతుపురోడాశభాగముల విందు

గీ. సకల జనులకు సౌఖ్యంబుగలుగు గాత
కవుల కభ్యుదయంబులు గలుగు గాక
యవధరింతురుగాక విద్యావిశేష
తారతమ్యంబుఁ దెలిసి వదాన్యవరులు.

ఈ యంగరన్యసింహకవిని, వీరేశలింగము పంతులుగారు తమకవుల చరిత్ర తృతీయభాగమున నసఁగా క్రీ శ. 1700 తరువాత చేర్చినారు. కానియిది సరికాదు- దీని కృతిపతి కొప్పుల వల్లభూపతి. ఆతడు నామయనాయకుని కెదవ తరమువాడు- నామయ నాయకుని దోనే పూడిశాసనము క్రీ. శ. 1360. కాబట్టి నృసింహకవి క్రీ. శ. 1500 ప్రాంతమువాడు. వీరేశలింగముగారీ కవినిగూర్చి వ్రాయుటయేగాక ఈ కావ్యమునుండి పదకొండు పద్యము లుదాహరించినారు. ఆపదకొండు పద్యములు, పై రెండు పద్యములు కలిపి పదమూడు పద్యములు రాజరాజాభిషేకమున లభించినవి[1]. వానినిఁదు పొందుపరచుచున్నాను.

---

1. వీరేశలింగముపంతులుగారి కవులచరిత్రయందుదాహరింపబడిన పద్యము లన్నియు తాళపత్రగ్రంథములనుండి గ్రహింపబడినవే అయినను వారు, కవుల చరిత్రరచన క్రీ. శ. 1897లో పూర్తియైన వెనుక వీనిని భద్రపఱుపరైరి. అవియన్నియు నంతరించినవి. కీర్తిశేషులు కొమర్రాజు వెంకట లక్ష్మణరావుగారు తమతండ్రిగారంకితము గొన్న సేతుమాహాత్మ్యము, శివతత్వసుధానిధి" యనురెండు పద్యకృతులు (వరదరాజునందికేశ్వరకవి విరచితములు) వీరేశలింగముగారికి కవులరచనకొరకీయగా వారా కవిచరిత్ర వ్రాయలేదు సరికదా ఆకావ్యములను భద్రపరుపరైరి. ఈ నంగతి వంగూరు సుబ్బారావుగారు తమ శతకకవుల చరిత్రలో కొమర్రాజు వెంకటప్పయ్యగారి చరిత్రలో బయట పెట్టినారు.

అంగర నృసింహకవి

రాజరాజ్యాభిషేకము

ఉ. శ్రీసతిచన్నుగేర్విలను జెక్కులనొక్కుట బత్రిభంగముల్
వ్రాసుటకున్ విరించి నిటలంబులనొక్కుట భాగ్యవర్ణముల్
వ్రాసుటకున్ చతుర్భుజవిలాసము పూనినవేల్పు సత్కృపో
ల్లాసమెలర్పుబోలిచు శుభలక్షణుగొప్పుల వల్లభూవరున్.

కవిస్తుతి.

క. భారతఘట్టోల్లంఘన
పారీణ కళాధురీణ బంధురధారా
ధీరప్రబంధగంధ
ర్వారూఢుని భట్ట నన్నపార్యునిదలతున్.

ఉ. అంజలిచేతుబద్మజ నిశాంతకరాంత నిరంతరోల్బణ
న్మంజులవల్లకీమధురమంత్రినినాద సముల్లసద్ధ్వని
వ్యంజక వాఙ్నిగుంభన సమంచిత నూతనసృష్టిచాతురీ
రంజిత సత్కవీంద్రబుధరాజికి దిక్కనసోమయాజికిన్.

ఉ. ఇద్ధగుణుం బ్రిబంధపరమేశ్వరు నెల్లనప్రైగ్గడన్ మనః
పద్ధతినిల్పి సూక్తిరుచి భాస్కరుడైన హుళక్కిభాస్కరున్
బుద్ధిఘటించి సంతతము పూనిభజింతు వచఃప్రసాదసం
సిద్ధుని జిమ్మపూడి కులశేఖరు నయ్యమరేశసత్కవిన్.

కృతిపతినివాసము

కొత్తాపురవర్ణన.

సీ. కుదురయ్యినే పీటి కోటలోపల వైశ్య
సుప్రతిష్ఠుతుడైన కూలపాణి
పాయలేడేపీటి పర్యంత వనవాటి
మిండరాయండు లక్ష్మీధవుండు

విండారునే వీట నెండకాలమునందు
జలజాకరంబైన సాగరంబు
చదురొందునే వీట సార్వకాలికఫల
స్ఫురితంబు వేడంగి పోకతోట

గీ. సురపురంబునకైన నబ్బురములగుచు
విబ్బువీగుచునుండునే వీటిసిరులు
వసుమతీ పాదపద్మసంవళితరత్న
నూపురంబగునట్టి కొత్తాపురంబు.

కృతిపతి వర్ణన

పీ. మూర్ధాభిషిక్తుల ముకుటంబులేరాజు
పాదపీఠికకు సోపానపంక్తి
చతురబ్ధివలయిత క్షితితలంబేరాజు
బాహుదండమునకు బాహుదండ
భువనంబులేలు కప్పురగంధియేరాజు
లీలాకటాక్షపాళికకు నీడ
రజనికాంత జయంత రతిరాజు లేరాజు
రూపరేఖకుఁ బ్రతిరూపకంబు

గీ. లతఁడు పట్టు ఁలాటకేళాదిరాయ
రాజదేవేంద్ర రాజాధిరాజచంద్ర
గాయిగోవాళ జగనొబ్బగండ బిరుద
కాలి కొప్పులవల్లభూపాల మౌళి.

గ్రంథస్థ పద్యములు.
-కథకుసంబంధించినవి-

చ. పనివడి చెప్పనేల శిశుపాలుని విక్రమ చేష్టితంబులా
తనిపనిపూని దానవపదాతులు వచ్చిరి వీరెవారె యం
చనిశము తెప్పవెట్టక సురావళి దిక్కులు సూచుచుండఁగా
వనిమిషనామమొక్కటియు నర్థము దప్పక యుండెనిప్పుడున్. ఆ ఁ.

ఉ. ఆరయ విన్నమాత్రమునన్నైనను. జూచినమాత్రన్నైన నె
వ్వారిమనంబులన్ బ్రిణయవాసితమై యనురాగకందళం
బీరికలెత్తఁ గారణమొకించుక లేకయుఁబూర్వకర్మసం
స్కారవిశేషమంద్రిది వికస్వరమై కొనసాఁగునుర్వరన్. ఆ ౨.

చ. అమృత సరోవరంబుగ హిమాంశునిమూర్తి కరంగిలోన చి
హ్నము వికచోత్పలప్రికరమై చెలువొందిన నందులోన సం
భ్రిమమున సీదులాడి జడిమంబుగ నంగములూనునేని యా
హిమమునసించుకేని శమియించునొకో మదనాస్త్రవేదనల్. ఆ ౩.

శా. శుద్ధాంతఃకరణైక యోగ్యమగుచున్ శోభిల్లునస్మద్వచో
రాద్ధాంతంబిది యిచ్ఛగింపక వృథాపర్జ్ఞాపరిజ్ఞాన స
న్నద్ధుల్ కొందఱు కేవలంబుగ వితండావాదులై తార సం
బద్ధోక్తుల్ వచియించిరేని మదమార్పన్వారి ఖండించెదన్. ఆ ౪.

మ. మహిలోనీకిట మున్ననేమీ విలమౌమాన్యత్వముల్ పూనుటల్
సహియింపందగునంచు నిప్పుడును విజ్ఞాపింప మాకేఁటికిన్
గుహనానాటక సూత్రధార భువినీక్రొవ్వాఁడి మాయానిధుల్
బహురూపంబులు పన్నగాఁదిరుగరే బ్రహ్మేంద్ర చంద్రార్కులన్[1]. ఆ ౫

కృతిప్రారంభపద్యములోనే. 'వ్రాయుటకు' బదులుగా 'వ్రాసుటకు' అని అపప్రయోగముండుటచేత-బహుశః ఈ కావ్యమప ప్రయోగ సహితమని లేఖకులు వ్రాయలేదేమో ? బాలవ్యాకరణసాధ్యముకాని ప్రయోగములెన్నో పూర్వ కవులు చేసియున్నారు. వీరేశలింగముగారే, ఱమ కవులచరిత్రలోని కవినిగూర్చి వ్రాయునప్పుడు-పై ప్రయోగమునుగూర్చి ప్రత్యేకముగా వ్రాసియున్నారు. ఇట్లే రఘునాథతొండమాన్ నాయకుడు, రాజకవి, తన పార్వతీపరిణయమున-"శ్రీమల్పర్వత రాజకన్యనువరించేవేళ" అని మొదటనే ప్రయోగించి యున్నాడు.

---

1. ఇంతవఱకే యీప్రబంధమున పద్యములు లభించినవి. ఇవి కందుకూరి వీరేశలింగం పంతులుగారి కవులచరిత్రనుండి గైకొనఁబడినవి. ఆంధ్రకవుల చరిత్ర మూడవ భాగము-57. అంగర నృపింహకవి. పుటలు 201-264. ఇందీనాడు వాఙ్మయచరిత్ర క్కెని కొంతమంది కవులు గలరు.

అంతమాత్రముచేత వానిని మనము విస్మరింపరాదు. అవిమంచి విశిష్టతగల రచనలు-రాజరాజ్యాభిషేకము. అట్టి ప్రశస్తరచన- కాబట్టియే మన సంకలనకర్త యిందుండి రెండుపద్యము లుదాహరించినాడు, ఆనాడువీరేశలింగముపంతులుగారు- తమకవులచరిత్రలో నీగ్రంథమునుండి పద్యములుదాహరించినందువలన, గ్రంథము లభ్యముకాకపోయినను - గ్రంథస్వరూపమునైన నీనాడెఱుగగలుగు చున్నాము. అందున కాంధ్రసాహిత్యప్రపంచమువారికెంతో కృతజ్ఞతచూపవలసి యున్నది.

పొన్నాడ పెద్దిరాజు
(క్రీ. శ. 1550 కి ముందు)

ప్రద్యుమ్నచరిత్ర

65 గీ. రాయుచున్న ఘనపయోధరములు గల్గి
నడుములొక కొంతబియలయి బెడఁగు మిగిలి
చూడనొప్పారు రేఖల సొంపు మెఱసి
కోటకొమ్మలుమరు వీటి కొమ్మలట్ల.

ప్రబంధరత్నావళి—206.

113 చ. లలితలతాంత పల్లవశలాటుఫలాంకిత భూజరాజిసం
కులబహుచిత్ర వర్ణపటుకూటపటీపటలంబుగా లతా
మిళితవిలాసులై చెలువుమీఱఁ బురీవనముల్ జగజ్జయా
కలితరమాభిరామ నవకామ మహాశిబిరంబులో యనన్.

ప్రబంధరత్నావళి—207.

పొన్నాడ పెద్దిరాజు ప్రద్యుమ్నచరిత్రనుండి 189 నుండి 210 వఱకు 21 పద్యములు ప్రబంధరత్నావళిలో నుదాహరింపబడినవి.

పురాతనచరిత్రము

57 క. చీటికిమాటికి వెలువడి
హాటకమయవప్రమెక్కి యహికన్యలు మి
న్నేట విహరింతు రనినను
గోటపొడవుఁ బరిఖలోఁతు గొందియెపొగడన్.

కవిపేరు తెలియరాలేదు.

ప్రబంధరత్నావళి—522 ప.

వెన్నెలకంటి వేంకటాచలకవి.

శ్రీకృష్ణవిలాసము

654 సీ. ఆకాశనదియని యనిమిషాంగనలెల్ల
వేడుకతో జలక్రీడసలుపఁ
బాలమున్నీరని పంకజనాభుండు
ఫణిశయ్యఁ గావించి పవ్వళింపఁ
బాదరసంబని మోదించి సిద్ధులు
మించిఘటంబుల నించుకొనఁగ
యమృతంపుసోనని యఖిలామరశ్రేణి
చెలఁగి పానంబులు సేయుచుండ

గీ. వెల్లివిరియుచు నుబ్బుచు విశదకాంతిఁ
బొదలుచును దివ్యమగుచును భూరిమహిమ
నఖిలజీవుల కానంద మతిశయిల్ల
నచ్చవెన్నెల విమలమై పెచ్చు పెరిగె

ఈ కవి రచించిన కృష్ణవిలాసమునుండి ఒక్క పద్యమీ సంకలనమున నుదాహరింప బడినది. వేంకటాచలకవి కావ్యము కృష్ణవిలాసమును కవిగారు, క్రీ. శ. 1908 నాటికే యెఱుగుదురు. వారిందుండి ప్రబంధమణీ భూషణోదాహృత పద్యమేగాక యీక్రింది పద్యమును కుమారసంభవ ప్రథమభాగానుబంధము 12 వ పుటలో పేర్కొన్నారు.

సీ. నిజరూపరేఖల నెలఁతల వలపించు
చాతురిగల భద్రజాతివిటులు
వలసినధనము నవ్వారిగా నొసఁగుచుఁ
దరుణులఁగరఁగించు దత్తవిటులు
మణిమంత్రములచేత నణుమధ్యలగరంచు
మగటిమిగలకూచి మారవిటులు
పలరాజు కళలండు నెలవులు భేదించి
సతులఁదేలించు పాంచాల విటులు

గీ, వరుససందఱు దమజాతివారి వారి
జాతవదనలఁగూడి సంజాతమదన
కదనకేళీ విహారసంపదలఁ బొదలి
మెదలుదురు పీటనధిక సమ్మదము లొదవ.

వేంకటాచలకవి చరిత్రమును ప్రథమముగా క్రీ. శ. 1893 లో కవి జీవితములలో తెలుపబడినది[1]. అందు వేంకటాచలకవి చరిత్రయే గాక, "కవిత పుట్టిల్లు వెన్నెలకంటియిల్లు" అని ప్రఖ్యాతిగన్న వెన్నెల కంటి వంశీయుల కృతులు-వారిచరిత్ర-వారి వంశావళియు నీయబడినవి-ఈకవి చరిత్రము కవిజీవితములలోతప్ప కందుకూరి వారి ఆంధ్రకవుల చరిత్రలోలేదు. ఆంధ్రవాఙ్మయచరిత్రమున కత్యంతోపయుక్తమైన యీ వెన్నెలకంటివారి వంశవృత్తాంతము దెలుపుచు కృష్ణవిలాసమును గూర్చి వివరించుచున్నాను-వెన్నెలకంటి కవులలో వేంకటాచలకవి కడపటివాడు.

ఈతని కాలము నిర్ణయించుటకు, కృష్ణవిలాసమువగల సంస్కృతాంధ్రకవిస్తుతి తోడ్పడును-దానిని మొదట తెలిపెదను.

- కవిస్తుతి -

సీ. కాళిదాసుని దిక్కుకవి నన్నపార్యుని
భారవి భవభూతి పాండుసుకవి
మల్లాణు బిల్లాణు మాఘు మయూరుని
చోరుని వాచనసోముభీము
పింగళిసూరన్న పెద్దనామాత్యుని
పొలుపొంద బొమ్మెర పోతరాజు
వంచేటి రంగన్న భాస్కరమంత్రిని
వెల్లంకి తాతప్ప మల్లిభట్టు

---

1. కీ. శే. గురుజాడ శ్రీరామమూర్తి, పురాణకవులు-28. వెన్నెలకంటి వేంకటాచలము-పులు 681-694. (1893, 1915, 1925 ముద్రణలు).

చూ. సమగ్ర ఆంధ్రసాహిత్యం. 10వ సంపుటం. ఇతరకవులు 9 పుట 8 248-251.

గీ. మహిమమీఅంగ నాస్థానమండపముల
సకలరాజులచేతను సన్మతింప
బడినసుకవులనండఱి బ్రస్తుతింతు
నింపుమీఅంగగృతిరచియింప బూని.

పై పద్యమున తెలుగు కవులు, సంస్కృత కవులు కలిపి స్తుతింప బడిరి. ఇది పూర్వకవిస్తుతి సంప్రదాయముకన్న విలక్షణము. పూర్వకవులు తెలుగు కవులను, సంస్కృత కవులను వేఱ్వేరు పద్యములతో స్తుతించిరి. ఇందలి తెలుగుకవులు కాలక్రమమునన్నిట్లుందురు–

1. నన్నయ.
2. భీముడు–వేములవాడ భీమకవి.
3. తిక్కన.
4. వంచేటి రంగన్న–రంగనాథుడు–ద్విపద రంగనాథరామాయణకర్త.
5. భాస్కరమంత్రి– పద్యరామాయణకర్త.
6. నాచన సోముడు.
7. బమ్మెర పోతన.
8. వెల్లంకి తాతన.
9. మల్లి భట్టు– ప్రౌఢకవి మల్లన.
10. పెద్దన– అల్లసాని పెద్దన.
11. పాండుసుకవి–పాండురంగ క్షేత్రమాహాత్మ్యకర్తయగు తెనాలిరామకృష్ణుడు.
12. పింగళిసూరన.

పింగళిసూరన క్రీ. శ. 1560 ప్రాంతమువాడు కాబట్టి వేంకటాచలకవి క్రీ.శ. 1600 ప్రాంతమువాడు. కాని యింకను నీ కవికాలము సూక్ష్మముగా నిర్ణయింపవచ్చును. వేంకటాచలకవి పెదతండ్రి తిప్పయ తెట్టుసంస్థానాధీశుడగు వేజెళ్ల కృష్ణమరాజుచే కరణికమును సంపాదించెను– కృష్ణమరాజు క్రీశ. 1636 మొదలు 1678 వఱకు సంస్థానమును పరిపాలించెను– కరణికము సంపాదించిన

తిప్పయ్య సోదరుడు- జగ్గనకుమారుడే వేంకటాచలకవి కాబట్టి యీతనికాలము క్రీ.శ. 1580 ప్రాంతమని నిశ్చయింపవచ్చును.

వేంకటాచలకవి కృష్ణవిలాసకృత్యవతారికలో వెన్నెలకంటివారిలో కవులను కృతులనుగూడ పేర్కొన్నాడు. ఈ గ్రంథమలభ్యము కాబట్టి కవి జీవితములనుండి పద్యముల నుదాహరించుచున్నాను-

(1) వెన్నెలకంటి సిద్ధన-జక్కన
విక్రమార్కచరిత్ర కృతిపతి-

ఆ. విక్రమార్కచరిత వేడ్కతోనందిన
సిద్ధిరాజు జగిత్ర్పసిద్ధిరాజు
అతని పెద్దతండ్రియైన సూరపరాజు
పరమశైవశాస్త్ర పారగుండు.

(2) వెన్నెలకంటిసూరన
విష్ణుపురాణకర్త

పై పద్యమున చెప్పబడిన సూరపరాజు పౌత్రుడు- సూరన.

చ. సురుచిర సద్గుణాఢ్యుడగు సూరసుధీమణి సంభవుండు శ్రీ
హరిపదసేవకుండమర నార్యుడు పుత్త్రులగాంచెమువ్వురన్
స్థిరచరసచ్ఛవిశ్వశుభశీలుడు సూరపమంత్రి, చంద్రశే
ఖరబుధవర్యు ధీవినయకర్ముడు తిర్మలమంత్రిసత్తమున్.

ఈ సూరనగూర్చి "యాదవసేనము" అనుగ్రంథమున విశేషముగా గలదట- కాని యది దొరకలేదు-

క. వీరలు మువ్వురలోపల
సూరపవిఖ్యాతయశుడు సుకవిస్తుతుడై
యారయ విష్ణుపురాణము
ధీరతదెనిగించె నధికతేజమెలర్పన్.

సీ. సూరప కాంతిచే సూర్యప్రికాశుండు
వేదాదివిద్యల వెలసినాడు

విష్ణుపురాణంబు వేడుకఁదెనిగించి
విమలయశంబున వెలసినాడు
రావూరిబసవన్న రమణతో నిచ్చిన
యలమొగుళ్లూరగ్రహారమందె
వెలుగోటితిమ్మభూవిభునిచేఁగొనియెదా
నాందోళికాచ్ఛత్రిమగు పదవిని

గీ. కవితపుట్టిల్లు వెన్నెలకంటి యిల్లు
ననెడి పౌరుషనామధేయంబు నిలిపె
సరసగుణములు గలిగిన సాధుసుకవి
మానవీయుడు సూరనామాత్యవరుడు.

(3) చంద్రశేఖరుఁడు

ఆ. పరగగ్రిద్దలూరు బాల జోస్యులువేడఁ
జంద్రశేఖరయ్య జగతిలోన
దత్తవృత్తిగొనియె దగఁ బ్రసిద్ధికినెక్కి
మొదలిపేర సతఁడు బొదలుచుండె.

(4) వెన్నెలకంటి వెంకయ్య

గీ. ఘనులనేగురి లోపల గంగరాజు
అతనిపుత్రిడు వెంగన యనెడివాడు
సరసుఁడైనట్టి వేజెళ్ల సర్వఘునుని
మంత్రియైయెయొప్పె రాజసన్మానమునను.

సీ. వేజెళ్ల సర్రిజు విభవాదిపత్యంబు
వూనిన సర్వజ్ఞ పుణ్యమూర్తి
పొలుపొందనాకృష్ణభూపాలు బాలుని
దొరఁజేసికొని కార్యమరసి నడిపె
శ్రీరంగరాయలచే నొప్పుఁగొని తెచ్చి
పంచవన్నెలడాలు పరఁగఁజేసి
కొండవీటి సరద్దు గుడ్లూరిదనుకను
నేలించెకృష్ణభూపాలు నెమ్మి.

తే. సకల పర్జ్ఞానదక్షుఁడై జనులఁబోర్చి
రాజసన్మానములచేతఁ దేజములఁ దె
బంధుజనముల సకలసంపదలఁ దనిపె
మహితయశుఁడగు వెంగయ మంత్రియపుడు.

గీ. సకలపర్జ్ఞావిచక్షణశాలియైన
వేంకటయ్య సాటివారిని వినఁగలేము
దానశీలుండు నిరతాన్నదానపరుఁడు.
పరగ నలడుండె నా భీమవరమునందు.

5. రంగప్ప

క. రంగప్ప రూపసంపద
రంగప్పఁడు బుద్ధి సమరరాట్ప్రతిముండౌ
సంగరవిజయుఁ డుదారుఁడు
రంగుగ నాగోలుకొండరాజులు మెచ్చన్.

6. రామన్న

సీ. రామన్న[1] మర్యాదరామన్న వేఁజెల్లఁ
నారాయణేంద్రుండు గారవమునఁ
జనువీయ నాయన సంస్థానకర్తయై
పారించుఁబర్జుల సంపదలఁ బొదల
గోలుకొండ పజీర్లకూడి దుర్గాలపై
ముత్తిక హత్తించి మొత్తి మొత్తి
రడుమన్నెసర్దార్లవడి చెడఁగాఁగొట్టి
రాజుల మెచ్చులు రమణ నందె.

గీ. పొదిలి లింగప్పతోఁగూడి భూములెల్లఁ
గొట్టి విప్పర్ల కిన్నెంబుఁదెట్టి మించె
కలియుగంబున నెన్నెలకంటి రామ
మంత్రికిని నీడులేరని మహికి నెక్కె.

---

1. ఈ రామన్నమంత్రియే, 'మర్యాదరామన్న' యని దక్షిణదేశమున ప్రసిద్ధికెక్కిన మంత్రి. ఈతని బుద్ధివిశేషము తెలుపుకథలు-"మర్యాదరామన్నకథలు" అనుపేర ముద్రితములైనవి. ఇవి తమిళభాషలోనికి భాషాంతరీకరింపబడినవి.

7. తిప్పన్న

గీ. పరగ వేజెళ్ల కృష్ణభూపాలు కరుణ
కరణమన నేర్పుమీఱంగ ధరణిపర్జిల
నడసి పాలించి శుభముల నలవరించి
మించి బంధుల౯ జాల౯ బోషించెనెలమి.

పైవంశావళిలోని వివరములనుబట్టి వెన్నెలకంటి వారిలో కవులే కాక, రాజకీయవేత్తలు, లౌకికాధికారములు నిర్వహించినవారును కలరని తెలియ గలదు. ఇందెన్నియో చారిత్రికాంశము లిమిడియున్నవి. అవి నేటి చరిత్రల కెక్కలేదు.

కృతికర్త గురువు

ములు౯గు లింగనారాధ్యుడు

వేంకటాచలకవి తన గురువును నిట్లు మూడు పద్యములలో స్తుతించి నాడు—

క. ములు౯గు గురులింగమూ ర్తికి౯[1]
బొలుపుగ శిష్యుండ నభవపూజాపరు౯డై
యెలమి నష్టాంగయోగము
లలవడి తన్మయత నొంది యానందించున్.

చ. యమనియమాదియోగము లహర్నిశమున్ సలుపంగ౯గొంత చి
త్తము విమలత్వమొంది వితతస్ఫురితేంద్రియజాలభీషణా
క్రమమడగంగ౯ బూర్వఘనకల్మషదూరత చేయనంత త
త్త్వము మదినా౯ట౯గా౯ చనదు భావమునన్ గనియెన్ సదాశివున్.

గీ. అట్టిని౯గూర్చి జలదంకిపట్టణమున
నున్న జానకిరామేశు౯ డొయ్యనొయ్య౯
బలికె నీచేత నుడువగా౯బడినకృతికి
నన్ననధినాథు౯ జేయుమటన్న నలరి.

---

1. ఈ ములు౯గు గురులింగనారాధ్య విరచితమైన బ్రహ్మోత్తరఖండము అనునైదాశ్వాస ముల ప్రబంధము తంజావూరి పుస్తకశాలలో గలదు— సంఖ్య 197.

- ఆశ్వాసాంతగద్య -

ఇది శ్రీ మదుమామహేశ్వరవరప్రసాదలబ్ధ శంకరభజనానంద ములుఁగు గురులింగార్యపాదారవిందధ్యానపరాయణ హరితసగోత్ర సుజనవిధేయ జగ్గనామాత్యపుత్ర వెన్నెలకంటి వేంకటాచల నామధేయప్రణీతంబైన-కృష్ణ విలాసంబను మహాప్రబంధంబునందు...ఆశ్వాసము.

ఇప్పటికి, దెబ్బదేండ్లక్రింద గురుజాడవారీ కృష్ణవిలాసమునుండి 14 పద్యము లుదాహరించి వంశవిశేషములు తెలుపకపోయి యుండిన యెడల-నేడాగ్రంథము మనకు లభ్యముకాలేదు కాబట్టి-ఈపద్యములుకూడ మనకు లభింపక పోయి యుండును. పై 14 పద్యములతోపాటు కవిగారుదాహరించిన పద్యము-ప్రబంధమణిభూషణపద్యము కలిపి 16 పద్యములు మనకు కృష్ణవిలాసమునందు లభించినవన్నమాట-

ఈనాడుమనము ఒక్కొటి పురాణమని త్రోసివేయుచు, పరిగణింపకున్న గురుజాడవారి కవిజీవితముల యందెన్ని యపూర్వవిషయములున్నవో తెలుపు టకే- యింతదూరము దీనినిగూర్చి వ్రాయవలసి వచ్చినది.

వెన్నెలకంటివారి వంశీయులలో, విక్రమార్క-చరిత్ర కృతిపతికి పూర్వుడైన వెన్నెలకంటిఅన్నయ 1షోడశకుమారచరిత్ర రచించినాడు- అది యీనాడు కొంతభాగము లభ్యమైనది, ముద్రితమైనది.

షోడశకుమార చరిత్ర-పై వేంకటాచలకవి యిచ్చిన వంశావళీవివర ములతో-

"వెన్నెలకంటికవికుటుంబము-కృతులు".

అను విషయమై-సాధికారమైన పరిశ్రమగ్రంథము-వెలువడవలసిన యావశ్యకత గలదు. అట్టిది వెలువడిన నాంధ్రవాఙ్మయచరిత్రకు సాహితీ విమర్శకు నదిమిక్కిలి దోహదము చేయగలదు. అట్టి పరిశ్రమకు సాధనములలో నొకటి వేంకటాచలకవి వంశవృక్షము-గురజాడవారి కాలనిర్ణయముతో గూడ నిందు పొందుపఱచు చున్నాను-

---

1. షోడశకుమారచరిత్రనుండి శబ్దరత్నాకరకారులు ప్రయోగములుదాహరించినారు. ఈ గ్రంథమాంధ్రసాహిత్యపరిషత్తు (కాకినాడ) వారు ప్రకటించినారు (1936).

విష్ణుపురాణకవి యగువెన్నెలకంటి సూరనయొక్క సంపూర్ణ వంశావళి

హరితసగోత్రము లో

సూరనసోమయాజి (రాజేంద్రచోళనికాలీనుడు)

కొడుకు (పేరులేదు)

సిద్ధనమంత్రి

భాస్కరుడు లేక సూర్యుడు	రెడ్డిఅనవేమ భూపాలుని కాలీనుడు.
ఆదిత్యుడు(అమరన్న)	జన్నయమంత్రి(దేవరాయనికాలీనుడు)
	సిద్ధయ్యమంత్రి {పైరాజుకాలీనుడే.విక్ర మార్కచరిత్రకృతిపతి} భైరవ మంత్రి
నారయ్య లేక సూరన్న	ఇరుడువిష్ణు పురాణకవి
	చంద్రశే ఖరుడు.
	తిరుమ లయ్య.

భైరవుడు పిన్నమరాజు

వెన్నెలకంటి లక్ష్మన్న

గంగన బాచిరాజు పెద్దవెంకన్న చిన్నవెంకన్న చక్రప్ప బాలమరాజు

సూరన్న అనంతుడు రామకృష్ణయ్య గంగయ్య కందయ్య

సూరపరాజు రామన్న లంగయ్య ఉదయగిరి వెంకన్న

తిప్పన్న జగ్గన్న

వేంకటాచలకవి సుబ్బన్న నరసన్న

(కృష్ణవిలాసము రచించెను.)

వెన్నెలకంటివారి కాలనిర్ణయము

విష్ణుపురాణము, క్రమార్కచరిత్రము, కృష్ణవిలాసమునను మూడు గ్రంథములలో వివరింపబడిన వెన్నెలకంటివారి కాలము నాయా గ్రంథములలోని యాధారములంబట్టి చేసిననిర్ణయము. ఎట్లున్నను.—

శా. స. మొదలు—శా. స + వరకు.

౧. సూరనసోమయాజి	...	౧౦౩౦ — ౧౦౮౦
౨. ఇతనికొడుకు	...	౧౦౮౦ — ౧౧౩౦
౩. ఇతనికొడుకు సిద్ధమంత్రి	...	౧౧౩౦ — ౧౧౮౦
౪. ఇతనికొడుకు భాస్కరుడను సూర్యుడు, జన్నమంత్రియు వీరిలో భాస్కరుడు దనవేమారెడ్డిపేరఁ గృతుల నిచ్చె.	...	౧౧౮౦ — ౧౨౩౦
౫. వీరిలో జన్నయకుమారుడు సిద్ధమంత్రి	...	౧౨౩౦ — ౧౩౦౦
౬. వీరిలో భాస్కరుని మనుమఁడగుసూరన్న (విష్ణుపురాణకవి)	...	౧౩౦౦ — ౧౩౪౦
౭. ఈసూరనవికొడుకు వెన్నెలకంటి ౮. ఇతనికొడుకు చద్రప్ప ౯. ఇతనికొడుకు గంగయ్య	....	వీరిలో నొకరిక్కరికేఁబది సంవత్సరముల వంతున మువ్వురికిని నూట యేఁబది సంవత్సరములు ౧౩౪౦ + ౧౪౦ = ౧౪౮౦
౧౦. ఇతనికొడుకు వెంగయ్య	....	౧౪౮౦ లకుఁ బూర్వమును బదమూఁడుగూడ నున్నాడు.
౧౧. ఇతనికొడుకు రామమంత్రి	...	౧౪౮౦ — ౧౪౪౦
౧౨. ఇతనికొడుకు జగ్గన్న	...	౧౪౪౦ .... ౧౬౦౦
౧౩. ఇతనికొడుకు వేంకటాచలపతి	...	౧౬౦౦ మొదలు ౧౬౪౦

8. లభ్యగ్రంథములు-అముద్రితములు.

నారన సూరన

ఉదయనోదయము

222	మ.	పునరుజ్జీవనమంత్రముల్	... 2_28
384	చ.	గుణములప్రోక	... 4_2

416 చ. ఒడవినకిన్క- ... 4-10
461 ఉ. కోలుకొనంగలేని ... 1-164
462 మ. అని చిత్తంబున ... 1-165
463 సీ. ఆరాజముఖి ... 1-171
464 కా. ప్రాలంబంబుల ... 1-172
465 ఉ. అదములోన ... 1-173
466 ఉ. చేతివిలాసపద్మమున ... 1-174
467 ఉ. హారము లెవ్వఁడైన ... 1-175
468 ఉ. నిక్కము నిద్రవోయె 1-176
469 మ. అని కోర్కుల్బహు 1-177
470 సీ. కనుమూసి కలనిశఁ ... 1-178
472 మ. తను నిద్రాసుఖ
771 మ. సవిలాసాలసయాన
772 కా. లీలందోడ్కొనివచ్చి
773 ఉ. ఒగకనుండ
783 మ. అవిలాసాలసవిక్రమం

-నారన సూరన -

నారనసూరన-ఉదయనోదయమును సంపూర్ణముగా నైదాశ్వాసముల గ్రంథముగా రచించి చనిపోయెను. సూరన కుమారుడు నారన చనఁజంద్రికృతిని లోకములో ప్రకాశింపజేయుటకు-ముడియము భాస్కరపంత్రికా కావ్యమును కృతినిచ్చి-అవతారికాశ్వాసాద్యంత పద్యములనైదింటిని రచించి, గ్రంథమునకు సంపూర్ణత చేకూర్చెను[1].

---

1. మన కవులచరిత్రలలో నిట్టి సంఘటనలు క్రొత్తలుకావు. తెనాలి రామకృష్ణకవి మనుమఁడు. రామకృష్ణకవి ఘటికాచల మాహాత్మ్యమను కృతిని మాత్రమే రచించి కీర్తిశేషుడుకాగా, ఆగ్రంథమును పట్టుకొనివచ్చి, వెంకటగిరి కవీంద్రునిచే, అవతారికాశ్వాసాద్యంత పద్యములను రచియింపజేసి-ఛంద్రోజీఅను మహారాష్ట్రరాజున కంకితము గావించి, ప్రకాశింపజేసెను.

ఇట్లే హరిభట్టు ఉత్తరనారసింహపురాణము-హరిభట్టుకుమారుడు రాఘవ భట్టు-అవతారికాశ్వాసాద్యంత పద్యములు రచించి క్రోలుగంటి రంగనకు కృతినిచ్చెను.

ఈ పుడియము భాస్కరమంత్రి-విజయనగరరాజ్యాధీశుడగు అచ్యుత దేవరాయల కాలమున క్రీ. శ. 1535 లో కొండవీటిదుర్గము పాలించిన రామయభాస్కరుని మంత్రి. కాబట్టి-నారన కాలము క్రీ.శ. 1530. తండ్రికి కొమారునికి 30 సంవత్సరములంతర ముండును గాన సూరన క్రీ.శ. 1480 ప్రాంతము వాడై-నందిమల్లయ మంటసింగయ కవుల సమకాలీనుడై యుండును. సూరనయే వనమాలివిలాసము రచించెను-అది కొండూరి అక్కయ చండనాథున కంకితము-అది పూర్తిగా లభ్యముగాలేదు-ఉదయనోదయము పూర్తిగా లభ్యమగుచున్నది. ఈ ప్రశస్త ప్రబంధముద్రణకు రామకృష్ణకవిగారే మొదట ప్రయత్నించిరి.[1]

ప్రస్తుతము-ఈ ఉదయనోదయమును నేను పరిష్కరించి,సుసంస్కృత ముద్రణముగా వెలయించుటకు ప్రాతప్రతిని సిద్ధముచేసి యున్నాను. దీని ముద్రణావశ్యకతను గూర్చి యిదివఱకే లోకమునకు తెలిపితిని.[2] వాఙ్మయ చరిత్ర కింతవఱకు నెక్కక పోవుటచేత దీనిని గూర్చి తెలుపుచున్నాను.

---

1. శ్రీ కవిగారివద్ద ఉదయనోదయము ప్రాతప్రతి యుండెడిది. వాసు క్రీ.శ. 1912 లో భైరవకవి శ్రీరంగ మాహాత్మ్యము ముద్రించినప్పుడు తాము విస్మృత కవుల కీర్తిక్రింద ప్రకటించిన పూర్వకవి కృతులలోనిదియు గలదు. దానియందు వారిట్లు వ్రాసియున్నారు.

9.	ఉదయనోదయము	(అచ్చులో నున్నది)
10.	ఐరావతచరిత్రము	,,
11.	డిండిమప్రహసనము	,,
12.	రఘునాథరామాయణము	,,
13.	సాంబోపాఖ్యానము	,,
14.	ముద్రామాత్యము	,,

కాని కవిగారుదయనోదయము ప్రకటింపనేలేదు. ముద్రామాత్యమును ప్రకటింపలేదు. ఐరావతచరిత్రమును మాత్రము Journal of Sri Venkateswara Oriental Institute 4వ సంపుటములో కవిగారే ప్రకటించిరి.

2. పూర్వ గ్రంథములు పునర్ముద్రణావశ్యకత-భారతి-జూన్ 1952.

ఉదయనోదయము

"ఆంధ్రవాఙ్మయమున నతిప్రాచీనమగు బృహత్కథనుండి యితివృత్తము గ్రహించిన ప్రబంధములలో "ఉదయనోదయము" మొదటిది ఎడపటిది యని చెప్పవచ్చును. దీనికి తాళపత్ర ప్రతి[1] యొక్కటి మాత్రమే తంజావూరి పుస్తకశాలలోగలదు. ఈ ఉపయనోదయమును గూర్చి తొలుత నాంధ్రవిద్వల్లోకమున కెరిగించినవారు కీర్తిశేషులు శ్రీ మానవల్లి రామకృష్ణకవి మహోదయులు[2] నేటివరకు నముద్రితమై నిలిచియున్న యీ గ్రంథమును గూర్చి తెలుపుటయే యీ వ్యాసోద్దేశము.

ఉదయనోదయము అయిదాశ్వాసముల ప్రబంధము. దీనిని రచించిన కవి నారన సూరన—సూరన కథాప్రారంభము నుండి యైదాశ్వాసముల గ్రంథము రచించి. యవతారిక వ్రాయకుండగనే—అసగా నెవ్వరికి కృతి యీయకుండగనే మరణించెను. సూరన పుత్రుడగు నారన, ముడియము భాస్కర మంత్రియను సచివుని ప్రేరణమున, నవతారికాభాగము, ఆశ్వాసాద్యంత పద్యములు రచించి గ్రంథము నాతని కంకితమిచ్చెను. కృతిపతియగు భాస్కర మంత్రి "స్వరమేళ కళానిధి" అను సంగీతశాస్త్ర గ్రంథమును రచించిన ప్రసిద్ధ విద్వాంసుడును, అళియరామరాయల దండనాథుడును, కొండవీటి పరిపాలకుడును నగు తోడరమల్ల, బయకాని రామయామాత్యుని క్రింద యుద్యోగి. రామయామాత్యుని శాసనములు క్రీ.శ 1530 ప్రాంతమున లభించుటచేతను, అప్పటికీ గ్రంథము రచించిన సూరన—దివంగతుడగుటచేతను క్రీ.శ. 1500 ప్రాంతమునకు ముందుగనే నీ యుపయనోపయము రచితమై యుండును

ఈ ప్రబంధరచన శ్రీ కృష్ణదేవరాయలవారి రాజ్యారోహణమునకు ముందుగానే సాగినది. ఇందలి కవితారచనయు బహు ప్రశస్తమైనది. శ్రీనాథమహాకవి రచనమును పుణికి పుచ్చుకొన్నట్లుండును. ఇట్లయ్యును సింత దనుక నిది వెలుగులోనికి రాకపోవుట సాహిత్యోపాసకుల దురదృష్టము.

కథాసంగ్రహము

కౌశాంబియను పట్టణమును సహస్రానీకుడను రాజు పరిపాలించుచుండెను. అతని మంత్రి యుగంధరుడు — సేనానాయకుడు సుప్రతీకుడు — ఒకనాడు

---

1. తంజావూరి పుస్తకాల సంఖ్య 137.
2. భారతి—సం 5. సం 1. (1928) పుష్పాంజలి—ఉదయనోదయము.

సహస్రానీకుడు నిండుకొలువుండగా, ఇంద్రుని యాదేశమున మాతలి రథముతో గూడ నచటి కరుదెంచెను. సహస్రానీకుడు మాతలిని సాదరముగ సంభావించి ఆతడు వచ్చిన కార్యమునుగూర్చి యడిగెను. మాతలియు, దేవేంద్రుడు సహస్రానీకుని తన లోకమున కాహ్వానించెననియు, నందుచే నాతని దోడ్కొనిపోవుటకు వచ్చితిననియు విన్నవించెను. వెంటనే సహస్రానీకుడు మాతలితో బయలుదేరి స్వర్గలోకముజేరి—యింద్రుని సందర్శించెను.

ఒకనాడు నందనోద్యానమున నింద్రుడును, సహస్రానీకుడును విహరించుచుండగా నింద్రు డిట్లనెను. "నృపోత్తమా! నీకొక శుభవార్త దెలిపెదను వినుము. సాకేతరాజధానిని కృతవర్మడనురాజు పాలించుచున్నాడు. ఆతనికి మహాసౌందర్యవతియగు మృగావతి యను కన్యక గలదు. ఆమె కిప్పుడే యౌవనోదయమైనది—ఆమె మానవకన్య గాదు. అలంబుస యను నప్సరసయే శాపవశమున భూలోకమున జన్మించినది. ఆమె నీకు భార్య కాగలదుసుమా! ఆమె శాపవృత్తాంతమును వినుము; "ఒకనాడు పరమేష్ఠి కొలువునకు అలంబుస యను నప్సరస వచ్చెను. ఆమె వలువ తొలగి యూరు మూలము కాననయ్యెను. తక్కినవారు ప్రత్యవాయభీతిచే కన్నులు మూసికొన్నను విధూముడను వసువు సాభిలాషుడై చూచెను. బ్రహ్మయది యెరింగి వారిరువురను మానవులై జన్మింప శాపమొసగెను. అలంబుసయే మృగావతి—విధూముడవే నీవు. కావున నీకిక శుభము గలుగును. ఇట్లు చెప్పి మాతలితో గూడ సహస్రానీకుని నింద్రుడు వీడ్కొలిచ్చి పంపెను. ఇంద్రుని మాటలు వినినప్పటినుండియు సహస్రానీకునకు మృగావతిపై మోహము రేకెత్తసాగెను. అంతకంతకు నది యగ్గలమై భూలోకమునకు వచ్చునపుడాత డేమియు గమనింపకుండెను. ఆ సమయమున మధ్యమార్గమున తిలోత్తమ లోకనోత్సవముగా విహరించుచుండెను. కాని సహస్రానీకుని దృష్టి మృగావతియందే లగ్నమై యుండుటచే తిలోత్తమను చూచియు చూడనట్లు మాటాడి మన్నింపకుండ యలక్ష్యముగ వెడలిపోయెను. తన్నవమానపరచెనని తిలోత్తమ భావించి కోపముతో నిట్లు శాపమొసగినది; "నీ హృదయములోనున్న మదిరాక్షిని పదునాల్గేండ్లు నీవు బాయుదువుగాత." కాని సహస్రానీకు డిది వినిపించుకొనలేదు. కౌశాంబి చేరి మాతలిని వీడ్కొలిపి, మృగావతీధ్యానపరాయణుడై అత్యంత విరహబాధ ననుభవించుచుండెను. రాజకార్యములన్ని యున్నట్లే యుండెను.

పరివారజనమున కేమి చేయుటకు దోచకుండ కళవళపడుచుండిరి. అట్టి సమయములో గగనమునుండి నారదుడరుదెంచెను. ఇది ప్రథమాశ్వాస కథ.

నారదుడు విచ్చేసినతోడనే సహస్రానీకుడు ప్రబుద్ధుడై యాతనికి నమస్కరించి విశేషము లడిగెను. నారదుడిట్లు చెప్పెను: సాకేతపురమును పాలించు కృతవర్మయను రాజునకు మృగావతియను కూతురు గలదు. యౌవన ప్రాదుర్భావమైన యామె యొకనాడు తన సౌధమున శయనించియుండగా కలలో నొక దివ్యపురుషు డొక చిత్రపటమున, నొక మనోహరరాజకుమారరూపము లిఖించి యామెకు జూపి "యీ పటమును జూడుము. ఇతడే నీకు భర్త యగును." అని చెప్పి యంతర్ధానమయ్యెను.

అంత మృగావతియు మేల్కాంచి, తన హృదయము చూరగొన్న పురుషునిపై మోహమున విరహబాధ ననుభవింపుచుండ నెచ్చెలులు శైత్యోప చారములు చేసియు, పెరవుగానక యామెను కారణమడిగిరి. మృగావతి తన యనుభవమును దెలుపగా నామె చెలికత్తె, త్రిభువనములయందుగల రాజ కుమారులను చిత్రించి, యామెకు జూపినది. అందు కౌశాంబి రాజగు సహస్రా నీకుని చిత్రమును చూచి యీతడే తనకు కలలో గాన్పించిన పురుషుడని తెలి పెను. ఆ వార్త సఖీజనము మూలమున కృతవర్మ దెరింగి, మృగావతిని నీకిచ్చి వివాహము చేయుటకు సంసిద్ధుడై యుండెను.

ప్రథమమున నీపు మృగావతియందు బద్ధానురాగుడవై యున్నమాట యింద్రుడెరింగి ఆమెకు నీయందు ననురాగము గలుగుటకు తన దూతమూలమున నీ చిత్రపటమును చూపెను. ఇది యంతయు నాతని పన్నాగమే. ఇక నీకు శుభము గలుగును అని నారదుడు వెడలిపోయెను.

అంత సహస్రానీకుడు తన మంత్రి యుగంధరుడు రాగా, నాతనికి నారదుడు చెప్పిన వృత్తాంతమంతయు తెలియజేసెను. యుగంధరుడు తక్షణమే యయోధ్యకు ప్రయాణసన్నాహముచేసి, ఆ పురముచేరి కృతవర్మకు తమ రాక దెలిపెను. కృతవర్మయు నానందభరితుడై మృగావతిని సహస్రానీకున కిచ్చి పెండ్లి కావించెను. మృగావతీసహస్రానీకులు కొంతకాలము భోగమనుభ వించిన పిమ్మట మృగావతి గర్భవతియయ్యెను. ఆమె గర్భగోళమున తేజో వంతుడగు కుమారుడు పెరుగుచున్నాడని జ్యోతిష్కులు చెప్పగా రాజానంద

భరితుడయ్యెను. ఆ సమయముననే మంత్రియగు యుగంధరునకు యౌగంధ రాయణుడను కుమారుడును, సుప్రతీకునకు రుమణ్వంతుడను కుమారుడును, కాస్త్రీకరకుమారునకు వసంతకుడనియు—ముప్పురు కలిగి వర్ధమాను లగు చుండిరి.

మృగావతి ఒకనాడు కుసుంభరాగముతో కూడుకొనిన సరోవరమున నోలలాడుటకు తనకు కోర్కెకలదని భర్తతో చెప్పెను. అంత సమస్త పరి వారముతో రాజు సరోవరము చెంతకు నామెను తీసికొనివచ్చెను. ఆమెయు సంతోషచిత్తయై చెలికత్తెలతో నందు జలకేళి సలుపుచుండెను. కొంతవడికి మృగావతి యలసటచెంది చెంతనున్న వేదికపైని సేద తీర్చుకొనుచు జుట్టు ముడివైచుకొనుచుండగా నిండారు నెఱ్ఱని దేహకాంతితోనున్న ఆమెను ఒక మాంస ఖండముగా భావించి, యొక విహగరాజామె నమాంతముగా నెత్తుకొని, యాకాశ వీథికి నడివేగమున వెడలిపోయెను.

రాజును, చెలికత్తెలును హాహాకారములతో చేయునది లేక పురమున కరిగిరి. విహగరాజును ఆమెను ఉదయాచలశిఖరమున నొక శిలాతలమున భద్రముగానుంచి తన దారిని వెడలిపోయెను. మూర్ఛాగతయైన మృగావతికి తెలివివచ్చిన తోడనే నలుప్రక్కలనుచూచి, భయభ్రాంతయై దుఃఖించుచుండెను. ఆ సమయమున జమదగ్నిమహర్షి యచ్చటికివచ్చి ఆమె యుదంతము నెరింగి తన పర్ణశాలయందు నిలిపి, సంరక్షించెను. నవమాసములు నిండిన వెనుక నామెకు నొక తేజస్వియగు కుమారు డుదయించెను. ఉదయాచలమున నుద యించినవాడు గావున నీతనికి "ఉదయనుడు" అని పేరని ఆకాశవాణి పలికెను.

జమదగ్ని మహర్షి పెంపువలన నుదయనుడు దినదినప్రవర్ధమానుడై సకలశస్త్రశాస్త్ర విద్యలునేర్చి, యౌవనవంతుడయ్యెను. ఉదయను డొకనాడు తన యాశ్రమోపాంతమున విహరించుచుండగా నొక ముసలి యూటవికుడు, తన భుజదండముచే నొక పామును చంపుటకు ప్రయత్నించుట చూచెను. పాముపై దయగలిగి యా యెరుకును చూచి సొమ్మొమ్మైన నిచ్చెదను, పామును విడువుమనెను. వాడును నుదయనుని వద్ద యాతని తల్లి తొడిగిన విలువగల కేయూరమునుచూచి, దానిని కోరెను. ఉదయనుడు దానినిచ్చి పామును రక్షిం

చెను. అంత నా భుజగము తక్షణమే పురుషరూపము దాల్చి యిట్లుదయనుని ప్రస్తుతించెను—

"ఆన్నా మున్ను ఖేచరు డురగమును రక్షించెను. నేడు నీవు నన్ను రక్షించితివి. నేను ధృతరాష్ట్రుడనెడి పన్నగరాజు కుమారుడను. కిన్నరుడను పేరివాడను. ఆటకొరకీ రూపము దాల్చి విహరించుచుండ నీ కిరాతుబారి బడితిని. నీకును నాకును సఖ్యమైనది రమ్ము" అని నాగలోకమునకు గొని పోయి యచ్చట లలిత యను తన సహోదరి నాతని కర్పించెను. ఉదయను డామెతో కొన్నాళ్లు సుఖింప, నామె గర్భవతి యయ్యెను. ఆమెయు విద్యాధరయై మింటికరిగెను. ఉదయనుడును, భూలోకమునకు వెడలెదననెను. కిన్నరుడు తన స్నేహచిహ్నముగా వాడిపోవని పుష్పహారమును, ఘోషవతి యను వీణను నుదయనున కొసగెను.—తన కొరకై వేచియున్న తల్లివద్దకు వచ్చి యుదయనుడు సుఖముగా నుండెను.

ఆటవికుడా బంగారు కేయూరమును కౌశాంబియం దమ్మబోగా, ధన గుప్తుడు దానిపై మృగావతి పేరుండుటగాంచి రాజుగారివద్దకు నాతని తీసుకొని పోయెను. సహస్రానీకుడు నాబోయ మూలమున నుదయనుడు, మృగావతియున్న చోటెరింగి, తన సమస్తపరివారముతో నచ్చటికి వెళ్ళుటకు సంసిద్ధుడయ్యెను. ఇది ద్వితీయాశ్వాస కథ.

సహస్రానీకుడు, జమదగ్ని యాశ్రమమునకు నేగి అచ్చటనున్న మృగావతిని, ఉదయనుని చూచి యత్యంతానందభరితుడై రాజధానికి తోడ్కొని వచ్చి ఉదయనునకి యౌవరాజ్యపట్టాభిషేకము చేసెను. ఉదయనుడు కొంత కాలమునకు రాజ్యభారనిర్వహణసమర్థుడుకాగా, సహస్రానీకు డాతనికి పట్టాభిషేకము చేసి తాను వానప్రస్థాశ్రమము స్వీకరించెను. ఉదయనునికి యౌగంధరాయణుడు, రుమణ్వంతుడు అను నిరువురు మంత్రులు గలరు. వారిరువురును ఉదయనునకు రెండు కన్నులవంటివారు. ఉదయనుడు, రాజ్యపరిపాలనయందు సమర్థుడయ్యు వీణావాదనవ్యసనపరాయణుడగుటచేత ఘోషవతి యను తన వీణను గొని వీథుల సంచరించుచు, నేనుగుల ముఖ్యముగా నాకర్షించుచు కాల క్షేపము చేయుచుండువాడు. ఇది మూడవ యాశ్వాస కథ.

చండసేనమహారాజునకు వాసవదత్తయను చక్కని కూతురు కలదు. ఆమె యౌవనవతియైన వెనుక యుదయనుని యుదంతమును విని, అతనియందు బద్ధానురాగయై యుండెను. ఉదయనునికి యీ సంగతి తెలిసి వాసవదత్తయం దనురాగమున్నను, చండసేనునకు తనకు వైరముండుటచేత యీ విషయమై యాతడు విశేషప్రసక్తి కలిగించుకొనలేదు. ఇంతలో చండసేనుడు స్వయంవరము చాటించి యనేకరాజుల నాహ్వానించెను. కాని వానవదత్త యెవ్వరిని వరింప లేదు. ఉదయనునందలి మోహముచే నామె వాడియున్నదని గ్రహించి, చండసేను డెట్లయినను వాసవదత్తను ఉదయనునకు సమకూర్చదలచి ఏనుగుల నాకర్షించు టయం దాతనికి మక్కువ కొవున ఒక కట్టి యేనుగు నిర్మించి, అందు వాసవ దత్త నుంచెను. ఉదయనుడును ఆ యేనుగు మనోహరరూపముచూచి, వీణ వాయించగా, యంత్ర మహిమచే నాతడు లోపలికి నాకర్షింప బడెను. అచ్చట వాసవదత్తకు వీణ నేర్పుచు కాలము గడుపు చుండెను. ఇది నాల్గవ యాశ్వాస కథ.

ఉదయనుని మంత్రియగు యౌగంధరాయణునకీ వృత్తాంతమంతయు దెలిసెను. రుమణ్వంతుని మూలమున నాతడు వారిరువురను, ఏనుగు గర్భము నుండి వెల్వడునట్లు చేసెను. కాని చండసేనుని సైనికులు వారిని బయలువెడల నీయలేదు. ఉదయను డొక్కడేయైనను నాతడు పరాక్రమవంతుడగుటచేత నెంత సైన్యసమేతులైనను వారి నొక్కమ్మడి చెల్లాచెదరు గావించి తాను తప్పించుకొని తన రాజధానిని చేరెను. వాసవదత్తయు తండ్రివద్దకు జేరెను. కొంతకాలమునకు వాసవదత్తకు ఉదయనునకును వివాహము జరిగెను. ఇది యైదవ యాశ్వాసమం దలి కథ.

మూలము

నారన సూరన తానీ కథ నెచ్చటనుండి గ్రహించెనో తెలుపలేదు. కాని యిది కథాసరిత్సాగరమున రెండవ లంబకమున నున్న ఉదయనుని కథావృ త్తాంతమే యని, యీ రెండును చదివిన వారికి తెలియగలదు. ఉదయనుని కథ కాళిదాసు కాలమునకు ముందే బహుప్రఖ్యాతమైనదని యాతని మేఘసందేశము మూలమున నెరుకపడుచున్నది. అట్టి యీ కథకు మూలమేది యని విచారింపగా నది బృహత్కథ యని తేలినది. కథాసరిత్సాగరము సంస్కృతభాషలో రచిత

మైనది. కాని బృహత్కథ గుణాఢ్య పండితునిచే ప్రాకృతభాషాభేధమగు పైశాచీ భాషలో రచితమైనది.

పైశాచీభాషలో తెలుగువారు పరిశ్రమ చేసిరనుటకు నన్నయ, నారాయణభట్టును గూర్చి చెప్పునప్పుడు "యస్సంస్కృత, కర్ణాట ప్రాకృతపైశాచికాంధ్రభాషాసు కవిశేఖర ఇతి ప్రథితః" అని చెప్పుటయే చాలును. ఇక బృహత్కథయు, ఘోషవతి యను వీణెయు నన్నెచోడుని కుమారసంభవమున బేర్కొనబడినవి. (12_215, 6_25). నన్నెచోడనికేగాక తిక్కనకు గూడ బృహత్కథనుగూర్చి గుణాఢ్య పండితునిగూర్చి తెలియును. గుణాఢ్యపండితుడు శాతవాహనమహారాజుకాలమువాడుగదా. రాజు గాథాసప్తశతి సంకలనము చేయుట చారిత్రకప్రసిద్ధవిషయము. నిర్వచనోత్తరరామాయణములో తిక్కన, శాతవాహనుని, గుణాఢ్య పండితుని గాథాసప్తశతి నిట్లు పేర్కొన్నాడు. దశమాశ్వాసము_ఆశ్వాసాంతపద్యము.

మాలిని. ధరణీ ధరణ దృప్యత్పార్థివార్భప్రకాండా
హరణపండితుం డుద్యద్గుణాఢ్యక్షితీంద్రా
ధరణ కరణ గాథాపండితోద్యత్సదా వి
స్ఫురణ చరణ నిత్యస్తుత్య లక్ష్మీకుఁ డుర్విన్. (10_162)

పై పద్యమున 'గుణాఢ్యక్షితీంద్రాధరణ' అనుచో గుణాఢ్యుడైన రాజు యొక్క—అనగా శాతవాహన మహారాజు యొక్క—అనగా శాతవాహన మహారాజుయొక్క యనియు, గుణాఢ్యపండితునియొక్క' అనియు నర్థద్వయము స్ఫురింపుచున్నది. గాథాపండిత అనుచోట గాథాసప్తశతి అనునర్థము సుగమమగుచున్నది[1]. ఇంతేకాక తిక్కన మనుచరిత్రని వర్ణించుచు—

---

1. ఉత్తరరామాయణమున తిక్కన ప్రవేశించిన పై విషయ మింతవరకు విమర్శకుల దృష్టికి రాకలేదు. ఇంకను మన ప్రాచీనకావ్యములను బహుసూక్ష్మముగా పరిశీలించిన నిట్టి విషయము లెన్నేని బయలుపడగలవు. ఈ నడుమనే తిక్కన కృతిని, నేనును, నా పెద్దబమారుడు శివసుందరేశ్వరరావును చదువు చుండగా నాతని కిది స్ఫురించినది. సాధారణముగా నాశ్వాసాంతపద్యము గొడవయే మన కవసరము లేదు. గ్రంథాంతమున నున్నవి యంతకంటె నెక్కుగవలసినది లేదు. అందెన్నియో విషయములు దాగియున్నవి. ఇట్లే ఇతర విక్రమార్కచరిత్రమునను నాశ్వాసాంతముల నెన్నో నూతన విషయములను చేయు చనుగొన్నాము.

"కవిహృదయ ముక
పత్రి స్తమాస్వాదనీయ రసికత్వ" (1-36)

వెలసెనని వ్రాసియున్నాడు. గాథాసప్తశతి-పెక్కు కవుల కృతులనుండి సంకలనమేగదా, దీనినిబట్టి తిక్కనయు బృహత్కథను, గాథాసప్తశతిని, శాలవాహన మహారాజు కవితను చక్కగా నెరిగినవాడని చెప్పనగును.

తెలుగు కావ్యములలోని కవిస్తుతులను మనము పరిశీలించిన తెలుగు కవులు సంస్కృతాంధ్ర కవులనేకాక, ప్రాకృత పైశాచీ భాషా కవులను కూడ స్తుతించినట్లు తెలిసికొన వచ్చును.

ప్రాచీనుడును ప్రశస్తకవియు నగు చిమ్మపూడి అమరేశ్వరుడు (క్రీ శ. 1350) విక్రమసేనము అను లన కావ్యమున, సంస్కృతకవిస్తుతిలో 'గుణాఢ్య' పండితుని స్తుతించి యున్నాడు.

సీ. భట్టనారాయణ భాషామహాదేవి
లబ్ధవర్ణుల కర్ణలబ్ధిజేయు
బాణవాగ్భామినీప్రసవమంజరి విశా
రదుల కలంకారరమను జేయు
రాజశేఖరు భారతీ జహ్నుకన్యక
సుకవీంద్రులకు భావశుద్ధి జేయు
మాఘవాణీ శిశుమారుతగతి సార
మతులకు రోమోద్గమంబు సేయు

ఆ. వె. అనియెఱింగి వారి యడుగులు దలచి న
మస్కరించి దండి మరి మురారి
వామనుని గుణాఢ్యు శ్రీమేంద్రు నిల నలం
కారవిదుల దలచి గౌరవమున (52)

ప్రబంధరత్నావళి (పుట 80)

పై పద్యమున 'గుణాఢ్యుడు' అలంకారికులలో జేర్చబడినవాడు కాని సంస్కృతమున 'గుణాఢ్యుడు' అను అలంకారికుడుగాని, కవిగాని లేడు. మరియు 'గుణాఢ్య-శ్రీమేంద్రు' అని గుణాఢ్యశ్రీమేంద్రుల నిరువురిని నొక్క

చోట పేర్కొనుటలో కూడ విశేషమున్నది. ఏలయనగా, గుణాఢ్య పండితుడు పైశాచీ భాషలో రచించిన బృహత్కథను క్షేమేంద్రుడు, సంస్కృత భాషలో 'బృహత్కథామంజరి' అను పేర రచించినాడు.

క్షేమేంద్రుడు సుప్రసిద్ధాలంకారికుడు, మహాకవి, కాశ్మీరదేశమును క్రీ. శ. 1050–80 ప్రాంతముల పరిపాలించిన అనంతవర్మ ఆస్థానమున నున్న వాడు–కాబట్టి యాతడు నన్నయభట్టు సమకాలికుడు–ఈతడు భారతమంజరి వ్రాయుట విశేషమే!

'క్షేమేంద్రుడు[1] సంస్కృత బృహత్కథామంజరిని రచించిన సంఘటన యెట్టిదో తెలియుటకు తెలుగునందే యొక యాధారమున్నది. అది "పతివ్రతా చరిత్రము."[2] ఇది యొక ద్విపదకృతి–రచించిన కవి పేరు లేదు. ఇందు డెబ్భదిరెండు పతివ్రతల కథలుండవలెను కాని 31 మాత్రమే లభించినవి. అందు మొదటిది పుష్పదంతుని కథ

ఒకనాడు పార్వతీదేవి పరమేశ్వరునిచూచి, తానెన్నడు వినియుండని, ఇదివరకెవ్వ రెరుంగని విచిత్రములైన కథలను తెలుపుమని వేడుకొనెను. పరమేశ్వరుడా మాటకు నంగీకరించెను; కాని "నేను కథలను చెప్పునప్పు డెవ్వరును మన చుట్టుప్రక్కల నుండకూడదు అతిరహస్యములగు నీ కథలను ముందెవ్వరికి నేను వినిపించలేదు. కాబట్టి జాగరూకతతో ప్రవర్తింపవలయును" అని యొక షరతు పెట్టెను పార్వతియు సరియేయని నందిని కాపుపెట్టెను. అంత శివుడు పార్వతి కా కథలను చెప్పనారంభించెను.

ఆ సమయమున పుష్పదంతుడను గంధర్వుడు–ప్రమథగణ నాయకుడు–వచ్చి శివుని దర్శనముకొరకు లోనికివెళ్ళెదనని నంది కెరింగించెను. నంది యాతనిని లోపలకు పోనీయలేదు. అప్పుడాతడు వాయురూపమున లోనిక్కేగి, పార్వతీ పరమేశ్వరు లాసీనులైయున్న తల్పముపైని వ్రేలాడుచున్న పూల మాలి

---

1. క్షేమేంద్రుడను తెలుగుకవి గలడు. చూడుడు–తెలుగుకవుల చరిత్ర–మదరాసు విశ్వవిద్యాలయప్రకటితము.

2. పతివ్రతా చరిత్రము రెండేండ్ల క్రిందట మదరాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారమువారు ప్రకటించిరి. ఇట్టి కృతులు ప్రకటితములగుచున్నవి కూడ మన సాహిత్య పరిశోధకులకు తెలియకపోవుట మిక్కిలి విచారకరము.

కలో నొక తుమ్మెదగా నిలచి, ఆ కథలను వినెను, తాను వినుటయేగాక కథలు పూర్తికాగానే వాయురూపమున బయటకు వచ్చి యింటివద్ద పార్వతి చెలికత్తెయు, తన భార్యయు నగు 'జయ'కు వినిపించుచుండెను. ఇంతలో కొంతకాలమునకు కథలు ముగిసినవి. పార్వతియు మహోత్సాహముతో, తన చెలికత్తెల నందరను పిలిచి, వారిదివర కెన్నడు వినని యద్భుతమైన కథలను చెప్పెదనని తాను విన్న కథలను చెప్ప నారంభించెను.

కాని జయమాత్రము మొదట విన్నతోడనే తానా కథ లీవరకే తన భర్తచేత వింటిననియు, దనకు క్రొత్త వెంట మాత్రము కావనియు జెప్పెను. దానితో పార్వతికి చాల కోపము వచ్చి పరమేశ్వరునివద్దకు వెళ్ళి "ఓ దేవా! నాకు మీరు చెప్పిన కథ లిదివర కెవ్వరెరుగరని చెప్పిరి. కాని నా చెలికత్తె జయకే యీ కథ లన్నియును తెలియును. తు. చ. తప్పక చెప్పినది. నన్నీ విధముగా కన్నడసేయుట న్యాయ్యమా?" అని ఉపాలంభించినది. శివుడు జయను పిలిపించి యడుగ తన భర్త పుష్పదంతుడు చెప్పెనని తెలిపెను. పుష్పదంతుని బిలిచి యడుగ నాతడు చేసినమాయ చెప్పివేసెను. శివుడు కోపముతో, శివద్రోహివి గాన

"నీవు రాక్షసుడవై నిర్జరారణ్య
మావాసముగ నిల్చి యాకట నొగిలి
పెద్దకాలంబు తపింతువుగాక"

అని శాపమిచ్చెను. అంత మహానందుడను పుష్పదంతుని సఖుడు సేవకుల నిట్లు బాధించుట న్యాయ్యమా అని పుష్పదంతుని వెనుక వేసికొని మాటాడెను. గౌరికి అంత కోపము వచ్చి మహానందుని మనుష్యుడవై చరింపుమని శాపమి చ్చెను. ఇరువురును శివపార్వతుల కాళ్ళపై బడగా వారు శాపమోక్ష మిట్లు తెలిపిరి—

"మహానందుడు రత్నావతీపురమున రత్నగుప్తుడను వైశ్యకుమారుడై జన్మించి, రాక్షసుడైన పుష్పదంతునితో సమాగమము కలిగి, ఆతడు చెప్పిన కథలను వినును. అప్పుడు పుష్పదంతుని రాక్షసత్వము పోవును. ఆ కథలు ఏడు లక్షలు. వానిని లిఖింపజేసి లోకములో ప్రచారము గావించిన మహానందుడు మానవత్వము వీడును."

ఇరువురు భూలోకమున జన్మించిరి.

ఒకనాడు పుష్పదంతుడు రాక్షసుడై, అశ్వత్థ వృక్ష శాఖల ప్రేలాడుచు, ఆకలిచే తపించుచుండగా వర్తకము నిమిత్తము పరదేశమేగుచున్న రత్నగుప్తుడు, దారితప్పి యచ్చటికి వచ్చుట తటస్థించెను. రాక్షసుడాతని మ్రింగుటకు సిద్ధపడగా రత్నగుప్తుడు శివస్మరణము చేసెను. పుష్పదంతునికి పూర్వస్మృతి కలిగెను. అతడు రత్నగుప్తునితో "నేను చెప్పు నేడు లక్షల కథలు విన్నచో నాకును నీకును శాపవిముక్తి కలుగును" అనెను. ఏడులక్షల కథలు వినుట కేడాదిపట్టును. అంతవరకు నాకలిదప్పుల కెట్లోర్తునని యాతడు బదులు చెప్పెను. "పార్వతీ దేవి కృపవలన మన కట్టి యడ్డంకులు గలుగవు. నీవు భూర్జపత్రములపై వచ్చి కస్తూరితో నేను చెప్పు కథలు లిఖింపుము" అని రాక్షసుడు కథలు చెప్ప ప్రారంభించి యారు నెలలలో పూర్తిచేసెను. రత్నగుప్తుడు ఆరు నెలలు నిద్రాహారములు మాని వానిని లిఖించెను. పుష్పదంతుడు శాపమోక్షితుడై స్వర్గమున కేగెను.

రత్నగుప్తుడు వానిని జాగరూకతతో కాపాడుచుండెను. ఒకనాడా కథల పొత్తరల నన్నింటిని తన తలక్రింద పెట్టుకొని నిద్రించుచుండెను. ఆరు నెలలు నిద్రలేకపోవుటచే నతడు గాఢ నిద్రలో నుండెను. అట్లు కొన్ని నెలలుండెను. అంత తలక్రింద నున్న కథల పొత్తరలు వాయువశముచేత చెల్లాచెదరు కాజొచ్చెను. ఆ సమయమున

"చెదరిన, వేట వచ్చిన శకాధిపుడు
నయ్యాకులొక కొన్ని యనుచరసమితి
సయ్యన దెచ్చిన చదివి యా కథల
సారస్యమున కాత్మ సంతోషమంది
చేరువ దవ్వున చెదరిన పర్ణ
చయములు గూర్చి లక్ష కథల్ సమగ్ర
మయిన పల్లకిమీద యక్కట్టి నునిచి
తనపురంబున కేగి తత్కథలెల్ల
ననఘు డాషేమేంద్రు డను మునిచెంత
నిలిపిన నాత డన్నియు జదువుకొని
భళి! మంచి కథలని పరితోషమంది

యారాజు ప్రార్థింప నాలక్ష కథలు
ధార తప్పక సంస్కృతంబు గావింప
నప్పురాణము భూమినందందు వెలసె
అంత నిద్దురవీడి యప్యైశ్యసుతుడు
చింతించి తలక్రింద జేర్చిన కథలు
పొత్తరగానక పొగులుచునున్న
నత్తెరంగెరింగించె నాకాళవాణి.''

పై పతివ్రతాచరిత్రగ్రంథ భాగమునుబట్టి బృహత్కథ యేడు లక్షల గ్రంథమనియు నందు లక్షగ్రంథము మాత్రమే లభ్యమైనదనియు నెరుగ నగుచున్నది. ఈ గ్రంథములో 'క్షేమేంద్రుడనుముని' యని యుండుటచేతను, సంస్కృతమున నీ గ్రంథము వ్రాసినట్లుండుటచేతను, నేడు కాశ్మీర క్షేమేంద్ర మహాకవికృతముగా వెలయుచున్న సంస్కృతబృహత్కథామంజరి–రచన యొక్క పూర్వవృత్తాంత మిందువలన మనము గ్రహింపవచ్చును. గ్రంథమున చెప్పబడిన క్షేమేంద్రుడు, కాశ్మీరక్షేమేంద్రుడనుట నిర్వివాదము. కాని యిందు 'శకాధిపతి' అని కలదు. కాశ్మీరదేశము నేలిన వారిలో క్షేమేంద్రుని కాలములో శకాధిపు డెవ్వడైన నున్నాడేమో, అది పరిశీలన చేయదగిన విషయము. కాని యింకొక చారిత్రకవిపర్యాసము కన్పట్టుచున్నది.

శకాధిపుడనగా శాతవాహన మహారాజుగదా! ఆతడు క్రీ. శ. 78 నాటివాడు. పై కథలో ప్రస్తుడైన క్షేమేంద్రుడు క్రీ. శ. 1060 ప్రాంతము వాడని ముందు తెలిపితిని. అప్పుడు వీరిరువురికి సమకాలికత్వ మెట్లు? గ్రంథస్థ విషయమునుబట్టి, క్షేమేంద్రుడు గుణాఢ్యుని పైశాచీ భాషాప్రతిని యే రాజుల మూలముగానో సంపాదించియుండవచ్చును. ఆ రాజులకు వంశ పారంపర్యముగా మొదటి శాతవాహనరాజు కాలమునుండియు నది సంక్రమించియుండవచ్చును. తెలుగుకవి ఈ విషయమునే తెలిపియుండవచ్చును. కాని యింతవరకు నీ కథ నెవ్వరెరింగింపలేదు. తెలుగుననే మొట్టమొదట యిది తెలిపిన కవి యజ్ఞాతుడైనను, మనకు సర్వదా యభినందనీయుడు. సంస్కృత వాఙ్మయ చరిత్ర కారులకు నిది క్రొత్తదియే.[1]

---

1. 1961 భారతి–ఆగస్టు సం. 38. సం. 8.

ఇందలి కవితారచనను చవిచూపుటకై కొన్ని పద్యము లుదాహరించు చున్నాను.

— వసంత వర్ణన —

మ. విరహగ్లానికరంబు, భూజన సుఖావేశంబు, నానావనీ
తరువల్లీ తనుసిద్ధి, షట్పద సముత్సాహంబు, నిర్జీవన
స్మరసంజీవన సిద్ధవిద్య, పికవాఙ్మానవ్రతోద్యాపనం
బరుదెంచె న్మధుమాస మంచితలతాంతామోదితాకాంతమై.

సీ. కోకిల కాకలీ కోలాహలంబుతో
బొలుపొందె మాకందభూరుహములు
మధుమత్తరోలంబ మధురస్వనంబుతో
భాసిల్లె పున్నాగపాదపములు
కుసుమసౌరభ భరాలస సమీరములతో
గనుపట్టె వాసంతికాగృహములు
వాచాలమదకీర వాచారవంబుతో
దీపించె బిరువులై తియ్యమావు

గీ. లలరుతేనియ జల్లెలులై గమించె
రాలి పుప్పొడిసైకత రాసులయ్యె
నిఖిలవనికాభినవరామణీయమగుచు
వసుధ జెన్నొందు మధుమాసవైభవములు.

మ. పునరుజ్జీవనమంత్రముల్, మృతమనోభూ భూమిభృన్మోకిన్,
స్తనితంబుల్ మధు దుర్దినంబులకు, భాస్వత్సామిధేనుల్ వియో
గినికాయస్మరవహ్నికిన్, మధుమహీక్షిత్సేనకుంగాహళుల్
వినవచ్చెం గలకంఠకూజితము లుద్వేలంబులై తోటలన్.

సీ. జొంపంబులై కెంపు సొంపు సంపాదించు
చిగురాకు నెఱనింగి సిరిఘటింప
శ్రేణులై యుద్యాన సీమలకేగు కీ
రములైంద్ర చాప విభ్రమ మొనర్ప

మూఁకలై యెలమావిమోఁకలపై వచ్చు
కొదమతేఁటులు మొగుల్‌గుములఁ జేయ
సోనలై వెలుజిక జోఱునఁ గురియు గ్రొ
వ్వీరుల తేనియ లతివృష్టిగాఁగఁ

ఆ.వె. గొనలుమీఱి మీఁదికినిఁ బ్రాఁకునవలతా
వలుఱి వానకాలవైభవంబు
సంతరింప నవ్వసంతాగమం బంబు
దాగమంబినంగ నతిశయిల్లె.

మ. ఆలి ఝుంకారరవం బుపాంగనిసదంబై యింపుఁబాటింపఁ గో
కిల బాలాకమనీయ కోమల కుహూగేయంబులం గూడ మం
జుల మందానిలనర్తకుండు మదనక్షోణీక్రమోలంగళల్
విలసిల్లన్ మధువేళఁజూపె వనవల్లీలాసికాలాస్యముల్.

కా. ధమ్మిల్లంబుల బొండు మల్లియ విరుల్ దివాఁబాలిండ్లపైఁ
గమ్మందావుల పొన్న మొగ్గలసరుల్ గంపింప లీలారసం
బిమ్మైమీఱఁగఁ గర్ణపర్వములుగా హిందోళరాగంబులన్
సమ్మోదంబునఁబాడిరిందు వదనల్ చంచల్లతాదోలలన్.

గీ. విరియుబొండుమల్లె విరులతో నెలదేంట్లు
వ్రాలిచూడ్కి కుత్సవం బొనర్చు
విషమశరుని రాజ్యవిభవంబు వనలక్ష్మి
కన్నువిచ్చి చూచుచున్న మాడ్కి.

మ. కలకంఠస్ఫుట కంఠకాహళులతో, గర్వించు రాచిల్కతే
జులతో, గేకి మదేభబృందములతో, ఝంఝద్విరేఫావళీ
బల సంఘంబులతోడవచ్చి విడిసెంబర్యంత కాంతార వీ
థులఁజైత్రాగమ యామ్యదిక్పవనములతో రా మరుం డుద్ధతిన్.

చ. అలితతినీలముల్ ముదురుటాకులు పచ్చలు లేఁజిగుళ్లు కెం
పులు దళరాజి వజ్రచయముల్ కలికావళు లాణి ముత్తియం

గీ. వికచలోచన రుచులు చంద్రికలుగాగ
యామవతియను విచికిత్స నావహింప
నతివ యొక్కర్తుతీగ యుయ్యాలనూగె
నింపు లిగురొత్త నొక పొదరింటిలోన.

యథామాతృకము. (వ్రాతప్రతి)

వేసవిలో మందమారుతము

శా. ఆ కల్లాడద దేమొ? నేడు పవనుండాకాశ వాపీతటా
శోకాసేక వనాళీ గ్రుమ్మరుచు నచ్చో దాగెనో లేక గం
గా కల్లోలవతీ లతంగముల నూగంబోయెనో, లేక కాం
తా కర్పూరకపోలపాళికల నిద్రాసక్తుడై యుండెనో.

ఈ పద్యము నారన సూరనదని యందురు. ఉదయనోదయమున కానరాలేదు; వనమాలీవిలాసమునన్నదే మో.[1]

నారన సూరన

వనమాలీ విలాసము[2]

415. చ. మరుడను నైంద్రజాలికుడు
514. ఉ. ఆతటి రాజమంచనివహోంచల
515. ఉ. ఇందునిభాస్య
516. శా. ఆలంకాపుర
517. ఉ. ఈనరనాథవర్యుల
518. సీ. కర్ణాటపతివీడు

---

1. 1961 ఆగస్టు వ్యాసము. మే. 1963 ఇది 'భారతి' పత్రిక నుండి సంగ్రహింప బడినది. దీనిని నిందు చేర్చుటకు నాకనుమతి నొసంగిన భారతి పత్రికాధ్యక్షులు శ్రీ శివలెంక శంభుప్రసాదుగారికి నా కృతజ్ఞత.

2. అసమగ్రమగు నీ కావ్యప్రతి మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమున మున్నది. అది కవిగారివద్దనున్న ప్రతిననుసరించి వ్రాయబడినది. సంఖ్య R 837.

బులుగ పొసంగు చంగగని బొక్కసమెల్లన నాత్మలోన నిం
పులు పొదలించె రాజునకు బూచి బెడంగగు పొన్నలున్నతిన్.

ఉ. సారెకుసారెకొమ్మతరుశాఖలఁబ్రాఁకి తనర్చు మాధవీ
వీరుధు లర్థిఁజేరుదల వెల్వడు భూవరుమీఁదఁ గ్రొవ్విరుల్
తోరన రాల్చుటొప్పె నళిపోతగరుత్పవిచాలనంబులం
గోరి వనాంతలక్ష్మియొసగుం గుసుమాంజలి చందమందమై.

సీ. ఆరఁబండిన క్రొత్త యల్లోనేరెడు బండ్లు
కుంతలంబుల యొప్పుసంతరింప
కమియఁబండిన పెద్దగజనిమ్మపండులు
పాలిండ్లచెలువంబు ప్రస్తరింప
మదురఁబండిన మంచి మాతులుంగపు బండు
లంగంబు కాంతి చెన్నవధరింప
తనియఁబండిన తీయద్రాక్షాఫలంబులు
కలికివాతెఱ సోయగంబుగాఁగ

గీ. పలుచఁబాఱిన లతవికాపల్లవములు
గండపాళుల విభవంబు గ్రమ్మురింపఁ
బొలుచు వనలక్ష్మి యవయవంబులను బోని
వనవిశేషంబు లీఱించె మనుజవిభుఁడు.

సీ. కట్టిన పూవన్నె పుట్టంబు కెంజాయ
కమనీయసాంధ్య రాగంబుఁగాఁగ
ముడివీడి వ్రేలు క్రొమ్ముడిసోగ వెండ్రుకల్
కడలొత్తు చిమ్మచీకటులుగాఁగ
నురువడి నూఁగుచో నుప్పరంబెగయుము
క్తాహారములు తారకములుగాఁగ
నిగుడు కాంతులతోడ నెమ్మోము నెత్తమ్మి
పరిపూర్ణచంద్రబింబంబుగాఁగ

519. సీ. మాళవనేపాళమత్స్య
520. ఉ. ఏపురమున్ దశాననుం
521. ఉ. వాని తనూభవుండిరవడు
522. క. సాయంతన సమయంబున
523. క. చరుణీయారని డాఁపలి
524. మ. శరణాయాత శరణ్య
525. ఉ. వీఁడటె కాముఁడే
526. క. రాజన్యమౌళి
527. ఉ. దశకంఠక్షయ
528. గీ. నప్పు దత్సేతుఖండంబు
529. గీ. ఆరసాతలపర్యంత
530. ఉ. దానికిఁగొంతదూరమున
531. గీ. అప్పురంబునకధినాథు
532. క. కేలంజాపము గైకొని
533. క. ఏలానిలసంవాసిత
534. చ. నెలఁతుక తామ్రపర్ణి
535. క. పూర్ణేందువదన
536. గీ. ఆవని వకుళాభరణ
537. గీ. అప్పురంబేలు రాజులం
538. ఉ. వీని భుజాబలప్రకర
539. గీ. పసిడి తీఁగలఁబోలు
540. చం. ఇతఁడు దశార్ణభూమి విభుఁ
541. వ. ఇట్లు సఖీజనంబులు
542. శా. చోళ ద్రావిడ పాండ్యరాజ్య
543. గీ. వేడ్కఁబాఁండ్యాంగనలు
544. ఉ. మంగళ దివ్యమూర్తికి
545. గీ. రమణికయ్యేటి
546. మ. ద్విపకుంభస్తని
547. చ. పడఁతిసవర్ణభావ
548. ఉ. కాంచనవప్రదీధితి

549. మ. ప్రవహించు న్నిరతంబు

550. క. కలహాంతరితాకృతి

551. ఉ. భూపకుమారి యప్పురి

552. శా. కంపాసైకత వేదికా

గీ. అప్పురంబేలు నధినాథు

553. సానంగ శీతలంబగు

554. ఆ దాడిపట్టి

556. ఉజ్జయినీశుఁడీతని

సకలకథాసారసంగ్రహము

పుత్తేటి రామభద్రకవి

557 సీ. వదన సౌందర్యవిస్ఫారంబు సంభూత
కంజంబులగు వాని కన్నుదోయి
మదన సామ్రాజ్య సమ్యక్ప్రతికయనంగ
సరసమౌ వాని వక్షస్స్థలంబు
కర్ణకుండల రత్నకాంతుల గొననిక్కు
వగలు మీఱెడువాని యెగుభుజములు
అతుల ప్రవాళసంతతిరుచిసంపద
నదలింపఁ జనువాని మృదుపదమ్ములు

గీ. సింగముల భంగములుఁజెందఁ జేయునడుము
చందురుని యందమునుగుందఁజాలు నుదురు
వాసి నువుపువ్వులను నవ్వునాసికయును
గప్పు కప్పున నొప్పిన గొప్ప సిగయు.

556 ఉ. నిక్కము వాని సుందరలనేర్పును నెన్నఁగఁజాలనెవ్వరున్
జక్కఁదనంబునంగెలువఁజాలు జయంతవసంతకంతులన్

ఎక్కడ నాలనింగనిన యింతులవంతలు చెప్పనేల యా
తక్కులలోనుగాడు పరదారల కోడఁడుచూడఁడెప్పుడున్[1].

చాటువులు

ఇందు మూడు చాటువులు గలవు.

1. చ. సురతపరిశ్రమాంబమున సుందరి లేచి నితంబబింబమున్
బురుషుఁడు చూచునోయనుచుఁ బొల్పగు వామకరంబు గప్పె నా
మరుతనయింటివాకిలికి మాఱుభుజంగముఁ జేరనీనియ
య్యురగ ఫణామణీద్యుతుల నొప్పెడు నాగకుమారుఁడోయనన్.
796 ప.

2. చ. వరుఁడు చెఱంగు పట్టినను వల్వదొలంగిన కొంతలజ్జప
ట్లురుతరరత్నముద్రికల నొప్పగు దాపటికేల మూసినన్
గరమమరెంగరాంబుజము కామనిధానము గాచి యున్నవి
స్ఫురిత ఫణామణీద్యుతులఁ బొల్పగు నాగకుమారుఁడోయనన్.
845 ప.

---

1. సకలకథాసార సంగ్రహమునకేకైక ప్రతి మదరాసుప్రాచ్యలిఖిత పుస్తకభాండాగార ములో నున్నది. 9 ఆశ్వాసముల కావ్యము- కృష్ణదేవరాయల కంకితమైన కృతు లలో మనుచరిత్రకన్న మొదటిది-ఇది ముద్రింపవలసిన యుత్తమకావ్యము-ఇది వెలుగులోనికి వచ్చిన- మనుచరిత్ర సాహిత్య విమర్శనకేగాక- అయ్యలరాజు రామభద్రకవి,సకలకథాసారసంగ్రహకర్త యొకడే అనెడివాదము పరాస్తమగుటకు చాలగా తోడ్పడును- తెలుగున తొలికవయిత్రియైన బుద్ధరాజు వారి కన్యక చెప్పిన పద్య మిందు గలదు- దీని యవతారికాభాగము పూర్తిగా- ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక. 42 సం. 1 సం. (1942 జూన్) లో ప్రకటితమైనది.

పై 557వ సీసపద్యము ననుసరించియే పెద్దన మనుచరిత్రమున నీ క్రింది ప్రవరాఖ్యవర్ణన రచించినాడు.

సీ. వదనప్రభూతలావణ్యాంబుసంభూత
కమలంబులనపీని కన్నులమరు
నిక్కుపీసులతోడ నెక్కసక్కెములాడు
కరణినున్నవి పీనిఘనభుజములు

ఈ రెండు చాటువులు నొకే భావము, నొకేప్రాస గలిగియున్నవి. కవి గారి పీఠిక లో "796,845 చాటువులు పెద్దన పూరించినట్లు కథలుగలవు." (పుట8). వీనిలో 845 పద్యము ప్రసిద్ధమే. గ్రంథస్థమైనది. కాని 796 సంఖ్యగల మొదటి పద్యము, పెద్దనది యగునాయనిసందేహము పొడమించుచున్నది. "మరుతనయింటి వాకిలికి", అన్న సమస్తపదము సరికాదు. ఇక, "ఉరగఫణామణి", తిరిగి "నాగ కుమారుడు" ఇది పునరుక్తము. పెద్దన పద్యమునుబట్టి యెవరో మఱియొక కవి దీనిని పూరించి యుండవచ్చును- ప్రబంధమణి భూషణసంకలనకర్తయేని రచించి యుండవచ్చును.

3. మ. వరబింబాధరమున్ పయోధరములున్, వక్త్రాలకంబుల్ మనో
హరలోలాక్షులుఁజూప కవ్వలి మొగంబై నంత నేమాయె నీ
గురుభాస్వజ్జఘనంబు క్రుమ్మడియు మాకుంజాలవే గంగ క
ద్దరిమే లిద్దరి కీడునుంగలదె యుచ్యద్రాజ బింబాననా. 802 ప.

పీఠిక లో "802 చాటువు తెనాలి రామకృష్ణకవి చెప్పినట్లున్నది". అని కలదు. ఇది తెనాలి రామకృష్ణకవి చెప్పినదే- ఇది "స్వర్ణయోగ చింతా

సంకల్పసంభవాస్థానపీఠికవోలె
వెడఁచయ్యె కనుపట్టువీనియురము
ప్రతిఘటించు చిగుళ్లపై నెట్టివారిన
రీతినున్నవివీని మృదుపదములు

గీ. నేరఁటేటియసల్‌దెచ్చి నీరజాప్త
సానఁబట్టిన రాపొడి చల్లిమెదిపి
పదసుధనిడిచేసెనో పద్మభవుడు
వీనిఁగాకున్న కలదె యీ పేనికాంతి. (2-36)

సకలకథాసారసంగ్రహ రచనాకాలము క్రీ. శ. 1517. పెద్దన మను చరిత్ర రచనాకాలము క్రీ. శ. 1524. మనుచరిత్ర విమర్శనముగూర్చి ఒక వాఙ్మయమే బయలుదేరినను, ఇంతవఱకు నావిమర్శనలలో- సకలకథాసార సంగ్రహప్రస్తావనయేలేదు.

మణిలోని వ్యాఘ్రాజినశయ్యాసందర్భములో యోగిభోగినీసంవాదములోనిదని చిరకాలము క్రిందట గ్రంథస్థమైనది- దీనికి సంబంధించిన కథ యందుగలదు[1]."

- ద్విపదలు -

ప్ర.మ.భూ.లో రెండు ద్విపద భాగము లుదాహృతములైనవి.

I

266. పూటంపదొనలు వీపునఁ బొందుసేసి
గాటంపు చెఱకు సింగాణి కెంగేల
మోదుగు విరవంకి మొనయగుర్వింద
పూఁదీగి వాగెమ్మిఁ బొగడ పూబోదు
పగడంపునిద్దంపు పడద లనంటి
జిగిమ్రేలునెలమావి చిగురుఫిరంగి
వెనుకఁ దామరపాకు వెడదకేడెంబు
మునుదెస చెంగల్వమొగడ కటారి
కళుకైన పొన్నమొగ్గల తురాసిగను
తెలివొందురాచిల్క- తేజినందంద
దుమికించి చౌపదల్ ద్రొక్కఁజేయుచును
గమిఁగూడితేఁటిమూఁకలు ముందఁబఱుఁద
రాయంచపడవాళ్లు రానిరుమేల
పాయక కోకిలపాఠకుల్ గొలువఁ
జక్కని వెలిదమ్మిజగజంపు గొడుగుఁ
డెక్కలమగమీల చెక్కెంబు మెఱయ
ననుసరించుచు మలయానిలుండరుగఁ
బెనుశారికావంది బృందంబుఁ బొగడ
మఱిమయూరములు చామరములువీవ
హరుసంబునవసంతుఁడను దళవాయి

---

1. కవి జీవితములు-గురుజాడ శ్రీరామమూర్తి. ఆంధ్ర పంచకావ్య కవులు-తెనాలి రామకృష్ణకవి. పుట 235.

బలమునెన్నడును నొప్పగవలరాచ
బలురాచ దొరవచ్చె బంతంబుమీఱ.

II

309. మెఱుగుదీగలబోలు మేనులు నెఱులు
గిటిగొన్నయలినీలకేశపాశములు
తరుణేందు గనిపింపదగు లలాటములు
కరివంక బొమలునుగ్రాలు కన్నులును
సుధలొల్కుపల్కులు సుషమదంతములు
మధురాధరంబులు మందహాసములు
చంద్రబింబము నొప్పు సరకుగాగొనక
చంద్రిక నిభనొప్పు సరినాననములు
తమ్మి నెత్తావులఁ దలపింపఁబోలు
కమ్మని యూర్పులు కంబుకంఠములు
పసిఁడిమించులఁబోలు బాహుమూలములు
కిసలయంబులనొప్పు కెంగేలుదోయి
కందర్ప నభిషేకకలశంబులనఁగ
నొంది గర్వోన్నతి నొసగు చన్గవలు
నన్నంపుహరినీల సరణిచందమున
చెన్నైన యూరులు శిథిలమధ్యములు
నాభిసరోమార్గనవ్యసోపాన
శోభాపరంపర సూచించువళులు
గంభీరనాభులు ఘననితంబములు
రంభానిభాకృతి రాజిల్లుదొడలు
గలిగినచెలువెల్లఁ గైసేసియంత
తులలేని రత్నంపుఁదొడవులు పూని.

ఈ రెండు ద్విపద భాగముల యాకరములకొఱకు గవేషణ చేయవలసి యున్నది.

9. లభ్యగ్రంథములు - ముద్రితకృతులు

నన్నయ భారతము

		భారతము
ప్ర. మ. భూ.		
32. ఉ భారత భారతీకుభ	—	ఆది. 1_22
206. ఉ. భూసతికిం దివంబుసకు	—	ఆర. 4_141
210. ఉ. శారదరాత్రులు	—	ఆర. 4_142

తిక్కన - విరాటపర్వము

617. ఉ. చుక్కలు తోడుతోడ	—	విరా. 2.
836. సీ. ఉర్వీధరంబుల	—	విరా. 2.

ఎఱ్ఱన - ఆరణ్యపర్వము

211. చ. స్ఫురదరుణాంశురాగ-	—	ఆర. 4_143

దశకుమార చరిత్ర

569. సీ. రాగపల్లవితమై రాజనందనుచూడ్క-	—	4_57
717. మ. చిలుకో పల్కకుమీ	—	3_126
867. ఉ. మెచ్చుఁడు మెచ్చవచ్చునెడ.		

867 పద్యము నేటి ముద్రణములోలేదు.

ఉ. మెచ్చుఁడు మెచ్చవచ్చునెడ మెచ్చకుఁ డిచ్చకు మెచ్చురానిచో
మెచ్చియు మెచ్చుబ్రింగకుఁడు మెచ్చక మెచ్చితిమంచుఁ గ్రుచ్చలై
మెచ్చకుఁడిచ్చమెచ్చుగని మెచ్చుఁడు మెచ్చొకమానమైనచో
మెచ్చియు మెచ్చకుండకయు మెచ్చుఁడు సక్కవులార మ్రొక్కెదన్.

ఈ పద్యము ప్రబంధరత్నావళిలో "కేతన_మూలఘటిక. ఆంధ్ర భాషా భూషణము." అన్నపేరితో 95 వ పద్యముగా నున్నది_ కాని ఆంధ్ర భాషా భూషణమున నే ప్రాతప్రతి యందిది లేదు; అందుండవలసిన యావశ్యకత లేదు. కేతన_ ఆంధ్రభాషాభూషణములో దశకుమారచరిత్రను పేర్కొని యున్నాడు_ కాబట్టి యీ పద్యమునకందు ప్రస్తుతిలేదు.

ఇక నీ పద్యము తాళపత్రప్రతులలోనుండి యుండవలెను. దశకుమార చరిత్రలో నీ పద్యము గ్రంథాంతమున నుండబోలును. ప్రస్తుత ముద్రిత దశకుమార చరిత్రలో ద్వాదశాశ్వాసాంత పద్యములు పరిపూరితములు. తంజావూరి తాళపత్రప్రతిలో నాభాగములు లేవు. కవులు గ్రంథాంతమున నిట్లు పద్యములు వ్రాయునాచారము లేకపోలేదు—

1. ఎఱ్ఱన యారణ్యపర్వాంతము.
2. చింతలపూడి ఎల్లకవి రాధామాధవము.
3. వానపాలనరసరాజు లక్షణాపరిణయము.

నన్నెచోడమహాకవి

కుమారసంభవము.

	ప్ర. మ. భూ.		కుమారసంభవము
38.	పదబంధంబుల నగ్గలించి	—	1–40
42.	రాజకదంబవిరాజితే	—	7–127
63.	తమ వకాధరకేళయాన	—	7–96
182.	భూచరులంబరంబుననె [1]		

---

1. ఈ పద్యము ముద్రితప్రతిలోలేదు.

"భూచరులంబరంబుననె పోవుటమేలన నంబరేచరుల్
భూచరవృత్తిమేలనఁగ భూచరఖేచరులా జలప్రకే
ళీచరణంబు మేలన జలేచరులంబరమధ్యయానధా
త్రీచరణంబుమేలనఁగఁ దీవ్రవనిదాఘము పర్వెనుర్వరన్."

ఇది వేసవివర్ణనమున నుండదగును. తంజావూరి వ్రాతప్రతిమూలములోను లేదు. ఈ పద్యమును గూర్చి కవిగారు కుమారసంభవ ప్రథమభాగము— అనుబంధముననిట్లువ్రాసినారు—

"790. ఈ పద్యమునకుఁ బూర్వమొకపద్యము నా ప్రతులలో విడిచిపోయినట్లు తోచుచున్నది. ప్రబంధమణిభూషణములోఁ కుమారసంభవమునుండి యేడాశ్వాసములలో ౪౦, ౨౬౭, ౨౮౩, ౪౪౭, ౬౭౪, ౭౧౭, ౭౬౨, ౭౬౬, ౯౩౩, ౯౬౩— ఈ పద్యములుదాహరింపఁబడినవి. దీనిలోనిదని యీ క్రిందిపద్యము నీయబడినది.

ఉ. భూచరులంబరంబుననె పోవుటమేలన నంబరేచరుల్
భూచర వృత్తిమేలనఁగ భూచరఖేచరులాజలప్రకే
ళీచరణంబు మేలన జలేచరులంబర మధ్యయానధా
త్రీచరణంబుమేలనఁగఁ దీవ్రవనిదాఘము బర్వెనుర్వరన్."

ఇది 792గా నుండవలయును. (పుటలు 10, 11.)

183.	తలఁచినడెందము	—	7_135
188.	హరి శరధిఁజొచ్చె	—	7_139
209.	శ్వేతద్వీపము	—	7_117
233.	పొన్నలుపూచె		
339.	తోరములయ్యెఁజన్నుగవ	—	3_24
395.	క్రొవ్విరులెసఁగిపూఁగొలల	—	8_9
630.	తమమనునీలవర్ణపరి	—	8_105
666.	క. జారపతి	—	8_129
667.	రోయిడబంచు	—	8_133
668.	పలుచనిపూతలున్	—	8_143
673.	భ్రూలాస్యంబధరోష్ఠ	—	8_176
674.	వాలికలంబుజాక్షములు	—	8_169
677.	క. వెలయఁగసుజనుల	—	8_157

కేయూరబాహుచరిత్ర

మంచెనకేయూరబాహుచరిత్రనుండి యీ క్రింది పద్యములు గైకొన బడినవి.

		కే. బా
ప్ర. మ. భూ.		
	" అనిశముమీఁదటన్ " పాఠభేదము-	1_54

61 చ. అనిశముమీఁదటన్ మెలఁగు నంగనలంగని నాఁడునాఁటికిన్
దనికిన కామవేదన సుధారుచి చల్లనిపట్లఁగాఁక యి
చ్చెనోయనఁజంద్రకాంతకృత శీతలనిర్మల హర్మ్య వీథులన్
బెనుపుగ రాత్రులందుఁబ్రతి బింబములెంతయునొప్పు నప్పురిన్.

119	చ.	దలముగరాలునూతనలతా	దలముగనెల్ల (1_60)
		మొదటిపాదము పా.భే.	ప్రొద్దునులతా
		పూనఁగఁ దేఁటులతోడ	పూనఁగ మీఁదట
		రెండవపాదము-పా.భే.	
		బాలు నేఱులై	బాలు పెద్దవై
		మూడవపాదము పా.భే.	

136	చ.	అత్రిసమానులు	—	(1–57)
		మూడవపాదము. పా.భే. పరఁగంగ		దలపంగ
149	సీ.	మృదువేఁడి కంచె	—	(4–49)
396	చ.	మెలుపునదాఁటి. పా.భే.	మెలపునదాఁటి	(4–33)
		టోలిఁవాలి	దోలిఁవాలి	
		పొందలకపుఁజాయ	కందలవపుఁజాయ	
		తెల్వినవ్వుచున్	తెంపునవ్వుచున్	
		మెఱుంగులఁగేరి	మెఱుంగులఁబోలి	
397	ఉ.	ఎంచగ నొప్పుచుండుఁదగ		(4–35)
			పా. భే. ఇంచుక నాపయింబొలసె	
823	సీ.	లెక్కింపఁజులుకనై	—	(4–26)
858	శా.	క్షోణీశోత్తముఁడైన	—	(1–67)
860	శా.	ఆలీలావతితోడ	—	(1–68)
862	చ.	నిడుపులు గాని యల్కలను	—	(1–60)
863	సీ.	అంగనాకుచమండల	—	(1–70)

రెండవపాదము

మనమునఁబెనఁగొనఁ	—	మెచ్చులఁజూపమెన్నడు
బట్టెడు ధనువుమఱచె	—	దృష్టిసెపదయ్యె.

ఇందలి గీతపద్యమునకు చివరి రెండు పాదములు మాఱినవి :

" ధరణీవిభుని కూర్మితనరి నానాఁటికి
కట్టువడక నాఁటి రెట్టివడఁగ
నవనిపతికియోషిదనురాగవారాశి
సొడుముట్టనోలలాడుచుండ "

కేయూరబాహుచరిత్ర నూతనముద్రణము (1960) లో గాని. ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీవారు 1966 లో ప్రకటించిన ముద్రణమునగాని పైపాఠభేదములు సూచింపబడలేదు. కేయూరబాహుచరిత్రకు. సంస్కృత

ముద్రణమావశ్యకమైయున్నది- సాహిత్యమునకే కాక, చారిత్రకముగ, నాంధ్ర దేశ సాంఘిక చరిత్రకునిది ముఖ్యమైనది- వెలనాటిచోళుల వృత్తాంతము, రాజ్య వైభవమునిందు ప్రామాణికముగ వర్ణితములైనవి- ఆంధ్రదేశ చరిత్రకారులంద ఱును దీనినుండి విషయములను గ్రహించినారు.

నృసింహపురాణము

ప్ర. మ. భూ.		నృసింహపురాణము
21. ఉ. చందనచారుపత్రకము	—	1_2
స్పందిత _ సంగి పా. భే.		స్పందితల_సంగ
174. సీ. సిరిపుట్టినిల్లు	—	1_37
సురలతరియిల్లు-		సురతభవనంబు
పొదవు		పొడుపు
181. చ. మలయజవారిసేకముల	—	3_68
హారవల్లులన్		హారలీలలన్
184. గీ. అదురు బాటున వేసవి	—	3_69
తొలఁగి		అదిరిపాటు తలఁగి
242. చ. మనసిజు మంత్రఘోషములు	—	2_73
316. చ. కదలఁగుచద్వయంబు	—	2_79
609. చ. సురుచిరతారకాకుసుమ	—	3_78
613. చ. ఇన్ననసమానతేజు దివసేంద్రు	—	3_77
623. ఉ. రాజితతేజుఁడైనదినరాజు	—	3_81
636. సీ. తిమిర భూతము సోఁకు	—	3_84
645. చ. దెసలను గొమ్మలొయ్య	—	3_86
646. ఉ. వెన్నెలవెల్లి పాల్కడలి	—	3_87
647. చ. వడిగొని తేకులుప్పతిల	—	3_88
821. మ. సరసస్నేహము	—	3_114
822. ఉ. చల్లనివాఁడుగావుననికాచరు	—	3_109

ఎఱ్ఱన నృసింహ పురాణమునుండి 15 పద్యము లిందుదాహృతము లై నవి. ఇంతకుముందు ప్రబంధరత్నావళియందు 5 పద్యము లుదాహృతములు- అప్పకవీయమున నృసింహపురాణమునుండి 19 పద్యము లుదాహరింపబడినవి- ఒక్క భారతముతక్క మఱియే ప్రాచీనకృతినుండియు నిన్నివద్యములుదాహరింపబడియుండలేదు- కాని యీనాడు సాహితీ విమర్శలలో-ఎఱ్ఱన యరణ్యపర్వశేషమును గూర్చియేతప్ప (అదియును భారతములో భాగముకాబట్టి) నృసింహపురాణమునుగూర్చి కూలంకష విమర్శయేలేదు.[1]

నేటి- వావిళ్ల ముద్రణమునగాని, సాహిత్య అకాడమీవారు ప్రకటించిన నృసింహపురాణమునగాని-ప్రబంధమణిభూషణ పద్యముల పాఠభేదములుగాని, ప్రబంధరత్నావళి పద్యముల పాఠభేదములుగాని సూచితములుకానేలేదు- వీనియన్నింటిని సమీకరించి, నృసింహపురాణమునకొక సాధికారసుసంస్కృత ముద్రణము వెలువఱచవలసిన యావశ్యకత చాలగానున్నది.

నాచన సోమన

ఉత్తరహరివంశము

13 సీ. పురుడు వుచ్చిననాఁడె పూతనామోహన
స్తన్యజీవితములు చవులుచూచె
వెన్నఁ ద్రింగిననాఁడ వెడద పొక్కిలిలోని
జగమువల్లవరాజసతికిఁ జూపె
బడవియాడెడునాఁడ దనుజరూపములైన
మద్దుల యుద్దులుమలఁగఁజేసె
నడవనేర్చిననాడ పుడమిప్రేఁగంతయుఁ
బాపఁబూనిన తనపనులు దెలిపెఁ

గీ. గాచెశరణాగతులఁబశుగణముగాచెఁ
గేలగిరియెత్తెనెత్తెఁబాంచాలిమాన

---

1. పరిష్కర్తలు-పీఠికాకర్తలు డాక్టరు దివాకర్ల వేంకటావధాని. పూర్వముద్రణ పరిష్కర్తలు పీఠికాకర్తలు. కే. వేలూరి శివరామశాస్త్రి.

మనఁగఁబొగడొందుదేవర నాశ్రయింతు
జిష్ణసఖుఁగొస్తుభాలంకరిష్ణుఁ గృష్ణు.[1]

ప్రస్తుత ముద్రితయుత్తరహరివంశమునసీ పద్యములేదు.

పైపద్యముగాక- ఈ క్రింది పద్యములు పై యుత్తరహరివంశము నుండి గ్రహింపబడినవి.

165	క.	పుత్రులకలిమియ	—	2- 81
169	సీ.	తడియొత్తుచీరతోదాది	—	2- 16
333	చ.	కలఁగనివారు నిన్నుమది	—	5- 10
568	క.	ఇక్ష్వాన్యకు మగఁడేయిత	—	5-150
778	చ.	పడఁతి కుమారచంద్రు	—	5-200
779	చ.	ఒదికిలి పాన్పుపైఁదితికి	—	5-203
782	సీ.	తెమలించి కురులొయ్యదివియ	—	5-210
883	సీ.	కుంకుమహత్తించికొనగోర	—	2- 86

భాస్కర రామాయణము

ప్ర. మ. భూ.				భాస్కర రామాయణము	
44	శా.	ప్రాకారంబులగడ్డలట్టడులు			
45	ఉ.	కొమ్మలువీటికోరుపెను			
70	చ.	దురితహరుల్స్వకర్మ	—	బాల.	30
78	చ.	అలఘుతరప్రతాపమున	—	బాల.	31

---

1. ఈ పద్యము పూర్వ హరివంశములోనిదిగా కీ. శే. నడకుదిటి వీరరాజుగారు భావించిరి. (చూ. సోమునిహరివంశము..పుట 61). సోమునిఉత్తర హరివంశమునకు కీర్తిశేషులు వేటూరి ప్రభాకరశాస్త్రిగారొక వ్యాఖ్య వ్రాసియున్నారు. అది అముద్రితము. శ్రీ పిఠాపురాస్థాన విద్వాంసులు కీ. శే. పురాణపండ మల్లయ్య శాస్త్రిగారును నొక విపులటీక వ్రాసియున్నారు-దానిప్రతి కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తువారియొద్దగలదు-శ్రీపిఠాపురము మహారాజావారే తమ కాలమున ఉత్తర హరివంశమును విపుల వ్యాఖ్యాన పూర్వకముగా వెలయింపఁదలచిరి కాని అది కొనసాగలేదు-శ్రీ మహారాజావారిని చాలా ఆకర్షించిన తెనుగు కావ్యములలో సోమునిహరివంశమొకటి-

82	ఉ.	దానులు రాజ్యవర్ధనులు	—	బాల. 34
93	చ.	కులగిరులెత్తనైన	—	బాల. 39
135	చ.	పదములు చారుపద్మములు	—	బాల. 40
356	క.	మిక్కిలిభోగములందితి	—	అయో. 3
357	క.	రాజ్యభరంబఖిల	—	అయో. 4
358	శా.	ధీరోదారుడు	—	అయో. 6
359	ఉ.	ఏనుసమస్తదానముల	—	అయో. 29
650	ఉ.	కుప్పదమునవ్వెనత్తటి	—	యుద్ధ. 2659

విక్రమార్కచరిత్ర

ప్ర. మ. భూ.				విక్రమార్కచరిత్ర
124	చ.	చిలుకలతేరు కోవిలత	—	1_ 84
138	ఉ.	భామినులెల్ల బద్మినులు	—	1_ 99
513	ఉ.	చందనగంధు లిద్దఱును	—	7_ 34

శృంగారనైషధము

ఈ సంకలనగ్రంథమున 36 పద్యములు_శృంగారనైషధము నందలివి_

ప్ర.మ.భూ.				శృంగారనైషధము
5	శా.	జేజేయంచుభజింతు	—	1_ 4
26	సీ.	సింహాసనముచారు	—	1_ 5

దీనిని కూలంకష వ్యాఖ్యతో, విపుల పీఠికతో వెలువఱించవలసిన యావశ్యకత గలదు_ అట్లు చేసినగాని నాచనసోముని కవితా వైదుష్యము, ప్రతిభ మనకు నవగతముకాదు_ ఇంతవఱకు సోముని యుత్తర హరివంశముపై వెలువడిన విమర్శన వ్యాసములన్నియు ఎట్టిన, సోమనల తులనాత్మకపరిశీలనపు, వివాదములకు నాస్పదమైనవి_అంతే_గ్రంథస్థ విషయములనుగూర్చిన వివరములందులేనేలేవు. కేవలము కావ్యకళాదృష్టితోడనేగాక_ఇది భారతపరాంశమగుటచేతను, తిక్కన రచన గద్యయందు పేర్కొనబడుటచేతను హరిహరతత్త్వ సంప్రదాయ దృష్టితోగూడ దీనిని పరిశీలింపవలెను_ సోముని యుత్తర హరివంశమున_ హరిహర తత్త్వమున నాధ్యాత్మికతాభావనలేదు_ అందుచేతనే యిందు కవితాకళయున్నను శ్రీనాథుడు నాచన సోముని కవిస్తుతులలో చేర్చలేదు. సోముని హరివంశమింకను మనము జాగరూకతతో పరిశీలించుటకే యిది సూచనగా నిందు తెలుపబడినది.

374	గీ.	అఖిలమోహినియైన	—	3_26
387	గీ.	విదుషియాయింతి	—	1_10
392	సీ.	రాహుదంష్ట్రాంకుర	—	3_182
394	సీ.	నిబిడశైశవయౌవ	—	3_170
399	చ.	కలువలానుంజకోరములు	—	3_166
400	మ.	దళదిందీవరకాంతి	—	3_165
402	క.	కేదారములో శిశిర	—	3_168
401	గీ.	శ్రవణపుటకూపవినిపాత	—	3_167
404	గీ.	యౌవనాంబుధరోద్భూత	—	3_155
405	ఉ.	చంచలనేత్ర	—	3_157
406	గీ.	ఇంద్రుడింతికిరక్ష	—	3_158
408	గీ.	హరునికోపాగ్ని	—	3_161
407	గీ.	సాయకంబులుమాట	—	3_162
425	గీ.	ఊరుకాండద్వయమున	—	3_199
488	గీ.	రాజవంశజుడైయుండి	—	4_121
508	సీ.	గంధవారణకుంభ	—	3_190
509	గీ.	ప్రబలవక్షోజహేమ	—	3_193
566	గీ.	ధరణీపతినిద్దంపు	—	6_ 5
570	సీ.	కార్తాంతికుల బిల్చి	—	6_ 36
571	సీ.	కువలయాక్షులు	—	
573	ఉ.	అంతరమెట్టిదో	—	6_ 45
693	సీ.	పాటించికొలువుము	—	7_ 9
620	సీ.	చుక్కలోయివికావు	—	8_161
778	ఉ.	భావము పలవింప	—	3_102
785	చ.	కుతుకమునం	—	7_178
786	క.	తరుణీమణికిని	—	7_180
799	గీ.	ఇపుడు కెమ్మోవి	—	8_ 47
847	ఉ.	క్రిక్కిరి చన్నుదోయి	—	7_134
849	సీ.	ప్రాణేశు సలిలలాక్షీనంబు	—	7_191
851	ఉ.	మిన్నక చేరవచ్చి	—	8_ 39

852	గీ.	ఒక్కపూఁబోడి భ్రూసంఖ్య	—	8- 40
854	చ.	మదగజరాజకుంభముల	—	8- 65
856	గీ.	రమణి హృదయంబున	—	8- 66
857	ఉ.	వంచనలేక యిట్టి కరవాఁడి	—	8- 68

పైయుదాహృత పద్యములనుబట్టి శృంగారనైషధమునకు సాహిత్య ప్రపంచమున నెట్టియున్నతస్థానమున్నదో తెలియగలదు- పై పద్యములలోని పాఠభేదములు కీ.శే. వేదము వేంకటరాయశాస్త్రిగారి సర్వంకషవ్యాఖ్యయందు చేరలేదు- 1913వ సంవత్సరమున ముద్రణయే, యథామాత్మకముగా 1960 లో ముద్రితమైనది- మన ప్రాచీనకావ్యములు పాఠభేదములతో సుపరిష్కృతము గాని యెడల వాఙ్మయచరిత్రకు, సాహిత్యచరిత్రకు నెట్టియనర్థకము గలుగునో సత్రికామూలమున లోకమునకు వెల్లడించినాను.

1. శృంగారనైషధము- పాఠభేదములు. భారతి. నవంబరు. 1963. (సం. 40 సం. 11).

2. శృంగారనైషధము-సుపరిష్కృత ముద్రణము-భారతి. జాన్యువరి 1964. (సం. 41. సం. 1)

క్రీ. శ. 1913 లో తమ తాతగారైన వేదము వేంకటరాయశాస్త్రి గారు ప్రకటించిన నైషధసర్వంకష వ్యాఖ్యపై, గిడుగువారు, దీపాల పిచ్చయ్యశాస్త్రి గారు- పాఠభేదములనుగూర్చి, అర్థములనుగూర్చి విమర్శనలు వెలయింపగా వారి మనుమలు వేంకటరాయశాస్త్రిగారు వీనిని సరకుగొనకయే 1960 లో తిరిగి ముద్రణముచేసిరి- అట్లుచేయుటయేగాక- తమ తాతగారి పాఠములుగాని వ్యాఖ్య గాని, స్పృశించుటకితరుల కెవ్వరికిని యధికారముగాని, ఆర్హతగాని లేనట్లు వ్రాసినారు ! శృంగారనైషధము మూలగ్రంథమునుగూర్చి- అద్భుతమైన విషయములు ఆంగ్లభాషలో వెలువడినవి. వానితో, పాఠభేదములతో, విపుల వివరణములతో, వేదమువారి వ్యాఖ్య తిరిగి సాధికారముగా ప్రకటితము కావలసి యున్నది.

పోతన భాగవతము

	ప్ర. మ. భూ.	భాగవతము
4	ఉ. ఆదర మొప్పఁ బ్రొక్కిఁడుదు	1_5
8	ఉ. వాలిన భక్తి	1_2
28	ఉ. క్షోణి తలంబునన్నుదురు	1_6
50	ఆ.వె. వరుణపురము కంటె	10.1 1590
51	క. ఆకసము తోడిచూలన	10.1 1592
52	కా. సాధుద్వార కవాట	10.1 1594
53	ఉ. ఆయతవజ్రనీల	10.1 1596
74	క. బ్రహ్మత్వము	10.1 1601
79	క. తిరుగరు పలు	10.1 1607
96	క. పులులపగిది	10.1 1603
214	ఆ.వె. శంభుకంటనొకటి	10.1 802
216	ఆ.వె. పొదుపుఁగొండ	10.1 800
332	ఆ.వె. కృష్ణవాసుదేవ	10.1 953
635	సీ. విటసేనపై	10.1 964
819	మ. లలనాయేటికిఁదెల్లవాఁడె	10.1 1053
832	సీ. పౌలోమి తన	10.1 1303

వీరభద్ర విజయము

264	సీ. కమలషండమునున్నగావించి	2_941

మడికి సింగన

సకలనీతిసమ్మతము

866	సీ. ఆలోలకల్లోలమగు	1_26

క్రీడాభిరామము

815	గీ. ఎట్టకేలకు నలుకరేయెల్ల	1_80

---

1. ఏలాక్షణికుడుగాని, సంకలనగ్రంథకర్తగాని యుదాహరింపని పోతన వీరభద్ర విజయము నుండి. ప్రస్తుత ప్రబంధమణిభూషణకర్త యుదాహరించుటచే, పోతన వీరభద్రవిజయము విశిష్టకృతియేయని - నేటి మన విమర్శకులనుకొను నట్లలాక్షణికము కాదని స్పష్టపడుచున్నది.

కొటవి గోపరాజు

సింహాసన ద్వాత్రింశిక 1

447	ఉ. మారుని మోహనాస్త్రము	5_156
448	సీ. దీపిత కనకసంచేహంబు	1_204
610	గీ. పండుచెంద(దరులు	1_93

శృంగారశాకుంతలము

	ప్ర.మ.భూ.		శృంగారశాకుంతలము
71	చ.	ప్రతిగవడొంటిసంగమల	1_76
87	ఉ.	పెచ్చపు పెట్టుమస్న	1_78
95	క.	సంగరపు లేకయుండిన	1_79
99	మ.	పక్షంబుల్ మును	1_80

---

2. గోపరాజు సింహాసనద్వాత్రింశిక-ఉక్కనవిక్రమార్క-చరిత్రమంచని పిలిగంచియే పైనను, నింతవఱకు, వానినిగూర్చి చులనాత్మకపరిశీలన జరుగనేదు-ఉక్కన విక్రమార్క-చరిత్రన్న - సింహాసనద్వాత్రింశి - దేశరచనాసంప్రదాయములు గరిగి, యాంధ్రుల సాంఘికచరిత్రను దోడ్పడుచున్నది. ఈ గ్రంథవిశ్లేషను గురించి కీర్తిశేషులు మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు తమ History of Reddi Kingdoms – అను నాంగ్ల గ్రంథమున చెలిపిరి. కీర్తిశేషులు సురవరము ప్రతాప రెడ్డిగారు తమ ఆంధ్రులసాంఘికచరిత్రమున, అనేకములైన యంశములు కృతినుండి గ్రహించినారు. ఇందలి కవితారచన ప్రశస్తమైనది. మహాప్రామాణికవగు పరవస్తు చిన్నయసూరి ఈ కావ్యమునుండి చాలాపదములు గ్రహించియున్నాడు; పాఠభేదములు గుర్తించినాడు.

వీనినిగూర్చి - విక్రమార్క-చరిత్రమునుగూర్చి - విశ్వవిద్యాలయ స్థాయిలో సాధికారమైన పరిశ్రమ జరిగినది-అది ఆంగ్లభాషలోనున్నది - Katha Sahitya in Telugu literature – unpublished M. Litt. Thesis by Srimati C. Vijayalakshmi, M.A., approved by the Madras University under the guidance of N. Venkata Rao, the then Head of the Department of Telugu.

ఇది తెలుగు భాషలోని కథనుపరించినచో మన కథాసాహిత్యవిమర్శనకు సంబంధించిన నూతన విషయములెన్నో వెలుగులోనికి రాగలవు.

132	క.	హరినీలరుచుల	—	1_82
239	ఉ.	ఆపువువింటిజోదు	—	
240	గీ.	కవలరాజుదండు	—	2_131
247	ఉ.	తెమ్మెరలూపగా	—	2_129
250	ఉ.	వామనదిగ్గజంబు	—	2_123
252	సీ.	సమవ రిరాణివాసంబు	—	2_132
410	గీ.	చదువురాజకుక	—	2_182
427	సీ.	నిండుచందురునకునెత్తమ్మి	—	2_174
445	సీ.	వెడవిలుచిగురాకు	—	2_176
454	ఉ.	చిత్తరువున్ లిఖించిమటీ	—	2_195
456	శా.	ఆవాలుంగనుదోయి	—	2_188
624	ఉ.	జారులు చోరులున్	—	3_150
625	ఉ.	నాలుగు దిక్కులందును	—	3_152
658	చ.	ఎఱకలుదీఁటి	—	3_160
725	మ.	విసరంజూడకుమమ్మ	—	3_194
734	సీ.	ఁనరశ్మినొల్లక	—	3_181
738	మ.	జననంబొందితి	—	3_188
740	సీ.	వావిదప్పించితి	—	3_190
741	సీ.	పాపకన్నెలు	—	3_191
816	ఉ.	తోయజపుష్ప	—	3_1991

భైరవ కవి
శ్రీరంగ మహాత్మ్యము.

	ప్ర.	మ. భూ.	
97.	చ.	వెసగదలించి హేయనిన	4_1008
116.	సీ.	మధుషట్పదంబులు మధుపాన	4_1009

---

1. పినవీరన శృంగార శాకుంతలమునుగూర్చిన సంపూర్ణ విపులవిమర్శనము శ్రీముది గొండ వీరేశలింగము అనుపరిశోధక విద్యార్థి ఉస్మానియా విశ్వవిద్యాలయ మునకు సమర్పించిన-"పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు- ఆతని రచనలు-" అను సిద్ధాంత వ్యాసమునగలదు- శృంగారశాకుంతలమునుగూర్చియేగాక, జైమినీ భారతమునుగూర్చి, పినవీరన యితరకృతులు- చరిత్రనుగూర్చి. సమగ్రమైన, సాధికారమైన సమీక్షయందున్నది. అది పట్టముబడయక పోయినను ముద్రింప దగిన యుత్తమగ్రంథము.

131.	సీ. మెఱసిపోవనిఁకఁ	4_1013
145.	ఉ. కుండలిరాచకన్యకలకున్	4_1012
185.	సీ. అతిమరుద్భూతశాఖా	2_228
194.	ఉ. అట్టియనేహముంగడపి	2_231
195.	ము. జలదాటోపవిశాల	2_233
200.	సీ. కుంభపంభోధరసోమ	2_235
205.	ఉ. ఆసమయంబుసన్వీరహా	2_237
212.	ఉ. అంత నిరంతంబును	2_238
213.	గీ. హిమముచే నంబరమెల్ల	2_241
217.	సీ. ప్రత్యూషజృంభిత	2_240
218.	శా. ఆ హేమంబదినంబులన్	2_242
220.	ఉ. సంబపుష్పసౌరభ	2_244
221.	సీ. కలకంఠమధుర	2_246
225.	గీ. పసిమిఁబాసిముడిరి	2_247
226.	ఉ. అంతఁసంబకాలము	2_249
227.	క. కాంతావెడలి	2_248
241.	చ. గునియుచుగుజ్జు	2_245
245.	సీ. గుమురులై నయము	2_250
249.	చ. మిలమిలమంచు	2_254
254.	ఉ. గందపుగొండ	2_258
255.	సీ. తఱుకుసుప్పాఁతి	2_256
256.	ఉ. సాఁపెపుతేట	2_257
300.	క. తా నసమాస్త్రుండనియు	2_300
315.	సీ. సరిలేని బంగారు	2_287
319.	ఉ. మేనకవిన్ననై నిలిచె	2_294
326.	గీ. అట్లుపుంఖానుపుంఖంబు	2_299
328.	గీ. అణఁగెపులయానిలుండు	2_302

శృంగారనైషధము లరువార ప్రబంధమణిభూషణకర్త యుదాహరించిన హెచ్చు పద్యములు- భైరవకవి శ్రీరంగమహాత్మ్యములోనివే- అయినను

నింతవఱకు సాహిత్యప్రపంచమున నీ ప్రబంధమునుగూర్చి, ఒక్క విమర్శ యైనను లేదు. ఇప్పటి కేబదియెనిమిది యేండ్లు క్రింపటనే కవిగారు, దీని యుత్కృష్టతను గుర్తించి వెలుగులోనికి తెచ్చినారు. వాఙ్మయచరిత్రలో భైరవకవిని గూర్చి కొన్ని పంక్తులున్నవి. అంతే. ఈపని రచనలనుగూర్చి ప్రత్యేకముగా పరిశోధన జరుగవలసి యున్నది. భైరవకవికి ప్రబంధవాఙ్మయ మునసేగాక శాస్త్రవాఙ్మయమునను స్థానముగలదు

ప్రౌఢకవి మల్లన.

రుక్మాంగద చరిత్ర

ప్ర. మ. భూ.	రు.చ.
18. ఆదిమశక్తిశంకరుని	1_4
43. కోటి లగడ్తలు	1_73
67. కాలకంధరచాప	1_72
165. శృంగారరసమున	3_15

ప్రౌఢకవి మల్లనకృతి విశిష్టమైన రచనాప్రౌఢిమ గలది. ఈతడు శ్రీనాథునితో సమకాలికుడు. శ్రీనాథుడు దాక్షారామ భీమేశ్వరుని మాహాత్మ్యము. భీమఖండము_రచించిన వెనుక, మల్లన రుక్మాంగద చరిత్రను_దాక్షారామభీమేశ్వరుని కంకితముగావించినాడు. తెలుగున దాక్షారామక్షేత్రమునకు సబంధించిన కృతులలోనిది రెండవది.

ఇందు ప్రబంధవర్ణనలేగాక, జాతీయములు. సామెతలు, మెండుకొనియున్నవి. స్త్రీసౌందర్యవర్ణన_నన్నెచోడునుసరించి 32 లక్షణములతో చేయబడినది. ఇంకను నెన్నియో సాహిత్యసంప్రదాయములు నెఱుగదగిన యీ కావ్యము ముద్రితమైనను దీనిని గూర్చి యింత వఱకు నొక్క విమర్శనయైన వెలువడలేదు.

నూతనకవి సూరన

ధనాభిరామము

ప్ర. మ. భూ.	ధనాభిరామము
236 సీ. మంజులమహనీయకుంజ —	2_8

335 చ. కలికితసంబులుల్లసిత — 2_9
355 వ. ఇట్లు వార్కకంబు
385 చ. మొలక మెఱుంగుజాజి

355, 385, పద్యములు ధనాభిరామములో లేవు.

తెలుగున దాక్షారామక్షేత్రమునకు సంబంధించిన మూడవకృతి ధనాభిరామము- ఇతివృత్తము పౌరాణికమైనను సాంఘికమనదగినది. ధనమెక్కుడా, రూపమెక్కుడా, అనువివాదమొకప్పుడు, కుబేరమన్మథులకు సంఘటిల్లినది-అప్పుడు దాక్షారామభీమేశ్వరుడు ప్రత్యక్షమై, ధనము, రూపము రెండును సమానములేయని నిర్ణయించెను-ప్రబంధ రత్నావళిలోనిది పేర్కొనబడినది- దీనినిగూర్చి సమగ్ర పరిశీలన లేదు.

దగ్గుపల్లి దుగ్గన
నాసికేతూపాఖ్యానము[1]

479 మ. రాజప్రేరితదూతలేగి — 2_170
480 మ. నరనాథుండెదురేగి — 2_171
482 సీ. దేవగేహాముల — 2_159
483 సీ. కమనీయకదళికా — 2_160
485 సీ, గంధంబుపన్నీరు — 2_162
487 సీ. వందనమాలికాపరరచ్న — 1_164
575 చ. పరిణయమంటపంబున — 2_168
576 చ. పరిణయవేది — 2_165
579 గీ. తెఱపుఱుంగున — 2_181

సంకుసాల నృసింహకవి
కవికర్ణరసాయనము

ప్ర. మ. భూ.

66 సీ. జారరూపమనోజ్ఞ — 1_2
391 మ. స్మరసమ్మోహన — 3_29

---

1. ఈ ప్రబంధము క్రీ. శ. 1925లో ముద్రితమైనది. నేటివఱకు పునర్ముద్రణమైన లేదు- ఇది వాఙ్మయచరిత్ర కెక్కినదే- అయినను సమగ్రపరిశీలన యావశ్యకము.

428	క. కుంచనపు బొమ్మ	3_9
430	చ. దివసముఁబోలె	3_11
431	చ. గురుకుచ	3_12
433	చ. విరివియకాని	3_13
437	చ. ఉరుతర వజ్ర	3_19
438	ఉ. కన్నులచంచలత్వము	3_20
439	చ. కమలము	3_22
440	చ. తరళతర	3_23
441	గీ. ఒత్తుకొనివచ్చు	3_25
443	ఉ. క్రాసునఁదూపవచ్చు	3_26
684	చ. పులకకదంబకంబు	3_88
685	సీ. అలరుబేకులు	3_91
686	ఉ. లేనిప్రియుండు	3_92
687	ఉ. తూలినమోముచెల్వు	3_94
689	క. తత్తరిలు	3_95
690	ఉ. మచ్చికలు	3_96
691	చ. హిమకరుఁడంకకాఁడు	3_97
692	ఉ. ఏయఁదొడంగె	3_102
704	ఉ. గిల్లియఁగోరదీర్పు	3_116
707	మ. పటికిన్నార్చిన లీల	3_124
715	సీ. పట్టంద్రు కొందఱు	3_104[1]

---

1. కవికర్ణరసాయనమును గూర్చి సవిమర్శనవ్యాసములు లేవు. కృతికర్త సంకుసాల నృసింహకవి రాయలు దర్శనము చేయఁబండ- అల్లసాని పెద్దన నృసింహ కవియండీర్ష్యచే నడ్డుపడెనన్న కథ గ్రంథస్థమైనది- అట్టి సందర్భమున- పెద్దన ఎందులకసూయ జెందెనో, నృసింహకవి రచనలో విశిష్టత యేమో దానిని పరిశీలింపవలసిన యావశ్యకత యున్నను నింతవఱకు మనుచరిత్రను గూర్చియేతప్ప కవికర్ణరసాయనముగూర్చినవిమర్శనములేవు. చొలుత మనుచరిత్ర-కవికర్ణరసాయనముల తులనాత్మక పరిశీలనచేసిన విమర్శకుడు కే.వే. గుఱజాడ శ్రీరామమూర్తి. ఆయన ప్రౌఢప్రబంధకవులలో సంకుసాల నృసింహకవిని- ఆముక్తమాల్యదాకర్త కృష్ణరాయలతో ఉజ్జీగా నిరూపించినాఁడు- చూ. కవి జీవితములు-18. సంకుసాల నృసింహకవి పుటలు 457-474. ఈ సందర్భమున-నీ యిరువదవశతాబ్ది ప్రారంభముసుండి తప్ప - అంతకుముందు మనుచరిత్రము ప్రబంధసాహిత్య ప్రపంచమున నింత స్థానము లేదని గ్రహించునది.

మనుచరిత్ర

ప్ర. మ. భూ.		మనుచరిత్ర
25	సీ. చేర్చుకఁగా నిడఁచిన్నజాబిల్లి	1_5
69	సీ. అచటి విప్రులమేచ్చ	1_50
619	సీ. మృగనాభిపంకంబు	3_19
649	సీ. శిథిలకైరవదళశ్రేణి	3_23
	ప్రిదిలికైరవదళశ్రేణి_అనిప్రస్తుతపాఠము.	

రాజశేఖరచరిత్ర

417	చ. కవిత సుధారసంబుఁబొలఁకన్	3_72

పారిజాతాపహరణము

653	అమరుల బోనప్పట్టిక	

శ్రీకాళహస్తి మాహాత్మ్యము[1]

192	ఉ. ఎండెఁగొలంకులెల్ల	1_123
348	మ. తలపంకించిననూనె	4_10
601	సీ. ప్రాగ్వధూమణిచిమ్మ	2_128
652	చ. కుముదవనాళికిన్	2_136

వసుచరిత్ర

68	మ. చతురాస్యుల్	1_7
76	సీ. పగలైనఁ దెల్విగోల్పడని	1_8
94	మ. బలిచూడామణులంద	1_11

రామరాజు రంగపరాజు

సాంబోపాఖ్యానము[2]

176	సీ. భుజియింపఁగల్గెవేల్పులకు	2_27

---

1. శ్రీ కాళహస్తి మాహాత్మ్యమునకు వ్యాఖ్యానహితమైన సంస్కృత ముద్రణమావశ్యకము_ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు ప్రచురించిన ప్రాచీన కావ్యములలో_నిదియు నొకటి. దీనికి శ్రీ డాక్టరు పోణంగి శ్రీరామ అప్పారావు (డాక్టరు పి యస్.ఆర్ అప్పారావుగారు) విశేషవిషయ విలసితమును, ప్రామాణికమునునగు నొక చక్కని పీఠిక వ్రాసియున్నారు.
2. రామరాజు రంగప్పరాజుకృతి సాంబోపాఖ్యానము_ ప్రకటితము. క్రీ. శ. 1550 ప్రాంతముది_ దీనిని గూర్చి సమగ్ర విమర్శన వెలువడలేదు.

కళాపూర్ణోదయము

432	ఉ.	కూఁకటి వేణితోకురులు	1_27
699	ఉ.	పత్రముప్రష్ప మున్	1_121
708	సీ.	ముదియయెడ	3_119
705	సీ.	నివిద్రమక్రీడ	3_117
706	సీ.	స్వర్ణకుంభంబులు	3_122
709	ఉ.	పైకొనివచ్చెదేల	3_126
710	గీ.	తలప దోషా	3_127
711	ఉ.	నిప్పులకుప్ప	3_134
712	గీ.	ఒధికసంహారము	3_137
713	గీ.	హాలహాలము	3_138
714	క.	నిజమెఱుఁగ	3_139[1]

దక్షిణాంధ్ర వాఙ్మయము

వాల్మీకి చరిత్ర

ప్ర.	మ.	భూ.		
			వాల్మీకి చరిత్ర	
6	ఉ.	మోదకహస్తసహస్తిముఖు		1_4
274	ఉ.	పట్టుగుడారముల్ చికిలి		3_88
275	సీ.	దంటనీలంపు చిక్కంటులు		3_89
276	చ.	నడచియెయంచరంభ		3_84
177	సీ.	రత్నకంబికపతి		3_86
280	సీ.	నుసుము లియుత్రీవ		3_15
292	ఉ.	ఇక్కడణీం బురందర		3_91
294	చ.	పగడపుఁజాయ		3_96
305	ఉ.	చొక్కుచునచ్చటన్		3_108

---

1. నేడు కళాపూర్ణోదయమున కెన్నియో ముద్రణలు వెలువడినవి, విమర్శన లపాఠముగా వెలువడినవి–అయినను నొకదానియందును, నీ ప్రబంధమణి భూషణ మునగల, కళాపూర్ణోదయ పద్యప్రపత్తిగాని, పాఠభేదముల సంగతిగానిలేదు. దీనినిగూర్చి మదరాసు విశ్వవిద్యాలయములో ఆంధ్రభాషలో ప్రామాణికమైన పరి శోధన జరిగినది—Studies in Kalapurnodaya by Dr. G. V. Krishna Rao–published by the author.

310	ఉ. చందిర కావిపావడలు	3_117
311	ఉ. కేరుచునవ్వధూమణులు	3_118
313	క. నిలిచి విభునెదుట	3_130
314	సీ. తరుణీమణియొక్క	3_131

రఘునాథుని రామాయణము

170	కలుగునొకోచకోరహితు	1_136

విజయ విలాసము

49	గీ. పోకక్రమాకులసుహాసు	1_17
106	సీ. అతివినోదంబుగా	1_16
506	ఉ. గుట్టసియాడ	1_61
597	ఉ. ఆపేమెఱుంగు	1_18
695	కా. పన్నీటంజలకంబు	3_38
703	సీ. బోటిమధువ్రతంబు	3_39
723	ఉ. అంగనగుబ్బచన్నెఱుగు	3_41
746	క. తెమ్మెరనీకెంతెమ్మెర	3_18

10. సంకలన విశిష్టత

సంకలనకర్త పైనుదాహరించిన కావ్యములను బట్టిచూచిన యీ గ్రంథవిశిష్టత తేటపడగలదు. అలభ్యములగు ఆదిపురాణాది ప్రాచీనకృతులే గాక, మనకిపుడు లభ్యములై యింతవఱకు ముద్రితములుగాని నారన సూరన ఉదయనోదయము, వనమాలీవిలాసము, సకలకథాసారసంగ్రహము, నీత డుదాహరించుట ప్రశంసనీయము. అందును వనమాలివిలాసమునుండి 45 పద్యము లుదాహరించుటచేత నాకావ్య వైశిష్ట్యము మనమెఱుగ వీలగుచున్నది.

ఇక ముద్రితగ్రంథములలో ఎఱ్ఱన నృసింహపురాణము, శ్రీనాథుని శృంగారనైషధము, పినవీరన శృంగారశాకుంతలము, భైరవకవి శ్రీరంగ మహా త్మ్యము, సంకుసాల నృసింహకవి కవికర్ణరసాయనము, పింగళిసూరన కళాపూర్ణో దయము నుండి హెచ్చు పద్యములుదాహరింపబడి యుండుటచేత కవికీ గ్రంథ ములు ప్రియతములని గ్రహింపవచ్చును.

ఈ సంకలనకర్తను మనమన్నింటికన్న హెచ్చుగా ప్రశంసింపదగిన విషయ మింకొకటి గలదు- రాజకవి కృతులనేకాక, ఇదివఱకే లాక్షణికుడు నుదాహరింపని నన్నెచోడకవి కుమారసంభవమునుండి, తంజావూరి రఘునాథుని కృతులు వాల్మీకి చరిత్ర-రఘునాథ రామాయణములనుండి పద్యములుదాహరించుట యన్నింటికన్న విశేషము- దీనివలన సంకలనకర్త దాక్షిణాత్యుడని చెప్ప నొప్పును.

ఈ గ్రంథములోని 8118 పద్యములకు 368 పద్యములకుమాత్రమే ఆకరములు దొరికినవి- తక్కిన పద్యములును, దాక్షిణాత్యకృతులలోనే లభించు నని పూర్వ పీఠికలో కవిగారిట్లు వ్రాసియున్నారు- "నాకుమూలము గుర్తింపరాని పద్యములు ప్రాయశః దక్షిణదేశపు గావ్యములలోనివై యుండును" (పుట i).- ఇది సమంజసము.

పైని నేను వ్రాసినట్లు కవి దాక్షిణాత్యుడు కాబట్టి-మూలము గుర్తింప రానివి దాక్షిణాత్యకృతులలోనివై యుండుననుట సహేతుకము. నేడు దక్షిణాంధ్ర కృతులు పెక్కులు ముద్రితములై వెలుగులోనికి వచ్చినవి గావునను, ఈ గ్రంథముకూడ పునర్ముద్రితమైనది గావునను మిగిలిన పద్యములను గూడ గుర్తించుటకు వీలగును. ప్రస్తుత మిందుదాహరింపబడిన కృతులు 49. ఇంకను మూలములను గుర్తించినయెడల పెక్కు కృతులు లభ్యముకాగలవు.

దీనిని బట్టి ఆంధ్రవాఙ్మయచరిత్ర కత్యంతోపయుక్తములగు సంకలన గ్రంథములలో ప్రబంధమణిభూషణము, మణిభూషణము వంటి దగుచున్నది అనుటలో సందేహములేదు.

11. అపూర్వ పద్యములు

సాహిత్య విమర్శ

ఈ సంకలనమున నిప్పటికినీ చాటుపద్యసంకలనగ్రంథములందు, విమర్శనలందు జేరనిచాల మనోహరపద్యములున్నవి. వానిలో గొన్నింటిని యుదాహరించెదను-

- సన్నయ -

శా. అంగీకారము(బ్రస్తుతింప(దగదే యార్యానుకూలంబులై
మాంగళ్యధ్యనులై, ప్రసాదనిధులై మాధుర్యధుర్యంబులై
త్వంగదభ్ర్గ జటానిరర్గళగళద్గంగా తరంగావళీ
భంగిందేర్చినసన్నపార్యుని మనః ప్రాగల్భ్యనిర్వాహముల్. 34

- కవులు -

సీ. ఆనక యమ్మృల్లంబు దానిట్టి చవి యని
జనుల కేర్పఱుప(గా(జాలువారు
చూడక మున్మథు సుందరాకారంబు
గరిమ(జూపగ(జాలు కడకవారు
వినకయ పరతత్త్వవిపులనినాదంబు
వినుతింప(జాలెడు వెరవువారు
నంటక మెఱుపుల యందంబువ్రే(గును
గణుతింప(జాలు ప్రఖ్యాతివారు

గీ. కంపుగొనకయ కల్పవృక్షముల పుష్ప
సౌరభం బిట్టిదనిచెప్ప(జాలువారు
నెండుజూచినధాత్రిలో హృదయదృష్టి
కవులుగానని మర్మంబు గలదె జగతి. 26

-కావ్యము (పద్యము)-

మ. ఉదయప్రాణవిహారమై విహితవర్ణోద్య ద్విభక్తీక్రియా
సదనంబై సదలంకృతిప్రభవమై సద్వీక్రమావాసమై
విదితార్థాకరమై ప్రసన్నపదమై వృద్ధశ్రవోవైభవా
స్పదమై రాజును బోలెగ్రాలవలదా పద్యంబుహృద్యస్థితిన్. 37

- సాహిత్యము -

శా. సాయంకాల నటన్మహానట జటా చంచద్వియద్వాహినీ
స్ఫాయద్వార్ల హరీ విజృంభణకళాప్రౌఢుండు సత్కావ్యమున్

జేయంబోలినబోలుగాక సుకవిశ్రేణీ సముచ్చిష్టవా
క్కాయాహారుల కెంతదవ్వురసవత్ సాహిత్య సౌహిత్యముల్. 39

- పురవర్ణన -

క. వాసిగలకోట పొడుగా
కాసెడునయయ యెఱుగు నగడ్తయ లోఁతా
భాసురమలయసమీకము
మేసెడు నయ్యయ యెఱుంగుమేదిని ననఁగన్. 46

ఉ. మిన్నులరాచు నప్పురము మేడలనొక్కొకవేళఁ గస్నియల్
లిన్ననిముద్దుపాట తరితీపుగఁబాడిన నాలకించి యా
కిన్నెరకామినుల్ దవిలి కిన్నెరలందుఁదదీయమార్గముల్
కొన్నిగ్రహించి గెల్తు రెలఁగోలుగఁదుంబురు నారదాదులన్. 47

ఉ. కుండలి రాచకన్యకలకున్ తమవాచపిచూపి, మృత్యముల్
పండెడు నీటఁదోఁగి, పరిపాండురకోమలపాండ్యకామినీ
గండరతిశ్రమాంబువులుగైకొని, యల్లనరాఁదొడంగె శ్రీ
ఖండపుఁగొండగాడుపులఖండతఁ బూవిలుకాఁడుమెచ్చఁగన్. 145

- కుమారుడు -

ఉ. ఒండొరు జవ్వనంబుకరువో, తమ యుల్లములూఁపుప్రేమపుం
గండరువొక్కొ, చిత్తములకాటున వాగమృతంబు జిల్కొపూ
గిండియొ, మేనుదోయి నదికింపఁగఁగౌఁగిలి యిచ్చుము త్తెపుం
బిండమొ నాసుతుండు సిరిపెంపును ప్రాపునుగల్గఁగల్గఁదో. 168

- వర్షర్తువు -

చ. మిగులజగంబు బగ్గడిల మించెఁ దదుద్ధతవృష్టి యద్భుతం
బగుచు ఘనాఘనౌఘసముదగ్ర నిరర్గళ ఘర్ఘరార్భటీ
లగనఘనోచ్చలజ్జలఝళంఝళనిర్ఝర జర్ఝరీభవ
న్నగవిగలచ్ఛిలా ఘన ఘనాఘన ఘోషణభీషణంబుగన్. 204

- తోట -

మ. కులుకుంచేటులపాట మందపవనాంకూరంబులచ్చోట జి
ల్క-లకుంగట్టినపేట, కోకిలలకుం గ్రాసంపు పెన్మోట య
వ్వలరాజుండెడి కోట, చైత్రుడిప్రజున్ వర్ణించదాపూట యా
నలసింగారపుదోట గన్గొని తదీయారామమధ్యంబునన్. 312

- స్త్రీ వర్ణన -

క. ఇంతలు మరుపూ బంతుల
యింతలు మారేడు పండ్లనీడుకు జోడై
యింతలు తామర మొగ్గలు
దంతుల కుంభములబోలు తరుణీకుచముల్. 1 419

ఉ. నవ్వక నవ్వునట్టి వదనంబును నించుక బిగ్గ నవ్వినం
ద్రెవ్వెడునట్టి నెన్నడుముదీవెయు దామకనూలు సందునన్
దివ్వగరాని చన్నులును దీర్ఘ ముల్లెతకొత్తు చూపులం
గొవ్విన కన్నులుంగలుగు కోమలికిం సరిలేరు భూవరా. 451

- సమ్మోహనము -

క. తరుణీలావణ్యరసాం
బురాశిదన కన్నుమనము మునుగగబాఅన్
స్మరసమ్మోహన శరములు
గురియగచలయెత్త కుండె గొండొకడందున్. 495

---

1. కన్యాకుల్మ-ము- 2వ అంకము 3వ రంగము వెంకటేశము, గిరీశము సంభాషణలో పైపద్య మిట్లుగలదు-

క. ఇంతలు బదరీఫలములు
నింతలు మారేడుపండ్లు నీడుకు నీడై
యింతలు తామరమొగ్గలు
దంతీ కుంభములబోలు తరుణీకుచంబుల్.

- మన్మథనర్తకి -

చ. నడపువడంకు సూపఁగెలనంగడకన్నుల చూపుఁదోఁప ను
గ్గడువగుసిగ్గు పై ముసుఁగుగాఁ జిఱుముత్తెపుఁబ్రాలు వోలెఁజొ
ప్పడఁదనుఘర్మబిందువులు పంచశరాదృత లస్తకంబుగా
నడుముచలింప మన్మథునినర్తకి చాడ్పున నొప్పెవిన్నసై. 562

ఇందితర కావ్యప్రబంధముల గన్పట్టని సేతుఖండ దక్షిణదేశనదీ
వర్ణనలు హృదయంగమమైనవి గలవు.

- సేతువు -

గీ. నవ్వుఁ దత్సేతుఖండంబు నలినవదన
డాశరథి కబ్రిచేసిన తప్పుఁదలఁచి
సారెసారెకు వికచప్రసారసవిధ
తటసమాసక్త మూత్నముక్తామిషమున. 528

గీ. ఆరసాతల పర్యంతమైన సేతు
మూలమాధారముగ వచ్చి ముదితభోగి
కామినీతతి చదువు మైగురుపొడువ
నచటరఘువీర జయకాసనాక్షరములు. 529

- తామ్రపర్ణి -

చ. • నెలఁతుక తామ్రపర్ణి యనునిమ్నగ యమ్మలయావనీధర
స్థలవిలసత్ప్రతీరరుచిసంచిత సౌరభశైత్యలబ్ధిచే
బొలిచి నిలాసలీలమెయి భూరిగుణాకరవల్లభాత్వమున్
వలనుగఁబూనుచుండు ననువాసరమున్ జలరాశిసంగతిన్. 534

- కావేరి -

శా. చోళద్రావిడపాండ్యరాజ్య మహిభృచ్ఛ్రాంత కాంతాపయఃక్షీస క్తతదంగరాగిత కురంగీనాభి నీలీభవ

ల్లీలావారిభరాభిరామమయ కాళిందీనదింబోలుచున్
గ్రాలుం భూవనవేణికావిధమునన్ గావేరి లీలావతీ.[1] 542

- వైఘ -

మ. ప్రవహించున్నిరలంబు తత్పురవరప్రాంత క్షమావీథివే
గవతీనామ లరంగిణీతటి జగత్కల్యాణి ప్రాతఃశుచి
ప్లవఖేలద్రవిడాంగనా కుచలటీ పర్యస్తకస్తూరికా
ద్రవచర్చావిలవారిపూర యగుచున్ రాజీవపత్రేక్షణా. 549

క. కలహాంతరి తాకృతిఁగో
మలిపొలుచుఁ దదంతికమున మజ్జద్రవిళీ
లలిత ఘన స్తన ఘుస్మణా
విలవీచిక యగుచుఁదటిని వేగవతి యనన్. 550

- కంపానదీస్థ శివుడు -

శా. కంపాసైకత వేదికాస్థలములన్ గ్రాలుంగ్రతుధ్వంసి నై
లింపక్ష్మాధరచాపుఁడై యొందవకళాలీలావతంసుండు దృ
క్సంపోద్భర్జిత మీనకేతుఁడు జటాజాగ్రద్వియద్వాహినీ
ఝంపావీచిభరాకులాఖిలదిశాజాలుండు లీలావతీ. 552

కంపానది, కాంచీపురము వద్దనున్నది- చూ. హరవిలాసము (2-12)

- సాహిత్య విమర్శ -

సంకలనగ్రంథములు సాహిత్యవిమర్శ కెట్లుపయోగ• పడగలవో తెలుపుటకు పై పద్యములుదాహరింప బడినవి. వానిలో నొక్క- పద్యమునుగూర్చి మాత్రమే యిందు వివరింతును.

---

1. ఈ కావేరీవర్ణనలో, తిమ్మన పారిజాతాపహరణములోని కావేరీవర్ణనను బోల్చి చదువుడు- తిమ్మన, పై పద్యకర్తయైన నారన సూరన తరువాతివాడు.

శ్రీరంగేశ్వరనాభి పంకజరజశ్శ్రీకంబె, చోళేంద్రత
స్వీరాజిత్కచదివ్యమంజరులకంబెన్, సహ్య భూభృత్తటీ
నీరంధ్రప్రమ గైరికద్రవము కంబెన్వన్నెఁగావించెఁగా
వేరీతోయముఁగృష్ణరాయఁ డహితోర్వీనాథరక్తప్రభన్. 1-18.

పూర్వకవులలో కావ్యమును కాంతతోడనేగాక యితరములైన వాని తోడను పోల్చి, వర్ణించుటలో నన్నెచోడమహాకవి ప్రథముడు-

- కృతి - వరసతి -

క. చతురోకుల నుతపదబహు
గతుల నలంకారభావ కాంతిరసార్థో
న్నతి గృతి నతిరసికులు వర
సతిగతి నెఱిగింపరలదె సౌభాగ్యమునన్. (1-39)

కావ్యము - మదగజము.

38. మ. పదబంధంబుల నగ్గలించిబుధశబ్దభ్రాజియై సద్గుణా
స్పదమై, దుష్కవిహృత్సరోజవనముల్ భంజింపుచున్ భూరిస
మ్మదలీలన్ విలసిల్లి సత్కృతి జగన్మాన్యప్రభావంబునన్
మదనాగంబును బోలెఁగావలదా మాఱెందులేకున్నతిన్. (1-40)

పైవర్ణనలు రెండింటిలో రెండవదియగు మదగజముతో పోల్పబడిన వర్ణన ననుసరించి, తరువాతి కవులు వివిధవ్యక్తులతో వస్తువులతో, జంతువులతో పోల్చియున్నారు- వానిని తెలుపుదును.

కావ్యము - జ్యోతిశ్చక్రము

శా. .....సంఘాతకస్థానమై
• ఖ్యాతంబై బుధహృద్యమంగళకవీంద్రాచార్యసంసేవ్యమై
యాతారార్క-సుధాంశువై కమలజాతాకల్పమై యెప్పుడున్
జ్యోతిశ్చక్రము బోలెఁగావలదా సొంపారకావ్యంబిలన్.
శ్రీనాథుని శివరాత్రిమాహాత్మ్యము (1-26)

కేవలము శృంగారరసమునే శ్రీనాథుడు ప్రపంచించును- అని నేటి విమర్శకులు-కాని యిచ్చట శ్రీనాథుడు కావ్యమును సతితో బోల్చి సంప్రదాయ

---

1. ఈ సందర్భమున- ఎట్టిన, నన్నయను "భద్రపటంబరము" తో పోల్చెనను మాట మఱువరాదు.

మున్నను. దానిని విడుచుట యౌచితీసంపాదకము-శ్రీనాథుని వర్ణన కావ్యమునకు జ్యోతిశ్శాస్త్రమునకు సంబంధమున్నదని నిరూపించును.

కావ్యము - రాజు

మ. ఉదయప్రాణవిహారమై విహిత వర్ణోద్యద్విభక్తి క్రియా
సదనంబై సదలంకృతిప్రభవమై, సద్విక్రమావాసమై
విదితార్థాకరమై ప్రసన్నపదమై వృద్ధశ్రవోవైభవా
స్పదమై రాజును బోలె గ్రాలవలదా పద్యంబు హృద్యస్థితిన్.

ప్ర. మ. భూ. 37

ఇది పెదపాటి సోమనాథుని యరుణాచలప్రాణము నుండి గ్రహింప బడినదని యీవలకే తెలిపితిని- పెదపాటి సోమనాథునిదే మఱియొక కృతియగు కేదారఖండమున నిట్టిపద్యము గలదు.

కావ్యము - అశ్వము

మ. పదలాలిత్యము, వర్ణశుద్ధియును శబ్దస్థైర్యమున్ మంగళా
స్పద భావంబును, రాజయోగ్యతయు దోషస్ఫూర్తిరాహిత్యమున్
సదలంకారవిశేషముంగలిగి విశ్వప్రాణి సౌభాగ్యసం
పదమై తేజియఁబోలి గ్రాలవలదా పద్యంబుహృద్యస్థితిన్.

ప్రబంధరత్నావళి 502 ప.

పెదపాటి సోమనాథుని- పై పద్యము ఎరువాతి కవుల నాకర్షించినది. వారును కావ్యమును అశ్వము తోడనే పోల్చిరి.

కావ్యము - ఆజానేయము

మ. లలితోత్సాహములై సువర్ణమణిమాలాకంధర స్ఫూర్తిరం
జిలఁ గఁదంబులుగల్గి మంగళ మహాశ్రీలం బ్రకాశించి కాం
తిలసత్కీసర బంధురంబులయి పృథ్వీవర్ణిత ఖ్యాతి ని
చ్చలు కావ్యంబులనం జెలంగుఁబురి నాజానేయగంధర్వముల్.

చదలువాడమల్లన-విప్రనారాయణ చరిత్ర. (2-8)

కావ్యము - హాయము

క. పదముల చొప్పును వడి యొ
ప్పిదము నలంకారలక్ష్మిపేర్మి యుదారా
స్పదభావము గల్గి శుభ
ప్రదమై హాయమమరె సత్ప్రబంధము రీతిన్. [1]

చరిగొండ ధర్మన్న-చిత్రభారతము (1-24)

ప్రబంధము - వర్ణనీయవస్తువు

క. ధారాశుద్ధిప్రసిద్ధిగాంచి పదబంధస్ఫూర్తి వర్తిల్లగా
తోరంబైన రసస్థితిన్ తరళవిద్యున్మాలికా లక్షణో
దారంబై, కవిసేవ్యమై పనమయూరారూఢిఁ బ్రాపించి వ
ర్ధారంభఁబు ప్రబంధమట్లఖిలపద్యాక్రాంత మయ్యెంగడున్.

రామాభ్యుదయము-(6-13)

పై పద్యములందలి,[2] రసభావాలంకారవిశేషములు చర్చనీయములైన ఎన్నో నూతన విషయములు బయలుపడును- మన ప్రబంధసాహిత్యవిమర్శ ఎట్లుండవలెనో దిఙ్మాత్రముగా సూచించితిని.

12. పదములు

ఇందితరకవుల యందంగా గానని పదప్రయోగములు గన్పట్టుచున్నవి.

1) చేనులు-చేలు-అనుటకు- రాజసభ్రజేనులలోన్. 91 ప.

2) కోహళి-శిరోభూషణము-

---

1. స్త్రీని హాయముతో పోల్చిన వర్ణనలు, "ఘనజఘనపీఠి ముద్దుమంగావధూటి", "పవనుపతాణి" మున్నగునవి తరువాతి ప్రబంధములలో చాలాకలవు.

2. కావ్యమును స్త్రీతోపోల్చినవి కొల్లలుగా నున్నవి. కావుస సుదాహరింపలేదు- ఇట్టి వర్ణనలు ప్రబంధసాహిత్యమున, శృంగారరసపరిపాపము సూచింపను-

'కోహళి' అనగా,శివాలయములో శివలింగము పైనుంచెడి యైదు ముఖ ములుగల నాగాభరణము. ఇది క్రమముగా శిరోభూషణముగా నర్థము గాంచినది.

"మౌళింగోహళి సంఘటించిన క్రియన్"- హర. 7-36లో శ్రీనాథుడీ శబ్దము ప్రయోగించి యున్నాడు-

ఈ గ్రంథమున-నిది స్తనశిరోభూషణముగా జెప్పబడినది-

చ. మరుడను నైంద్రజాలికుడు మానిని నీలముఖస్తనద్వయీ
నిరుపమకోహళీయుగళినించి....." 415 ప.

ఇందుకుచనీలముఖము కోహళిగా నిరూపిత మైనది. విశేషమేమనగా- కోహళీ శబ్దము సంస్కృత సమాసమధ్యగత మగుటచే దీనిని సంస్కృత శబ్ద మునుగా భావింపవలెను-

కోహళీ శబ్దమునుండియే- 'కుళ్లా' (కుళ్లాయి) వచ్చినది-

కుళ్లావెట్టితి కోకసుట్టితి మహాకూర్పాసముం దొడ్డితిన్"
—శ్రీనాథుడు

3) ఠంతుర్వము- ఇది యచ్చముగా కన్నడ శబ్దము; నీటితుంపరులని యర్థము. ఆభాషలో ఠంతుర్వని- నన్నెచోడుడీపదము ప్రయోగించి యున్నాడు.

సీ. ఎలమిలేదరగల నెలయు 'ఠంతుర్వని' సదమల
మౌక్తికాక్షతలుగాగ- 7-92

ఈ గ్రంథమున నీశబ్దము 'ఠంతుర్వని' యని నిర్ధారకముగా ప్రాస స్థానమున నున్నది- మఱియు సమాసగతమై యుండుట విశేషము.[1]

---

1. కన్నడశబ్దములు తెనుగున సమాసగతముగా నుండుట పరిపాటియే-

ఖండిత చిదలములుద్రుటిత కోపీనములున్. ఉ. హరి 4-75. చిదలము-అనునది కన్నడ పదము- చిదర్ 'బడలి' అనగా కన్నడమున వెడుపు- చిదలములనుగా వెడుపు పాత్రలు; సంస్కృతమున పంచపాత్రలు.

ఉ. తూర్పుననీగతిందెలుపుదోచె సమంచిల వార్థిఖేలనా
దర్పితగంధ దిగ్గజ నితాంత విభూర్జిత దుగ్ధవార్ధి "లం
తుర్పము" బోలి '..... 631 ప

4) పాలుడు– భూపాలుడు అనుటకు

తను నిద్రాసుఖసక్తుగానెటిగినన్ దన్వంగి భూపాలనం
దనకోపాతిశయమ్మునన్ నిజమనోధామంబులో నిల్పకే
గునొ యెండేనియునన్న భీతిబలెగూర్కొంగంటికింజేర మే
ల్కొని పాలుండుచలించు నాత్మసుమనఃకాండప్రకాండాహతిన్.
472 ప.

5) కట్టాణి–ఇది కట్టాడి–అనురూపముతో నిర్ధారకముగా గానవచ్చుచున్నది.

ఉ. వీడఁజె కాముడేఁజెబకు విల్లెటువోయె మహేంద్రుడట్టె క
ట్టాడి మెఱుంగుగన్ను... ... .
పోడిమి... .... గ్రొ
వ్వాడి.... ... . 525 ప.

ఇంకను కొన్నివిషయములు చెప్పవలసియున్నను గ్రంథవిస్తర భీతి చేఁ విరమించుచున్నాను–

సంకలనగ్రంథశాఖలో కాలక్రమమున మొదటిదియైన సకలనీతి సమ్మతమును, నాల్గవదియైన ఈ ప్రబంధమణిభూషణమును శ్రీకవిగారే ప్రథమముగా ముద్రించి, వాఙ్మయచరిత్ర రచనకెంతో దోహదము చేసినారు– జగ్గన ప్రబంధరత్నాకరము ఉదాహరణ పద్యములలో, అలభ్యమైనకృతి వివరములను సంధానించి వేటూరి ప్రభాకరశాస్త్రిగారు– ప్రబంధరత్నావళి అనుపేర క్రీ. శ. 1918లో ప్రకటించినారు– ముద్రితమైనను నేడిది యలభ్యము.

అలభ్యవాఙ్మయము లేదా
అజ్ఞాతవాఙ్మయము–

ప్రబంధరత్నావళి యథారూపమున తిరిగి ముద్రించుటకన్న "అలభ్యవాఙ్మయము" అనుపేర నొక సంపూర్ణసంకలనగ్రంథము ప్రకటించుట యత్యావశ్యకము– అందు

1) సకలనీతి సమ్మతములోని అలభ్యగ్రంథ పద్యములు
2) ప్రబంధరత్నావళి (పూర్తిగా)
3) ప్రబంధమణిభూషణమున అలభ్యగ్రంథపద్యములు
4) శ్రీకృష్ణలీలావిలాసమున - అలభ్యగ్రంథ పద్యములు
5) ఈ గ్రంథములనుండి తెలియుచున్న పద్యములు - ప్రకటించి విపుల పీఠిక విశేషములతో వెలయించిన - ఆంధ్రసాహిత్య పరిణామచరిత్రకు, అత్యంతోపయుక్తమగును.

ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీవారీ మహాగ్రంథమును ముద్రించుటకు తగునేర్పాట్లు చేయుదురుగాక - యని విన్నపము.

ఈ గ్రంథవిపులపీఠికకు నాకు కావలసిన కావ్య పుస్తక సామగ్రి సమకూర్చిన శ్రీ నిడుదవోలు శివసుందరేశ్వరరావునకు నా ఆశీస్సులు.

సకలనీతిసమ్మతమునకు వలెనే నీ ప్రబంధమణిభూషణమునకు, పీఠిక వ్రాయుటకు ప్రోత్సహించిన శ్రీ డాక్టరు పోణంగి శ్రీరామ అప్పారావు (డాక్టరు పి. యస్. ఆర్. అప్పారావు) గారికి నా మనఃపూర్వక కృతజ్ఞతలను తెలుపుచున్నాను.

ఇట్టి యమూల్యగ్రంథములను వెలుగులోనికి తెచ్చుచున్న, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శులు - శ్రీ దేవులపల్లి రామానుజరావుగారి సత్యంతము నభినందించుచున్నాను. వారిట్లే బహు మహాగ్రంథముల నింకను ప్రకాశింపజేయుదురుగాక.

ఇతిశివమ్.

హైదరాబాద్
1-10-1970
(సాధారణ సం. దీపావళి దినము)

నిడుదవోలు వెంకటరావు.

ప్రథమముద్రణ ముఖపత్రము

శ్రీ

ప్రబంధమణిభూషణము

——: x :——

(పూర్వకవిసంచిత్రము)

ఇది

వనపర్తి సంస్థానాధిపతులగు శ్రీ మన్నైై

రాజారామేశ్వర రావు

బహిరీబలవంత మహాభూపాలబహాదురువారి

యాజ్ఞానుసారముగా

మా. రామాకృష్ణకవి, ఎమ్. ఏ. గారిచే

పీఠికానుబంధములతో

వనపర్తి

బ్రహ్మవిద్యావిలాస ముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడియె.

1910

Title page Printed by Hoe & Co., Madrass.



ప్రథమముద్రణము

పీఠిక

అనేకప్రాచీన కృతులలోని పద్యరత్నములు గలయిక్కావ్య భూషణము నూతనకథాపరిణామముచెంది మనోహరముగా నున్నది. దీనిఁగూర్చిన కవిశిల్పి యెవ్వడో యే కాలమువాఁడో గుర్తించుటకుఁ దగిన యాధారములు లభింపవయ్యె. క్రీ.శ.౧౭౦౦ల సంవత్సరముల కిటీవలి కృతుల పద్యము లిందు లేనందున నిక్కవి తత్పూర్వుఁడనియే యూహింపవచ్చును. దీనిలో మొత్తము ౮౬పద్యములు గలవు. ౪౧౧కి మాత్రమే తత్తత్కర్తృత్వము కనిపెట్టఁజాలితిని. తక్కినపద్యము లేయే కావ్యములలోనివో పండితలోకమే నిర్ణయింపఁజాలును. ఉజ్జయినీనాథుఁడగుసుకీర్తినరేంద్రునకుఁ గుమారుఁడగు రాజశేఖరుఁడు పాండ్య భూపతిపుత్రి యగురత్నసుందరిచే స్వయంవరమున వరింపఁబడె నను మూలక కథావస్తువు పరిణమించునట్లు నానాప్రబంధపద్యము లిందుఁ బొసఁగింపఁబడినవి. ఈగ్రథకుని చాతుర్యము శ్లాఘనీయమే. అయినను గథాచమత్కృతియు సంభాషణసారస్యమును వివిధరసప్రద్యనమును నిందుఁ గానరావు. నిర్గుణమగు ప్రష్ప ముండదుగదా. దీనిలో లేని గుణములఁ దడవుటకంటె నున్నగుణములతో సంతసింతము. ఋతుస్త్రీవర్ణనాదులలో నించెక్కుడు పద్యములు గలవు. ఈ పండితుఁడు శ్లేషయమకాదులకుఁ బ్రాముఖ్యము నీయక కొంతవఱకుఁ జిత్తరంజకములగు భావములనే యేఱుచుండెను. మహాకవుల భాగ్య వర్ణనములో కలవుగాన నీరసపద్యము లిందుఁబెక్కులు గానరావు. దీనిలోనిపద్యములమూలము వెదుకఁగా ౭౦ కావ్యములు తేలినను ముఖ్యముగా నైషధము, శాకుంతలము, కవి కర్ణరసాయనము, వాల్మీకి చరిత్రము, శ్రీరంగమహాత్మ్యము, మొదలగు కొన్ని కృతులే కవికిఁ బ్రియతము లయ్యె. నాకు మూలము గుర్తింపరాని పద్యములు ప్రాయశఃదక్షిణదేశపుఁగావ్యములలోనివై యుండును.

వానినెల్లఁ జూడఁగా ననేకకృతు లుత్పన్నములయ్యె ననుట సత్యమునకు దూరము గాదు. ఈపద్యములసైలి భిన్నభిన్నముగా నుండుననుట యచ్చె

రువు కానేరదు. కొన్నిటిలోనుండరాని వ్యాకరణదోషములును ఛందోదోషము లును గలవు. కావున దీనిలోని కొన్నిభాగములు కుపంథు లగుసత్కృతాభ్యవహారుల కూఁతగా నుండినను నిర్దుష్టముగాఁ గవిత చెప్పఁగోరువారుమాత్రము వానిని బాటింపరాదు. అట్టిదోషములు కవికృతము లైనచో దిద్దరాదని నామతమగుటచే సవరింప కుజ్జగించితిని.

ఇట్టి సంచితకృతులు సంస్కృతమున విస్తారముగాఁ గలవు. ఆంధ్ర భాషలో నాకు లభించినంతవట్టు పరికింప నట్టికృతికర్తల మడికేసింగనయే ప్రథ ముడు. అతడు ప్రాచీన పంచతంత్రి. ప్రాచీన కామందకము, పద్రామాత్యము, నీతిభూషణము, బద్దెననీతి, కుమార సంభవము, భారతము, మంచిభట్టునశ్వ శాస్త్రము, మొదలగు గ్రంథములలోని రాజనీతి పద్యములన్నియు నేఁటి సకలనీతి సమ్మత మనుగ్రంథమును గూర్చెను. పిదప క్రీ.శ. ౧౬౨౦ లో జగన్నాథకవి రత్నాకరమను గ్రంథమునఁ బ్రాచీన పద్యముల నెత్తి యోజపఱచి యైదాశ్వాస ముల కృతి రచించెను. అయిన నీ రెండును గథారూపములుగా గ్రథితములు కావయ్యె. ఇటీవల యెవ్వరో యచ్యుత రామరాజను పండితుఁ డిట్టిగ్రంథము నకు దొరకని కృష్ణలీలావిలాసమను పేర నొకకృతి రచించెను. గసికాగ్రేసరు లగు శ్రీవెంకటగిరి సంస్థానాధీశ్వరులు శృంగారరత్నావళి యనుపేర నొక గ్రం థము జతగూర్చిరి కాని యయ్యదియుఁ గథారూపముగాఁ బరిణత మైనది కాదు. పై సూచించిన సింగన, జగన్నాథుల కృతులలోని పద్యములనే లాక్షణికులు విస్తార ముగా నుదాహరించుచు వచ్చిరి. కాని అప్పకవియుఁ గూచిమంచి తిమ్మనయు సాధా రణము లగు గ్రంథములుతక్కఁ దక్కినకృతుల శోధించిన పాపమునఁ బోయిన వారు గారు.

ఈగ్రంథమును వనపర్తి సంస్థానాధీశ్వరులగు సవై రాజారామేశ్వర రావు బహిరీబల్వంతు మహాభూపాల బహద్దరు వారుచిత్తముగా నాకొఱకు ముద్రిం పించి ఇచ్చినందున కెంతయుఁ గృతజ్ఞుఁడ నగుచున్నాను. దీనిలో లేఖకదోష ములింకను బెక్కులు నిల్చియుండవచ్చును. మాబెక్కలకొలఁది మేమెగయుటకు సిద్ధముగా నున్నందున నత్యున్నతిఁ బోఁజాలని మాశక్తిని విబుధాగ్రేసరులు కేవలము హాస్యభాజనము సేయకుందురు గాత.

దీనిలోని పద్యము లేయే కావ్యముల లోనివో తత్తత్కావ్య లెవ్వరో యించుక తెలిపెదను. ఇది యల్పకార్యమైనను నాపాలిటికీ యన్వేషణకార్యము

మేరువెత్తినంత భారమవ్వేసు గాని పద్యముల నన్నిటికి మూలము గుట్టింప జాలెఁడు భాగ్యము నాకుఁ గలుగలేదు. ఈకార్య మెట్టిశోధకులకైనను గర్వభం గము గలిగించునని తోఁచుచుండఁగా నిఁక నాయట్టివానికథ యేమి?

ఈక్రిందఁ బ్రశంసించు కవుల విషయము చాలఁ గ్లిష్టమైయుండును. రావుబహద్దరు వీరేశలింగము పంతులవారి యాంధ్రకవులచరిత్రములో లేని కవుల విషయమును దద్వ్యతిరిక్తాంశములును మాత్రమే యిందుసూచింపబడును.

నన్నెచోళుఁడు కుమారసంభవ కర్త. క్రీ.శ. ౯౪౦ కుఁ బూర్వుడు. ఇతనిఁ గురువగు మల్లి కార్జునుఁడు కాలాముఖిమతస్థాపకుడు. ఏపోరాశిష్యుఁడు, బ్రహ్మచారి. ఇతనిపేర నన్నెచోళనిచేఁ గట్టింపబడిన మఠ మింకను గుంభకోణమున నున్నదని యొకరు చెప్పుచున్నారు. విక్రమకేసరి యను చోళరాజీతనిఁజాల సమ్మానించినట్లు కదంబలూరు శాసనాదుల నున్నవి.

కుమారసంభవములోనివి పద్యములు - ౩౮, ౪౨, ౬౩, ౧౮౨, ౧౮౩, ౧౮౮, ౨౦౯, ౨౩౩, ౩౩౯, ౩౯౫, ౬౩౦, ౬౬౬, ౯౬౭, ౬౮౮, ౬౮౯, ౬౯౪, ౬౯౮, ౭౮౧.

నన్నయభట్టు భారతములోనివి-- ౩౨, ౨౦౬, ౨౧౦, ౨౧౧,

విన్నకోట పెద్దన కావ్యాలంకార చూడామణియుఁ బ్రద్యుమ్నచరితయు రచించెను. రెండవకృతి చాలఁ బ్రౌఢమైనది. దానిలోనుండి ౧౧౩ పద్యము మాత్రమే గ్రహింపబడినది.

తిక్కన సోమయాజి విజయసేనము కూడ రచించెను. దాని లోనివి ౩౦, ౮౫,

కేతన దశకుమారచరిత్రమున ౫౬౯,౭౧౭,౮౬౭. వీనిలో ౮౬౭. వ పద్యము ముద్రితప్రతి లోఁ గానరాదు. కాదంబరిలోనిది. ౩౬

భాస్కరుఁడు దశగతులును రామాయణము రచించెను. రెండును సాహిణీమారయాంకితములు. సాహిణిమారుని తండ్రి గోనబుద్ధారెడ్డి క్రీ. శ. ౧౨౭౬ లోనుండెను. బూదుపూరిశాసనములో "శ్రీ గోనవంశ నిజశేఖర బుద్ధ

యాఖ్య పుత్రీ పవిత్ర చరితా భరితా గుణౌఘైః" అనియు "శాకాబ్దే వసునంద శంకరమితే శ్రీధాతృసంవత్సరే" అనియు నున్నని.

భాస్కర రామాయణములోనివి ౪౪, ౪౫, ౭౦, ౭౭, ౮౨, ౯౩, ౧౩౫, ౩౫౬, —౯

మంచన కేయూరబాహు చరిత్రలో ౬౧, ౧౧౯, ౧౩౬, ౧౪౯, ౩౯౬, ౩౯౭, ౮౨౩.

మడికి సింగన సకలనీతిసమ్మతమున ౮౬౬.

ఎఱ్ఱాప్రెగ్గడ నృసింహ పురాణమున ౨౧,౧౭౪,౧౮౧,౧౮౪,౨౪౨, ౩౧౬,౬౦౯, ౬౧౩, ౬౨౩, ౬౩౬, ౬౪౫—౭, ౮౨౨.

రావిపాటి త్రిపురాంతకుఁడు మదనవిజయ ప్రేమాభిరామ త్రిపురాంతకోదాహర ణాంబికాశతక తారావళ్యాది కృతికర్త. ఇతఁడు ప్రతాపరుద్రుని కాలమువాడు. అంబికాశతకములోనిది ౧౬.

నాచన సోమనాథుని హరివంశమున ౧౩, ౧౬౫, ౧౬౯, ౩౩౩, ౫౬౮, ౭౭౯, ౭౮౦, ౭౮౨, ౮౩౩. ౧౩ వ పద్యమతని వసంతవిలాసములోనిదేమో. ౩౩౩ వ పద్య ముత్తరహరివంశమున ముద్రితప్రతిలో లేదు. పంచమాశ్వాసమున మటికొన్ని పద్యములు ముద్రితప్రతిలోఁ దేలిపోయినవి. బాణాసురుఁడు కుంభాండునితోఁ బ్రసంగించు ఘట్టమున:

చ. ఇనసమతేజ వింటివె యతీవభుజక్రమవిక్రమక్రియా
ఘను లగు పోటుబంటులకు గాఢతరప్రతిపక్షపక్షభం
జనహృదయైకరంజనవిశాలమహాహవమూల మైనయ
య్యని మొనఁగాక కల్గునె సమంచితకీర్తియు ధైర్యమూర్తియున్.

ఇత్యాదులు వదలిపోయినవి.

పోతన భాగవతమున ౪, ౮, ౨౭, ౨౮, ౫౦, ౫౧, ౫౨, ౫౩, ౭౪, ౯౬, ౩౩౨, ౩౬౧, ౮౧౭.

శ్రీనాథుని నైషధమున ౫, ౨౬, ౩౭౪, ౩౮౭, ౩౯౨. ౩౯౪, ౪౯౨, ౫౦౪, ౫౨౫, ౫౨౬, ౫౮౮, ౫౯౧, ౫౯౯, ౬౦౬, ౬౦౮, ౬౨౦, ౨౩, ౬౯౩, ౭౨౦, ౭౨౧, ౭౮౭, ౭౮౬.

ఇతఁడు ప్రథమమునఁ గోపటి వేమన యాస్థానమున ధరణికోటలో నుండి తన్మంత్రియగు మామిడి సింగనకు నైషధమిచ్చెను. ఈ కృతిలోని షష్ట్యంతములలో నీ విషయమే తేలును. "క. శ్రీ మహిత పెద్దకోమటి వేమక్షితిపాలరాజ్యవిభవకళారక్షామణికి" అనియే తాళపత్ర ప్రతులలో నెల్ల నున్నది. పెద్దకోమటి యనవేమారెడ్డికి నన్నకొమారుడు. పెద్దకోమటి కొడుకగు వేమనయే యమరుకవ్యాఖ్య రచించినట్లు తత్ప్రతికలో నున్నది గాని నిక్కము విచారింపగా నదియు శ్రీనాథుని పరిశ్రమ యనియే తేలినది. శ్రీనాథుఁడిట్టిపని చేయువాఁడా యని సందేహింప వలసినదిలేదు; క్రీడాభిరామమను వీధినాటకమునువల్లభరాయని పేర రచించెను గదా. అమరుకవ్యాఖ్యలోఁ బ్రశస్తి పద్యములు పిరంగిపుర శ్రీనాథశాసనము లోను, బొన్నుపల్లి శ్రీనాథతామ్రశాసనములోను, సమానముగా గలవు. శ్రీనాథుడు గణపత్యుపాసకుడు. "విశంకటకట"యను పద్యార్ధమే ఇతని యాంధ్రకావ్యములలో నూడఁ గలదు. సప్తశతి, ప్రేమాభిరామమును దెనుగించిన సరసుఁడపురుకరసము గుట్టించుటయునెయ్యచ్చెరువు కాదు.

ఇతఁడు ప్రౌఢవయస్సుననే రాజమహేంద్రముచేరెను. ఈసంస్థానము కాటయవేమారెడ్డికి నకణముగాఁ గొమరగిరివలస వచ్చెను. కాటయభార్య యన వేమన కూతురగు దొడ్డాంబ. కాటయవేమన భార్య యన్నపోతనకూఁతురగు మల్లాంబ యనిపొత్తరమూడిశాసనము.

వీరభద్రారెడ్డి భార్య యీమల్లాంబకూతురు. ఇంతవఱకు శాసనశోధకులును గవి చరిత్రకారులు నీమల్లాంబిక వీరభద్రారెడ్డికిఁబెదతల్లి యనిపొరపడిరి. దానికి ముఖ్యకారణము "అనవేమక్షితిపాలపౌత్రి యగు వేమాంబా మహాదేవికిన్, ఘనుఁ డయ్యల్లడభూమిపాలునకు సంగ్రామస్థలీ గాండివుల్"

అను కాశీఖండము లోని పద్యమే భ్రమాస్పద మయ్యెను. ఇందుఁ బౌత్రి యనుటకు దౌహిత్రి యని అర్థము చేసికొనవలసి యున్నది. నిశ్శంక కొమ్మన తన శివలీలావిలాసమునఁ బ్రశస్తి పద్యములలో నల్లాడరెడ్డిని వర్ణించుచు-

ప. భరిత శ్రీనిధి యమ్మహీరమణుఁ డొప్పం జోళబత్తిక్షితీ
శ్వటసూనుం డగుభీమలింగమనుజేంద్రశ్రేష్ఠ సత్పుత్రి భా
స్వటకారుణ్యదశాజనావనవిధాసంధాత్రి వేమాంబికన్
వరియించెం బతిభక్తిగౌరవదృఢవ్యాపారనిత్యాంబికన్.

అని యున్నందున నీ భీమలింగ మనవేమన యల్లుఁడు. వేమాంబిక యనవేమన దౌహిత్రియు నల్లాడరెడ్డి భార్యయు. అనవేమనపౌత్రియగు మల్లాంబికాటయవేమన భార్య. వీరికూతురే వీరభద్రారెడ్డిభార్య. కావుననే భార్యామూలకముగా నటణముగా వచ్చిన రాజమహేంద్రరాజ్యమును వీరభద్రుఁడు పాలింపగా నన్న యగు వేమారెడ్డి యగస్త్యభ్రాతయై యుండెను.

పినవీరుని శాకుంతలములోని, ౮౦, ౯౫, ౯౬, ౧౩౨, ౧౮౫, ౨౪౯, ౨౪౦, ౨౪౭, ౨౫౦, ౨౫౨, ౪౦౯, ౪౪౨,౪౨౪ —౫, ౪౫౮, ౮౨౧, ౮౨౫, ౮౩౪—౮, ౮౫౦, ౮౪౧, ౮౪౮, ౮౮౬, ౮౮౯.

జక్కన విక్రమార్కచరిత్రలోనివి ౧౨౪, ౧౩౮, ౪౫౨,౫౧౩, ౮౨౯.

ప్రౌఢకవిమల్లన రుక్మాంగదచరిత్రములోనివి ౧౮, ౪౩, ౬౭, ౧౦౫.

సుంకసాలనృసింహకవి కవికర్ణరసాయనములో ౬౬, ౩౯౧, ౪౨—౩౩,౪౪౩, ౬౮—౭, ౬౮౯—౯౧, ౬౯౬, ౬౯౯, ౭౦౪,—౭౧౫.

ఇతని కవికర్ణరసాయనము మనుచరిత్రముతో నీడురాచని యనేక విద్వత్కవుల యభిప్రాయము. అట్టివారితోనే నేకీభవింపకుండుట నాయభాగ్యమని తలచెదను. నూతనకల్పనలును రసస్ఫూర్తియు హృద్యాలంకారములును అశిథిలబంధమును గల యిక్కావ్యముతోఁ గేవలము దృఢశైలియుఁ బరాకాష్ఠయు గల మనుచరిత్ర యెట్లు తులదూఁగును? ఇక్కవి పన్నిద్దఱాళ్వారుల చరిత్రకూడఁ బద్యకావ్యముగా రచియించెను.

వీర్భారిసింగయ్య భాగవత షష్ఠస్కంధమును, గువలయాశ్వ చరితయు రచించెను. ఇతని కవిత శ్లేషప్రధానమై కొంత రసవంతముగానుండును. శైలి మృదువైనను మధురముగా నుండదు. కువలయాశ్వ చరిత్రలోనిది ౩౪౫.

నృసింహభట్టు రాజరాజాభిషేకము రచించెను. దీనిలోఁ బదబంధము పటువైయుండును. ఇతఁడు క్రీ. శ. ౧౫౦౦ కాలమున నుండినవాఁడు. పై

కృతికి విభుఁడు కొప్పులవల్ల భూపతి పీఠాపుర ప్రభువగు నామయనాయకునకు ఆ వ తరమున్రిందివాఁడు. నామయ గణము లో నున్నట్లు దొనపూండి శాసనము గలదు.

రాజరాజాభిషేకములోనివి ఓళ, రాఆ.

తులసిబసవన–సావిత్రీచరిత్రము రచించెను. ఇది భావగాంభీర్యము నకును మనోహరమగు పదబంధమునకును ప్రఖ్యాతమైనది. ఇతడు క్రీ. శ. గళంలో నుండెను. ఇతఁడే కవిసర్వగారుడము రచించెనని తోచుచున్నది. అంగరబసవన యను వేరొక కవి యిందుమతీకల్యాణమురచించెను.

సావిత్రీ చరిత్రములోనిది. గఓఒ.

భైరవుఁడు శ్రీరంగమహత్త్వ, రత్నపరీక్ష, కవిగజాంకుశములు రచించిన కవి. ఇతని కవిత యుద్దండమైయుండును ఇతనిగజాంకుశములోని పద్యములను గౌరన తన లక్షణదీపికలో నుదాహరించెను. వీరిరువురును నేక కుటుంబమువారు. నైజాము రాజ్యములో నుండిన రేచర్ల సింగయమాధవున్నికాలములో గౌరన మంత్రి గా నుండినట్లు లక్షణదీపికలోను, నవనాథచరిత్రములోను నున్నది. ఈసింగయ మాధవుఁడు క్రీ.శ.గఆళం లో నుండినవాడు. భైరవుఁడు క్రీ.శ. గఆంం లో నుండి యుండును.

శ్రీరంగమహత్త్వములోనివి ౯ఒ, గగఓ, గఒగ, గరఆ, గ౯ళ, గ౯ఆ, ఎంం, ఎంఆ, ఎగఎ, ఎగఒ, ఎగరా, ఎఎం–గ, ఎఎఆ, ఎఎఒ, ఎఎళ, ఎఆఓ–ఒ, ఎళగ–ఆ, ఎళ౯, ఎఆళ, ఎఆఓ–ఒ, ఏంఆ, ఏగ౯, ఏఎఓ–ర.

సూరన వసుమాలివిలాసము నుదయనోదయమును రచించెను. ఉదయనోదయము బృహత్కథకుఁ దెనుఁగు. దానికిఁ గృతీశ్వరుఁడగు బాస్కర మంత్రి మధ్వమఠపరమాచార్యులలో నొకఁడగు వ్యాసమహాయతిరాయల శిష్యుడు. వీరిలో నెవ్వరికాలము నిర్ణయింప నాధారము లభింపవయ్యె. కవిస్తుతి లో నన్నయ, తిక్కన, కేతన, భీమనలు మాత్రమే స్తుతింపబడిరి. సూరన క్రీ.శ. గఒఆం లకును గఆంంకును నడుమ నుండె నేమో? ఇక్కవి కవిత యపార మాధుర్యము గలది, మనోహరమగు శబ్దసంచయమును లలితభావములును గల యీ బృహత్కథను రచించిన యిమ్మహాకవి వాసవదత్తాపరిణాహకథను ముగించి

పరలోక ప్రాప్తి దయ్యెను, ఆయుత్తమ గ్రంథము సాంతముగా రచించి యుండు నేని యాసూరన తిక్కనాదులతో యశస్తల్పమునం దూగు చుండును. వనమాలి విలాసము బాలకవ్యమైనను జాల రసవంతముగానున్నది. వనమాలి విలాసములోగణ, గగళ-౭, గ౨౦-౩, గ౨౭-౩౯, గళ౨-గ౩,

ఉపయనోదయమున ౨౨౨, ౩౮౪, ళగ౬, ళ౬గ, ౮౨, ౭౭౦-౩,
౭౭౬-౭, ౭౮౩, ౮౩౮-ళళ,

పెద్దన మనుచరిత్రములో ౩, ౧౫, ౬౯, ళ౦౩, ౬గ౯, ౬ళ౯.
ఏమ్మన పారిజాతాపహరణములో ౬౫౩.
రామభద్రుని సకలకథాసంగ్రహమున ౫౫౬, ౫౫౭.

మాడయగారి మల్లన రాజశేఖరచరిత్రయు గృష్ణార్జున సంవాద మును రచించెను కృష్ణరాయల మంత్రియగు సాళ్వతిమ్మరుసుకు మేనల్లు రగు నాచెళ్ళయప్పన. గోపన్నలకు పైపెండ్లి కృతులును గ్రహముగా సంకిత మీయబడినవి ఈగోపన్నయు గొప్ప విద్వాంసుడు. కృష్ణమిశ్ర ప్రబోధచంద్రో దయమునకు సంస్కృతవ్యాఖ్య రచించెను. మల్లన ఏంద్రియగు మాడయ వీరనృసింహరాయలయాస్థానమున నుండి వెంజర్ల గోపన్నకు మైరావణచరిత్ర మంకిత మిచ్చెను. ఆప్రభువు-

సీ. మెప్పించినాడవు మెఱవడిగర్ణాటనరనాయకుని వీరనారసింహు
ప్రౌఢవన్నిట సర్వయమాడసుకవి. అని చెప్పెను.

బ్రూన్‌దొరగారును, సీతారామాచార్యులవారును, రా॥ బి॥ వీరేశలింగంపంతుల వారును, మాధవయమారయాదినామాంతరములగ బ్రయోగించిరికాని మాడయ యనుటయే యథార్థము. కృష్ణార్జునసంవాదము ద్విపదకావ్యము. మనోహరము గా నుండును, రాజశేఖరచరిత్రనుబొందిన యప్పన కొండపీడువినుకొండ ప్రాంత ములగ బాలించుచుండెను. రాయని భాస్కరుడను నైంద్రజాలికుడితని నాశ్ర యించి భవరపూండి గ్రామమును బహుమతిచెందెను. "శాకాబ్దే వసువహ్ని వేదధరణీగణ్యేచ మాత్రబ్దకే వైశాఖే వినుకొండసీమని సుధీ ర్నాదెళ్ళయప్ప ప్రభుః। వాసిష్ఠాయ చ భర్తపూండిమఖిలం గ్రామస్య నామాంకితం। ప్రాదాద్రాయని భాస్కరాయ విదుషేష్టైశ్వర్యభోగానిత్యం" అని శాసనము గలదు.

రాజశేఖరచరిత్రములో ౪౧౭

పెద్దపాటిసోమనాధుఁడు(కవిలోకబ్రహ్మ) అరుణాచలప్రాణము, శివజ్ఞాన దీపిక, కేదారఖండము మొదలగుకృతులు రచించెను. బెజవాడ సమీపమునఁ గొండపల్లియగ్రహారమున క్రీ. శ. ౧౫౧౦ లో నుండినవాఁడు.

అరుణాచలములోనివి ౭౩, ౭౮

ధూర్జటి కాళహస్తిమహత్త్వములో, ౧౯౨,౩౪౮,౬౦౧,౬౫౧

రామరాజభూషణుడు-ఇతనివసుచరిత్ర ద్రవిళసంస్కృతములలో నను వదింపఁబడినది. వసుచరిత్రలో ౬౮,౭౬,౯౪

నూతనకవి-సూరన ధనాభిరామమనుకావ్యమును రచించెను. ౧౬౨౦ లో రచింపఁబడిన రత్నాకరమున దీనిలోని పద్యము లుదాహృతము లయ్యేఁ గాపున నితఁడు తత్పూర్వుఁడు. పై గ్రంథములోనివి ౩౫౫,౨౩౮,౩౮౫.

రంగపురాజ సాంబోపాఖ్యానములోనిది ౧౭౬.

పింగళిసూరనకళాపూర్ణోదయములో ౪౩౨

చేమకూర వెంకటపతి విజయవిలాసములో ౪౯,౧౦౬,౫౬౦,౫౯౭ ౬౪౨ ౬౯౪,౬౯౫,౭౦౨,౭౦౩,౭౪౬-౭.

తంజాపురి ఘనాథుఁడు రామాయణ వాల్మీకిచరిత్ర పారిజాతాపహరణ జానకీ కల్యాణాచ్యుతాభ్యుదయాదికృతులు రచించెను. ఇతనికవిఁ చాల సరళమైనసవం తమై యుండును.

రామాయణములోనివి ౧౩౦,౬౮౪,

వాల్మీకిచరితలోనివి ౬,౨౭౪—౭,౨౮౦—౯౨,౨౯౪—౩౦౫,౩౧౦—౧,౩౧౩—౪.

పైకృతులుగాక రఘువంశాదికృతులలోని పద్యములుగలవు. అయ్యవి యెవరివేఁడెనిఁగింపఁబడెనో యెక్కడ లభించునో నే నెఱుఁగను.

బిల్హణుని విక్రమాంకదేవచరిత్రములోని భావములు గల పద్యములు ౧౭౧,౧౭౨,౪౯౭,౪౯౩,౪౯౬.

రఘువంశములోనివి ౫౭౬,౫౫౮.

సప్తశతిలోనిది ౬౭౧.

౨౫౩. వ పద్యము భీమకవి నృసింహపురాణములోని దైనట్లు కవిసంజీవని లోనుదాహరింపఁబడెను. ౩౧వ పద్యము శ్రీనాథరచన గలది. ౧౦౦వ పద్యము విజయసేనముశైలియే. ౧౦౨వ చాటువు తెన్నాలి రామకృష్ణ కవి చెప్పినట్లును— ౭౯౬,౧౪౫ చాటువులు పెద్దన పూరించినట్లును గథలుగలవు. ౬౪౭వ పద్యము భేతాళపంచవింశతిలోని దిని యప్పకవి యుదాహరించెను. నాకు లభించిన కవి భల్లటుని విక్రమార్కచరిత్రములో భేతాళపంచవింశతిభాగమునదిని కానరాదుగాని యప్పకవి తద్గ్రంథములోని దిని యుదాహరించిన.

ఉ. ఆవిధవాశిరోమణి రయంబున నేఁగి రహస్యవేఁబ
డ్డావతిఁగాంచి రాజసుతుండాడినమాటలభంగిఁజెప్ప ల
జ్జావతి ఘృష్టలిప్తఘనసారకరంబుల గండపాలికల్
వావిరి వ్రేసినన్ జలతవామవిలోచన వచ్చి దుఃఖియై

అనుపద్యము నా ప్రతిలోఁగలదు. పైపద్యము వేఱొకగ్రంథములోనిదై యుండునేమో.

ఈ చెప్పినవి గాక తక్కినపద్యము లేప్రబంధములలోనివో నా కెఱుంగ కక్యముకాదయ్యె. గ్రంథశోధకులయ్యెపద్యము లెచ్చటివో గుఱ్ఱించి నాకుఁదెలుపు దురేని గృతజ్ఞుఁడనై వారినామధేయములతో రెండవకూర్పున నెక్కించు చున్నాఁడను.

ఈ„విస్మృతకవులు„అను నామముతోఁబ్రచురింపఁబడుచుండు పెక్కు కావ్యములు సవరించుటకునుఁగొన్నిటికి శుద్ధప్రతులు వ్రాసి యిచ్చుటకును జెన్న పురిలో నుండు నా మిత్రులును లలితకవితాధురంధరులు నగు బ్రహ్మశ్రీ వేటూరు ప్రభాకరశాస్త్రుల వారు నాకుఁ జాల సహాయము చేసినందునకు వారికిఁగృతజ్ఞతా సూచకము లగువందనములు సమర్పించు చున్నాఁడను. అయినను వీనిలోని దోషములన్నియు నాయవియే యని పండితులు గ్రహింతురుగాత.

వనపర్తి
౧౮ జూన్ నెల ౧౯౧౧.

మా. రామకృష్ణకవి.

శ్రీరస్తు

ప్రబంధమణిభూషణము

శ్రీరామాకుచకుంభలిప్తఘనకాశ్మీరప్రభం దాల్చి శృం
గారాధీశ్వరమూర్తి రేఖ మెఱయంగాఁ జూడ్కికిన్ భక్తి చే
తోరాజీవపరాగరాగమధుపేంద్రుం డైనచందంబు చె
న్నారం జూపెడుకృష్ణుఁ డెప్పుడు మదీయాభీష్టముల్ సల్పెడున్. 1

శా. శ్రీరమణీయగాత్రు సరసీరుహనేత్రుఁ బటుప్రతాపు గం
భీరగుణాబ్ధి దైత్యకులభీషణుఁ బోషణభక్తలోకవి
స్తారకృపాకటాక్షఘటసంభవసన్నుతుఁ గార్యసిద్ధికిన్
ధారుణికన్యకాపతి ముదంబునఁ గొల్తుఁ బ్రసన్నరాఘవున్. 2

ఉ అంకముఁ జేరి శైలతనయాస్తనదుగ్ధము లానువేళ బా
ల్యాంకవిచేష్టఁ దొండమున నవ్వలిచన్గబళింపఁబోయి యా
వంకఁ గుచంబుఁ గాన కహివల్లభహారముఁ గాంచి వే మ్రుణా
శాంకురశంక నంపెడుగజాస్యునిఁ గొల్తు నభీష్టసిద్ధికిన్. 3

ఉ. ఆదర మొప్ప మ్రొక్కిడుదు నద్రిసుతాహృదయానురాగసం
పాదికి దోషభేదికిఁ బ్రపన్నవినోదికి విఘ్నవల్లికా
చ్ఛేదికి మంజువాదికి నశేషజగజ్జననందవేదికిన్
మోదకఖాదికిన్ సమదమూషకసాదికి సుప్రసాదికిన్. 4

శా. జేజే యంచు భజింతు నిష్టఫలసంసిద్ధుల్ మదిం గోరి ని
ర్వ్యాజాపారకృపావలంబునిఁ గటప్రస్యందదానాంబునిం
బూజాతత్పరదేవదానవకదంబుం బాలకేళీకళా
రాజత్కృతకరంజితోరగఘనప్రాలంబు హేరంబునిన్. 5

ఉ. మోదకహస్త హస్తిముఖ మూషకవాహన యేకదంత లం
బోదర తప్తకాంచనసముజ్వలవిగ్రహ బాలచంద్రదే

ఖాదృతమౌళి యంచుఁ దను నచ్చపుభక్తిఁ దలంచువారలన్
మోదము మీఱఁ బ్రోచుగణముఖ్యుని విఘ్నపతిం దలంచెదన్. 6

సీ. తారకాసురభుజాచర్వంబు దెగటార్చుఘనుఁ గన్నతండ్రి మాయనుఁగువేల్పు
కుండలిజ్యావల్లి కొండవింటను గూర్చు విలుకాండ్రమేటి మాకులగురుండు
తలిరాకుబాఁకుగద్దరివజీరుని క్రొవ్వు మట్టువెట్టినదిట్ట మాకుఁ బ్రోపు
హత్తి వెల్లనిగిత్తఱుత్తులాఁబము నెక్కి మహి మించునెఱరౌతు మాధనంబు

గీ. జాటజూటాగ్రవీథిని జహ్నుకన్య
మమత నిడుకొన్న వగకాఁడు మాబలంబు
పార్వతీసాధ్వి సామేనఁ బాదుకొల్పి
వెలయుపటుశీలి మాపాలి వేల్పుమొదవు. 7

ఉ. వాలినభక్తి మొగ్గికుఁదు నవారితతాండవకేలికిన్ దయా
శాలికి శూలికిన్ శిఖరిజాముఖపద్మమయూఖమాలికా
బాలశశాంకమౌళికిఁ గపాలికి మన్మథగర్వపర్వతో
న్మూలికి నారదాదిమునిముఖ్యమనస్సరసీరుహాళికిన్. 8

సీ. వసరాశిఁ దనయంవమొనకుఁ దెప్పించిన కోదండగురుఁడు మాకులగురుండు
తారకబ్రహ్మాభిధానంబు చేసినవేదవేద్యుండు మావిమలవిద్య
దండకాంతరమౌనిమండలిఁ గాచినమనువంశతిలకంబు మాకుఁ బ్రోపు
పగవానితమ్మునిఁ బట్టంబు గట్టినకరుణాపయోధి మా పరమదాత

గీ. శబరి యొసఁగిన ఫలములాచవులాగొన్న. భక్తిమాత్రైకదర్శి మాపాలివిందు
కఠినదశకంఠభుజగర్వగౌరవంబు. మట్టువెట్టినవిలుకాఁడు మాబలంబు. 9

సీ. సీతావధూమణి మాతల్లి భృగురామగర్వాపహారి మా కన్నతండ్రి
దశరథాత్మజుఁడు మాదాత విశ్వామిత్రమఘరక్షణచణుండు మాకుఁ గర్త
మారీచదమనుఁడు మాయిలువేల్పు కోదండపాణి మా కులగురుండు
జనకజానేత మానెనవైనచుట్టంబు రావణహంత మాజీవధనము

గీ. కైక యొప్పినతకొరుండు మాకు హితుఁడు
హేమమృగచర్మశాయి మాస్వామి జలధి

బంధనుఁడు మాకు సంసారభారకుండు
రామభద్రుండు మాకు సర్వస్వ మరయ. 10

సీ. కాటుకకొండపైఁ గాయు రేయెండకుఁ జెలువైనపచ్చనివలువవాని
గగనోదరంబునఁ గాయుచందురునకుఁ గవయైన నాభిపంకజమువాని
పొడుపుగుబ్బలిమీఁది ప్రొద్దుచందమ్మున బెడఁగైనరత్నంపుఁదొడగువాని
తరఁగలఁ దోఁచెంచునురువులకాంతికిఁ సరియైనమందహాసములవానిఁ

గీ. డెల్ల తామరవిరిమీఁదితేఁటివోలి
పాలమున్నీటిలోపలఁ బవ్వళించి
యోగనిద్రాధిలోలుఁడై యున్నవాని
మెలఁతఁ గలగంటి నంతట మేలుకంటి. 11

సీ. సెలగోలఁ గల్యాణశృంగాంకురంబుతోఁ గక్షిభాగమ్మున గ్రమ్మరించి
పిల్లఁగ్రోవిని దనపీతాంబరంబున నంతరాళంబున నంతరించి
యమృతోపమానశిక్యాహారకబళంబు కమనీయమైనహస్తమునఁదాల్చి
మాణిక్యముద్రికామండితాంగుళములఁ గమ్మతావులయూరుఁగాయ లితికిఁ

గీ. నింగివేల్పులు గ్రుక్కిళ్ళ మ్రింగుచుండ
నారగించుపురాతనయజ్ఞభోక్త
మరకతశ్యామలామలమహితమూర్తి
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత. 12

సీ. పురుడు పుచ్చినదాద పూతనామోతన స్తన్యజీవితములు చవులుసూచె
వెన్నమ్రింగెడినాడ వెడఁదపుక్కిటిలోనిజగము వల్లవరాజ్ఞసతికిఁ జూపెఁ
దడవియాడెడునాడ దనుజరూపములైన మద్దులయుద్దులు మలఁగఁజేసె
నడవ నేర్చినదాడ పుడమిప్రేఁగంతయుఁ బాపఁబూనినతనపనులు దెలిపెఁ

గీ గాచె శరణాగతులఁ బిఱుగణము గాచెఁ
గేల గిరి యెత్తె నెత్తెఁ బాంచాలిమాన
మనఁగఁ బొగడొందుదేవర నాశ్రయింతు
జిష్ణసఖుఁ గౌస్తుభాలంకరిష్ణుఁ గృష్ణు. 13

ఉ ఈ సొనరించి చూడ నొకయింతి యనం భవకేళియైన యా
ట్లాస యొనర్చి రేచి పొలయల్క నటించుట బుద్ధిగాఁగ వా

క్ష్వీసతికిం బరాఙ్ముఖము సేయఁగ నేరక నవ్వు సత్కళా
ధ్యాసచతుర్ముఖుండు పరమాయువు శ్రీయును మాకు నీవుతన్. 14

మ. మన వెంటన్ మసనంబులం దిరిగి తెమ్మా యన్న దంతావళా
జినమందించి మహోరగాభరణరాజిన్ రాజితో బూదిబొ
క్కన మందించి యలంతి నవ్వాలయ భిక్షాపాత్ర మందించి ని
ర్ఘనతాసక్తునిఁజూచి నవ్వుసతిచిత్రక్రీడ వర్ణించెదన్. 15

ఉ. కూడెడివెండ్రుకల్ నిడుదకూఁకటిఁ బ్రోవంగ బొడ్డు పై వళుల్
జాడలు దోఁప గ్రొమ్మొలకచన్నులు మించు దొలంక సిగ్గునం
జూడఁగ నేరముల్ మెఱుఁగుఁజూపుల సీన హిమాద్రియింట నీ
వాడుట శూలికిన్ మనమువాడుట గాదె దలంప నంబికా. 16

ఉ. శ్రీసతియున్ సరస్వతియుఁ జేటిక లుగ్రుఁడు పాదపీఠ మ
బ్జాసనపుండరీకనయనాదులు భృత్యులు దైత్యమస్తముల్
పూసలు చందమామ తలపువ్వు సదాశివదేహయష్టి భ
ద్రాసన మెవ్వరీదు త్రిపురాంబకుఁ బాఱ్మ్వలసత్కదంబకున్. 17

ఉ. ఆదిసుశక్తి శంకరుని యర్ధశరీరమునన్ వసించుమ
త్తెదువ మంచుగుబ్బలికి నాత్మజ షణ్ముఖుఁ గన్నతల్లి బ్ర
హ్మాది సమస్తదైవతసమర్చితపాదసరోజయుగ్మ య
త్యాదరలీల శాంకరి దయాగరిమం మముఁ బ్రోచుఁగావుతన్. 18

మ. తరుణార్కాయుతదీప్తితో మధుకరోద్యద్దామయుక్వాణితో
సురసంపూజితహేమపద్మములతో ఝంఝత్తనూవల్లితో
సరసస్మేరముఖంబుతో హరు వరించన్ మెల్లనే యేఁగు న
గ్గిరికాటక్కన్య వదాన్యఁ గొల్చెదఁ ద్రిలోకీమోహినిన్ మ్రొక్కెదన్. 19

చ. నవరవికోటితేజ సుకనత్తనుఁజల్లని సస్మితాననన్
దివిజమునిప్రణామపదనీరరుహం భువనైకమోహినిన్
శివు వరియింప నొయ్య వలచే నలసంకులదామ మూని తా
నవిరళలీల నేఁగుతుహినాద్రిసుతన్ వరదన్ భజించెదన్. 20

ఉ. చందనచారుపత్రకము సంస్తుతకౌస్తుభకర్ణికంబు న
స్యందితలాంఛనభ్రమరసంగిమనోజ్ఞమునై తనర్చుగో
విందునురస్తలంబ యరవిందముగా సొగియించి యున్న య
య్యిందిర సూచుఁగాత కృప నిం పగుచూపుల భక్తసంతతిన్. 21

చ. తలఁపును బల్కనీవె యనుతత్త్వము నామదిలో నగాధమై
యలవడియుం గవిత్వమహిమాతిశయంబులఁ గాఁ దలంపులుం
బలుకులు గావునం దదనుబద్ధము భూరిభవత్కృపైకపు
ష్కల మని కోరి కొల్చెద జగజ్జననీ కరుణింపు భారతీ. 22

క. అలకలు మోమునఁ దూలఁగ
వలిచన్నులమీఁద హారవల్లులు గ్రాలన్
తలఁపులఁ బలుకుల మెలఁగుచుఁ
బలవాకిటఁ బొలయుచుండుతల్లిఁ దలంతున్. 23

ఏ నిజముఖాబ్జప్రభానిర్జితశశిబింబ బహాలోకయువతివిభ్రమవిడంబ
కఠిన స్తనాగ్రముక్తాఫలప్రాలంబ నుతరత్నమేఖలాంచితనితంబ
కచభారనిర్జితకమనీయరోలంబ హరిహరబ్రహ్మపదావలంబ
మందయానవిలాసనిందితకాదంబ విశ్వికారాకారనిర్వికింబ

గీ పుణ్యానికురుంబ రుచిరోష్ఠభూరిబింబ వరశుభాడంబ యామ్నాయవాక్కదంబ
ముక్తిహారంబ పోషితమునికుటుంబ సకలలోకైకవిమలాంబ శారదాంబ. 24

సీ. చేర్చుక్కగా విడచిన్నిజాబిల్లిపై సిందూరతిలకంబు చెమ్మగిల్ల
నవతంసకుసుమంబునం దున్నయెలఁదేఁటిశ్రుతి కిచ్చునంచితశ్రుతుల నీన
ఘన మెనరారాపుఁజనుదోయిరాయిడిఁ దుంబీఫలంబు దుందుడుకు సెంప
తరుణాంగుళిచ్ఛాయ దంతపురసకట్టు నింగిలికపువింతరంగు లీన

గీ. నుపనిషత్తులు బోఁటులై మ్రోలగింపఁ
బుండరీకాసనమునఁ గూర్చుండి మదికిఁ
నించువేడుక వీణవాయించుచెలువ
నలువరాణి మదాత్మలో నిలుచుఁగాత. 25

సీ. సింహాసనము చారుసితపుండరీకంబు చెలికత్తె తెలుపారుపలుకుఁజిలుక
శృంగారకుసుమంబు చిన్నిచుక్కలరాజు పసిఁడికిన్నెరవీణె పలుకుఁదోడు
నలువనెమ్మోముఁదమ్ములు కేళిగృహములు తళుకుటద్దంబు సత్కవులమనసు
వేదాదివిద్యలు విహరణస్థలములు చక్కనిరాయుఁచ యెక్కరింత

గీ. యెపుడు నేదేవి కాదేవి యిందుకుంద చంద్రచందనమందారసారవర్ణ
శారదాదేవి మామకస్వాంతపీఠి నిండువేడుక విహరించుచుండుఁగాత. 26

ఉ అంజలి చేసి మ్రొక్కెద మదంబకు దివ్యసరోజమాలికా
పుంజసుగంధబంధకచపుష్పరసభ్రమరీకదంబకున్
రంజితకంఠహారనవరత్నవిడంబకు వజ్రకింకిణీ
మంజులమేఖలావలయమధ్యనితంబకు శారదాంబకున్. 27

ఉ. క్షోణితలంబు నెన్నుదురుసోఁకఁగ మ్రొక్కినుతింతు నైకతి
శ్రోణికిఁ జంచరీకమయసుందరవేణికి రక్షితామర
శ్రేణికిఁ దోయజాతభవచిత్తవశీకరణైకవాణికిన్
వాణికి నక్షదామచుకవారిజపుస్తకరమ్యపాణికిన్. 28

క. వీణాపుస్తకపాణిఁ బ్ర. వీణామృతమధురవేణి విపులశ్రోణిన్
వాణిన్ గమలజుపట్టపు. రాణిన్ వినుతింతు నే నిరంతరభక్తిన్. 29

ఉ అల్లన తుండ మెత్తి శివునోఁదలయేటిజలంబు పీల్చి సం
పుల్లతఁ బాదపీఠమునపొంతన యున్నసహస్రనేత్రుపైఁ
జల్లి శివార్చనామలసంహతిఁ బ్రోక్షణ సేయునట్టు రా
జిల్లు గజాననుండు మదభీప్సితసిద్ధికరుండు గావుతన్. 30

ఉ ఇంచినబాలకేళిఁ బ్రమథేశ్వరుజూటకిరీటకోటిఁగీ
లించినచంద్రరేఖ గబళింప మదిం దిలకించి కాళీ
లాంచితఫాలవీథి వికటాకృతిగాఁ గదియించి ముద్దులన్
మించి నటించు దంతిముఖునిం బ్రణుతించెద నిష్టసిద్ధికిన్. 31

ఉ. భారతభారతీశుభగభస్తిచయంబులఁజేసి ఘోరసం
సారవికారసంతమసజాలవిజృంభణ వాపి సూరిచే

తోరుచిరాబ్జబోధనరతుం డగుదివ్యపరాశరాత్మజాం
భోరుహమిత్రుఁ గొల్తు మునిపూజితు భూరియశోవిరాజితున్. 32

శా. ప్రౌఢిమ్యం బెసఁగన్ గవిత్వవిటపాగ్రస్థాయియై మంజులా
రావంబుల్ సెలగంగ సంతతము శ్రీరామాక్షిరావర్తనం
బావర్తించుచు విశ్వరంజనకరుండై యొప్పులోకప్రియున్
శ్రీవాల్మీకమునీంద్రకోకిలకులశ్రేష్ఠున్ భ్రమంసించెదన్. 33

శా. అంగీకారము ప్రస్తుతింపఁ దగదే యార్యానుకూలంబులై
మాంగల్యధ్వనులై ప్రసాదవిధులై మాధుర్యధుర్యంబులై
త్వంగద్భర్గజటాంతరర్గళగళద్గంగాతరంగావళీ
భంగిం బేర్చిన నన్నపార్యుని మనఃప్రాగ్భ్యనిర్వాహముల్. 34

క. అద్యతనసుకవివర్యుల, నుద్యన్మతి డలఁతు గుణగణోదధిఘనులం
హృద్యానవద్యవాణీ, విద్యోదితగద్యపద్యవిద్యానిధులన్. 35

సీ. అనక యమృతంబుఁ దా నిట్టిచవి యని జనుల కేర్పఱుపఁగాఁ జాలువారు
చూడక మన్మథసుందరాకారంబు గరిమ చూపఁగఁ జాలుకడఁకవారు
వినకయ పరతత్త్వవిపులనినాదంబు వినుతింపఁ జాలెడువెరవువారు
నంటక మెఱపులయందంబు వ్రేఁగును గణుతింపఁ జాలుప్రఖ్యాతివారు

గీ. కంపుగొనకయ కల్పవృక్షములపుష్ప
సౌరభం బిట్టి దని చెప్పఁ జాలువారు
నెందుఁ జూచిన ధాత్రిలో హృదయదృష్టిఁ
గవులు గాననిమర్మంబు గలదె జగతి. 36

మ. ఉదయప్రాణవిహారమై విహితవర్ణోద్యద్విభక్తిక్రియా
సదనంబై సదలంకృతిప్రభవమై సద్వ్యక్రమావాసమై
విదితార్థాకరమై ప్రసన్నపదమై వృద్ధశ్రవోవైభవా
స్పదమై రాజునుబోలె గ్రాలవలదా పద్యంబు హృద్యస్థితిన్. 37

మ. పదబంధంబుల నగ్గలించి బుధశబ్దభ్రాజమై సద్గుణా
స్పదమై దుష్కవిహృత్సరోజవనమున్ భంజించుచున్ భూరిస

మ్మదలీలన్ విలసిల్లుసత్కవి జగన్మాన్యప్రభావంబునన్
మదనాగంబునుబోలెఁ గ్రాలవందా మా తెందు లే కున్నతిన్. 38

శా. సాయంకాలనటన్మహానటజటాచంచద్వియద్వాహినీ
స్నాయద్వార్ల్హరీవిజృంభణకళాపౌఢిఁదుండు సత్కావ్యముం
జేయంబోలినఁ బోలుఁ గాక సుకవిశ్రేణీసముచ్ఛ్వాసవా
క్ఛాయాహారుల కెంతదవ్వు రసవత్సాహిత్య సౌహిత్యముల్. 39

గీ. సన్నవలిపంపుఁబయ్యెదచాటులోన
గాననగునింతివలిచన్నుఁగవయుఁబోలి
పలుకుపలుకున కర్థంబు చులుకనగుచు
న్నుల్లమునకు సుబోధమై యుండవలయు. 40

—ఉజ్జయినీపురవర్ణనము—

సీ. ప్రత్యగ్రరచనాతిభాసుర ప్రాసాదనిర్జితగోత్రారినీరదంబు
ప్రాకారశిఖరాగ్రబంధురమణిగణద్విగుణీతతారకావిభ్రమంబు
పరిఖాజలాంతరప్రతిబింబిత ద్రుమస్మారితపాతాళభూరుహంబు
వనపుష్పసౌరభావర్జితమధుపఝూత్కృతామరవారణేంద్రగండ

గీ. మప్సరఃస్పృహణీయలీలాతిశయవి భాసనిజనేత్రలీలావిలాసజనిత
కుసుమశరబాణవైదగ్ధ్య మసదృశార్థ నిర్మితాలక ముజ్జయనీపురంబు. 41

సీ. రాజకదంబవిరాజితం బగుఁగాని కంటకపార్థివోత్కరముగాదు
పద్మాలయాతిశోభన మనంజనుఁ గాని కుముదోదయాదిసంకులముగాదు
శుద్ధసుపర్ణప్రసిద్ధాత్మ మగుఁగాని వరచిత్రవర్ణసంకరముగాదు
పరమోషధిప్రభాభాసురం బగుఁగాని దుస్తృణజ్యోతివిద్రుమముగాదు

గీ. వనకులంబును దత్సరోవరకులంబు
చెలువమగు హర్మ్యకులము సుక్షేత్రకులము
టోల నిన్నిటిలోనఁ దాఁ బోలియున్న
ప్రస్తుతం బగు నోషధిప్రస్థపురము. 42

ఉ. కోట లగడ్త లట్టిదులు కొత్తడముల్ గవఁకుల్ కవాటముల్
హాటకగేహకుల్ వివిధయంత్రము లాయుధవర్మశంఖముల్
ఘోటకముల్ రథావళులు కుంజరముల్ బహువాహినీపతుల్
పాటువకెక్కువీరభటసంకులముం దగు నప్పురంబునన్. 43

శా. ప్రాకారంబు లగడ్త లట్టిదులు యంత్రవ్రాతముల్ వజ్రముల్
వాకి ల్నాయుధసంపదల్ గజము లశ్వంబుల్ రథంబుల్ భటా
వీకంబుల్ బహుకేతనాదులు మదిన్ నిర్మించి నట్లుండు భూ
వాకం బప్పుర మేకొఅంతయును గానం బట్ట దెప్పట్టునన్. 44

ఉ. కొమ్మలు వీటికోట పెనుగొమ్మల సందులనుండి వేలుపు
గొమ్మలుచూడఁ గల్పకపుఁ గొమ్ములు వంపగ రాలి వాలి పు
ష్పమ్ములగడ్త నిండినవి సర్వసతుల్ గొనిపోదు రన్న లో
కమ్మున కెన్న నేల పరిఖాచయవప్రగభీకతోన్నతుల్. 45

క. వాసిగలకోటపొడుగా కాసెడునయ్య యెఱుఁగు నగడ్త యలోఁతా
భాసురనులయసమీకము మేసెడునయ్యయ యెఱుంగు మేదిని ననఁగన్. 46

ఉ మిన్నుల రాయునప్పురముమేడల నొక్కొకవేళఁగన్నియల్
దిన్ననిముద్దుపాట తరితీపుగఁబాడిన నాలకించి యా
కిన్నరకామినుల్ దవిలి కిన్నెరలందుఁ దదీయమూర్ఛముల్
గొన్ని గ్రహించి గెల్తు రెలగోలుగఁ దుంబురునారదాదులన్. 47

క. కరితురగసుభటగాయక నరవరసామంతగణికనారీజనముల్
వరవర్ణవైశ్యహాలికులు సరసులు తోఁటలను బురివి సందడిఁ జెలఁగెన్. 48

గీ. పోకక్రొఁకులమహిమ కప్పురపుటసఁటి
యాకుఁదోఁటలసౌభాగ్య మందె గలదు
ద్రబలమౌక్తికసౌధసంపదలయందు
వీటిరహి మెచ్చవలయుఁ బో వేయినోళ్ళ. 49

ఆ. వరుణపురముకంటె వాసవపురికంటె
ధనదువీటికంటె దండధరుని
పురముకంటె నజునిపురముకంటెను బరి
స్ఫురముఁగాఁగ నొక్క పురము మెఱుపె. 50

క. ఆకసముతోడిచూలనఁ
బ్రాకారము పొడవుగలదు పాతాళమహా
లోకముకంటెను లోఁతెం
తో కల దాపరిఖ యెఱుఁగఁ దొరకునె హరికిఁ. 51

శా. సాధుద్వారకవాటకుడ్యవలభిస్తంభార్గళాదేహళీ
పీఠీవేదిగవాక్షచత్వరసభావేదిప్రమాణవ్రతా
సౌధట్టాలకసాలహర్మ్యవిశిఖాసోపానసంతానముల్
శ్రీధుర్యస్థితి నొప్పుఁ గాంచనమణిస్నిగ్ధంబులై యప్పురిఁ. 52

ఉ. ఆయతవజ్రనీలమణిహాటకనిర్మితవజ్రసౌధవా
తాయనరమ్యనిర్గతసితాభ్రమహాగురుధూపధూమముల్
తోయదపఙ్క్తిలో యనుచుఁ దుంగమహీరుహరమ్యశాఖలఁ
జేయుచు నుండుఁ దాండవవిశేషము లప్పురికేకిసంఘముల్. 53

ఉ. ఆతతవిస్ఫురద్భవనహాటకరత్నమరీచిజాలబా
లాతప మెప్పుడుం గలుగ నన్నగరంబున గేహదీర్ఘికా
వ్రాతములం దమందమదరాగములఁ విహరించుచున్నికా
భీతి యెఱుంగ వెన్నఁడును బ్రీతియ కాని రథాంగదంపతుల్. 54

ఉ. ఆరయఁగా విమానయుతులై ఘనమార్గమునం జరించుబ్యం
దారకకోటి కోట విదితం బగుకొమ్మలఁ దాఁకి పోవఁగా
నేరక నిల్చి నన్న రమణీయతఁ దారక మైనతత్పురిఁ
గారవ మైనకొమ్మల సుఖస్థితి చెప్పఁగ శక్య మేరికిఁ. 55

ఉ. రాజితవప్రబద్ధబహురత్నమరీచుల పర్వి నిత్యవి
భ్రాజితశక్రచాపనికరంబు ఘటించిన నొప్పు నప్పురిఁ
రాజకుమారమంత్రిభటరాజిమహీసురదండనాథసా
మాజికి దానదృష్టి సముదగ్రతకుం దగులక్షణంబులఁ. 56

క. చీటికి మాటికి వెలువడి
హాటకమయవప్ర మెక్కి యహికన్యలు మి
న్నేట విహరింతు రనినం
గోటపొడవు బరిఖలోఁతు కొలఁదియె పొగడఁ. 57

మ. సతతం బుర్వి చరద్భుజంగరమణీసంతానహస్తాంబుజా
న్వితచామీకరచామరాసిలము పృథ్వీభారసంభావనో
న్నతమౌళిం బొలయంగ నొప్పఁ బొడగానఁ వచ్చు శేషుండు సం
స్తుతిసేయం దగదే పురీపరిఖలోఁతుఁ నీటినుం దేటయుఁ. 58

చ. తలములఁ గండరించినయువగ్రపముజ్వలసింహరూపముల్
తలతలఁ గాంచి బిట్టులకులక్ష్మితురంగము వేడ్కఁతాఁకుచే
నొలికినచంద్రబింబసుధనో తగ జీవము వచ్చెఁ జిత్రరూ
పుల కన సుందరీగణము పొల్పగు మేడలమీఁద నాడుచుఁ. 59

చ. పొడవగుహర్మ్యభాగములఁ బున్నమరేలు మృగాంకలక్ష్మితోఁ
దడఁబడు చున్న నెమ్మొగముఁదమ్ములకొమ్మలఁ జూచి వల్లభుల్
దుమికురు వారిపై మమతతోన సహింపక వాలుచెక్కులఁ
గడుఁజెలువారఁ దారు మును కస్తురి వ్రాసినపత్రభంగముల్. 60

చ అనిశము మీఁదటఁ మెలఁగునంగనలం గని నాఁడునాఁటికిన్
దనికినకామవేదన సుధారుచి చలనిపటఁ గాఁక యి
చ్చెనొ యనఁ జంద్రకాంతకృతశీతలనిర్మలహర్మ్యపీథులం
బెనుపుగ రాత్రు లందుఁ బ్రతిబింబము లెంతయు నొప్పు నప్పురిఁ. 61

కం. మోదం బారఁగఁ బౌరహర్మ్యములపై ముగ్ధల్ వినోదింపఁ ద
త్పాదాంభోరుహనూపురధ్వనులకుం బ్రాపై చెలంగంగ మ
ర్యాదఁ వ్యోమహ్రదాంతరాళములయం దబ్జావళీకేసర
చ్ఛేదస్వాదుకషాయకంఠబిలహంసీసంకులక్రేంకృతుల్. 62

మ. తమవక్త్రాధరకేళయాననయనోదామప్రభావంబులఁ
రమణం జాలుదు రన్నఁ దత్పురసతుల్ రాజీవబంధూకభృం
గమరాళోత్పలరాజి నూరివెలి నల్కఁ స్నీరఁ ద్రోపించిన
ట్లమరుం దోయజషండముల్ పురవరోద్యానంబులుం దందమై. 63

మ. పరిఖాపారగభీకతాపరిణతిం బాతాళముం భూరిధా
స్వరవప్రోన్నతి నంతరిక్షమును విస్తారస్ఫులీలమై
ధరణీచక్రము నాక్రమించి పరఁగుందైత్యవిక్రమాటోపబం
ధురనారాయణమూర్తిఁ బోలెఁ బురి సంస్తుత్యప్రకాశోన్నతిఁ. 64

గీ. రాయుచున్నఘనపయోధరములు గలిగి
నడుము లొకకొంతబయ లైనబెడఁగుమిగులఁ
జూడ నొప్పారు రేఖల సొంపు మెఱయఁ
గోటకొమ్మలుమరుపీటికొమ్మలట్ల. 65

పీ. జాతరూపమనోజ్ఞజాతరూపం బైనకోటచే వలయాద్రి నోటువఱచి
మధుసుధారసపూరమధురనీరం బైన పరిఖచే వారాశి భంగపఱచి
నవరత్నచిత్రాభినవయత్నకము లైనయిండ్లచేఁ గనకాద్రియేపుగరఁచి
కాంతవిర్మలచంద్రకాంతబద్ధములైన కుట్టిమంబు ధాత్రిఁ గొంచెపఱచె.

గీ. కమలగర్భుండు దనసృష్టిగాని భువన
కోశదుర్గంబు నడఁగింపఁ గోరి దీని
వేడ్కనిర్మించె ననఁ బొల్చి విమతహృదయ
పట్టనంబునఁ బొలుపారు పట్టణంబు. 66

పీ. కాలకంధరచాపఖండనోద్ధతరాఘవామోఘతీవ్రశరాగ్నిఁ దెగక
కలశోద్భవోదగ్రకఠినహస్తకుశీరకోణకోటరమునఁ గ్రుంగఁబడక
యౌర్వానలాభీలదుర్వార భీకరజ్వాలికావలిచేతఁ గ్రోలఁబడక
యక్షుద్రరౌద్రబాహాటోపపక్షిరాడ్పక్షివిక్షేపంబు పాలుగాక

గీ. రమణఁజూపట్టురత్నాకరం బనంగ ఘుమఘుమారంభసంరంభమూర్ణమాన
మీనమకరోగ్రనక్రసమృద్ధిచేతఁ బరఁగునుజ్జయినీపురిపరిఖజలధి. 67

మ. చతురాస్యుల్పురుషోత్తముల్ బుధగురుల్ సర్వజ్ఞమూర్తుల్మహా
శతమన్యుల్ శుచిధర్మపుణ్యజనతాశ్లాఘ్యుల్ ప్రచేతుల్ సదా
గతు లక్షీణనవార్థకర్తలు కలాకౌంతుల్ జగన్నుంధు లా
క్షితిదేవుల్ పురిదేవతామహిమలఁ జెన్నొందుటల్ చిత్రమే.

పీ. అచటివిప్రులు మెచ్చ రఖిల విద్యాప్రౌఢి ముడి మది దప్పినమొగటివేల్పు
నచటిరాజులు బంటు నంపి భార్వునైన బింకాన బిలుపింతు రంకమునకు
నచటిమేటికిరాటు లలకాధిపతినైన మునుసంచి మొదలిచ్చి మనువ దఱు
లచటినాలవజాతి హలముఖాంతవిభూతి నాదిభిక్షువుభైక్షమైన మాన్పు

గీ. నచటివెలయాండ్రు రంభాదులైననొరయఁ
గాసెకొంగున వారించి గడపఁగలరు . 68

నాట్యరేఖాకళాధురంధరనిరూఢి
నచటఁబుట్టినచిగురుకొమ్మైనఁ జేవ. 69

చ. దురితహరుల్ స్వకర్మనిరతుల్ విజితేంద్రియు లంచితవ్రతుల్
సరసులు సత్కళావిదులు శాస్త్రమతజ్ఞులు సద్గుణాకరుల్
సురుచిరపుణ్యా లధ్యయనసూనృతవాదులు సత్ప్రపచీపవి
స్తరితబుధోత్తములో సుజనసత్తము లప్పురి భూసురోత్తముల్. 70

చ. శ్రుతిగవ డొందినం గమలసూతికినైన నెదిర్చి చెప్పనే
రుతురు పురాణశాస్త్రములు ప్రొద్దున నిండ్లను గీరశారికా
తతులు పరీక్ష లీ విని ముదంబునఁ బొందుదు రింద్రుపట్టపుం
గ్రతువులు వే యొనర్చినను గైకొన రప్పురివిప్రపుంగవుల్. 71

చ. అతిథిసుహృద్రుమంబులు మహామతు లధ్వరసంప్రవర్తకుల్
చతురులు శ్రీసతీరమణశంకరపాదసరోరుహార్చకుల్
వితతకృపావిధేయులు పవిత్రచరిత్రులు పుణ్యమూర్తు లా
యతశుభనిత్యసత్యులు గుణాకరు లప్పురి భూసురోత్తముల్. 72

పీ. అంగయుక్తంబుగా నామ్నాయములు నార్గ సదువంగ నేరనిసద్విజాతి
బ్రహ్మపద్మాదిపురాణేతిహాసముల్ చక్క నెఱ్గనిబ్రహ్మసంభవుండు
భట్టవై శేషికప్రాభాకరాదిశాస్త్రము లాఱు జూడనిధరణిసురుఁడు
స్వకులోచితములై నసప్తతంతువులెల్లఁ బ్రౌఢితో నెఱుఁగనిబ్రాహ్మణుండు

గీ. కావ్యనాటకలసదలంకారముఖ్య
విద్యలన్నియు నెఱుఁగనివిప్రవరుఁడు
పంచయజ్ఞంబులును లేనిబ్రాహ్మణుండు
వెదకిచూచినఁ బొడమఁ డవ్వీటిలోన. 73

క. బహ్మత్వము లఘు వగు నని బ్రహ్మయు బిరుదులకువచ్చి పట్టఁడు గా కా
బ్రహ్మోపికళలఁ డప్పురి బ్రహ్మజనుల్ బ్రహ్మఁ జిక్కఁపఱచఁ జేర్చన్. 74

చ. అమరులపంటచేలు వివిధాతిథివర్గముచొచ్చినిండు లా
గమములపుట్టినిండ్లు దయకందువ లీగులయాటవట్టు స
త్కర్మముచెలు లుగ్రకర్మములయందని మూర్ఖకులపండ్లు సర్వశా
స్త్రములపొలమ్మ లార్యచరితంబుగ సప్పురిభూసురోత్తముల్. 75

సీ. పగలైన దెల్విగోల్పడనిరాజులు శరంబులు చన్న వెలవెలబోనిఘనులు
ధనదాశ గేలుమోడ్పని సార్వభౌమాంశు లనివెన్క ముందు జూడనికుమారు
లరిమెచ్చగడములు నెరపనియను లాలమునవాలు మఱవనిపురుషసింహా
లనయంబు నడక దప్పనిగోత్రపతు లెప్పుడును సీదరము లేనియనఘభోగు

గీ. లౌర వీరన వీరనయైకపరులు వఱలుదురు వీట బుష్పవద్వంశ్య లగుట
గువలయాధారకమ్మగిగుణవిహార సారసౌజన్యధరులు రాజన్యవరులు. 76

చ. అలఘుతర ప్రతాపమున నంతకు దేజమునం దివాకరుం
బలమున శేషునిం గడిమి భార్గవరాముని వైభవంబునం
బలరిపు సాటిసేయ దగి బాహుజయార్జితశత్రుమండలో
జ్జ్వలధనవంతులై మహిమ వ్రాలుదు రప్పురి రాజనందనుల్. 77

ఉ. రాజులు విక్రమోగ్రమృగరాజులు విశ్రుతదివ్యకాంతి రే
రాజులు రూపరేఖ రతిరాజులు మానగుణబునందు రా
రాజులు దానశక్తిధనరాజులు వైభవభోగవృద్ధి స్వా
రాజు లనంగ నొప్పుదురు రాజితతేజులు తత్పురంబునన్. 78

క. తిరుగరు పలు కర్తులకును సురుగరు ధన మిత్తు రితరసుదతులసుఖముల్
మరుగరు రణములఁ బిఱిదికి నరుగరు రాజన్యతనయు లానగరమునన్. 79

చ. ద్విచరణకేసరుల్ మనుజవేషసువర్ణమహీధరంబు ల
ప్రచలితసాగరంబు లనపాయమనోహరచంద్రబింబముల్
సుచరితచిత్రరూపము లశోకసముజ్జ్వలరాఘవాకృతుల్
ప్రచురమహానిధుల్ పురవరంబున రాజకుమారు లందఱున్. 80

ఉ. చందనకుందనిర్మలవిశాలయశోభరఖేచరాదిరా
ణ్నందను లిద్ధధర్మరవినందను లాహవకేళి బాహ్వతీ
నందను లాఢ్యరూపహరినందను లద్భుతవిక్రమాంజనా
నందను లప్పురంబున్నృపనందను లాశ్రితబృందనందనుల్. 81

ఉ దానులు రాజ్యవర్ధనులుఁ దత్త్వవిచారులుదారు లింగిత
జ్ఞానులు మంత్రకోవిదులు సత్యవచస్కులు విద్విషత్ర్తమో
భానులు ధీయుతుల్ చతురుపాయసమర్థులు రాజకార్యసం
ధానపరాయణుల్ వినయతత్పరు లాదిప్రధాను లప్పురిన్. 82

క. స్వామిహితశక్తిమంతులు. ధీమంతులు చండధామదీధితిమంతుల్
భీమాహవభుజవిజయ. శ్రీమత్కృతిమంతు లప్పురీసామంతుల్. 83

గీ. నూఱుక్రతువులు సేయనిపాఱునిల్లు కోటిపడగలు లేనికిరాటుగృహము
జాతిరత్నంబు గానిపాషాణకులము వెదకిచూపంగ లేరు పన్నిదమునకును.84

సీ అమ్మోద ననినఁ బద్మాక్షుకౌస్తుభ మైన వెఱవక కొనియెడువెరవు గలిగి
విలువ యిచ్చెదమని వేఁడినఁ బులిజాన్నుఁ గమ్మపసిండియు నమ్మఁగలిగి
యేవస్తు వెంతప్రొద్దెందఱుఁ జనుదెంచి యెంతటి కడిగిన నెదుకఁ గలిగి
తమయింట లేనియర్థము లర్థపతియింటనైన వెదకిన లేవగుటగలిగి

గీ. తమకులాచార చారువర్తనము కొఱకు.నంగడులయొప్పునకును బేహారుమాట
గానిలాభంబునకు నాటగా దనంగ. వఱలుదురు పురవరంబున వైశ్యవరులు.85

క. భిక్షుకునకుఁ జెలికాఁ డని. యక్షీణు నపహసింతు రనవరతంబున్
దక్షతఁ జెలికాండ్రను దా. మక్షయసంపదలఁ బొదలి యప్పురి వైశ్యుల్. 86

ఉ. వెచ్చము వెట్టు మన్నఁ బదివేలకు నుద్దర లొల్లఁ రర్థముల్
తెచ్చిన శేషునౌదలలదివ్యమణుల్ వలె నన్న విల్వలన్
హెచ్చనుగుందు లాడుకొన కిత్తురు లాభము గోర రెన్నఁగా
నెచ్చటఁ గోటికిం బడగ నెత్తనివైశ్యుఁడు గల్గఁ డప్పురిన్. 87

ఉ. పచ్చలమంటపాగ్రములపైఁ గరమూలమనోహరప్రభల్
మచ్చుగ నిండి మూత్నకుచమండలదీప్తులమీఁదఁ బర్వఁగా
నిచ్చలుఁ బద్మరాగమణు లేర్చి వణిక్కులబాలికాజనం
బిచ్చనగండ్ల నాడుదురు బాపుఁ డాపురిఁ జెప్ప నేటికిన్. 88

క. భద్రకరపుణ్యమతులు. భద్రపరాక్రములు బలనిషూదనవిభవుల్
భద్రేభసత్త్వ లప్పురి.శూద్రులు మెలఁగుదురు ఘనయశోధను లగుచున్. 89

గీ. దారుబలభద్రు లననొప్పి ధవళకీర్తి
నధికులై శ్రీధరశ్రేష్ఠు లనఁగఁ బరఁగి
భోజచరితల మోదంబు బొందు టరుదె
హలధరులు గాదె యప్పురిహాలికవరులు. 90

క. చెలువలు తము జూపునెలుం, గుల డాయఁగఁ జీరుటలుగఁ గోరి తలఁచిరా
చిలుకలు కాపుండఁను మం, దడగొని యప్పురముఁరాజనపుఁజేనులలోన్. 91

చ. షఱవఁగ లేక యూరుకుచభారవశంబునఁజేసి చప్పటుల్
చఱువఁగ నేర కాతతకుచద్వితయోన్నతిఁజేసి సారె వా
చఱువఁగనోప కాత్మవిలసన్మృదులధ్వనిఁజేసి చేలపై
కెఱఁగుకాలికిం సొలతు రెంతయుఁ బామరభామినీజనుల్. 92

వ. కులగిరు లెత్తనైన వడిఁ గుంభిఁ ద్రొక్కఁగనైన సప్తవా
ర్ధుల గలపంగనైన జముఁ దుప్పలఁదూలఁగఁ దోలనైన ది
గ్వలయమదేభకుంభములు వ్రక్కలు సేయఁగనైనఁ జాలుదో
ర్వీఁమున గెల్తు రాజిఁ బరిపంథుల నందులవీరసద్భటుల్. 93

మ. బలిచూడామణు లందు విష్ణుపదజా ల్పాటించుధాన్యంపుఁది
ప్పలు చంద్రామృతసాంద్రసేకమునఁ బైపై మోసు లెత్తంగఁద
క్కలమాంకూరము మేయుచున్న నెలజింకన్ సారె వారించు వా
రలతోఁబుట్టువు గంగ పద్మముఖనిర్యద్భంగనాదార్భటిన్. 94

క. సంగరము లేకయుండిన
సింగంబులఁ బులుల సమదసింధురముల నే
కాంగి తొడరి పడవైతురు
పొంగుచుఁ దమ కుబుసుపోకఁ బురివీరభటుల్. 95

క. పులులపగిదిఁ గంఠీరవ, ములక్రియ శరభములమాడ్కి ముదితమదేభం
బులతెఱఁగున నానావిధ, కలహమదోద్భటులు భటులు గల రావీటన్. 96

చ. వెసఁ గదిలించి హే యనిన వ్రేల్మిడిలోనన నిల్చి కంధరం
బసుమక బిట్టదల్చినను బోరన సాగర మైన దాఁటు బల్
వసమున తాఁగలఁ దఱిమి వాగె వదల్చిన జీవ్వనం జవం
బెసఁగఁగ గాలి మీఱుఁ బురి నెన్నిక కెక్కినఖర్తులాశములో. 97

ఉ. తా రనిశంబు నేఁగుదెస దప్పక యొండొకదిక్కు పోవఁగా
నేర వనేకతంగిగతి నేర వధీశు వహింప నొంటిమై
నేరవు రాత్రుల న్మెఱయనేరవు పోలఁగ నెట్లు నేర్చు నా
వీరజబంధునశ్వము లనింద్యములైన పురీహయంబులన్. 98

కా. పక్షంబుల్ మును శాలిహోత్రుఁడు శపింపన్ బోయినం బోవనీ
ఈక్షానైపుణిఁ గర్ణతేజుల నధిష్ఠింపింపఁగాఁ జాలిన
ట్లక్షీణత్వర నింగినైన గతిఁ జేయంజాలునుచ్చైశ్శ్రవ
స్సాక్షాత్కారము లప్పురిం దురగముల్ శంపాకళాసంపదన్. 99

సీ. ఉన్నచో గతిమాలియునికి యిష్టం బని గ్రుమ్మఱ నేర్చిన కొండ లనఁగ
గాలిచేఁ దూలెడు కష్టంబు వోఁగ ఘనమైన నీలమేఘము లనంగ
నినురూప మైయున్కి వెల్లచనం బని కడునల్ల నైనదిగ్గజము లనఁగ
తిమిరారి యట యని ద్యుమణితో మాఱ్కొని నిలిచినయిరులమన్నీ లనంగ

ఆ. దానవారినాభిదఘ్నమై వీథుల నేఱులట్లు పొంగి పాఱుచుండ
బవనిఁ బోయివచ్చుప్రథనకేళీజయ సారణములు పుణ్యవారణములు. 100

మ. తమకుంభంబులపెంపు తుండములసౌందర్యంబు హేలాలస
ద్గమనశ్రీలఁ గుచోరుయానములచేఁ దత్పట్టణస్త్రీసమూ
హము కొల్లాడి యడంచి కొన్నమొఱయోయన్నట్లు ఘీంకారనా
దము లేపారఁ జెలంగు నప్పురి నితాంతక్రీడ మత్తేభముల్. 101

మ. అతులక్రీడఁ జరించుసందడుల నన్యోన్యస్త నాభోగ సం
గతులం బెల్లుగఁ ద్రైవ్వి రాలుగనీకా హారావళీమౌక్తిక
ప్రతతుల్ ప్రోవులు గట్టుఁ దత్పురవరోపాంతంబునందున్ మదో
న్మద దంతావళగండమండలగళద్దానప్రవాహంబులన్. 102

చ. వరబలసంపదన్ సుకవి వర్ణిత దానసమగ్రవైభవ
స్ఫురణను వంశశుద్ధికరణోద్ధితపుష్కలభాతి భద్రసు
స్థిరవిజయోన్నతిన్ గుణవిశేషసముజ్జ్వలభంగి నెంతయున్.
గరులు మదించి భూభుజులకైవడిఁ ద్రిమ్మఱు నప్పురంబునన్. 103

సీ. సుందరీసమితికిఁ మంచయానంబులయిరవుల నగపెడు గురువులనఁగ
మధుకరబృందంబు మదజలక్షేపణఁ జేసి యాకర్షించు సిద్ధులనఁగ
జనులచూడ్కికిఁ గులశైలభావంబులు చూపి యాడెడు బహురూపులనఁగఁ
బరవీరభటుల నుద్ధురభీషణాకృతి భంగుల పెఱపించుగొంగ లనఁగ

గీ. గతులయెప్పును దానాంబుగంధములును
నున్నతులయెప్పుఁ జేష్టాసముద్ధతులును

నతిశయిల్లును బురిఁబొలుపారుఁజిత్త రంజనాకృతు లగుభద్రకుంజరములు.104

సీ. శృంగారరసమునఁ జికిలిసేయించినకంతుమోహనసాయకంబు లనఁగ
మెఱచి పోవక నిల్చి మెలఁతలై కనుపట్టుకొమ్మెఱుఁగుల గములనంగ
వరరూపలావణ్యవైభవశ్రీమూర్తులలిమించునవకల్పలత లనంగ
మురిపంపునడలచే గరువంబు దలుకొత్తు పస మించురాయఁ చపదుపు లనఁగఁ

గీ. జిత్తజుని తేరికలికిరాచిలుక లనఁగఁ
గాంతిఁ జూపట్టునవచంద్ర కళిక లనఁగ
మగల నెలయించుమరునిదీమంబు లనఁగ
వారసతు లుండు రప్పురవరమునందు. 105

సీ. అతివినోదముగాఁగ రతుల మెప్పించు నీపచ్చలకడియాలపద్మగంధి
చక్కెరమో విచ్చి చవులఁ దేలించు నీముత్యాలకమ్మలముదులాడి
తృణముగా లోఁజేయు నెంతటివారి నీ నీలంపుముంగరనీలవేణి
వెలలేనిపొందిక విడివడిమెఱయు నీకెంపులబొగడలకీరవాణి

గీ. యనుచుఁ దమలోన నెఱజాణతనముమీఱ
వారకాంతామణులమేలివార్తలెల్ల
వెన్నెలబయళ్ళ గేలి గావించి నగుచు
విటులు విహరింతు రప్పురవీథులందు 106

సీ. ఇవి యని యెత్తినయిగురాకుఁజేతులఁ బొందుగాఁ గెంజాయ పొదివికొనఁగ
వెలనుడివిన దంతముల మోవిసొంపునఁ జెన్నుగ వేఱొక్కవన్నెదోఁపఁ
గలయఁ జూచుటయుఁజూడ్కులవెల్లి ముంచిన దొడిఁబడ నెక్కడఁదోఁపకుండ
దఁదడి నెత్తుచోఁ దనుకాంతిచేరువఁ బసిఁడిపువ్వులువోలెఁ బ్రజ్వరిల్ల

గీ. మరునిచక్రంబు మెయిగాపు తిరుగు ననఁగ
నెసఁగునూర్పులయింతుల యెడలఁజేరి
కదుపు సుడియాడఁ బువ్వు లమ్ముదురు వీటఁ
బుష్పలావికావితతు లప్పురములోన. 107

సీ. దరహాసచంద్రిక దళుకొత్తఁ బలికించువేడుక నందంద వెలయు వేఁడి
బాహామూలంబులు పరికించువేడుక కేలు సాచినఁ జూచి చాల నలరి
కలుషించి నెమ్మొగంబులు సూచువేడుకఁ బలుమాఱు దండలబాగు దెగడి
గరము గరమ్ముతోఁ గదియించువేడుకఁ బరువంపువిరులైన సరుల నిచ్చి

ఆ. విచ్చిపోక కొనఁ వేడబం బాడెడు
రసికజనము లప్పురంబులోనఁ
బొలుచుఁ బుష్పలావికలచూపులకు మున్ను
తూఁగివచ్చి తాఁకుఁ దూపువిరులు. 108

చ. మొలకమెఱుంగునున్పు కరమూలములం గనుచా టొనర్పఁగాఁ
గలయఁగఁ బువ్వుఁబెత్తులకుఁ గమ్మనియూర్పులతావి కగ్గమై
యలు లెగయంగ లోలనయనామణిదీప్తులనెల్లఁ బుప్పొలం
బెలుపుగఁ బుష్పలావికసతీఁతి యెత్తులతాంతదామముల్. 109

సీ. కరమూలములనునుకాంతి పూవులు గట్టిమరుబాలికొచ్చాయఁ బురుడుఁసేయ
నలరు లెత్తిన హస్తతలముల చెలువంబు చిత్తజుచిగురులచెలువు గెలువ
బొమలందు ముఱిపంబు పుట్టించుపాలుఁజూపులు కామునలరుఁదూపుల జయింప
వెలయాడుసరసంపుఁబలుకులయొప్పు రతీశువీణాశ్రుతి నెలమి మించ

గీ. మదను వరియింపఁ బుష్పదామంబు వట్టి
నమర నిల్చినరతిచెన్ను నభినయించి
లీల నిత్తురు సుందరశ్రీలు మెఱయఁ
బుష్పలావికాజనము లప్పురములోన. 110

సీ. అంగరాగద్యుతు లనుసంధ్య లడరంగిఁ గుచచక్రయుగములు కొమరుమిగుల
నెలనవ్వు లనువెన్నెలలు ముంచికొన వదనాంబుజమ్ముల చెలువగలింప
శ్రవణభూషణరుచిజాలంబు పొదువ నపాంగాంకు లనుమీనపంక్తి నిగుడ
ఫాలార్ధచంద్రు లొప్పఁగఁ గుంతలంబులకప్పునఁ దనరు చీకట్లు మెఱయఁ

గీ. దమకుఁ జిత్రసౌందర్యవిధములు మెఱయు
తెఱఁగు విటకోటిచూడ్కుల దిగువ మరుని
మదకరులరూపు లై యున్నమాడ్కి వార
వనిత లొప్పుదు రప్పురవరమునందు. 111

క. ఆలోలవీచిడోలన, జాలవిహరమాణచక్రసారసహంసీ
కోలాహలనిస్వనవా, చాలములై యప్పురంబుసరసులు దనరున్. 112

మ. లలితలతాంతపల్లవశలాటుఫలాంకితభూజరాజిసం
కులబహుచిత్రవర్ణపటకూటకుటీపటలంబుగా లతా

మిళితవిలాసులై చెలువుమీఱు బురీవనముల్ జగజ్జయా
కలితరమాభిరామనవకామమహాశిబిరంబులో యనన్. 113

గీ. అలులత్రొక్కునఁజేసి మట్టవిసియాడు
నంచపదువులు నరకాల నడరనున్న
గాలి కొలకులఁ దమ్మికెందూళి యెగయఁ
బచ్చవిల్తునిదండెత్తి వచ్చినట్లు. 114

క. సూనంబులు నిందిందిర. గానంబులు మత్త కీరకలకంఠకుహూ
స్వానంబులు నప్పురియు. ద్యానంబులునమరుఁ దరువితానంబులతోన్. 115

సీ. మధుషట్పదంబులమధుపానభూములు రాజకీరంబులరచ్చపట్లు
పుంస్కోకిలంబులభోజనశాలలు మలయానిలంబులమలయు నెడలు
నవమయూరంబులనాట్యరంగంబులు మకరకేతనుసభామండపములు
వివిధజీవనములవిరులచప్పరములు మధులక్ష్మి నైపథ్యమందిరములు

గీ. నలవసంతునిలీలావిహారసీమ
నిట్టలంబులవలపులపుట్టినిండ్లు
చిరపరిశ్రాంతపథికసంజీవనములు
పావనము లప్పురమ్మకేలీవనములు. 116

ఉ. పూవులప్రోవులై చిలుకబోదల కోయిలపిందుమందలై
తావులదీవ్యలై యలివితానము గానము తానకంబులై
కావను బండఁ జాలుట త్రికాలముఁ గల్గ వరంబు గన్నయ
ట్లై వనవాటి పొల్పగుఁబురాంతికభూములనెల్లఁ జూడఁగన్. 117

చ. చిరవిభవప్రదేశములు చిత్తజురాజ్యరమానివేశముల్
పరభృతకీరజాలములు భవ్యనికుంజలతాలవాలముల్
గురుకుసుమాభిరామములు కోమలసల్లలరమ్యధామముల్
పురవనవాటికల్ వివిధభూతిసుగంధవిశేషపేటికల్. 118

చ దలముగ రాలునూతనలతానివహంబులపుష్పరేణువుల్
పులినతలంబులై చెలువు పూనఁగ దేఁటులతోడఁగేతకీ

దలములు పెద్దయోడలవిధంబుల, దేల్గ, బాఱు నేఱు లై
ఫలరసపూరముల్ పురియుపాంతవనంబుల నెల్లచోటులన్. 119

క. లీలావతులును బురుషులు, గేలీగృహములను మదనకేళి జరింపన్
రాలినమృగమద మెల్లను, వా లెరు వగుచుండు బురమువనములకెల్లన్.

సీ. రమణీయమందరారామనానావిధపుష్పరేణువు, బొలిపోసికొనుచు
బహుగంధశీతలవిహరణదీర్ఘి కాజలశీకరంబుల, జల్లి కొనుచు
సతతదానాంబునిష్యందసామోద్భవసురభిగంధంబుల నొరసికొనుచు,
గాశ్మీరవిరచితకామినీఘనకుచస్థలపత్రవల్లుల, దలిచికొనుచు,

గీ. బిజ్జ నంతంత, దగుల, జూపఱివిధమున
వెనుక దేంట్లదాటులు వెనువెంట, దిరుగ
గ్రాలు నెల్లెడ మృదుగతి, గామమత్త
వారణం బన, బొరసమీరణంబు. 121

సీ. కలయంగ విపణీవీథులయందు వివిధంబు లై నయామోదంబు లాదరించు
లలితలీలోద్యానములయందు విహరించు గృహదీర్ఘికలయందు, గేలిసల్పు
నలతివాకిళ్ళ నల్లల్లన సొచ్చు నుల్లాసియై మేడలయందు, బొలయు
నెలతలకుంతలంబులచిక్కు లెడలించు రతిఘర్మజలకణరాజి, దేర్చు

ఆ. మానినీజనముల మనముల నురియాడు,
దిన్నదనము మెఱయ, దిరుగుచుండు,
బురవనమున సొంపు ముప్పిరి గొనుచుండ
మారుతంబు విటకుమారుమాడ్క. 122

ప. వనవాటీలతికానికుంజములక్రేవం బొంచి యాపైన మె
ల్లన యేతెంచి గవాక్షరంధ్రముల లీలాగేహముల్ సొచ్చి ది
గ్గన కందర్పితాంతకేశిరమణీఘర్మాంబుముక్తామణుల్
మన మారంగ హరించు, జోరునిగతిన్ మందానిలుం డప్పురిన్. 123

చ. చిలుకల తేరు, గోవిలలసేనయు, దుమ్మెదపిండు నారియుం
గలువలయమ్ములుం బ్రసవకార్ముకమున్ మగమీనిపెక్కుమున్

మలయసమీరుప్రాపు గలపున్మథు డప్పురిలోన గ్రుమ్మఱున్
లలనలప్రాపునం బతులలజ్జల సుజ్జన సేయుచుండగన్. 124

చ. గురుకుచయుగ్మముల్ కదల గోమలపాణితలాగ్రదీధితుల్
గరము వెలుంగ వాలుఁదెలికన్నులచూపులు క్రేళ్ళుదాటగా
మురిపముతోడ నిల్చి కరమూలరుచుల్ దివి బ్రాక జోకతై
యరుదుగ బువ్వుఁబెత్తు లొగి నమ్ముదు రప్పురిపుష్పలావికల్. 125

చ. కలికితనంబు లీనుతెలికన్నులు చిక్కనిగుబ్బచన్నులున్
బలుచనిచెక్కులుం గలిగి పంచశిలీముఖరాజ్యలక్ష్మిల
ట్లలరి సమస్తలోకహృదయంగమలీలల బుష్పలావికల్
వెలయుచు బువ్వు లమ్ముదురు వీథుల నప్పుటభేదనంబునన్. 126

చ. అరుదుగ నొప్పు నప్పురి వనాంతలసన్మణిమందిరంబులన్
మరకతగేహళీద్యుతిసమాజము పర్వినయట్టిముంగిలిం
బరువడి ముగ్ధలైన నవపద్మదళాక్షులమోద మెడ్డ నం
కురితము గాగ నమ్ముదురు కోమలపుష్పమనోజ్ఞదామముల్. 127

చ. అలవడి దేవకామినులయట్లనె యప్పురికాంత లెంతయున్
జెలువు వహించి యున్న సరసీరుహగర్భుడు మర్త్యభావమున్
దెలుపుటకై యొనర్చి గణుతింపగ వీడెపుగెంపుసొంపులుం
గలికితనంబు లీనుతెలికన్నులు మూయుటలుం గ్రమంబునన్. 128

చ. పగఱకు సంగరస్థలుల బాటినవారికి వారిగూడుచే
తగు నటుకాదె యేని విదితంబుగ దేశము మాని పోవగా
నగు నను నీతిపొం దెటిగి యప్పుడు దారబ్రతిబింబమూర్తియై
తొగలసఖుండు సొచ్చెఁ బురితోయజనేత్రలచెక్కుటద్దముల్. 129

సీ. కలితసౌందర్యరేఖల మించుమదసుని రతిమీదికాంక్ష మోరంగజేయ
సత్కాంతి విలసిల్లుచంద్రుని రోహిణీసతిమీదిమోహంబుజప్పసేయ
రాజితం బగురాజరాజతనూజునిమది రంభపై మేలు వదలజేయ
నవ్యతేజోమూర్తి నలచక్రవర్తిని దమయంతిపైబ్రేమ శమనసేయ

గీ. గలిగి మెలఁగంగ నేర్తురు ఘనవిశేష
సరససన్నుతరతికళాచారువిభవ
లలితనిజరూపరేఖావిలాసమహిత
వరగుణంబుల నప్సరివారసతులు. 130

సీ. మెఱసి పోవనితక్కు మెఱపులు రతికేళి కలికిరాచిలుకలు పలుకనేర్చు
బంగారుప్రతిమలు ప్రాణంబు లెసఁగినచిత్రరూపంబులు చిత్తభవుని
మోహనాస్త్రంబులు ముదితలై చరియించుచంద్రరేఖలు మహీస్థలి నటించు
కల్పవల్లులు పులుగడిగినముత్యంపుఁదఱుకులు శృంగారతతుల చెలులు

గీ. కన్ను లార్చెడువేలుపుకన్నె లొఱపు
తెలుపుమెత్తనిసుణిశలాకలు విలాస
సీమ లనఁ గామకేళికిఁ జిత్రగతుల
వాసి కెక్కుదు రప్సరివారసతులు. 131

సీ. హరినీలరుచుల నీలాలకంబులు గావు చిత్తజుమధుపశింజినులుగాని
క్రొన్నెలవంక లాగుల భ్రూలతలు గావు విషమాస్త్రితియ్యనివింల్లుగాని
యలసంబు లైన వాలారుఁ జూపులు గావు రతిరాజుమోహనాస్త్రములుగాని
బంధురస్థితిఁ బొల్చు కంధరంబులు గావు కందర్పవిజయశంఖములు గాని

గీ. నలినదళలోచనలు గారు నడవ నేర్చు
కంతునవశస్త్రశాలలు గాని యనఁగ
నంగకంబులసౌభాగ్య మతిశయిల్లు
వారసతు లొప్పుదురు పురవరమునందు. 132

ఉ. వాలికచూపుఁదూపు లిరువంకలఁ జూపఱమీఁదఁ దూల లీ
లాలసమందయానముల నందెలు చిందములై చెలంగ నీ
నాలుగుదిక్కులం గలయ నంపినకామునిసేనలో యనన్
బాలలు నిండుజవ్వనులు పౌఢలు లోలలు మింతు రప్పురిన్. 133

క. జిగిబిగి గలచనుఁగవలును బగడపుటధరములుఁ గలికిపలుకులు మురువుల్
నగుమొగము లంచనడపులు తగవులు నప్పురము వారతరుణుల కొప్పున్. 134

చ. పదములు చారుపద్మములు భాసురకంఠము లొప్పుశంఖముల్
రదములు కుందముల్ కచభరంబులు నీలము లట్లుగాన సం
మదమున గాంతలై నిధులు మానుగ నున్నవి యైన నాపురిన్
సుదతులతుచ్ఛమధ్యముల జొచ్చినలేములు వాయ వెన్నడున్. 135

ఉ. అత్రిసమాను లర్జునసమాధికశూరులు దేవవర్ణినీ
పుత్రమహోన్నతుల్ విదురపూర్ణగుణుల్ మదనాయుధోపమా
పాత్రము లగ్రసింహనిభదాహబలుల్ పరగంగ బ్రాహ్మణ
క్షత్రియవైశ్యశూద్రగణికాసుభటోత్తము లప్పురంబునన్. 136

మ. శరధిప్రఖ్యము వేదమూర్తులు కుభృత్సంకాశముల్ మారుతో
ద్ధురవేగంబులు కిన్నరేశధను లభ్రూతారు లభ్రంకష
స్ఫురణోన్నత్యము లభ్రగేహనిభముల్ ప్రజ్యోప్తముల్ తత్పురీ
పరిఖావిప్రగజాశ్వవైశ్యసుభటప్రాకారసౌధోన్నతుల్. 137

ఉ. భూమినులెల్ల బద్మినులు బ్రాహ్మణులెల్ల గృతాధ్వరోత్సవుల్
భూమిపసూనులెల్ల బటుభూరిభుజాబలవిక్రముల్ విట
గ్రామణులెల్ల గంతురసకావ్యకళాకలనావిశారదుల్
కోమటులెల్ల నర్భపులు గుబ్బముటెల్లను దేజు లప్పురిన్. 138

క. తిలకంబుల గెమ్మోవుల, వల నగుపాపటల మెబయుపనితలకరణిన్
తిలకంబుల గెమ్మోవుల, వల నగుపాపటల వృక్షివాటిక లమరున్. 139

ఉ. వారవధూముఖాంబురుహవాసన గ్రోలి తదబ్జలోచనా
చారుతనూలతాశిఖిచందనచర్చల గ్రాలి తద్వధూ
భూరికటిప్రదేశహతి బోవగ నేరక సోలి నిచ్చలుం
సౌరభశైత్యమాంద్యగతి జైత్రసమీరము వీచు బ్రోలిలోన్. 140

ఉ. మాడలు నూఱు జీత మొకమానిసికిన్ నెలనాళ్ళకట్ట డ
మ్మాడకు నూఱుచిన్నములు మానుగ జిన్నము నూఱుగాసు ల
వ్వాడనె కొడ్డకయ్య లవత్తురు కాసుకు నూఱుబయ్యెపుం
బోడలు పెక్కుప్రాసుగులు పోకకు బుట్టెడు బట్టణంబునన్. (?) 141

ఉ. అంచములై మధువ్రతవిహారసమంచితమంజరీమధు
స్యందములై మనోజ్ఞఫలసంఘసదాపరిణద్ధశాఖమా
కందములై దళన్నలినగంధవిశంకటదీర్ఘికారమా
కందములై దనర్చు నుపకాననముల్ తదుపాంతభూములన్. 142

శా. సందానీకృతసాంద్రచందనలతాజాలంబులం దూగి మా
కందీమంజులమంజరుల్ గదల వీచన్ సోకి క్రీడాసరో
మందాందోళితవీచికావితతులన్ మట్టాడి చిత్తంబు లా
నందించున్ విహరించు నప్పురములోనన్ గాలి యెక్కాలమున్. 143

సీ. ఘనసారకస్తూరికాగంధముల నన్యగంధబంధంబులఁ గలపి కలప
కుసుమితవల్లికాలసితవీథులఁ జొచ్చి చని సరోగృహముల మునిఁగి మునిఁగి
సమధికాహార్యాంగసంగీతములతోన కన్నెతీగల కాట గటపి కటపి
కుముదకుట్మలకుటీకోరకంబులు చూపి యలిదంపతుల నిద్ర దెలిపి తెలిపి

ఆ. యనుచినమ్మ నప్పురాంతికమ్మున గట్టి, వాలుఁదోలె విప్రవరుఁడుఁ దోఁ
నట్టువొజ్జవోలె నచ్చినచెలివోలె, మలయుచుండు మంచమారుతంబు. 144

ఉ. కుండలిరాచకన్యకలకుం దమవాచవి చూపి ముత్యముల్
పంచెడునీటఁ దోఁగి పరిపాండురకోమలపాండ్యకాంచనీ
గండరతిశ్రమాంబువులు గైకొని యల్లన రాఁదొడంగె శ్రీ
ఖండపుఁగొండగాడుపు లఖండతఁ బూవిలుకాఁడు మెచ్చఁగన్. 145

సీ. మాధవీమంజులమంజరీపరరంచ ఛారాలవమ్ములఁ దడిసి తడిసి
జలజాతజాతసంకులసారకాసారవీచిపంజులమీఁద విడిసి విడిసి
పరపుష్టవరపుష్టికరపల్లవోల్లాసచూతపోతములలో సుడిసి సుడిసి
రతివిభ్రమాశ్రాంతరమణీజనస్వాంతజనిద్రభేదములలో జడిసి జడిసి

గీ. కలితపరిపాకకలికాపికాసకరణ
చతురవిహరణముదితషట్చరణమిథున
మధురకలగీతిసంస్తూయమానుఁ డగుచుఁ
గదలి చనుదెంచె దక్షిణగంధవహుఁడు. 146

సీ. వికచారవిందదీర్ఘికలలో విహరించి నలిగమ్మఁదావుల ననఁగిపెనఁగి
కుసుమితనవలతావిసరంబు గదలించి యెలఁదేనియలసోన నలముకొనుచు
సహకారపాదపచ్ఛాయలకై యేఁగి శశికాంతవేదుల సంచలించి
సురతకేళిశ్రాంతి సొగియుముద్దియలపై చిట్టాడుతనువులచెమట లార్చి

గీ. చంచరీకంబురీతిఁ బర్జన్యభాతి
విరహపరితాపహారుమాడ్కి సురటిపోల్కి
నప్పురంబున సకలజనానుమోద
కరణదక్షుఁడు దక్షిణగంధవహుఁడు. 147

సీ. పాండ్యసీమంతినీపాండుగండాభోగపులకాంకురంబులఁ బోఁది సేసి
లీలారతిశ్రాంతచోళవిలాసినీప్రస్వేదజలములఁ బాయఁజేసి
కాంచీపురాంచితకమలాననానూనమానధైర్యంబుల మానమెఱిఁగి
కర్ణాటకామినీకాముకకామితప్రణయసంగంబులఁ బదిలపఱచి

గీ. కుంతలస్త్రీలయాలోలకుంతలంబు
లెలమిఁ దీర్చుచు వచ్చె నేర్పులఁ దలిర్ప
మహితమధుమాసవాసరమండనములు
మలయగిరిజాతశీతలమారుతములు. 148

సీ. మృదువేఁడికంటిక్రొ వ్వుడుపంగఁ జాలిన కందర్పు మాఱటబొంది యనఁగ
నెలఁదీగ లనియెడు నెలనాఁగలకుఁ బ్రీతి నర్తనంబులు సూపు నటుఁ డనంగఁ
గళికలపరువంపుఁగన్నెఱీకంబులు వెరవుతో నెడలించు విటుఁ డనంగ
వనమునఁ గ్రీడించు వల్లభామణుల సురతాంతమునఁ గోరు సురటియనఁగ

గీ. నామనికిఁ బ్రాణ మనఁగ నుద్యానమునకు
సొబ గనంగఁ గొలంకులచుట్టమనఁగ
నచ్చవెన్నెల నెచ్చెలి యనఁగఁ బొలసెఁ
జందనపుఁగొండఁ బుట్టినచల్లగాలి. 149

ఉ. శాలివనాలి గ్రాలి జలజాతపరాగము దూలి పద్మినీ
కూలలతాంతసౌరభము గ్రోలి మధూలితపక్షిజాతవా
తూలము నేలి వాఃకణము దోలి మదేభమదాంబుధారలం
దేలి వనాంతరాళములఁ ద్రిమ్మఱు గాలి ప్రమోదశాలియై. 150

— నాయకవర్ణనము —

వ. అట్టియప్పురవరంబునందు. 151

సీ. తనయాజ్ఞ చతురంతధారుణీపాలకశిరముల కవతంసపరికరముగఁ
దనకృప శరణాగత క్షితీశ్వరులకు సతతంబు వజ్రపంజర మొసంగఁ
దనయాగి యాచకజనులకు వేల్పులనచ్చినపాఁడియై యిచ్చసల్పఁ
దనకీర్తి దిఙ్మితంబినులకు నొప్పులిస్తార్ద్రచందనలీల నతిశయిల్ల

ఆ. వఱలువాఁడు సూర్యవంశావతంసుండు భరతనలదిలీపచరితఁ బరఁగు
కీర్తిధనుఁడు నాసుకీర్తివసుంధరావల్లభుండు రాజవల్లభుండు. 152

క. శశిసద్మఋఁ డసద్మిశలతర, దశదిక్కీలితయశుండు ధరణీరక్షా
కుశలత జనలోకము తన, వశముగ నానగర మేలె వైభవయుక్తిన్. 153

క. శోభాగణనీయయశో, లాభాగమనాభిలాషలంపటుఁ డగుచున్
భూభాగమేలె నాతఁడు, నాభోగదిలీపరంతినహుషులభంగిన్. 154

క. ఆరాజురాజ్యమున ధర, యారూఢి వహించెఁ జిరతరాయురనేక
శ్రీరుచిరపుత్రపౌత్రస, దారోగ్యసుభాగ్యసంతతానందమునన్. 155

వ. ఇట్లారాజేంద్రుఁడు ధర్మంబున రాజ్యపరిపాలనంబు సేయు చున్నయవస
రంబున నొక్కనాడు తా నేకాంతస్థలంబున నుండినం దనదేవీతిలకంబు తన
యెట్టయెదుట నిలిచినం జూచి.

ఆ. ఇందువదన బాష్పబిందుసంయుతములై
క్రొత్తముత్తియములు గ్రుచ్చినట్టి
కరణి నీదుకలికికన్నుల తెప్పల
గానఁబడె దిదేమి కారణంబు. 157

సీ అలికాళ్ళలత్తుక మెఱుఁగెక్కఁ దది యేమి పదముల నందియల్గదియవేమి
బలితంపుకటితటి మొలనూలు లే వేమి వలిచన్నుఁగవ గంధ మలఁదవేమి
గళమున హారముల్ గనుపట్ట వేమి తాంబూలరాగము మోవి జాలదేమి
కన్నులఁ గాటుక చెన్నొంద దది యేమి నెఱివేణిఁ బువ్వులు మెఱయ వేమి

గీ. వేఁడినిట్టూర్పు నిగుడంగ వెల్లఁబాఱి
చేయి చెక్కిటఁ జేరిచి చింతనొంది
యెన్నఁడును లేమి నేఁడు నీ వీతెఱఁగున
నుండు టదియేమి చెప్పు మో యుత్పలాక్షి. 158

క. వారిరుహానన నీకుం, జేరిక నపరాధ మేసు జేసితినో నా
వారలుచేసిరొ నేఁడి, ట్లూరక చింతించుచుండు టుచిత మె నీకున్. 159

క. నారాజ్యము నాప్రాణము, నేరుపుమై నెన్నిచూడ నీయవి గావే
వారక యానందమున ని, చారింపఁగ నేఁటకతము సయ్యనఁ జెపుమా. 160

వ. అనుటయు నత్తన్విచెలికత్తె. 161

చ. తలఁప నృపాల నీవలనఁ దప్పొకయింతయు లేద యెన్నఁడుం
నెలకొనులోకభర్త వగునీకును బట్టపుదేవి యైనయీ
యలికులసీలకుంతలికి నవ్వల నెగ్గొనరించువారలుం
గలరొకొ యివ్విధంబునకుఁ గారణమెంతయు పిన్నవించెదన్. 162

సీ. మహనీయకాంచనమౌంజీసమేతమై జిగిచెల్వ మగుమృగాజినము మెఱయఁ
బరిలిప్తపాండురభసితరజోభూషితము లైసబ్రహ్మసూత్రములు మెఱయఁ
గరసఖచంద్రికాకలితయై నిర్మలస్ఫటికాక్షమాలిక ప్రజ్వరిల్ల
పుణ్యతీర్థోదకపూర్ణమై దీప్తమండలిఁ బొల్చుమణికమండలువు మెఱయఁ

ఆ. బల్లిజడల కెంపు చలార్కరుచిసొంపు
గడవ ధరణీవిభునికడకు వచ్చె
రమ్యకాంతిజితశరన్నీరదుండు వీ
ఱొవిఱాదుండు నారదుండు. 163

వ. దేవా మొన్నటిరాత్రి చతుర్థయామంబునఁ దనస్వప్నంబునం బ్రత్యక్షంబై
కృతాతిథ్యుండై నిలిచినయతనిం జూచి సలి భయవినయసంభ్రమంబుల
లజ్జావనతవదనయై మాయింట నీదినంబు గుడిచి సుఖం బుండవలయు నని
ప్రార్థించిన బృందారకతపస్వి. 164

క. పుత్రులకలిమియ ఋద్ధక, శత్రమునకు లక్షణంబు లక్షణవతుఁ
పుత్రవిహీనతఁ బొందినఁ, బాత్రములే సతులు పతులుఁ బాటించుటకున్. 165

వ. అని పరశ్మతాతిథ్యం బొల్లక వీడ్కొనఁ జొచ్చుటయుఁ జూచి యుల్లంబున మల్లడిగొనుసంతాపంబున నతనిపాదాంబుజములకు మ్రొక్కినఁ గరుణార్ద్ర చిత్తుండై యత్తపస్వి సుధామయంబగునాకాశంబున వ్యాప్తంబై తేలాడునీల మేఘమునల్లన చూపి యదృశ్యుఁడయ్యె నదికారణంబుగానత్తన్వి పుత్త్రులు లేమికింగుందుచుఁ బ్రాంతపర్యస్తవీణయు నిరస్తభూషణయునై వేపనాదూయ మానమానస యగుచున్న దనవుడు రాజేంద్రుండును మనోవికారకళంకిత ముఖుఁడంద్రుండై. 166

సీ సంతతి లేనిసంసారంబు నిస్సార మొగి నర్భకులు లేనియొప్పు దప్పు
కొడుకుతోఁ గూడనికూడు గీడు తనూజు లెప్పుడుఁ గ్రీడింపనియిల్లు పొల్లు
పుత్రరత్నము లేనిభోగంబు రోగంబు తనయుఁ గానినివానిఁగవు నగవు
పిన్నబిడ్డలు లేనిపెక్కువ తక్కువ సూను మైనోఁనినేమి ప్రాను

గీ. కాన నెబ్భంగినైన సంతానలబ్ధిఁ
గాన నగుతోడ్పడఁ బరికించి కానవలయుఁ
గాని యూరకయున్కి యుక్తంబుగాదు
జగతిసంతతి లేకున్నజన్మహాని. 167

ఉ. ఒఁడొరుజవ్వనంబురువో తమయుల్లము లూఁపుప్రేమపుం
గండరువొక్కొ చిత్తములకాటున వాగమృతంబు చిల్కఁపూ
గిండియొ మేనుకోయి నదికింపఁగఁ గౌఁగిలి యిచ్చుపుత్తెపుం
బిండమొ నా సుతుండు సిరి పెంపును ప్రాలును గల్గఁ గల్గఁడో. 168

సీ. తడియొత్తుచీరతో దాది కౌఁగిటఁ బెట్ట చూపంగఁ గన్నార జూడనైతిఁ
దడవియాడకమున్నఁ దట్టాడు మని పట్టి వడఁకంగ నెజ్జపై వ్రాల్చనైతి
నల్లంతదవ్వుల నప్ప లప్పల యని యెదురుగాఁ బఱతేర నెత్తనైతి
విద్యాలచే నిచ్చి వేడుక నను వారు తిట్టింప విని తప్పి తేరనైతి

గీ. నకట మిథ్యామనోరథుం డైతిఁ గాని కొడుకులం గని తమవారు కొండసేయ
నుండలే దయ్యె సంపద లుబ్బెనేని లేబరము గాదె బిడ్డలు లేనిబ్రతుకు. 169

చ. కలుగునొకో చకోరహితుఁ గన్గొని తెమ్మని పోరువెట్ట దా
దులు గికురించి యద్దమునఁ దోఁచినచందురుఁ జూప రెండుచే
తులఁ గొని పట్టి సంతసముతోఁ దనచేతికిఁ జిక్కఁ నంచు న
గ్గలికఁ జెలంగు బాలకునిఁ గన్నులఁ జూడఁగఁ గల్గుభాగ్యముల్. 170

గీ. రమణివంశక్రమాగతరాజ్యలక్ష్మిఁ
గీర్తిలక్ష్మిసపత్నిగాఁ గీలుకొల్పి
యేలఁ గలపట్టి లేమికి నీమనంబు
కలఁగు నోడకంబముమీఁదిపులుగువోలె. 171

క. లావణ్యమెల్లఁ బ్రతిబిం, బావహమయి రూపు దాల్చి యాత్మజుఁ డంక
శ్రీ వహియించుటకంచెను, భావింపఁగ నొండు గలదె పరమప్రియమై. 172

వ. అని యించుక నిమీలితలోచనుండై నారదాదేశంబు వైకుంఠునిం గూర్చిన
తపంబు సేఁతఁగా భావించి. 173

— సముద్రవర్ణనము —

సీ. సిరిపుట్టినిల్లు రాజీవలోచనుసెజ్జపట్టు మహీకాంతకట్టుఁజీర
గిరులుడాఁగెడుగొంది గిరిభేదిపగఱకు బలుకోట బడబాగ్నిబ్రతుకుచోటు
పటుపయోధరములపాలిప్రపాసీమ యమృతాంశుపొడుపున కనుగలంబు
మర్యాదలకు గుటి మహిమలకందువ యఖిలరత్నములకు నాకరంబు

గీ. సురలతటియిల్లు వాహినీసుందరులకుఁ
గూర్మినిల్కడ గంభీరగుణమునెలవు
తనరునొప్పిదములకెల్లఁ దానకంబు
వనధిఁ గొనియాడఁ జతురాననునసకు వశమె. 174

క. ధరణిధరసానుతటములఁ, బరిమళవంతములఁ జేయుఁ బాయక యెపుడున్
కరికండూయననిస్రుత, సకళక్షీరప్రసూతసౌరభలహరుల్. 175

సీ. భుజియింపఁగల్గె వేల్పులకు మృష్టాన్నంబు ధరియింపఁ గలిగె రత్నంబు హరికి
నెక్కొంగఁగలిగె మత్తేభ మింద్రునకును నిరవొందఁగలిగె వాహినులకెల్ల

శరణంబు చొరఁగలె సురవిరోధులకుఁ బ్రాణము నిల్పఁగలిగె మైనాకమునకుఁ
జెరువంగగలిగెఁ గ్రౌంచారి పురారాతికి నలపట్టుపుట్టంబు గలిగె నిలకు

గీ. నేపయోరాశికతమున నేతదమిల
వైభవోదీర్ణకీర్తిసర్వస్వలక్ష్మి
దెలుపుచున్నవి సంపుల్లజలరుహాస్య
పాండుడిండీరమండలీహిండనములు. 176

మ. రమణీ క్షీరసముద్రవీచికలపై రాజిల్లుచక్షుశ్శ్రీవా
రమణాంగంబున మేను వ్రాల్చి సుఖనిద్రాసక్తుఁ డంచున్ జగ
ద్భ్రమ లొప్పారఁగ లోకరక్షణకళాపారీణుఁడై యున్నయు
త్తమ వైకుంఠునిఁ జేర్తు నిశ్చలమనోధ్యానామృతస్వీకృతిన్. 177

వ. అని యతండు వింధ్యారణ్యమున నేకాంతస్థలంబున నియతమానసుండై
యమనియమంబులఁ దేలి నాగాసన మయూరాసన సిద్ధభద్రాసనంబుల ననుష్ఠించి
షడ్రసవర్జితాహారంబ గైకొనుచు షట్క్రియలతోడఁ బ్రాణాయామంబు బంధ
త్రయంబుతో నభ్యసించి ధ్యాన ప్రత్యాహారంబులఁ దేటి ముద్రావిశేషంబుల
నలవఱచుకొని. 178

సీ. నడుమింత నిక్కించు నాసికాగ్రంబునఁ దిరముగా నిశ్చలదృష్టి నిల్పి
రెండుగాడ్పులు నొక్కరీతిగా సంధించి మేలికుండలికన్య మేలుకొల్పి
తలక్రిందుగా నున్నతామర లాఱును గమకంబుతో నున్ముఖములు చేసి
ముక్కోణములచక్రమున రాఁజుననలంబు నంచితంబుగ వెలిఁగించి మించి

గీ. సరవిఁ జిద్గగనామృత మఱుగరంచి
తత్సుధాసారధారలఁ దడియనేర్చి
పరమయోగీంద్రుఁడునుబోలె భానుకులుఁడు
నతిమహోన్నతగతిఁదప మాచరించె. 179

వ. ఆసమయంబున. 180

— గ్రీష్మవర్ణనము —

చ. మలయజవారిసేకముల మౌక్తికసూనహారవల్లులన్
వలిపపుసన్న కావులను వారిరుహాక్షులవీఁగుఁజన్నులం

గలిగినచల్మిరిం బ్రిదికెఁగాక జనాపహాయిట్టివేసవిన్
గలదె శరణ్యా పున్య పునఁగాఁ గడుఁ బేర్చె నిదాఘదాహముల్. 181

ఉ. భూచరు లంబరంబుననె వోవ్రట మే లన నంబరేచరుల్
భూచరవృత్తి మే లనఁగ భూచరఖేచరు లాజలప్రకే
శీచరణంబు మే లన జలేచరు లంబరమధ్యయానచా
త్రీచరణంబు మే లనఁగ చీవ్రనిదాఘము పర్వె నుర్వరన్. 182

క. తలఁచిన దెందము కరఁగును. బలికిన నో రెల్ల బొక్కుఁ బ్రిభఁజూచిన తె
ప్పలు కమరు ననఁగఁ బటుర. విలయాసంధాని నెంద వేసవి గాసెన్. 183

గీ. అదరుఁబాటున వేసవి పొదివికొనిన
గలఁగి తొలఁగి పోనేరక పులయపవనుఁ
డిందుఁ దల దూర్చికొనియె నా నింపొనర్చె
నమరుతాశవృంతములపుందానిలంబు. 184

సీ. అతిపరుద్భూపశాఖాన్యోన్యసంఘట్టనోద్భగ్నిదగ్ధదారూత్కరంబు
చండభానుప్రభాసహనము జృంభజ్జాటోపప్రభిన్నగండోపలంబు
మృగతృష్ణికాసమున్మిషదంబుధిస్ఫుటదవిరతోదన్యనానాధ్వగంబు
తప్తతోయాశయాంతర్గతచ్ఛాతీనతపటనక్రగ్రాహసముదయంబు

గీ. విటపకోటరసంలీనవిహగకులము
నగలతాకుంజవిభ్రాంతమృగచయంబు
శాదనిర్మగ్నభూదారసైరిభంబు
నగుచు మించె నిదాఘసమాప్తకంబు. 185

మ. ప్లుతనాడింధమనీరజవ్రజము సంప్లుష్టాటవీవ్రీహిభా
కృతిమద్భూపము ధూప్రదిజ్ముఖరఖుఃక్రూపకాసార ము
ద్ధృతనీహారము దీప్తవాసము నిర్వేషార్జవౌషుంబు పు
ష్పిలపాపుప్రసవక్షమాపహము వచ్చెన్ గ్రీష్మ పత్యుగ్రమై. 186

ఉ. వాసరదిగ్వధూటి గరువంబున గూడి సుధానురక్తుఁడై
పాపి చలింప లేక పటుభానుఁడు పల్మఱు గూర్చుదీర్ఘని

శ్వాసములో యనంగ వడ చల్లఁగ బెల్లుగఁ జొచ్చె నిచ్చలుం
వేసవి దావపావకనవీనశిలానికరంబుబల్వానన్. 187

క. హరి శరధిఁజొచ్చె నభవుఁడు, సురనదిఁదలఁ దాల్చె నబ్జబుఁడు గ్రమ్మఱ సం
బురుహంబు సొచ్చె నతిదు, స్తరదుస్సహతీవ్రతరనిదాఘభయమునన్. 188

సీ. కడువేఁడిపెల్లైండ పుడమి పేల్చినఁ బ్రొద్దు లాకాశగతియ మే లని తలంప
వాత్యాభిహతిలగ్గ వాడి వియచ్చరు లవనిపైఁజనుట మే లని తలంప
పడవడగా సీఱ లుడికిన జలచరుల్ పనచరవృత్తి మే లని తలంప
వనములఁ గార్చిచ్చు దనరిన పనచరు లంబుసంచరణ మే లని తలంప

ఆ. వాఁడియెండ గాసె వడిగొనె సురగాడ్పు
లెసఁగె వడయగాలి నెసఁగిఁజాల
దావదహన మడరె జీవుల కధికసం
తాపకాల మగునిదాఘవేళ. 189

సీ. కలయంగ ధారుణీతల మగ్నితప్తమై నుప్పరిపెన మట్టు లచ్చియుండఁ
గులపర్వతంబులు గొలిమిలోఁ గ్రాఁగినయినుపముద్దలక్రియ నెసఁగియుండ
జలనిధు లుజ్వలానలదాహమునఁ గ్రాఁగి పొంగెడుతై లంబుఁ జోలియుండఁ
దనరునాకాశంబు దావపావకశిఖామండలివిధమున మండుచుండఁ

ఆ. దలఁప దడవ మనము దరికొను చూచిన
తెప్పలెల్లఁగమరి యెప్పుడటుగు
నరులఁ బేరికొన్న నాలికవొక్కఁ ని
దాఘకాలతపనతాప మడరె. 190

చ. మృదనయనాగ్నిఁ గ్రోలి హరుమేచకకంఠముమీఁద వ్రాలి య
జ్జడనిధిబాడబానలము చక్కటిఁ దేలి రవిప్రభాతతుల్
తడఁబడఁదోలి తోలి యెడిదంబుగ వేఁడిమితోడ వచ్చె న
ప్పుడమటిగాలి లోకములప్రాణులజాలి నిదాఘవేళలన్. 191

ఉ. ఎండెఁ గొలంకులెల్లను మహీరుహముల్ దవవహ్నికీలలం
మండె ధరాతలం బనుపమంగలముంబలె నుండె నట్టి యీ

యెండల నేమిచెప్పఁ బరమేశ్వర యావరణాంబురాశి లే
కుండిన నాఁడె పొక్కఁ బడకుండునె పద్మభవాండభాండముల్. 192

మ. అమరెన్ వేసవి మల్లికాసుమసముద్యద్గంధకుక్షింభరి
భ్రమరంబై యరుణప్రభాసలసలత్పద్మాకరంబై భిదే
శిమమోచాఫలమై దళత్కుసుమపాళీదేదివత్పాటల
ద్రుమమై వాసరమధ్యమాధ్వగపదారోరుద్రాజోజ్జాలమై. 193

ఉ. అట్టియనేహముం గడపె నాన్నృపకేసరి నాల్గుదిక్కులన్
బిట్టుమిడుంగురుల్ చెదర భీకరవహ్నులు మండుచుండఁగా
నెట్టన మధ్యభాగమున నిల్చి పదాగ్రము నేల నూఁది మా
ర్వెట్టనిచూపు లగ్రకరబింబముపైనిడి యూర్ధ్వబాహుఁడై. 194

— వర్షర్తువర్ణన —

మ. జలదాటోపవిశాల మింద్రధనురంచద్వారుణీకూల ము
త్కలికాదంబకదంబసాలవనమధ్యస్ఫారసంధ్యావళీ
కలనావాల ముదారకైతకపరాగవ్యాళ ముర్వీధర
స్థలనృత్యన్మదకేకిజాల మగువర్షాకాల మొప్పెన్ గదున్. 195

పీ. ప్రమద మారంభించెఁ బ్రాగ్గంధవాహుండు నుదయించెఁ బ్రతిసూర్యుఁడుత్తరాన
జలరాశి బుధ శుక్ర చంద్రు లుండిరి యింద్రధనువు పశ్చిమమున ద్వార మెత్తె
బైట మండూకముల్ బకబకధ్వను లిచ్చెఁ బ్రకటించి మెఱసె నీరాళగొంది
మిహిరాస్తమానాన మింట నెట్టలువాలె మోచె గ్రుడ్లు పిపీలికాచయంబు

గీ. క్రోల్చెఁ గాకంబు కలవింకకులము వొదలె
పసి సుమాళించె నింద్రగోపములు వొడమె
వాడెఁబురివిచ్చి మరి మయూరాన్వయములు
కురిసె నఖిలంబు మెచ్చ మేఘుఁడు సువృష్టి 196

గీ. అంబుదంబులు రత్నాకరంబునీరు దలిచి పద్మరాగములతో దళము దప్పి
ద్రావిదక్కింపఁ జాలక ధరణిమీఁదగ్రక్కినో యన నింద్రగోకములు వొలిచె.

ఆ. అలులమ్రోఁత లుడిగె నన్యపుష్పంబులు
పూయు టుడిఁగెఁ జంద్రుకాయు టుడిఁగె
నిల విరహాల నలఁపఁ దొలుకారు చారించు
మరుఁడు మూలబలము మాన్పె ననఁగ. 198

క. ఉఱుముచు దిక్కులసంధులు విఱుగఁగ మేఘములు దాల్ప ప్రేఁగుగ దివికిన్
దొఱ దొఱలుగ ధారలు ధర నటిముట్టఁబడ గురిసె వాన లద్భుతభంగిన్. 199

పీ. శుంభదంభోధరస్తోమభీమారంభగంభీరగర్జావిజృంభణంబు
దృగసహ్యచటులదీధితిమత్సముద్దామసంకులజీమూతసంకరంబు
జంఝామరుద్ధతస్ఫారధారాసారనీరంధ్రతమధరజీనభంబు
రోధోనిరోధకాగాధపాధఃపూరవాహినీవార్ధితవార్ధిజలము

గీ. కర్దమస్థలచంక్రమక్రమసగర్వ
దర్దురోత్తరవికటపృథగ్విధ ప్ర
ఖ్యాతనిర్ఘోషబధిరితాశాతటంబు
నగుచు మించె నభోనభస్యాంతరంబు. 200

క. అంభోధరములధారలు గుంభినిరసవతుల ప్రేలుగుదులో యనఁగా
కుంభద్రోణంబులుగా శుంభద్గర్జితము వాన జోరున గురిసెన్. 201

సీ. కమనీయపీరదకబరీవిభాసిత దేవదాణాసనభ్రూవిలాస
నిరుపమసౌదామనీనేత్రవిభ్రమ భాసురకందళహాసలలిత

దలితబంధూకదంతచ్ఛదశోభిత ధవశిమవరకుందదంతవిభవ
బకమాలికాకాంతపాండుగండస్థల యూధికా స్తబకపయోధరాఢ్య

గీ. కేతకీగంధనవపురుహూతగోప వనజరాగభూషణ శిఖినినదవచన
యగుచుఁగాల మన్వల్లఘునాక్రమించు చతుర వానొప్పెజలవాససమయలక్ష్మి.

చ. మిగుల జగంబు బగ్గడిల మించెఁ దదుద్ధతవృష్టి యద్భుతం
బగుచు ఘనాఘనౌఘసముప గ్రనిరర్గళఘర్ఘ్ఘరాఘ్ఘటీ
లగనఘనోచ్చలజ్జలరుళంరుళనిర్ఝరజర్ఝరీభవ
స్ఫగవిగళచ్ఛిలాఘనఘనాఘన ఘోషణభీషణంబుగన్. 204

ఉ. ఆసమయంబునన్ విరహితావరణం బగుచోటఁ బ్రౌఢప
ద్మాసనబద్ధవిస్ఫురితుఁడై బహులాశనిజాతపాతసం
త్రాసము లేక భూరిజలధారల నెప్పుడుఁ దొప్పఁదోఁగుచున్
జేసెఁ దపంబు రాజకులశేఖరుఁ డక్షయధైర్యశాలియై. 205

— శరదృతువర్ణనము —

ఉ. భూసతికిన్ నభంబునకుఁ బొల్పెసఁగంగ శరత్సమాగమం
బాసకలప్రమోదకరమై విలసిల్లె మహర్షిమండలో
పాసితరాజహంసగతిఁ బాసి ప్రసన్నసరస్వతీక మ
బ్జాసనశోభితంబు నగునబ్జజయానముతో సమానమై. 206

సీ. లాలితచంద్రికాజాలంబు మత్తభుండాలంబు ఘనభిదాలోల మరుణ
బాలకదంబప్రవాళంబు విగతజంబాలం బకలుషితాంభోలఘుత్వ
మూల ముద్యత్సరిత్కూల ముజ్జితజలాబీలప్రవాళకల్లోల మంబు
జాలంకృతిశ్రీవిశాలాంతరాళమరాళబాలాలతికాలవాల

గీ. మమలదిక్చక్రవాళ మస్తమితబర్హి
తతివచోహేల ముదితకుందప్రభాను
కూల ముదితాజికండూయనైకహాన్న్ఫ
పాలమతులజృంభితశరత్కాలమొప్పె. 207

సీ. వారివండలి యన వారికిఁజవి యయ్యె నిరులఁ దుమ్మెదలు వావిరుల నెలసె
కాశంబు తుహినసంకాశమై విలసిల్లె ఘనములు నైర్మల్యఘనము లయ్యె
నగములఁ బాసి పన్నగములు విహరించె గతులఁ జలించుసంగతులఁ గూర్చె
కలకంఠరుతులు వికల కంఠరుత లయ్యె నెలయించె వెన్నెల యెలసి యెలసి

గీ. దారదంబులు దీప్తివిస్తారకంబు
లగుచుఁ దెలుపారి పొలిచె వియత్తలమున
మదవిఘూర్ణితఁ గరులు సమ్మదము దాల్చె
సభిమతం బైన నవశారదాగమమున. 208

శా. శ్వేతద్వీపము చంద్రబింబము మహాక్షీరాబ్ధి దజ్యోత్స్న ద
ద్ధాతిం గృష్ణుఁడు దన్మృగాంకము లసత్పద్మాలయాక్షీద్యుతుల్
ప్రీతిం జారుచకోరదంపతులు నాఁ బృథ్వీధరుం బోలి వి
ఖ్యాతిం పొల్పగు శారదాభినుతరాకారాత్రు లత్యున్నతిన్. 209

ఉ. శారదరాత్రు లుజ్జ్వల లసత్తరతారకహారపంజ్తులన్
జారుతరంబు లయ్యె వికసన్నవకైరవగంధబంధుతో
దారసమీరసౌరభము దాల్చి సుధాంశువికీర్యమాణక
ర్పూరపరాగపాండురుచిపూరము లంబరపూరితంబులై. 210

చ. స్ఫురదరుణాంశురాగరుచిఁ బొంపిరివోయి విరస్తనీరదా
వరణములై దళత్క-మలవై భవజృంభణ ముల్లసిల్ల ను
ద్ధురతరహంససారసమధువ్రతనిస్వనముల్ చెలంగఁగాఁ
గరము వెలింగె వాసరముఖంబులు శారదవేళఁ జూడఁగన్. 211

— హేమంత ర్తువర్ణనము —

ఉ. అంత నిరంతరంబును దురంతసమున్నతిమంత యయ్యె హే
మంత ముదారవిస్ఫురితమంజులమౌక్తికజాలఝుల్లరీ
కాంతిలసత్తుషారకణికాపరిగుంభితభిల్లభీరుసీ
మంటము దుర్దమక్రమవిమర్దితపద్మవనాంత మెంతయున్. 212

గీ. హిమముచే నంబరంబెల్ల నిముడుకొనఁగ
నుష్ణకరుఁడును గరము లొయ్యొయ్య సాఁచి

తాను ననలాంశ ధరియింపఁ బూనె ననఁగ
నెంత యన వచ్చునింక హేమంతమహిమ. 103

ఆ. శంభుకంట నొకటి జలరాశి నొక్కటి
మరియు నొకటి మనుజమందిరముల
నొదిఁగి యుండె గాక యున్నమూఁడగ్నులు
చలికి నోడి భక్తి సలుపకున్నె. 214

మ. బలుసుంబిండులచాయ శాలివనముల్ పక్వంబుగాఁ బండి కొం
తలకుం గుంకుమచర్చమై నలఁదఁ జిత్తప్రీతి సంధిల్లెఁ ది
ప్పలుగాఁ బాయక మూడమంచు గవిసెన్ బంధూకముల్ చెన్నుగా
నెలమిం బువ్వులు దాల్చి కెంపు మిగిలెన్ హేమంతమాసంబునన్. 215

ఆ. పొడుపుఁగొండమీఁదఁ బొడుచుట మొదలుగా
బరుగు వెట్టె నినుఁడు పశ్చిమాద్రి
మెఱపు చొచ్చెఁగాక మెలసినచలిచేతఁ
జిక్కఁజిక్కెననఁగఁ జిక్కకున్నె. 216

పీ. ప్రత్యూషజృంభితప్రాలేయదుర్ల క్ష్యమాణపద్మభవాండమండితంబు
సంకులద్వాసరసమయమందిరభవద్యోతఖద్యోతభానూత్కరంబు
వితతనిశీథినీవేశాపహాసితశీతరుగ్బింబవిజృంభణంబు
శీతాంశుదుర్విధవ్రాతసంచితకరీషాగ్నిధూమావృతాశాంతరంబు

గీ. నగుచు నంతంత కెసఁగె నీహారధరణి
ధరసముద్భూతనిబిడశీతలసమీర
ణాభిసంపాతజాతమాయాతిభీత
జంతుసంతాన మగుచు హేమంతమహిమ. 217

కా. ఆహేమంతదినంబులన్ ధరణీపాలాగ్రేసరుం డద్భుతో
త్సాహాటోపమునం గళద్వ్యయసపాధఃపూరమధ్యస్థుఁడై
యాహారంబ జలంబుగా నచలదేహస్వాంతుఁడై విర్జర
వ్యూహంబుల్ వెలిగందఁగా మెఱసె నత్యుగ్రప్రకారంబునన్. 218

— వసంత ర్తువర్ణనము —

క. అంత వసంతము వచ్చిన
సంతసమునఁ బొంగి విరహిజనములమీఁదం
గంతుం డెంతయుఁ బువ్వుల
కుంతం బెగరంగ వైచి కో యని యార్చెన్. 219

ఉ. సంతతపుష్పసౌరభసుజాతిదిగంతము పాంథమర్మభి
ర్భ్రాంత ముదాత్తమత్తపికఘోషితమన్మథరాజ్యవైభవో
దంతము జంతుజాలసుఖదస్థితిమంతము దూరధూతహే
మంతము నై వసంతము సమగ్రతఁ జూపె వనాంతరంబునన్. 220

సీ. కలకంఠమధురవాగ్వైఖరీకారణమహితసారస్వతమంత్రవిద్య
నానావనీజాతనవయౌవనప్రదాంచితరసాయనయోగసిద్ధఘుటిక
కుసుమసాయకనిరంకుశరాజ్యసప్తాంగసన్నాహవైభవస్థానసీమ
మందమందాగతమలయానిలాంకురవ్యాపారసులభమంటాపథంబు

గీ. చేతనద్వంద్వసౌఖ్యసంజీవకరణి
విరహిదళమదనావేశవిషమవేళ
శిశిరమదకుంభిసంరంభసింహమూ ర్తి
లీల నేతెంచె మధుమాసకాల మంత. 221

మ. పునరుజ్జీవనమంత్రముల్ మృతమనోభూభూమిభృన్మౌళికిన్
సనితంబుల్ మధుదుర్దినంబులకు భాస్వత్సామిధేనుల్ వియో
గినికాయస్మరవహ్నికిన్ మధుమహీక్షిత్సేనకుం గాహళుల్
వినవచ్చెం గలకంఠకూజితము లుద్వేలంబులై తోఁటలన్. 222

సీ. తమకించుతేఁటిమొ త్తములయాఁకటిపంట కొదమరాచిలుకలకోరుకోర్క-
సరవి కోకిలములఁ జదివించునొజ్జలు ప్రాకులముదిమెల్ల మాన్పువెజ్జు
విలసిల్లుదక్షిణానిలుతపంబుఫలంబు చండివియోగులగుండెదిగులు
సతులలోనుబ్బు దంపతులప్రాణపదంబు వెలఁదులప్రాణంబుపీడుకోలు

గీ. వఱలువలతేనితగురాజ్యవైభవంబు
పసిమి నఱగిన బిడుగుతాపసులమనసు
మరలనెసకొల్పుమగసిరిమందు నగుచు
జగతి నంతంత కెసఁగె వసంతమహిమ. 223

సీ. ప్రాలేయవిభ్రమారంభంబు పొదివిచ్చఁ దరులకొరాకులు ధరణి డుల్ల
నఖిలజీవులకు నత్యానంద ముప్పొంగ వనవాటికలకు యౌవనము పొదల
మృదుగతిఁ గమ్మదెమ్మెరలు నాలుక లార్పఁ గౌముదీవిభవంబు గాలాద్రవ్య
సంకల్పసంభవోత్సాహంబు చలలెత్తఁ బాంథులమానముల్ బయలువడఁగ

గీ. సమచకలకంతవరకీరచంచరీక
కలకలంబులు గగనంబు గలయఁ బర్వ
వచ్చె నెంతయు నసమానవైభవమున
నఖిలమును దానయై వసంతాగమంబు. 224

ఆ. పసిమి బాసి ముదిరి పసిమెక్కి పరుసనై
పరగు బిగిలి మదలు వగిలి పలకి
పండి తొడిమె పెడలి నిండుచుఁ గారాకు
డుల్లెదరుచు రపము బెల్లు గాఁగ. 225

ఉ. అంత వసంతకాలము సమంచితసాలము కోకిలారవా
క్రాంతదిగంతరాళము శుకప్రియలీలము పత్తభృంగవి
క్రాంతలతాంతజాలము పరాగవిశాలము పాంథకామినీ
కాంతమనోవిశాలము జగత్త్రయమోహనలీలఁ దోఁచినన్. 226

క. కారాకు రాలి కెంజిగు
లీరిక లెడ సడసి శాఖ లేకవిధంబై
పేరెఱుక వడక యుండెను
భూరుహములు కొన్నిదివసములు వసవీథిన్. 227

ఉ. పల్లవపుష్పసంపదలఁ బంచి వసంతుఁడు గాపురాకకై
యెల్లవనంబుసంకటము లేఁదఁగ దా రొడికంబు మీఱిన
ట్లల్లన క్రోలి క్రోలి మలయానిలుఁ డందుఁ బురాణపత్రముల్
డుల్లఁగఁ జేసె సత్క్రియఁ బటుత్వము కాముఁడు పిచ్చలింపఁగన్. 228

క. భూరుహములెల్ల నామని
గారాకులు రాలి చిగురు గలయ నలమి సొం

పాఁ దె మధుమాసవిభున క
గారంబులు దొలిచి గ్రొత్తఁ గప్పినభంగిన్. 229

క. అలపలరాజుప్రతాపా
నలకీలలకో యనంగ సవకము లగుచున్
గలయఁగ లతికానోకహ
ములఁ గెంజిగురాకుజొంపములు చూపట్టెన్. 230

క. ఆకాముఁడు విరహులపై
భీకరముగ దండు వెడలఁ బికళుకమధుపా
నీకముల దండు రమ్మని
యాకు లిడినక్రియను దరుపు లాకులు వెట్టెన్. 231

సీ. అభినవస్ఫురణమై నలరాఁ దె వసములు వనములయం డెల్ల వాఁ దె లతలు
లతలయం దొదవె నుల్లసితకోరకములు కోరకంబులయందుఁ గోఁ దె దావి
తావుఁ గొని వీచె దక్షిణపవనంబు దక్షిణానిలువెంట దగిలె నలులు
సలిమాలికలయందు నలరె ఝుంకృతులు ఝుంకృతులకునూఁ చె దంపతులమనసు

గీ. మనసులండెల్ల దలచూపెఁ మన్మథుండు
మన్మథునియందు నంతంత మదము వొదలె
సూటిగా ధాత్రి నారామవాటికలను
వితతవాసంతలక్ష్మీప్రవేశవేళ. 232

ఉ. పొన్నలు పూచెఁ బొన్న లొగిఁ బూవకముందఱఁ బూచె గోఁగు లా
పొన్నలుఁ గొండగోఁగులునుఁ బూవకముందఱఁ బూచె బూరువుల్
పొన్నలుఁ గొండగోఁగులును బూరువులు నొగిఁ బూవకుండఁగా
మున్నవనంబునం గలయ మోఁదుగు లొప్పుగఁ బూచె నామనిన్. 233

చ. లలితలతాంతసౌరభవిలాసము గల్గుకుజంబు లెన్నియుం
గలుగఁగ వానిమీఁద మదగర్వభరోన్నతి దాన ముందఱన్
వలవనిపుష్పభారవిభవంబును విఱ్ఱినవీఁగుకిఁ జుకిన్
గిలకిల నవ్వినట్ల పరికింపఁగఁ బూచెను మాధవీలతల్. 234

క. సారంబు లగుచు వనసహ
కారంబులు వకుళకర్ణికారంబులు ఖ
ర్జూరంబులుఁ గింశుకజం
బీరంబులుఁ గురువకములుఁ బెల్లుగఁ బూచెన్. 235

గీ. విషమశరుఁ డనుగాలాఁప్రవేటకాఁడు
మతకమున విరహిమానసమర్క్యములను
దివియఁ గాలంబులో యన నవక మెక్కి
గరిమఁ జూపట్టెఁ బాటలీకరులవిరులు. 236

గీ. ఆ ధరేశ్వరుచాపగహ్వారవంబు
మెండు విని నట్టివిరహులగుండె లవిసి
తొరఁగి యున్నకడిందినెత్తురులపగిది
నేలఁ గింశుకపుష్పముల్ రాలి యొప్పె. 237

సీ. మంజులమహనీయకుంజసందోహంబు రమణీయధారాధరములు గాఁగ
జంచరీకాటోపపుంకారములు మహోద్దండభీషణగర్జితములు గాఁగ
గాలితాఁకున నేలరాలుపూమొగ్గలు కడఁచించువడగండ్లకరణి గాఁగఁ
దోరమై యెడలేక తొరఁగుహూఁదేనియ విడువక జడిగొన్నవృష్టి గాఁగ

గీ. వాడి కైవ్రాలి తొడిమలతోడ నూఁడి
జాఱుపువ్వులు ఫేనప్రంజములు గాఁగ
నంచితస్ఫూర్తిమై పసంతాగమంబు
ధరణి వర్షాగమఁబుచందము వహించె. 238

సీ. దీపితమదనప్రతాపాగ్నియై తోఁచు ధారుణి మేఘనిదాఘమహిమ
వరితమకరందవరమై వొదలించుఁ గమనీయఘనఘనాగమవిభూతి
జనితవియోగిసంచలనమై వొదవించు సభినవశిశిరోదయప్రవిభూతి
వికసితదంపతిప్రకరచిత్తాబ్జమై వొదవించు శరదాగమోత్సవంబు

గీ. కేఁకికేణుధరసమాకీర్ణదశది
గంతమై తోఁచు నిబిడహేమంతమహిమ
యఖిలఋతువులు తానయై యతిశయిల్లు
కరణి మధుమాస మమితవిస్ఫురణఁ దనరె.

ఉ. ఆపువువింటిజోదు మధుపావళి నారి నమర్చి చిక్కఁగా
మో పిడి పట్టి యు మ్మనుచు మ్రోయఁగ మీటుచు నున్నవాఁడు మా
కాపని గాదు తాల్మి గొఱ గా దిఁక చన్నుల సంటఁబట్టికొం
డోపతులన్ లతాంగు లనునోజ గరం బెలుఁగిచ్చెఁ గోయిలల్. 239

క. వలరాజు దండుపెడలఁగ
బలముల నియమించి సైన్యపతు లెదుటం
దలచలఁ డనునెలుగుఁక్రియ
గలయఁగ నెలుఁగిచ్చె నెల్లకడ రాచిలుకల్. 240

చ. గునియుచుఁ గుజ్జుమావిసెలగొమ్మల నిమ్మల వ్రాలి పోగలై
కొనలు దెమల్చి కెంజిగురుగుంపులు లతపులు మేసి క్రొవ్వి వీఁ
కను నొగ రెక్క డగ్గపడుకుత్తుకలం గొదలేనినూఁపన
స్వసములు పంచమశ్రుతులఁ జుట్టికొనం జెలఁరించెఁ గోపెలల్ 241

చ. మనసిజుమంత్రఘోషములు మన్మథునాజ్ఞలమాట లిందిరా
లనయువిలాసహాసములు దర్పకునార్పుచెలుంగు లంగజ
న్మనిచదువుల్ మనోభవునిమోహనగీతు లనంగఁ జారుఖే
లనముల నెల్లదిక్కులఁజెలంగె మదోద్భటకోకిలధ్వనుల్. 242

చ. మెకములక్రొత్తనెత్తురుల దించునునుంబులిగోరుబాగునొం
పుకుఁ బసచూపువాఁడికొనముక్కునఁ బక్వఫలంబు లొత్తి యం
జక వెసఁ గ్రమ్మితియ్యని రసంబులు కుత్తుకబంటిఁ గ్రోలి రా
ట్ఛుకములు పోతరించి రొద చొప్పడఁ నెల్లెడఁ బల్కఁ బెల్లుగన్. 243

చ. అరవిరికమ్మలమ్మివిరులందును నెందును సోడుముట్ట న
బ్బురముగ నబ్బుమేలివలపుల్ పసిగొంచుఁ జెలంగి మూఁగి లోఁ
గుఱువులు వాటి కర్ణికలగొందులవాచవు లూనుతేనె ము
మ్మరముగఁ గ్రోలి యన్నుకొని మానక ఝుమ్మని మ్రోసెఁ దుమ్మెదల్. 244

సీ. గుములులై నయము దూకొని మోసు లెడలి తేఁజిగురాకు పెట్టి కెంజిగి దలిర్చి
జొంపముల్ గొని జగజంపుగాఁ బొదలి క్రొన్నన లొత్తిమొగ్గలఁ దనరి నిగ్గు

దులకించి మొగడలఁ ద్రోచి లోరేకులు బిగిసి తుద ల్విచ్చి నిగిడి వచ్చు
పూవుగుత్తుల మించి పూఁపల నిండారి పిండెలై యొగరెక్కఁ పెరిగి పులుసు

గీ. మిగిలి కరిగట్టి నలిగియు దొరఁగిజాటి
యారఁబండినఫలముల సమరుగెలల
ప్రేఁకచనమునఁ గొమ్మలు విఱ్ఱివీఁగి
పరఁగెఁ దరువులు కన్నులపండు వగుచు. 245

ఉ. మూఁగి విపంచిచందమున ప్రోఁగి లతావనమందు డోలలం
దూఁగి మరందధారలను దోఁగి మనోహరగంధలీలచే
వీఁగి సుపంచకంబు కని వేఁగి ప్రసూనగుచ్ఛపంక్తిలో
నీఁగి సరోవరంబునకు నేఁగి యరిప్రజ మొప్పు నామనిన్. 246

ఉ. తెమ్మెర లూఁపఁగా నరుదుతేనియ లాని మదించి యింపునన్
దుమ్మెదలేమ లాలతులతో మధురస్ఫుటకాకలీనినా
దమ్మలు వాడుచుండెను లతావసడోలలఁ దూఁగి యాడుచున్
గమ్మనిపింటిజోడుజయగాథలు పుష్పితభూజవీథులన్. 24

మ. మలినాంగుండవు చంచలుండ వరయన్ మాతంగదానంబు గొం
డెలిమిం బుష్పవతీలతాసతికి మోహిం తెల్లకాలంబు చె
ట్టల సయ్యాట మధుప్రియుండ వట ముట్టంగాదు నిన్నించు న
య్యలి నాస్ఫోటనఁ జేసెఁ జంపకము చై త్రాగూఢగర్వంబునన్. 248

చ. మిలమిల మంచు మించుఁ జవి మెచ్చులముద్దులచందమామకొం
తులఁ దులఁదూఁగుక్రొమ్మొలకతూఁడుగొనల్ గబళించి త్రుంచి వి
చ్చలవిడి మేసి గబ్బుగొని సమ్మదనాదము లింపఁ గేలిలీ
లల మెలసెం గొలంకుల కెలంకుల రాజమరాళదంపతుల్. 249

ఉ. వామనదిగ్గజంబు మదవాసనకుం జన రోహటించి యు
ద్దామగతి న్నభోమణికథంబుహయంబు లనూరుఁ డుద్ధతుం
డై మగిడింపఁగా మగుడ కడ్డముదాఁటె ననంగ నుత్తరా
శాముఖవీథి నేఁగె దివసంబులదీర్ఘత పల్లవింపఁగన్. 250

ఉ. ఎక్కడఁ జూచినం జిలుక లెక్కడఁ జూచినఁ గోకిలంబులున్
ఎక్కడనైనఁ బుష్పముల నేచి సుడిన్ భ్రమియించు తుమ్మెదల్
వెక్కస మయ్యె నామని సవిస్తరసంపద యేమి చెప్పుదున్
తెక్కలతేజి పుప్పొడులు రేగి వసంతము లాడె నయ్యెడన్. 251

సీ. సమవర్తి రాణివాసములపాలిండ్లపై మృగమదామోదంబు మేఁతవట్టి
దర్వీకరస్త్రీలు తన్ను వాచవిచూడ గందంపుఁగొండ చెంగట సుఖించి
దర్దరశైలమధ్యమునఁ గర్పూరంపు తరువాటికలలోనఁ దెరువుదప్పి
తామ్రపర్ణీఖ్యాతిఁ దనరారు ముత్యాలయేటి యంబువులలో నీఁదులాడి

గీ. విరహిజనులకు హృదయకోటరములందు
రాఁజుమదనానలము మించి రవులుకొల్పి
కాళ్యపీళుండు దపమున్న కాననమున
నల్లనల్లన వీచె మందానిలుండు. 252

చ. మరువమునఁ బొంది పొంది విరిమల్లియపూవులఁ జెంది చెంది కే
సరములఁ గ్రాలి క్రాలి జలజాతపరాగము దూలి తూలి క
ప్పురమున నేచి యేచి సురపొన్నలవాసన మోచి మోచి తె
మ్మెరలు నిరంతరంబును భ్రమించుచు నుండు నిరంతరంబుగన్. 253

ఉ. గందపుఁగొండనెత్తములయందువ నేలకితీవయిండ్లలోఁ
గెందలిరాకుపాన్పుల సుఖించి రతిశ్రమపారవశ్యలై
చెందినచెంచుగుబ్బెతలచెక్కులఁ జిమ్ముజవాదివాసనల్
విందులు సేయుచున్ మెలఁగె వేమఱుఁ గోమలగంధవాహముల్. 254

సీ. నిండారముత్యముల్ పండెడినీటిలో లీలమై సోలుచు నోలలాడి
చందనతరువులఁ జెందిననునుఁబాఁపకొమ్మల నిమ్ములఁ గూడి యాడి
సారకహ్లారకాసారతీరంబున నేపారఁగాఁ బిల్లతీపు లాడి
కర్పూరభూరుహకాంతారవీథులఁ బలుమాఱు నుప్పనఁబట్టెలాడి

గీ. ద్రవిడవరవర్ణినీఘనస్తనవిలిప్త
లలితకాశ్మీరధమ్మిల్లకలితవివిధ

కుసుమనూతనగంధంబు కొల్లలాడి
మహిమఁ దిరుగాడె దక్షిణమారుతంబు. 255

సీ. తళుకుసుప్పానిమత్స్యములమించుల మించుమెఱయుచుక్కలజేనిమెఱుఁగుదళుకు
కలికిరాయంచతొక్కల తేవగిలుమాడ్కి చిరిమల్లెగుత్తులమురువు దెగడి
చదువుఁదొయ్యలిమేనిచాయ నుల్లసమాడి తెలితమ్మిమొగడలతెలివి గెలిచి
జిగిమీఱుతొగజేనిసిరులకు నస మిచ్చి పాఁపరాయనివన్నె కేల్పు చూపి

గీ. పాలమున్నీటితరఁగలబాగు నవ్వి
కొండయల్లనిమైతెల్పు కొంచెపఱచి
కుప్పతిలుచుట్టుఁగొండను గొనలుపాగి
వెలఁదివెన్నెల లామని వెల్లివిరిసె. 256

ఉ. సారప్రతేటవెన్నెలరసంబుల వేలిమి నల్వకల్వపూఁ
గోరల నించి చందనపుగుబ్బలిపైఁ జనుదెంచుగాడ్పులన్
సారెకుఁ జల్లఁ జేసి తమిఁ జంచుపుటంబులచేఁ జకోరముల్
కోరిక నిచ్చు మచ్చికఁ జకోరిక లింపుల కోరగింపఁగన్. 257

సీ. అరుదైనకర్పూరతరువనంబులలోన నల్లన నెలమావిగొల్లె నెత్తి
పారిజాతంబుల బాగుగాఁ బిన్నినతలిరుజొంపంబులఁ దడి యమర్చి
గురువిందతీవెపందిరి విప్పు గావించి కన్నె చెంగల్వలఁ గలయఁగప్పి
నెత్తమ్మిరేకులయెత్తు గద్దియమీఁద సేమంతిపూఁబంతి చేత నునిచి

గీ. చంద్రవాసంతులిరువంక సరవి గొల్వ
మదనుఁడనురాజు గొలువుండి మనసులోన
విరహిజనములపై దండు వెడలఁదలఁచి
భేరి వ్రేయించె పాంథులు భీతి నొంద. 258

మ. వరముగ్రాహృదయాంతరంగజలధివ్రాతంబు ఘూర్ణిల్ల బం
ధురమధ్యామహనీయ ధైర్యగిరిసందోహంబు లూటాడ సం
భరణప్రౌఢవధూటికాజఘనభూభాగంబు కంపింప న
ప్పురుషానోకహకోటి వాలఁ జెలఁగెన్ బుష్పేషుభేరీధ్వనుల్. 259

క. నిండినవిరహులమీఁదను
దండెత్తఁగ వలయు ననుచుఁ దనబలములఁ దా .
రండని కొలరి తుమ్మెద
లండపుచే మరుఁడు వనిచెఁ దద్దయు నాకుల్. 260

ఉ. పంపినఁ గాలరుల్ కదలి పంకజరేణువ సంబళంబుగా
బెంపునఁ బోయి ఝుమ్మనుచుఁ బిల్చినఁ దద్బల మెల్ల రేఁగి ని
ష్కంపితులై పతిం గొలువఁగల్గెఁగదా యని వచ్చి రోలిమై
తెంపును సొంపునుం గలిగి తీవ్రత నారతినాథుఁ జేరఁగన్. 261

క. వనములఁ గొలఁకులఁ దిరిగెడు
వనకోకిలకీరభృంగవర్గం బెల్లన్
చనుదెంచి మ్రొక్కి కొలిచెను
ఘనలలబాలార్కతేజుఁ గామునిఁ గడఁకన్. 262

సీ. వెలయంగ నేర్పుతో బలముల నిలుఁ డని పడవాయికోయిలప జ్జి నునిచె
భేరీమృదంగాదిచారునాదంబులు నెనయఁ దుమ్మెదల మోయింపఁ బనిచె
రాజకీరమ్మ్మలరథము తెమ్మని తనసంగడికాని వసంతుఁ బనిచె
మహనీయ మగుచున్నమనసైన్యములలోన గమనింపు మని సన్నగాలిఁ బనిచె

ఆ. మేటిబలమువాఁడు మీనుబెక్కుమువాఁడు
నిఖిలమెల్లఁ గలయ నేర్పువాఁడు
పచ్చవింటివాఁడు పరఁగఁ బూటమ్ముల
గములవాఁడు పౌఢగతులవాఁడు. 263

సీ. కమలషండము నున్న గావించి యిరుసులుగాఁ జేసి కెందమ్మికండ్లు గూర్చి
నిగు నించుమోసులు నొగలుగాఁ గీలించి కరమొప్పఁ గేదఁగికాఁడి వెట్టి
సంపంగమొగ్గల సనుగొయ్య లొనరించి పల్లవంబుల లేఁతపటుపు సేసి
చెలువైనపొగడపండులతావి బిగియించి నూలివేపల్పులు లీలఁ జొనిపి

ఆ. కడిమిపూలతేనె కండెనగాఁ బెట్టి గండురాజకీరగణము గట్టి
మెఱయుచిగురుఁగొడుగు మీనుబెక్కుము గల తేరు పన్ని సురభి తెచ్చె నంత.

— మన్మథాగమనము —

వ. ఇవ్విధంబున విచిత్రమహిమాతిశయంబుగాఁ గుసుమరథ మాయితంబు సేసి తెచ్చి వసంతుం డనంతవైభవంబున సంగసంభవుఁ గాంచి దేవా ! దేవర యానతిచ్చినవిధంబునఁ దేరాయితంబు సేసి తెచ్చితి నదియునుం గాక తుక పికమధుపమరాళనాయకులు దండునకుం గండుమానసులై రతీంద్రుని రాక గోరుచు మొగసాల నున్నవా రని విన్నవించిన నపధరించి మోదించి విరహిజనంబులమీఁద పెడల గమకించి మోదించి విజృంభించి సమంచితపుష్పబాణాసనతూణీరుండును ద్రిభువనభువనాభినవసుందరుండును వందిమాగధగీత పాఠకానేకనిర్మలమహనీయనాదమోదమనస్కుండును భూరి క్రీడైవారనిజగుణాలంకారుండును బికకలహంసికాగణపరివేష్టితుండును నై రథం బెక్కి యుద్దర్పకుండు.

ద్విపద. పూటంప దొనలు వీపునఁబొందుసేసి, గాటంపు చెలికుసింగాణి కెంగేల
మోదుగువిరవంకి మొనయ గుర్వింద, పూఁదీగె వాగెమ్మెఁ బొగడ పూబోదు
పగడంపునిద్దంపుపడద లనంటి, జిగివేర్లిలనెలమావిచిగురుఫిరంగి
వెనుకఁ దామరపాకు వెడఁదకేడెంబు, మునుదెస చెంగల్వ మొగడకటారి
కళ కైనపొన్నమొగ్గలతురాసి గను, తెలిఁదొందు రాచిల్కతేజి నందంద
దుమికించి చౌపదల్ద్రొక్కఁజేయుచును, గమిగూడి తేటిమూకలుముందఁబిలుఁద
రాయంచపడవాళ్ళు రాని రుమేలఁ, బాయక కోకిలపాఠకుల్ గొలువఁ
జక్కనిచెలిదమ్మిజగజంపగొడుగుఁ, దెక్కుల మగమీలపెక్కెంబు మెఱయ
ననుసరించుచు మలయానిలుం డరుగఁ, బెనుశారికావండిబృందంబు వొగడ
మటిమయూరములు చామరములు వీవ, హరుసంబున వసంతుఁ డనుదళవాయి
బలము నెన్నఁడుమ నొప్పగ వలరాచ, బలురాచదొర వచ్చేఁ బంతంబు మీఱ.

చ. అరుదుగఁ దేటితీగ గొనయం బెసఁగంగను బచ్చవింట ని
బ్బరముగ మోపి కెందొవలబాణములం బరువంపుమావిక్రొ
వ్విరి బలువాఁడితూపులను బీరము నుబ్బును నెమ్మనంబులో
బిరిగొన నేసి తొప్పరులు వెట్టె ననంగుఁడు పాంథలోకమున్. 267

ఉ. ఏయఁ దొడంగె మన్మథుఁడు నిశితశరాసన మెత్తి పాంథులం
గూయఁదొడంగె మావిసెలగొమ్ముల నిమ్ములఁ గండుఁగోయిలల్
మ్రోయదొడంగెఁ బద్మవనలోలములై మదభృంగసంఘముల్
గాయఁదొడంగె పెన్నెల ప్రకాశగతిన్ దెలు పెక్కి యామనిన్. 268

వ. అట్టివసంతసమాగమంబున నచలఘోరతపోవ్రతియగుసుకీర్తినరేంద్రునితేజో
భావంబు తన భావంబు గలంప నిలింపపతి యాత్మపదప్రార్థనాశంక నొక్కింత
శంకించుచు. 269

సీ. భాసిల్లుపూవులబాణపంజ్రులవానిఁ గొమరారు కెందమ్మిగొడుగువానిఁ
గలకంఠశారికాకలహంసములవాని వెలుఁగొందుతియ్యనివింటివాని
మందానిలమువాని మదభృంగములవానిఁ దెఱఁగొప్పవిరవాదితేరివాని
బలుమీనుటెక్కెంపుఁబడగ నొప్పెడువాని నామనిసారథియైనవాని

ఆ. నాత్మభవవువాని నకలంకశృంగార
విభవలక్ష్మిచేత వెలయువాని
మోహవృత్తినాని మోహనాకృతివానిఁ
గాముఁ దలఁచె నాకధాముఁ డప్రుడు. 270

క. తలఁచినయింద్రునికడక
వ్వలరాయఁడువచ్చి యేను వచ్చితి సీకున్
వలసినపని సాధించెద
బలసూదన : పంపు మనుచుఁ బలికెన్ మగుడన్. 271

సీ. ఎంతవాకికి నైన నెదుటెక్కుటెక్కెంబు మిన్నులపై వ్రాలుమేటిహరులు
మొనతల వాడని ఘన మైనబలువిల్లు మొరయింపక తనంత మ్రోయునారి
తలమోచినప్రుడ సత్త్వము చూపుశరములు చిత్రవిభ్రమలీలఁ జెలఁగురథము
ఎదిరిలోపటకృత్య మెఱుఁగనేర్చినదూత జనులు మామా యనఁ జనుప్రధాని

గీ. యలికులంబుల సేనయు నంచదొరలు
గలిగి విలసిల్లుజోదవు గాన నిన్నుఁ
దలఁచఁ బనిగల్గె జెప్పెదఁ దద్విధంబు
వంచనము మాని యిటు విను పంచబాణ : 272

వ. వసుమతీస్థలంబున మార్తాండకులజాతుండు సుకీర్తి యనురాజేంద్రుండు త్రికూటాచలసమీపకాననంబున ఘోరతపంబు సేయుచున్న వాఁడు నాకుఁ బ్రియంబుగా నతనితపోభంగంబు సేసి రావలయు నని బహువిధంబులఁ బ్రార్థించిన నట్లకాక యని యనంగుం డరని పీడ్కొని రనకు సహాయంబుగా రంభాది కాంతాసమూహంబుఁదోడ్కొని పోవుసమయంబున. 273

— అప్సరోవతరణము —

ఉ. పట్టుగుడారముల్ చికిలిబంగరువ్రాఁతలచిక్కుబీగెపుం
బెట్టెలుఁ బచ్చరాపలకపీటలు మేలివకాసుకుట్టు మేల్
కట్టులు గ్రొత్తనెత్తపలకల్ తెరలుం బికఁదారిబారు వా
పిట్టలగూండ్లు క్రొమ్మొఱుఁగుబిందెలు గొంఱలు దెచ్చిరయ్యెడన్. 274

సీ. దంటనీలంపుఁజిక్కంటులు దంతపు దువ్వెనల్ కుంకుమపువ్వుఁ బలపు
సకినలమంచముల్ చౌకంపుపొంబట్టుబటువులు రాచిల్కపంజరములు
పరిమళంబులయుబ్బరణులు చంద్రకాంతపుఁగోర లుదిరికుందనపుగిండ్లు
నిలువుటద్దములు వీణియలు దండియలును దాళముల్ వేణువాద్యము లుఱుములు

గీ. నావజంబులు ముఖవిలాసానకములు
మద్దెల లుపాంగములు స్వరమండపులు
మొదలుగాఁ గలసాధనంబులు ధరించి
కొంద అరిగిరి వెనువెంటఁ గూడి యపుడు. 275

చ. నడచిరి యంత రంభ భవనంబున నుండెడుసోమయాజులె
క్కుడుతమిఁ బాయలేమి వడిఁ గూడఁగ రం డిటువాజపేయు లె
క్కడిపయనంబు వచ్చె మనకర్మము లీగతి నుండె నేఁటికిన్
జడిసెడుఁ బొండరీకు లని సాఁకెకుఁ బల్కుచు నెండ కళ్కుచున్. 276

సీ. రత్నకంబళ మతిరాత్రులు గొంచురా సర్వతోముఖులు వేసరఁగ నేల
తాళవృంతంబు మాపాలిది చయనులు జగడంబు లాడక చనుఁడకడకుఁ
గపురంపుఁబెట్టె మీకట్టడ యెఱుఁగరా సత్రయాజులకింత చలము గలదె
ముత్యాలచౌకట్లమూట మీమోపొట తెలియదే వాజపేయులకు నెపుడు

గీ. నాఁడెక్రతువులు రామార్పణముగఁ జేయ
కునికి సీపాటు వాటిల్లెననుచు మనల
సొరదిఁ జనుదెంచు యజ్వలం జూచి నవ్వి
యవ్విబుధకామినులు వారి వనిపి యచట. 280

సీ. కలహంస కర్పూరకలికి పద్మావతి మందారవల్లరి మధురవాణి
సౌందర్యలహరి పుష్పసుగంధి చిత్రాంగి కాంచనమాలిక కనకరేఖ
రామమోహిని కుమారసరస్వతి సుశీల మదనాభిరామ మన్మథఘుఱారి
మంజుభాషిణి భానుమతి రమాతిలకంబు కామమంజరి చంద్రకళ కిశోర

గీ. మత్తగామిని పద్మాక్షి మధురబింబ
యువతి మదిరాక్షి సుందరి యుత్తమాంగి
కామినీమణి శుకవాణి కమలవదన
యనఁగఁ బేర్మొప్పుచెలులెల్ల మొనసి కొల్వ. 278

వ. అంతట రంభోర్వశులు మొదలగునప్సరసలు. 279

సీ. నునుముత్తియపుతీవపనికుట్టుఁ గనుపట్టు పట్టుచన్గ్రుట్టుసంభ్రమముఁ జూప
నిందుచందిరకావినెఱిక చెఱంగారు కడవన్నెబంగారుకాసె యొసఁగ
వలిచుట్టుపూదండ వెలిచుట్టు గన నొప్పుకప్పు చిప్పిలుసాముకొప్పు దనర
ఝళఝళంఝళనాదహళహళితంబైన బిరుదువ్రజపుజల్లి పెండె మమర

గీ. మాటికిని మ్రోయజయడిండీమంబు మొరయ
రయము భయమునుఁ బ్రియమునునయమునమర
నమరవల్లభుకొల్వున కరుగు దెంచె
రంభ సన్నుతనాట్యసంరంభ యగుచు. 280

సీ. వలరాజుమదదంతి తలమాళిగె యనంగఁ గలికిచన్నులఁ బట్టుకంచె లలర
రతిచేతిజీని సురటి యౌ నిది యనంగఁ గబకుబంగరువ్రాఁత కాసె మెఱయ
శృంగారఫణిఫణాభంగి తాయెతుచుట్లఁ గప్పు మీఱెడుసాముకొప్పు దనర
నంఘ్రిపద్మముచుట్టు నతివలయంబుగా నీలాలసరపణల్ నీటుచూపఁ

గీ. బసిఁడితీగెకు నార్చినపటికవోలెఁ
జిటులుగంధంబు నెమ్మేనఁ జిగి దొలంక
నృత్తవేషంబు మిక్కిలిత్తరించి
వచ్చెనూర్వశి సఖియ లిర్వంకఁ గొలువ. 281

క. గ్రక్కునఁ జనరా దక్కడఁ, జిక్కగఁ గుసుమాపచయమిషంబున సొంపల్
నిక్కగనుఁ బొంచియాతని,చొక్కింతముమ్మొను లింతసులభులె తలఁపన్.282

క. అనిపలుకుచుండు నంతకు, మునుపె వసంతుండు పికసమూహము వొగడన్
మనసిజుఁడు వనుప మలయప,వనసహితుండగుచు నచటివనముల నిల్చెన్.283

సీ. మోదుగుల్ జిగిరించె గేఁదగుల్ ననలొత్తె గురువిందలును గలుగొల్లుఁ బూచె
మల్లియల్ గొనసాగె మొల్లమొగ్గలు వైచె మావులు గోవులుఁ దావి నెసఁగె
పొగడ పుప్పొడిరాల్చెఁ బొన్నతేటలఁబొల్చె నిమ్మయు గోఁగుదేనియలు గురిసె
సంపెఁగల్ వికసించె జాదుల్ మదాళించె గోరంట తిలకంబు గుత్తలెత్తె

గీ. వావిలియు బ్రేంఖనంబును వంజుళంబు
గదమచెట్టులు నలరె నప్పుడు వసంత
సన్నిధివిశేషమున వనస్థలమునందు
భువియు దివియును ఘుమ్మని పొదలుచుండ. 284

వ. ఇట్లు పయనమై యున్నరంభాదికొంతలం జూచి శతమఖుండు. 285

సీ. చెఱకువిండ్లను జూచి వెఱకుమీ యాకొమ్మబొమవింట నలిమౌర్వి వోతుగాని
కాలంబు గాదని కళవళపడకుమీ కలికిపాటలఁ జూచి నిలుతుగాని
యెదగుందు నని కుంది యెదవడకుండుమీ సకిమోముచాయనే చనుదుగాని
గందంపుగొండపై పొందు లే దనకుమీ చెలియూర్పునెత్తావిఁ బొలుతుగాని

గీ. మదన మాధవ శశధర మలయపవన
యనుచు గతి చూపి శుకపికహంసభృంగ
కేకులకు సతి వల్కఁ నుంగీతి నడయుఁ
జూపు గురులును బలభేది జూపి యనుప. 286

గీ. ఇంతమాత్రంబు మీరానతిచ్చినపుడె
యంఁత యుగ్రుండొ యామౌనియైన నేమి
యేమిపని గల్గి పొమ్మన్న స్వామి యెట్టి
కార్యమైనను సాధింపఁగలము సుమ్ము. 287

క. మందమరుదిందుమాధవ, కందర్పాదులను దోడుగా నిడుకొని సం
క్రందన: కదలెద మేమిదె, మందాకిని దాటి నేడు మహిమండలికిన్. 288

క. మందారకల్పతరుహరి, చందనసంతానపారిజాతంబులఁ బెం
పొందఁగ భూలోకంబున, గుందనివసువస్తురతులు గొనుచున్ వేడ్కన్.289

క. నందనము వెడలి పెనప్ర, టుందముగ జవాదిపూత లలఁతితొడవులుం
గుందనపుటచ్చు పగ జిలు, గుం దెలిసాలియలు జాఱుఁగొప్పులు నొప్పన్. 290

క. తగువారి వెంట రమ్మని, గగనంబున నడచి రింద్రుభనసౌధంబుల్
మగిడి మగిడి చూచుచు న, మ్మగువలు మఱి వారినంటి మార్గమునందున్. 291

ఉ. ఇక్కరణిం బురందరపురేందుముఖుల్ చని కాంచి రెంతయున్
జక్కనిచాయ నుల్లసితసారసహంసరథాంగభృంగస
మ్యక్కలనాదమేదురనిరంతరతుంగతరంగఘోషముల్
దిక్కుల నిండఁ బొండురుచిఁ దేలుసురాపగ వేడుకల్ దగన్. 292

ఉ. కన్నెమిటారిబేడిసలు కన్నులచెన్ను వహింప జక్కవల్
చన్నులచంద మొప్ప జలజాతపరాగము హత్తి ప్రత్తిపూ
వన్నియలీల నొప్పఁగను వారవిలాసినిఁ బోలి యందమై
యున్నది యిన్నదీమణి తిలోత్తమ! చూచితె యెంత యొప్పెడున్. 293

చ. పగడపుఁజాయముక్కులను పాదయుగంబులుఁ బైఁడితెక్కలున్
జిగినునుసోగవెన్నెలల జిమ్మెడిమేనులు మించ నంచ లీ
గగనతరంగిణీవికచకాంచనకంజవనీగృహంబులన్
సొగసి రమించుచున్నయది చూచితె చారుకురంగలోచనా! 294

క. అని చన్మహిమముఁ బొగడుచుఁ, జని చని చమసాటంబుచాయనె గగనం
బుననుండి దివికి నిర్జర, వనిత లవనితలము నవయవద్యుతి గ్రమ్మన్. 295

సీ. జలదకదంబముల్ చంద్రబింబమ్మును శరభముల్ విద్రుమసముదయములు
శంఖసంఘములు కాంచనలతావలయముల్ చక్రవాకమ్ములు జలరుహాములు
మెఱుఁగుఁదీగియలు గ్రొమ్మించుమానికములు నావర్తములు సైకతావలులును
గరికరంబులు బాల కమఠముల్ మౌక్తికపాళికల్ నవ్యప్రవాళములును

గీ. గగనజలనిధిలోనుండి కలసియొక్క
పటియతో డిగెనన౮గ జూపటకు౮దో౮చె
గాంతి దరమిచ్చుగీర్వాణకాంత లెల్ల
తీవి మెఱయంగ నవనికి డిగ్గునపుడు. 296

సీ. పియదంబునిధిలోన వెడలి వచ్చుననేకలావణ్యమయమహాలక్ష్మి లన౮గ
బ్రహ్మాండఖని౮ బుట్టి పఱతెంచుజీవకళాకీలితమణీశలాక లన౮గ
జలదబృందంబులోపలినుండి దిగువ కేతెంచుకారుమెఱుంగుదీగ లన౮గ
మిన్నేటినుండి భూమికి వ్రాలుకన్నెప్రాయపుమేటిపసి౮డిరాయంచ లన౮గ౮
గీ. జూడ౮ దగి యామరుల్లోకసుదతు లవని
కవతరించుచు౮ దమసాతటాంచలమున
నిలిచి ౭మతమసారస్యములు సెలంగ
మెర౮గుచుండంగ౮ బరిచారకులు కడంగి. 297

చ. సమముగ మిఱ్ఱువల్లములు చక్క౮గ౮ జేయుచు౮ జుట్టునీరువా
టము గని నాల్గువంకల గుడారము లెత్తిరి జీనిపట్టుప
గ్గముల బిగించి గూటములు గొట్టి నదాతులు గూర్చిముందటన్
గొమ రగుపై౮డితీవపనికుట్టులచప్పరముల్ సెలంగ౮గన్. 298

ఉ. అక్క౯డిచాయ రంభయును నాత్మసఖీమణులెల్ల౮ గొల్వ౮గా౮
డెక్క౯సలాడురాచిలుక పెక్కెపుమేలిగుడారునందు సొం
పెక్క వసించె నూర్వశియు నిష్టవయస్యల౮ గూడి గండుమీన్
పెక్కియపుంగుడారమున నిల్చె బిథశ్రమముల్ దొలంగ౮గన్. 299

ఉ. ఆంజట నంఘమంతు౮ డపరాంబుధి జాఱె శకుంతసంతతుల్
బంతులు కట్టి గూండ్ల కెగ౮బాఱె దిగంతములందు నెంజయున్
సంతమసంబు పేఱె జలజంబులు తాఱె రథాంగపంక్తికిం
గంతులు దీఱె నుత్పలవనంబుల నాడ౮గ౮ జేరె భృంగముల్. 300

సీ. గగనాంబునిధిలోన గనుపించుమౌక్తికనికరంబు లన౮గ౮ దారకలు నిక్క౯౮
దారకాంగనలెల్ల౮ దమినాడుకుందకందుకముచందమున౮ జంద్రుండు దో౮చె౮
జంద్ర౮ గన్గొని పాలసంద్రంబుపైకుబ్బి నిండె నా౮ బండువెన్నెలలు గాసె
వెన్నెలబయిట గర్వించి పంచశరుండు కలువతూపులను లక్ష్యంబు లేసె౮

గీ. గల్వతూపుల పుర్మముల్ గాఁడ బెదరి
పదరి మెత్తనితలిరాకుఁబాన్పులందుఁ
బల్లవులఁ గౌఁగిలించిరి పల్లవోష్ఠ
లలఁతితెమ్మెర నెమ్మేనియలఁత దీర్ప. 301

చ. నిలిచినతేటవెన్నెలల నీడల చూచుచు గట్టిపెన్నెలన్
జిలుగుమెఱుఁగుముక్కుతుదఁ జించిపెనంగుచుఁ దప్పిగప్పినం
బలుచనితియ్యవెన్నెలలఁబానము సేయుచుఁ బ్రేమ డాయుచున్
మెలఁకువ మించ నయ్యెడ రమించఁ దొడంగెఁ జకోరదంపతుల్. 302

క. ఇమ్మాడిక్ జనానందక, రమ్ముగ వెన్నెలలు గాయ రంభోర్వశులున్
గుమ్మెతగుడారములకడ, ఘుమ్మనఁగపురంపుజగతిఁ గూర్చుండితగన్. 303

గీ. దండియలు మీఁటిరహి గాన దండి చెలఁగ
నింద్రుమీఁదను బడము లెన్నేని వింత
వర్ణముల పాడి యుత్పలవాసితంబు
లైనగంధోత్తములఁ గ్రోలి హాళిఁ దేలి. 304

ఉ. చొక్కుచు నచ్చటన్ ముదము సొంపున సోలుచు నుండి యంతటన్
జక్కనిపైఁడితీవపనిచప్పరమంచములన్ వసించి రిం
పెక్కఁగ నూడిగంపుఁజెలు లివ్వల నవ్వలఁ గంకణధ్వనుల్
పిక్కటిలంగఁ దాళగతి లీలలు హత్తి పదంబు లొత్తగన్. 305

వ. అంతట. 306

ఉ. తూరుపు తెల్లవాఱె శశి తోయధి పొంతకుఁ జేరె వెన్నెలల్
దారలతోన మీఱెఁ గుముదంబులు నిద్రలఁ గూరె జక్కవల్
కేరె ప్రసూనసాయకునికిం బనిదీఱె దిగంతరంబులన్
జాఱె జకోరసంఘము లుదారత మీఱెను సాంధ్యరాగముల్. 307

చ. తిమిరముఁ బాచి యంబుజతతిన్ వికసింపఁగఁ జేసి చక్రవా
కములకుఁ బొత్తొనర్చి పరికల్పితదిగ్వలయప్రకాశుఁడై
కుముదము నిద్రఁబుచ్చి పరికుంఠితచంద్రమరీచిజాలుఁడై
సముదితుఁ డయ్యె భాస్కరుఁడు సర్వజగజ్జనబోధకారియై. 308

— అప్సరోనటనము —

ద్వి. మెఱుగుఁదీగలుబోలుమేనులు నెఱులు-గిఱిగొన్నయలినీలకేశపాశములు
తరుణేందుఁగనుపింపఁదగులలాటములు-కరివంకబొమలును గ్రాలుకన్నులును
సుధలొల్కుపల్కులు సుషమదంతములు-మధురాధరంబులు మంచహాసములు
చంద్రబింబమునొప్పు సరకుగాఁగొనక-చంద్రికనిభ నొప్పుసరినాననములు
తమ్మినెత్తావులఁ దలపింపఁ బోలు-కప్పురనియూర్పులు కంబుకంఠములు
పసిఁడిపించులఁబోలు బాహుమూలములు-కిసలయంబుల నొప్పుకెంగేలుదోయి
కందర్పనభిషేకకలశంబులనఁగ - నొంది గర్వోన్నతి నొసగుచన్గవలు
సన్నంపుహరినీలసరణి చందమున - చెన్నైనయారులు శిథిలమధ్యములు
నాభిసరోమార్గనవ్యసోపాన-శోభాపఁపర సూచించువళులు
గంభీరనాభులు ఘననితంబములు-రంభానిభాకృతి రాజిల్లుతొడలు
గలిగిన చెలులెల్లఁగై సేసి యంత-తులేరత్నంపుఁదొడవులు పూని. 309

ఉ. చండిరకావిపావడలు జాజి పిఱుందులఁ జిందుద్రొక్కఁగా
గండుపికోకిలావళులు గట్టి కదంబపుఁజూలతావికిం
జెందినతేఁటిదాఁటు లనఁ జెన్నగుకీలుజడల్ నటింపఁగా
సుందరు లంద అవ్వనము సొచ్చి చలన్మణినూపురంబులన్. 310

ఉ. కేరుచు నవ్వధూమణులు గేలివనిన్ విహరించి రొండొరుం
జేరుచుఁ గన్నెగేవఁగులఁ జీరుచుఁ బూఁబొదరిండ్లు వేడుకన్
దూఱుచు రానినెచ్చెలుల దూఱుచుఁ గమ్రనిపూవు లొళ్ళలోఁ
గూరుచు సారసౌరభము గూరుచుఁ జల్లనిగాడ్పు గోరుచున్. 311

మ. కులుకుండేఁటులపాట మండపవనాంకూరంబు లచ్చోటఁ జి
ల్కలకుం గట్టినపేట కోకిలలకుం గ్రాసంపుపెన్మ్రోట యా
వ్వలరా జుండెడికోట చైత్రుఁ డెపుడున్ వర్ణించ దాఁపూఁట యౌ
నలసింగారపుతోఁట గన్గొని తదీయారామమధ్యంబునన్. 312

క. నిలిచి విభునెదుటఁ బుష్పాం, జలి సేసి యసంయుతంబు సంయుతహస్తం
బులు చూపి పసిఁడిగజ్జెలు, చెలఁగెడిచరణముల రవళి సేయుచు వేడ్కన్. 313

సీ. తరుణీమణి యొకరుతంబురా మొరయింప వెలఁదియొక్కతె ముఖవీణ యూఁద
సరసిజాక్షి యొకర్తుస్వరమండలము వాఁచ బోఁటి యొక్కతెదండెమీఁటి పాడ

విమలాంగి యొక్కర్తు వీణియఁ బలికింపఁగలికి యొక్కతె యుపాంగఁబుఁబూనఁ
గిసలయాధర యొర్తు కిన్నెర మీటంగ లోలలోచనయోర్తు తాళమొత్త

గీ. మఱియుఁ గొందఱు సుదతులు మద్దెలయును
నావజము మొదలైనవాద్యములఁ బట్టి
శ్రుతులు ఘుమ్మని హావణింప నతివ దేశి
నాట్యవైఖరిఁ జూపె భూనాథునెదుట. 314

పీ. సరిలేనిబంగారుజలపోసనమువీఁకె మెఱుఁగుడాచనుగుబ్బమీఁద విల్వ
తులలేని వజ్రకాంతులు పెల్లు వెదచల్లుకొనగోళ్ళఁ దంత్రులు గూడమీట
సిగ్గులు తులకింపునిడువాలుఁగన్నులు తళుకుసారెలమీదఁ దడబడంగఁ
గంకణంబులు ఘణఘణ మ్రోయబహుతాళగతు లొలయించుసంగతులు మెఱసి

గీ. క్రమముతో మంద్రమధ్యతారములభద్ర
మిశ్రసాళగముల రాణ మీఱ రాగ
వితతి తగుమిశ్రముల మేళవించి పాడె
తెఱవ యొక్కతె సంగీతదేవి యనఁగ. 315

చ. కదలఁ గుచద్వయంబు వడఁకం దనుమధ్యము కక్షదీధితుల్
సెదరఁగ మోమునం జెమట చెన్నొందవం జెలువంబు గన్గవం
బొదలఁగ గంకణశ్రుతులు పొల్పెసఁగం గుసుమాస్త్రిదర్పముల్
ముదురఁగ నుల్లసిల్లె నొకముద్దియ కందుకఖేలనంబునన్. 316

కా. వన్నెల్ మీఱఁగఁ జూపులందు మెఱుపుల్ వాలంగ నొక్కొమ్మదిం
జన్నుల్ మీఁదికిఁ జొక్కింప నడుముల్ జవ్వాదఁ బాదాందియల్
ఎన్నే రీతుల మర్దళధ్వనులకుం నింపారి మ్రోయన్ మఱిన్
గన్నెల్ గూడి నటింపఁ జొచ్చిరి మహాకౌతూహలాలీలఁన్. 317

వ. ఇట్లనేకప్రకారంబుల నెలయించి యతినిం దెరలుపఁ జాలక. 318

ఉ. మేనక విన్నసై చనియె మెల్లన మో మరవాంచె రంభ లో
నూనినచింత నివ్వెఱఁగు నొందెఁ దిలోత్తమ గర్వహీనయై
దీనత నొందె నూర్వశి మదిం జలియించె ఘృతాచి యన్యకాం
తానికరంబు మెల్ల దవుదవ్వుల నిల్చి భయంబు పెంపునన్. 319

వ. ఆసమయంబున.

చ. బలువుగఁ జిల్కుతత్తడికిఁ బిల్లముపేసినవాత్త హేతిచే
గలఁగె ధరిత్రి యల్ల నళకాపురి చంచలమొందె స్వర్ణ మా
కులపడె వెండికొండ వయికుంఠము బిట్టు దలంకె దిక్కరుల్
మలయుచు మండి రేదెసల మన్మథపీరకుమారుధాటికిన్. 321

పీ. పాటించి మృగనాభిపంకంబు మైఁబూసి కప్పురంబునఁ దిలకంబు దీర్చి
కమ్మనిపువ్వులసొమ్ములు ధరియించి లాలితమణికుండలములు వెట్టి
వెన్నెలనిగ్గు రేవెలుఁగు చీరలతోడ పయిఁడిహంసావళి పట్టు గట్టి
మాధవీమల్లికామాలతీవకుళదామంబు లింపారఁగఁ బంబి దుటిమి

గీ. పాంథజనములగుండెలు పగుల నిగిడి
మొనయునందియ డాకొల మొరయుచుండ
మగల మగువల గరఁగించుమాయలాఁడు
లలితశృంగారవైభవలక్ష్మి మెఱయ. 322

పీ. రాయంచగములు గారవముతో మదకరిఘటలయై యిరుకడఁ గదిసి నడువ
గీరపోతంబులు చేరి సంభ్రమలీల బాగాహయంబులై పరిధవిల్లఁ
గలకంఠములు పెక్కుకిలరవంబుల వీరభటకోటియై మహోత్కటముఁ జేయ
మలయానిలుఁడు దనదళవాయియై పెక్కుసౌరభశ్రీవిలాసములు నడప

గీ. బొబలు లేమావు లున్నతస్ఫురణమెఱసి
మేలిజగజంపగొడుగులై మెండుకొనఁగ
వేడ్కవలరాయఁడనురాజు విరహిజనులు
తడబడంగసి వనముల దండువిడిసె. 323

పీ. కలకంఠగణములకలనాదములతోడఁ గలహంసనాదముల్ గడలుకొనఁగ
అందెకాకలిపెండారనాదఁబుతో ఝుంకారనాదంబు జడిగొనంగ
భూరిసుందరరాజకీరనాదంబుతో పెడపింటినాదంబు సుడిగొనఁగ
నంచంద చెలరేఁగి యార్చునాదములతో నెఱ వేదనాదంబు చెలువుమిగులఁ

గీ. గలికివెన్నెల గాయంగఁ గమ్మగాలి
యెలమి వీవంగఁబూవింట నెక్కుపెట్టి

బుష్పబాణము లైదు నద్భుతముగాఁగ
రాజసము మీఱ నారతిరాయఁడేసె. 324

క. ఆయేటురవడి గనుఁగొని, కోయని వెస నార్చె గండుగోయిలగమి భూ
నాయకుఁడు చంచలింపమి, కాయెడ వెఱగంది యేసె నతడున్ మఱియున్. 325

గీ. అట్లు పుంఖానుపుంఖంబు లగుచు నిగుడు
నతనుబాణపరంపర లాన్మపాలు
నిచ్చ దెరలింపఁజాలక విచ్చిపోయె
జగతిఁ బువ్వులకదియ నైజంబ కాదె. 326

క. తా నసమాస్త్రేందనియును మానవపతి మానినీసమన్వితుఁ డనియుం
బూని మది దురభిమానము మానక వెఱగంది మరుఁడు భ్రాన్పడి నిలిచెన్. 327

గీ. అణఁగె మలయానిలుండు సొంపతె వసంతుఁ
దెలమి భ్రాంతిని బొందెఁ గోయిలలు బెదరె
జెదరిమోములువంచెరాచిలుకపిండు
చిన్నఁబోయిరివేలుపుచెలువలంత. 328

— హరిదర్శనము —

సీ. ఉదయాద్రిశిఖరిపై నొప్పుభానునిక్రీయ మౌళిఁ గిరీటంబు మహిమ వెలుఁగ
విపులవక్షస్థలవీథికాంతరమందుఁ గౌస్తుభమాణిక్యకాంతు లలమ
నాజానుదీర్ఘంబు లగుచతుర్భుజముల శంఖచక్రంబులు సంభ్రమింప
రమణీయపీతాంబరప్రభాపటలంబు గటిమండలమున శృంగార మొప్ప

గీ. రూఢిఁబెంపొంద విహగాధిరూఢుఁ డగుచు
దివ్యతేజంబు దిక్కులఁ దేజరిల్ల
సిరియుఁ దానును గరుణార్ద్రచిత్తుఁ డగుచు
రమణఁ బ్రత్యక్షమయ్యె నారాయణుండు. 229

క. సురపావకయమనైఋతి వరుణానిలధనదశివులు వచ్చిరివేడ్కన్
గరిమేషమహిషనరయుష హరిహయవృషభములనెక్కి యాహరితోడన్. 330

క. ఆరాచతపసి యెయ్యన శ్రీరమణుని జూచి తనదుచిత్తం బలరం
గోరినకోర్కలు తగ సమకూరె ననుచు మొక్కి లేచి కోరి నుతించెన్. 331

ఆ. కృష్ణ వాసుదేవ కేశవ పరమాత్మ యప్రమేయ వరద హరి ముకుంద
నిన్నె జూడగంటి నీమూర్తి బొడగంటి నఖిలసౌఖ్యపదము లందగంటి 332

చ. కలగనివారు నిన్ను మదిగొగిట నెత్తెడువారు ముక్తికిం
దొలగనివారుగా దెలియుదుం దలపోయుము లోన నాసలుం
నలగపు హృత్పయోజసదనంబునకున్ నినుగెచ్చు నంతకున్
మలగగదే త్రికోణమణిమంటపదీపికగాగ మాధవా. 333

— పుత్రోదయము —

వ. అని యనేకవిధంబుల స్తుతిచేసి సాష్టాంగదండప్రణామంబులు సేసి నిలవం
బడునెడ శ్రీరమణుండు నీయభీష్టం బెయ్యెది తెలుపు మనిన దేవా! వరం
బొసంగెదనిదీర్ఘాయుష్మంతుండును బలపరాక్రమవంతుండును రూపసంతుడును
నగుకుమారుండును గలుగను నాచిత్తంబు భవత్పాదంబులపై నిలుచునట్లుగా
వరంబు దయసేయుదగు ననిన నట్లకానిమ్మని యద్దేవుండతని పీడ్కొని
నిజనివాసంబునకు జనిన సుకీర్తిభూపాలుండును సంతోషవంతుండై తన
పురంబు ప్రవేశించి తదనంతరంబ. 334

చ. కలికితనంబు లుల్లసితకాంక్షలు నిండి తొలంగు బొక్కబా
గులతమకంబు లింపొదవ గూరిమి చాలగ బుట్ట జేయునే
ర్పులగ గడలేనికూటములగ బొందగుమాటల బుజ్జగింపులం
గలసి పెనంగి రొక్కటన కాంతయుగాంతుడు పెక్కుభంగులన్. 335

క. వదనంబును బపయుగమును బెదవులు జేచేయి కదియ బెనచుచు వలపుల్
పొదలగ రతిగ్రీడించిరి యిది పగలిది రాత్రి యనక యిరువురు వేడ్కన్. 336

క. ఆలోననె యొకకొండొక కాలము సుఖలీల జరగగా నొయ్యన యా
బాలాలలామ కాదట చూ లేర్పడి గర్భ మొప్పె సురుచిరభంగిన్. 337

క. వలపలనై పివపిదనై కలనంబై కరడుగట్టి కలనాదముతో
తలయేర్పడి గర్భంబై నెలమపలెం జీరజిక్కి నెలతకు నంతన్. 338

ఉ తోరములయ్యెఁజన్నుఁగవతోన తొడల్ తనుకాంతితోన తె
ల్పారె విలోకనంబులుఁ గుచాగ్రతలంబు-తోన యారు గ
ప్పారెఁగచంబుతోన వలు లల్లన దిగ్గఁబడందొడంగె శృం
గారముతోన పొల్పడరె గర్భవిలాసము మందహాసమున్. 339

క. నెలఁత శిశువునకుఁ బ్రొదుల నెలనమృతము నించి యింద్రనీలపు మూకు
ళ్ళలరించినబంగారపుఁ గలశము లనఁ గుచయుగంబు గప్పున నొప్పెన్. 340

సీ. తమ్మిమొగ్గలమీఁద నెమ్మిఁ దుమ్మెదజోడు మెలఁచినక్రియఁ జన్ను మొనలఁ దనరెఁ
బసమించువెన్నెలపైఁ గప్పుపూఁదీగెపొలుపున దేహంబు పలఁకఁబాఱె
సూర్యోదయముచేత సొంపార వికసించుసలినంబువిధమున నాభి విరిసెఁ
బెన్నిధి గనుగొన్న పేదచందంబునఁ గడుసన్న మైననెన్నడుము వొదలెఁ

గీ. బొలిఁతి కప్పుడు కోర్కులపొలుపుమీఱెఁ
దొడవు లతిభారముగఁదోఁచె గడుపు దటిగె
మందయానవిహారంబు డిందువడియె
గర్భసౌభాగ్యమహిమచేఁ గాంతకపుడు. 340

గీ. ఇందివదనకు నూర్పులు సందడించె
లలనమదిఁ బ్రోదిరాయంచచెలిమి వదలె
నాతికోర్కులు సంచలనంబు నొందె
నతివనాలుక చవులకు నాసచేసె. 341

సీ. తనకు ముందఱి నింకఁ దలవంపు లౌనని నాతిచన్మకుళంబు లల్లనయ్యెఁ
దనయౌవనార్థ మింతటఁ దీరునో యని పల్లవాధరిమోము వెల్లనయ్యెఁ
దనయులు లేమికిఁ దరుణి రోసినమాడ్కి నంతంతకును నోకిలింత పుట్టెఁ
దనవంశ మెల్లవర్ధన మొందుకైవడి పొలిఁతినెన్నడు మింత పొదలఁ దొడగె

గీ. నడపు జడనయ్యె వెడనిద్ర దొడరఁజొచ్చె
జప్పి వాతెఱఁ జాలంగ నుప్పతిల్లెఁ
గాంత కప్పుడు నవమాసగౌరవమునఁ
బుత్రుఁ డుదయించె యౌవనశత్రుఁ దగుచు. 342

క. నవమాసంబులు నిండిన, రవిమలశుభలగ్నవేళ భాసురవిభవో
త్సవలీల వెలయ సుతుఁడుద్భవ మయ్యెను బంధుజనులు ప్రస్తుతిసేయన్. 343

సీ. లలితమారుతము చల్లనితావులను వీచె దొరకొని దివ్యదుందుభులు మ్రోసె
గురుబంధుజనములకోర్కులు దెలివొందె జడికొని పుష్పవర్షములు గురిసె
నచ్చరలేమలయాటలు చూపట్టెఁ గిన్నరగంధర్వగీతు లెసఁగె
వేలిమి దక్షిణజ్వాలలు వెలఁగొందె బుధులకు హర్షంబు పొడమె మదిని

గీ. వందిమాగధజయజయధ్వనులు నిండె
నోలి ధేనులు దుగ్ధముల్ చాలఁబిదికె
దిక్కు లెనిమిది యొక్కటఁ దేజరిల్లె
వృక్షములు పండి ఫలముల విట్టివీఁగె. 344

సీ. తిమిరమంతయుఁ బాసి దిక్కులు తెలివొందె నమృతాంశువులఁ జెందె నభ్రవీథిఁ
గువలయానందమై కోరిక లిగురొత్తె విబుధులమదిలోన వెట్ట లొదవె
నక్తంచరశ్రేణినయమెల్ల దిగజాఱెఁ జిత్తజోల్లాసంబు చెలువుమిగిలె
దివ్యనీరంబులతేఁట లల్లన పర్వెభువనాధిపతి వేడ్కఁ బొంగిపొరలె

గీ. దీపికాజాలమెల్లఁ జిత్రించినట్టి
రమణ దోఁపంగ దృక్చకోరములు మెచ్చ
నమితతేజోవిరాజమానాత్మఁడగుచుఁ
బుత్రచంద్రుండు జననంబు వొందునపుడు. 345

క. ఆవార్తవిని రయంబున భూవిభుఁడు తురంగరత్నభూషణగజనా
వావస్తువితతు లొసఁగెను వావిరి గుతియిడక యుత్సవంబున వేడ్కన్. 346

క. భూమీసురులకు నొసఁగెను గ్రామంబులు గోగణంబుఁ గనకంబు మణి
స్తోమములుఁ జాల భూప గ్రామణి సంతోషగుణవిరాజితుఁ డగుచున్. 347

ఉ. తలఁబంకించిననూనె పుక్కిటి సదా తాంబూలముల్ నేత్రక
జ్జలముం గంధరఁ గట్టుకొన్నవసపూసల్ గబ్బిపా లబ్బుగు
బ్బలు నేగాంగుళికార్పితాలికలసద్భస్మంబు జిడ్డెనదు
వ్వలువుం బెల్లుగఁ బిడ్డఁగాన్పు నడపెన్ వామాక్షి బాలెంతయై. 348

గీ. పదిదినంబులు పెక్కిన బంధుజన ల
విప్రలతి గూర్చి పుణ్యాహవిధి యొనర్చి
కాంతి నుడురాజు మించుటకతన రాజి
శేఖరుం డనునామంబు సేసి రపుడు. 349

చ. అరుణజటావిటంబమున నంబికకున్ ముదమంద జేయుచున్
బరిజనరాజి వేడుటకు బన్నగ నిచ్చుచె మేలనమ్మగా
బొరసినభూరజంబడిన భూపతి శాశ్వతమూర్తియైనయా
శ్వరుక్రియ నొప్పె రాసుతుడు శైశవలీల జనానురక్తిగన్. 350

మ. తనరమ్యాకృతి కాముబాణగతి కాంతామానసంవేదియై
తనధైర్యం బరిభూతలేశకులకాంతారోగ్రదావాగ్నియై
తనదానం బవసీసురాపదచలేంద్రవ్రాతదంభోళియై
తనరంగా నుతికెక్కి వర్ధిలె జనోత్సాహంబు రెట్టింపగన్.

వ. అంత నభ్భూపతికి. 352

చ. తలవడకం దొడంగె గలధౌతశలాకల బోలి వెండ్రుకల్
ఫలితము లయ్యె మైసర లపారము దోచె బొమల్ సుధాంకురే
ఖల బురుడించుచున్ వదలి కన్నులమీదికి వ్రాలె నింద్రియం
బులడెస బోక డిల్లపడి బుద్ధి చలించె జరాప్రసంగతిన్. 353

సీ. ప్రాయంబు కాలినభస్మంబువిధమున నల్లనివెండ్రుకల్ తెల్లనయ్యె
విషయంబు లన్నియు వెలితిగా సమసిన స్రుక్కినక్రియ మేను స్రుక్కివ్రాలె
పూర్వవర్తనములపోకకు వెఱగంది తలయూచువిధమున దలవడంకె
వివిధకామసుఖానుభవమున గడుపెట్ల బడినట్ల చిత్తంబు బిడనువడియె

ఆ. ధరణిమీదివేడ్క దగిలి చూచెడిక్రియ
వీపువ్రాలి బఱుదు విరిసె నొడల
దృష్టి మంద మయ్యె డెలివేది విభునకు
వార్ధకంబు ముట్టవచ్చుటయును. 354

— పట్టబంధనము —

వ. ఇట్లువార్ధకంబు దినదినప్రవర్ధమానంబయి చనుదేర నద్ధరావల్లభుండు. 355

క. మిక్కిలి భోగము లందితి నెక్కుడుసంపదలఁ గంటి నెల్లగుణములం
జక్కనితనయునిఁ బడసితి నిక్కుంభినిఁ బెద్దకాల మేలితి నింకన్. 356

క. రాజ్యభరం బఖిలగుణ ప్రాజ్యం డగుసూనునంద ప్రాపించెద సా
మ్రాజ్యపదంబున కెంతయుఁబూజ్యం డతిచతురుఁడీతఁడు పుత్రునిలోనన్. 357

క. ధీరోదారుఁడు నిర్వికారుఁడు జగద్వీరుండు సౌజన్యవి
స్తారుం డుత్తమశీలుఁ డర్కకుల విస్తారుండు గణ్యుండు గం
భీరుం డిద్ధవిచారసారుఁడగుటన్ బెంపార విశ్వంభరా
భారంబెల్ల భరింప నీతని మహాభాగున్నియోగించెదన్. 358

క. ఏనుసమస్తదానములు నెల్ల వ్రతంబులు సర్వధర్మముల్
మానుగఁజేసి జన్నములు మానక చేసి వివస్వదన్వయాం
భోనిధిపూర్ణచంద్రుఁ డగుపుత్రనిధానమ నిన్నుగంటిఁ బెం
పూనగ నింక నిన్ను మహిమోన్నతిఁ బట్టముఁ గట్ట ధన్యుఁడన్. 359

వ. అని సకలవైభవంబులు దోడం బట్టంబు గట్టినయనంతరంబు. 360

సీ. పొలఁతులవాలుచూపులయంద చాంచల్య మబలలనడలంద జడిమకలిమి
కాంతాలకములంద కౌటిల్యసంచార మతివలనడుములయంద లేమి
ముదితలపరిరంభములయంద పీడన మంగనాకుచములయంద పోరు
పదఁతులరతులంద బంధసంబాధంబు సతులఁ బాయుటలంద సంజ్వరంబు

గీ. ప్రియులు ప్రియరాంద్రమనముల బెడసితార్పు
లందసౌఖ్యంబు వల్లభు లాత్మసతుల
నాఁగి గ్రుమ్మళ్ళు వట్టుటందక్రమంబు
రాజశేఖరుఁ డేలునారాజ్యమందు. 361

క. మతిమంతులు సామంతులు హితులు పురోహితులు సుతులు హేలావతులన్
జతురులు బంధు లమాత్యులుఁ గుతుకంబునఁగొల్వ రాజ కొల్వున నుండెన్.

గీ. హితులు మంత్రులు దగుపురోహితులు గొలువఁ
దరుణు లిరుగడ నిలిచి చామరము లిడఁగ
మణిమయంబైన రమ్యహర్మ్యంబునందు
నతిముదంబునఁ గొలువున్నయవసరమున. 362

— నారదాగమనము —

సీ. పలచగా నలఁదినభసితంపునునుపూఁత మొలకవెన్నెలతోడ ముద్దుగురియ
రూఢిగాఁ దాల్చినరుద్రాక్షమాలిక లలఁతిఁ బేరురమున నత్తమిల్లఁ
దపనీయవల్లరీతతితోడఁ బెనవచ్చుబెడఁగై ననిడుదకెంజడలు వ్రేల
సాంధ్యరాగముతోడఁ జర్చించుకాషాయవస్త్రంబు కటిమీఁద వన్నెచూప

గీ. గురుతరస్ఫూర్తినొకకేలఁ గుంచె మెఱయ
వీణ యొకకేల మీటుచు రాణమీఱ
వేడ్కఁజనుదెంచెఁ దా వినువీథినుండి
నారదుఁడు సర్వశాస్త్రవిశారదుండు. 364

వ. అట్లువచ్చుటయు భూవల్లభుం డభిగమనంబు సేసి యర్ఘ్యపాద్యాదివిధుల
సంయమిన్ సత్కరించి యమ్మునీంద్రుం జూచి. 365

ఉ. నీతలఁ పెక్కువాఁడ మహనీయుఁడు నీకరుణావిలోకన
ప్రీతికి వచ్చువాఁడ కడుఁబెద్ద భవత్పదపద్మపాంసుసం
పూతకుటీర మిందిరకు భోగగృహంబు భవద్వచఃపయ
స్స్నాతుఁడ భారతీరమణి చల్లనిచూపుల కెల్లసంయమీ ! 366

క. మును నేఁ జేసినపుణ్యము ఫలనమై మీదర్శనంబు గలుగఁగఁ జేసెన్
నినుఁ జూచినయీసుకృతము నొనరఁగ నాకెట్టిభాగ్య మున్నదొ యింకన్. 367

క. తలఁచినమాత్రనె కాంక్షిత ఫలముల నొసఁగెడితపఃప్రభావము నీకుం
గల దైనను నేఁ జేయఁగ వలసినపని యెద్ది చెప్పవలయు మహాత్మా ! 368

ఉ. అల్పులు కారు మీరు మము నాసపడం బనిలేదు సిద్ధసం
కల్పుల నైన మీరు కృపఁ గైకొని నన్ను కృతార్థుఁ జేయుసం
కల్పముఁ జేసి వచ్చితిరి కావలయుం దలఁపం దపఃక్రియా
కల్పభవత్సమాగమనకార్యము నా కెఱుఁగంగఁ జెప్పరే. 369

వ. అనిన నారదుం డిట్లనియె. 370

ఉ. చూచితిఁ బెక్కుదేశములఁ జూచితిఁ బెక్కుధరాతలేశులం
జూచితిఁ బట్టణావళులఁ జూచితిఁ గాని ధరాతలంబునం

నీచతురత్వవైభవమనీష మహాతిశయప్రతాపమున్
గోచరకోటికిం దెలిసి కోరి నుతింప నగోచరం బగున్. 371

ఉ. ఆకమలారి యంగజునినైనఁ దృణీకరణంబుఁ జేయునీ
కీరమణీయగాత్రునకు నింపగునంగన లేకయుండుటల్
నీకు హితోపదేశ మటు నిక్కము సేయఁగఁబూని రాక నా
రాక ధరాతలేశ ! యని రాజున కమ్మునిముఖ్యుఁ డిట్లనున్. 372

గీ. దండితారాతి పాండ్యభూమండలమునఁ
జిత్రసేనుండు గలఁడు విచిత్రయశుఁడు
ఆతనికిఁ గూర్మినందన యగుచు వెలయు
రత్నసుందరి యనుగజరాజగమన. 373

గీ. అఖిలమోహిని యైనయయ్యలరుఁ బోఁడి
శైశవము వీడుకొన్నది సందుగాఁగ
ననుదినంబును రాజనందనులమీఁద
వేఁటలాడుచు నున్నాఁడు విషమశరుఁడు. 374

క. ఆసతి కెనసేయంగా నీసకలధరాతలమున నేర్పడలే ర
వ్వాసవునికొల్వు లోపల వాసుకిపురమందుఁ దక్క వనితాజనముల్. 375

వ. అనుడు నారాజకుమారుండు. 376

గీ. రాజనిభతేజ యగ్గజరాజగమన నవ్యసౌందర్యవిధము విన్నాఁడ నైన
విస్తరంబుగ నాపాదమస్తకంబు వరుసతో మీరు వినిపింపవలయు ననిన. 377

క. అనవుడుఁ గానిమ్మని యా వసుజాసనతనయుఁ డధికవాత్సల్యమునం
జననాథుతోడ లెస్సగ వినుమని తానిట్టులనియె విశదం బెసఁగన్. 378

— అంగవర్ణనము —

గీ. జనసమూహంబు లయ్యింతచక్కఁదనము
నిట్టి దిట్టిద యని నిర్ణయింప నేర
నైన నానేర్చుతెఱఁగున నవయవముల
రూపసంపద వర్ణింతు రూఢిగాను. 379

చ. లలితపుమేనుకాంచనశలాకకు వన్నియవెట్ట నోరచూ
డ్కులు హరినీలరేఖలకుఁ గ్రొంకులు నేర్పుఁగ మోవి విద్రుమో
పలరుచికిం జవుల్కొలుపఁ బచ్చలకున్ మెఱుఁగీయ నారు భా
సిల రదనాళి ముత్యములు చెన్నెసఁగెన్ మణిపుత్రికాకృతిన్. 380

క. శశిలేఖ యనఁగఁ గర్పూ రశలాక యనంగ దివ్యరత్నాంకుశం
క శలీముఖకుంతల మద నశలీముఖ మనఁగ యౌవనంబున మెఱయున్. 381

క. మనసిజుజేగంటయొ కామునియాజ్ఞయొ చెఱకువింటఁ బుట్టినసంమో
హనశరమొ మరునిదీమమొ యనంగుజయడిండిమంబొ యన సతి మెఱసెన్.

ఉ. ఓలి విలాసరేఖ నయనోత్సవలీలలఁ దేల్చి చూపఱం
బాలమరాళపంక్తి గరుపార నలిన్నడయాడి సోగమై
వాలిచి కామకల్పలత వావిరిఁ బూర్ణకళావిలాసతన్
లాలితపూర్ణచంద్రకళలన్ దఱుగిచ్చి లతాంగి యొప్పెడున్. 383

చ. గుణములప్రోక సత్కులకుం గుదు రంచితసంచితో క్తిసై
పుణముల కిక్క యొప్పులకుఁ బుట్టినయిల్లు విలాసలక్ష్మికిం
బ్రణయపదంబు వేడ్కలకుఁ బాయనికందువ యవ్వీలాసినీ
మణి తలపోసి చూడ నృపమన్మథ! కేవలరాజకన్యయే. 384

చ. మొలకమెఱుంగుజాజివిరుముత్తెపుజల్లి పసిండిబొమ్మ రా
చిలుకలకొల్కి మోహనవశీకరమంత్రము మించుఁజొక్కపుం
గలికి చకోరనేత్ర పసిగల్గినరత్నశలాక కాంతిఁ జె
న్నలరెడుచిత్రరేఖ యన నంగన దా విలసిల్లు భూవరా! 385

ఉ. కారుమెఱుంగుతోడిచెలికత్తియ వెన్నెలలోనితేట శ్యం
గారరసంబునం గరువుకట్టినబొమ్మ పదాఱువన్నెబం
గారపునిగ్గు మన్మథవికారవిలాసముపుట్టినిల్లు నా
నీరజనేత్ర యొప్పెఁ గమనీయగతి న్నవయౌవనంబునన్. 386

గీ. విదుషి యాయింతి తలఁదాల్చువెండ్రుకలకు
నహహ! యెబ్బంగి సాటిసేయంగ వచ్చుఁ

బళువుచేలఁ బురస్కృతిఁ బడయలేక
చాపలంబున వర్తించుచామరములు. 387

క. నీలాహిమేనికంటెను నీలాలకకంటె నింద్రనీలముకంటెన్
నీలరుచిఁ బొల్చు నాసతి నీలాలక లేమి చెప్ప నిఖిలాధీశా ! 388

ఉ. వర్ణనఁ జూడఁ గందు గుణవర్ణన సేయ ఖలుండు పుష్టి నా
జీర్ణకరుండు తమ్ము లెడజీవుల కోర్వనివాఁడు దిక్కులం
గర్ణవిహీనుఁడైనతనిఘాతకు లోఁబడి భ్రాంతుఁ డైన యా
పూర్ణసుధాకరుండు పువుఁబోఁడిముఖంబున కీడువచ్చునే. 389

ఉ. చందురునందుఁ గాంతి జలజంబులయందు వికాస మందు నా
సుందరిమోముతో నుపమ చూచుట యింతయె కాక భ్రూలస
న్మందకటాక్షవీక్షణము మంజులభాషలు మందహాసమున్
జందురుతండ్రికైన జలజాతము తాతకు నైనఁ గల్గునే. 390

మ. స్మరసమ్మోహనమంత్రదేవత మనోజప్రౌఢసామ్రాజ్యల
క్ష్మీ రమానందనభాగ్యరేఖ మదనక్రీడావనీపుష్పమం
జరి కామాపరకీర్తిమన్మథపునస్సంజీవనీవిద్య నా
ధరణీశోత్తమకన్య యొప్పె విలసత్తారుణ్యసంపన్నయై. 391

సీ. రాహుదంష్ట్రాంకురక్రకచఘాతంబుల నొక్కొక్కమఱి నొవ్వి నొందకున్నఁ
బరివేష మిషమైనపాశబంధంబున బహువారములు గట్టువడకయున్నఁ
బ్రతిమాసమును గుహూరాత్రివేళలయందు నత్యంతనాశంబు నందకున్నఁ
బలవత్కళంకకజ్జలపంకసంకరస్ఫూర్తి మాలిన్యంబుఁ బొరయకున్నఁ

గీ. గాక సరివోలఁజాలునే కమలవైరి
యనధిగతదోష మైనయీయతివమొగము
మధురబింబాధరోష్ఠంబు మాఱుగాఁగ
నమృతపూరంబు గలిగినయంతమాత్ర. 392

ఆ. అమృతరసముదావి యలరు కెంపులదీవి
మొలకచిగురుచావి మోఁకమావి

కప్పురంపుఠీవి కమ్మనిచెంగావి
తీయతేనెతావి తెఱవమోవి, 393

సీ. నిబిడశైశవయౌవనీయసంధ్యావేళ యాననచంద్రబింబామృతంబు
లపనామృతాంశుజాలప్రభాజాలంబు బంధుజీవలతాంతబాంధవంబు
పరిపక్వబింబికాఫలవిళంబనముద్ర విద్రుమద్రుమలతావినిమయంబు
మదననారాచకోమలహ్రీంగుళచ్ఛాయ యస్మన్మనోనురాగాంకురంబు

గీ. మహితలావణ్యగుణజాయమానబహుళ
మాధురీచిత్రశోభాసమన్వితంబు
పార్థనాకల్పపాదపపార్థ్యఫలము
తీయపూదేనియలక్రోవి దీనిమోవి. 394

సీ. కొవ్విరు లెసఁగి పూఁగొలమోఁ పోపక నవకంపులేఁదీగ నెవులునట్లు
వీఁగారుచనుఁగవవ్రేఁగునఁ గౌఁదీగ వడువసివాళులు వాడుచుండు
విలసిల్లునిండారువెన్నెలనెలరారువెణుతురితీగలు వెలుగునట్లు
తెలిమోముపైఁబర్వి తొలఁకాడుచాయలో మెలరారుకనుఁగవ మెఱుఁగు లడరుఁ

గీ. దావిపొంపిరివోవునెత్తమ్మివలన
వెలయుకంపారితెమ్మెరల్ వీచునట్లు
కమ్మవాతెఱవాసన కలిసి కలయ
సోడుముట్టుచు నూర్పులాసుడియుచుండు. 395

చ, మెలుపున దాడియాడుమగమీలవిలాసముఁ బోలి వార్ధి పొం
దలకపుచాయ మీఱి వెలిదామర తేకులతెల్వి నవ్వుచుం
గలువలకాంతి గైకొనక కారుమెఱుంగులఁగేరి నేత్రముల్
చెలువకు నొప్పు ముత్తియపుఁజిప్పలపాటికి నింతగొప్పలై. 396

ఉ. ఎంచగనొప్పుచుండుఁ దగ నిందుకరావళి ముంచితెచ్చిపై
వంచినపోల్కిఁ బువ్వులవలపైచిన చాడ్పునఁ గల్వదండ సా
రించిన లీలఁ దమ్మివిరి ద్రిప్పినభంగి మెఱుంగుఁ దీగ గ
ప్పించినమాడ్కిఁ వాలుజళిపించినకైవడి నింతినేత్రముల్, 397

చ. తెలుపులు కప్పు లొప్పులును దేటలు విప్పులు దీర్ఘలోలముల్
బెళుకులు చంచలస్థితులు భీతులు విభ్రమలోలజాలముల్
కలుకులు సోగ లుల్కములు కారుమెఱుంగులు మోహనాస్త్రముల్
చెలువకటాక్షయంత్రములు చిత్తములోపలిపాఱిణమంత్రముల్. 398

చ. కఱువలునుం జకోరములఁ గాఱుమెఱుంగుల గండుమీల వె
న్నెలలను దమ్మిపేకులను నిర్మలమౌక్తికరత్నఖచ్తులం
దలఁచి పయోజగర్భుఁడు సుధారసధారలు రెంటిలో విసం
బులు చిలికించి చేసెనొకో పొల్పెసలారఁగ దీనినేత్రముల్. 399

మ. దళదిందీవరకాంతిపుంజదళనవ్యక్పాటనానంతరో
జ్జ్వలరంభాతరుగర్భసంభ్రటలసచ్ఛాయా కలాపంబుతోఁ
గలయంగూర్చి చతుర్ముఖుం డొనరించెం గాఁబోలు నాకర్ణక
ష్కలికాపాంగము లైనయాచిగురుటాకుంబోడినేతాఱిబ్బముల్. 400

గీ. శ్రవణపుటకూపవినిపాతసాధ్వసమున
నిగిడి యవ్వలి కటు పోక నిల్చెఁ గాక
యధికచపలస్వభావంబు లైనయట్టి
దీనికన్నులు దలచుట్టు దిరిగి రావె. 401

క. కేదారములో శిశిర
పాఱిదుర్భావమునఁ జొచ్చి పడసిన యురుపు
ద్యోదయమునకొకొ యీశా
తోదరికిం గన్ను లగుచు నున్నవి దమ్ములో. 402

ఉ. తొంగలిపెప్పలం దొలఁగఁదోఱియుచుఁ బైపయి విస్తరిల్లుక
న్నుంగవ యాక్రమించుకొనునో ముఖచంద్రుఁ డటంచుఁ బోవనీ
కంగజుఁ డానవెట్టి కదియం గుఱి వాఱిసె ననంగ జాతె సా
రంగమదంబు లేఁజెమట గ్రమ్మి లలాటము డిగ్గి చెక్కులన్. 403

గీ. యౌవనాంబుధరోద్భూతహావభావ
వారిధారాభిపూర్ణశృంగారసరసి

యబ్జభవసృష్టివిద్యారహస్యభూమి
నిఖిలలావణ్యసీమ యానీరజాక్షి. 404

ఉ. చంచలనేత్రిమేనినునుఁజాయకు సాటి యెనర్పఁగా దగుం
గాంచనకేతకీకుసుమగర్వదళంబులు ధూళి బ్రింగవే
నంచితభీతి నీసరసిజాక్షి తనుద్యుతి కోడిగాదె సే
వించెను వారిదుర్గ మరవిందవరాటకచక్రవాకముల్. 405

గీ. ఇంద్రుఁ డింతికి రక్షగా నిడఁగఁబోలు
నాభరణవ్రజమూర్తివజ్రాయుధంబు
నతఁడ యంటఁ బోక బాడాసనంబు
నిఖిలమణిదీప్తి యనుపేర నిలుపఁబోలు. 406

గీ. సాయకంబులు మూఁట ముజ్జగము గెలువఁ
బాలు వెట్టి శేషించినపాఁపయుగళి
మదనుఁ డేతద్భృగంభోజపవమునందు
గౌరవం బొప్పఁ బట్టంబు గట్టఁబోలు. 407

గీ. హరునికోపాగ్నిఁ బొగచూఱి మరునిచాప
మసిరకేసరపరివేషమైననాఁడు
హృదయమోహనశశికి నీయిందువదన
కంచితభ్రూలతారేఖ కైనయుపమ. 408

గీ. రత్నసుందరియాకారరమ్యలీల
పోల నష్టాదశద్వీపములను గలుగ
దనుచు శ్రుతులను సంజ్ఞ నయ్యతివయందుఁ
దొమ్మిదులురెండు లిఖియించెఁ దమ్మిచూలి. 409

గీ. చదువు రాజశుకబ్రహ్మచారులకును
దామరసనేత్రవదన మధ్యయనగృహము
గాకులై వచ్చు కోకిలగాయకులకు
నాతికంఠంబు చతురసంగీతశాల. 410

గీ. అమృతవారాశిమధ్యంబునందు నున్న
కమలలోచనుదక్షిణకరమునందు
నొనరు నప్పాంచజన్యంబొకో యనంగ
జననుతంబగు మీన లోచనగళంబు. 411

గీ. ప్రతిఫలించినవేణికాధారఖచిత
మల్లికలు రాజితాక్షరమాలికలుగ
శంబరారాతివిజయశాసనసువర్ణ
పట్టికయుఁ బోలె నొప్పు నప్పడఁతివీపు. 412

చ. కడిసిననూత్నయౌవనప్రఁగాఁక నడంగినరీతి బాల్యతల్
వదలఁగబొట్లుబొట్లువడి వర్తులభావము వేఱుపాటులై
తుద మెఱు గెక్కి వట్ర నయి తోరపుఁబయ్యెదకొంగు నూపఁగా
నుదితమనోజరాగరస మున్నతిఁ బెంచెఁ గుచంబు లింతికిన్. 413

చ. సగినల నవ్వి జక్కవలఁ జాలవు పొమ్మని పైఁడికుండలం
దెగడి కరీంద్రకుంభముల ధిక్కరణం బొనరించి ఁమ్మిక్రొ
మ్మొగడల గేలిసేసి జనమోహనలీలల నాఁడునాఁటికిం
జిగి మిగులంగఁ జన్నుఁగవ చెన్ను వహించెఁ గురంగనేత్రికిన్. 414

చ. మరుఁ డనునైంద్రజాలికుఁడు మానినినీలముఖస్తనద్వయీ
నిరుపమకోహళీయుగళి నించి జగజ్జనకందుకత్రయిం
బరిపరిరీతులన్ మొఱఁగి పల్మఱుఁ జూపు నిజైకవంచనా
పరత జగజ్జనంబులకుఁ బద్మవిలోచన యేమి చెప్పుదున్. 415

చ. ఒదవినకిన్క•సింహమున నుండి రయంబున మీనరాశితోఁ
గదిసినయట్టియత్రిముగాదిలిపట్టిపయిం గమించుసం
మదమునఁ గుంభరాశినడుమన్ నడుకొత్తినరాహువో యనన్
మదవతికాకుచద్వితయమధ్యమ మారుఁ దనర్చెఁ జూడఁగన్. 416

చ. కలితసుధారసంబు తొలఁకన్ సరసప్రియభాషణంబులన్
బలికిన శీతకాల మగుఁ బల్లవపాదము లెత్తి లీలమై
మెలఁగ వసంతకాల మగు మించుఁగనుంగవఁ బాఱఁజూచినన్
దలకొనుకారుకాల మగుఁ దన్వివిలాసము చిత్ర మెన్నఁగన్. 417

చ. వదలక వల్లలై బిగిసి వాల్చిలక వట్రివలై చనర్చి మై
గుదురుకొనంగ లోఁ బొదలి కొంత కెలంకులఁ బిక్కటిల్లుచుం
ముదురుసమృద్ధియుం గలిగి మోదము సేసి మనోజపూర్ణితా
స్పదకలశంబులో యనఁగఁ జన్నులు వొల్చు వధూటి కెంతయున్. 418

క. ఇంచలు చనుపూబంతుల, యించలు మారేపుపండ్ల నీపుకు నీడై
యించలు తామరమొగ్గలు, పంతులకుంభములఁ బోలుఁ దపణీకుచముల్. 419

ఉ. బంతులు వట్టి లోనిపగభావముఁ జూపెఁ బసిండికుండలుం
దంతులకుంభముల్ జరిగెఁ దాపుపమొగ్గలు విచ్చె జిక్కువల్
చింత వహించెఁ దాళములు చేపడె బిల్వఫలంబు లెండె న
య్యింతికుచద్వయంబునకు నీడు జగంబునఁ గల్గనేర్చు నే. 420

క. నయనాద్యవయవములు మే లయినపదార్థములు చేసి యజుఁ డవి వోఁగా
బయ లాఁచిచేవీచిన క్రియ సయ్యరవిందగంధికిఁ బ్నడు మొప్పెన్. 421

గీ. చనుగిరులనుండి వెసనాభిసరసి కెపుడు
కదలి చనుదెంచు రతిరాజగంధకరటి
మదనిషిక్తమలీమసమార్గ మనఁగ
నతివనవరోమలత యొప్పె నవనినాథ ! 422

క. రనజనకుఁడు శౌరి సుద ర్శనచక్రమునను జయించె జగమని పరుఁ డీ
వనితయదర్శనకటిత ఘనచక్రంబున జయింపఁగాఁ దలఁచుఁ జుమీ. 423

గీ. గరిమ మించినయాకాశగంగనడిమి
సుధల కెల్లను ధాతువుల్ సూపునట్టి
గురువొకో యనఁగా గృశోదరము క్రింద
గూఢగతి నాభి సొంపారుఁ గోమలికిని. 424

గీ. ఊరుకాండద్వయమున నీయుత్పలాక్షి
సమదవారణరాజహస్తంబు గెలిచె
నదియకారణమున గదా యధికలజ్జఁ
బొంది ముడిగించు నది యాస్యపుష్కరంబు. 425

గీ. పల్లవంబులకోమలభాతిఁ దెగడి
యరుణనీరజములకాంతి నపహసించి
చాలఁ గనుపట్టులత్తుక గేలిసేసి
పదతలంబులు చెలువారుఁ బద్మముఖికి. 426

సీ. నిండుచందురునకు నెత్తమ్మితావియు నంచంపుఁ బొల్పును నబ్బెనేని
గరికుంభములకు బంగారుతార్పులయొప్పు శకటాంగములవిప్పు జరిగెనేని
యనఁటికంబములకునకరవంబునుడాలు తూణీరముల మేలు దొరికెనేని
సరసిజాతములకును జంద్రంపుపెంపు జిగురుటాకులసొంపుఁ జేరెనేని

గీ. చపలలోచనమోముతో సమము వచ్చుఁ
నింతిపాలిండ్లతోడుత నీడువచ్చు
వనితయూరుద్వయంబుతో నెనయవచ్చు
జంద్రముఖిపాదయుగముతో సాటివచ్చు. 427

క. కుందనపుఁగమ్మవలపుం జెందిన చందమునఁదెల్లచెఱకునఁ బండై
సుందరి యగునక్కన్నియ యం దెలఁబ్రాయంబు విడువ నాయిత మయ్యెన్.

క. తొడరియుఁ దొడరనిసిగ్గునఁ బొడిమియుఁ బొడమనియురోజములఁ జాపలముం
విడచియు విడవనినడపులఁ బడఁతుకపైనూఁగునూఁగుఁబ్రాయం బయ్యెన్.429

చ. దివసముఁబోలె శైశవము దీఱఁగఁ బ్రాయపురేయి దోఁచినం
నవకపుమోవికెంపునఁ గనంబడియెన్ నెరసంజవోలె న
క్కువలయపత్రనేత్రనవకుంతలబాలతమోవిలాసముల్
గవయఁగ దాన బో మరునిగర్వము దుర్వహ మయ్యె నయ్యెడన్. 430

చ. గురుకుచకుంభసంసితికిఁ గూడె సురంబున నాలవాలముల్
బొరసి కురుల్ ముఖాబ్జమునఁ బొడ్మెడుతావికిఁ జేరుతేఁటులై
గరువపుఁ జూపు లోరసిలఁ గన్నులక్రేవకు సిగ్గెదుర్వ నా
వరన్నపటన్యయం దభినవంబుగ జవ్వన మంకురించినన్. 431

ఉ. కూఁకటివేణితోఁ గురులు కూడకమున్న కుచప్రరోహముల్
పోఁకలతోడిసామ్యమునఁ బొందకమున్న నితంబసీమకుం

ప్రేఁకదనం దొకింత ప్రభవింపకమున్న ప్రసూనబాణుఁ డ
ట్టాఁకులఁ బెట్టె దానరవనామెతబాలికకై విటాపళిన్. 432

చ. వినివియ కాని పైపొడపు వెల్వడకుండెడుపూఁపచన్నులన్
సరవియ కాని దంతరుచిజాలనిసన్నపుముత్తరంగలన్
తరళవిధంబ కాని నిశితత్వ మెఱుంగనికొత్తచూపులం
సరసిజనేత్ర పొల్పెసఁగె శైశవయౌవనసంధిఁ జూడఁగన్. 433

సీ. విస్తారవిలసనప్రస్తావనలు దోఁచె సరవిఁ గటిప్రదేశములయందుఁ
గ్రమముతోఁ దలలెత్తె గడకంటిచూపులయందుఁ గౌటిల్యపూర్వాంకురములు
సరసవైదగ్ధ్యరసాయనోదయమునఁ బలుకు లొయ్యొయ్యనఁ బదనుకొనియె
నురముపైచక్కఁ పయోధరమ్ములు చేసె లాలితోద్భేదకోలాహలంబు

గీ. నవయవంబులు గైసేఁత లభిలషించెఁ
జెవులు సంభోగవార్తలచెలువు మరిగె
జనవరాత్మకసుతకును శైశవంబు
వీడి కొత్తగఁ బ్రాయంబు గూడునప్పుడు. 434

చ. గవగొని నిల్పుపేరనఁటికంబము లయ్యె మృదూరుకాండముల్
కువలయతోరణావలిని గుంభసమయ్యెఁ గటాక్షవిభ్రమం
బవిరళపూర్ణకుంభయుగ మయ్యె విరాజదురోజయుగ్మ మ
య్యవనిపకన్యయందు నవయౌవనలక్ష్మిసమాగమంబునన్. 435

సీ. ప్రథమహాలాహలప్రథమానకీలలై వీఁగెఁ గ్రూరకటాక్షవీక్షణములు
దరహాసచంద్రికాంకురములు దలలెత్తె నుదితేందుబింబమై యొప్పె మొగము
సమసమున్మగ్నవాసవకుంభవరకుంభయుగ్మమై కుచకుంభయుగళి దోఁచెఁ
బ్రకటసుధాపూర్ణరత్నకుండికయయ్యె నరుణాభమై మధురాధరంబు

గీ. విశ్వమోహనలీల నావిర్భవించె
మదనజగదేకపూజ్యసామ్రాజ్యలక్ష్మి
సతి పయోనిధియై యున్నశైశవంబు
మహితయౌవనమంథానమథితమైన. 436

చ. ఉదుతరవజ్రకర్కశతయుం గుధరోన్నతియుం గుచంబులన్
సరిసిజసద్వికాసమును జంద్రవిలాసము నెమ్మొగంబునన్
గరికరలక్ష్మియుం గదళికాతరువిస్ఫురణంబు నూరులం
బొరయుట చిత్రమయ్యె నృపపుత్రిక కాయెలజవ్వనంబునన్. 437

ఉ. కన్నుల జంచలత్వమును గ్రౌర్య మపాంగవిలోకసంబులం
జన్నుల గర్కశత్వము గృశత్వము గౌనున మందభాగ్యము
న్నెన్నడ వక్రతం గురుల నెక్కొన జేసియు నెట్టిచిత్రమో
కన్నియజవ్వనంబు త్రిజగజ్జనసన్నుత మయ్యె నయ్యెడన్. 438

చ. కమలము మోమునందు నొకకన్నులమాత్రము బోల దన్నచో
గమలవిరోధియందు నొకగండలంబును బోల డన్నచో
గమలము జందురుండు సరి గారని వేఱగణింప నేటికిన్
రమణిదరస్మితేక్షణతరంగిత మోహన మైనవక్త్రమున్. 439

చ. తరళగతిద్యుతిచ్ఛటల దమ్మికొలంకులు సేయు దిక్కులం
గురియుగటాక్షపాతముల గోణముల న్మదనాస్త్రివర్షముం
గరువపుజూపులం గొలుపుకారుమెఱుంగులు మింట సాటియే
తరుణివిలోకనమ్మ్మలకు దమ్ములు నమ్ములు గ్రొమ్మెఱుంగులన్. 440

గీ. ఒత్తుకొనివచ్చుకటికుచోద్వృత్తిజూచి
తరుణికనుమధ్యమెచటికో తలగిపోయె
నుండెనేనియు గనబడకున్నె యహహా
యుద్ధతులమధ్యమున బేచ కుండ దిరమె. 441

సీ. అవనిపై నుండు గాకనటికంభము లెట్లు లనటికంబములపై నవని నిలచె
గగనంబు గిరులపై గనుపట్టుగా కెట్లు గగనంబుపై గిరు ల్గాన నయ్యె
జలధరంబులమీద శశియుండు గా కెట్లుశశిమీదనున్నది జలధరంబు
నాళంబుపై గాక నలినకోశం బెట్లు నలినకోశంబుపైనాళమున్న

గీ. దనచుజూపఱులకువిస్మయంబు గొలుపు
దొడలు గటిమండలంబును నడుము జన్ను
లాననము గొప్పు నాభియు నారు నలర
నలరె విమలాంగి నవయౌవనాగమమున. 442

ఉ. క్రాసునఁ దూఁపవచ్చు ముఖతామరసంబును నిండుచందురు
న్వాసి యెఱుంగరాదు మగవాలికమీలకుఁ గన్నుదోయికిఁ
నీ్వసము దప్పులేదు నెఱివేనలికిం జిఱుదేఁటిదాంట్లకుం
దోసముగాదె యయ్యతివతోఁ బెఱితొయ్యలి సీడుసేసినన్. 443

చ. కనుఁగొనుచోటులెల్ల విరికల్వకొలంకులు మెత్తమెత్తనం
జనుతెరువెల్లఁ గెంజిగురుసజ్జలు పేశలమైనసూక్తిఁ జెం
దినయెడలెల్లఁ గ్రొంజెఱకుతేనియసోనలు నిక్కమింత య
వ్వనితభుజాలతల్ పొలయుపంకలనెల్లఁ బసిండిబచ్చెనల్. 444

సీ. వెడవిల్తుచిగురాకుగొడుగులు గొనివచ్చి చరణద్వయంబుగా సవదరించి
సంకల్పసంభవుజయకాహళులు దెచ్చి జంఘయుగంబుగా సంఘటించి
దుగ్ధాబ్ధిమనుమనితూణీరములు దెచ్చి యూరుయుగంబుగా నుపచరించి
శ్రీదేవిబలుహేమసింహాసనము దెచ్చి జఘనచక్రంబుగా సంచరించి

గీ. నీరరుహసూతిశేషాంగనిర్మితికిని
దగినయవి లేక కనకపత్రమున నిడట
గడమ గలదని వ్రాయలేఖయని నిలుపు
మధ్యమును నారు నయ్యె నమ్మానవతికి. 445

సీ. ప్రసవాస్త్రిమాయావి బ్రై లవ్రాసిన సుడి బిసరుహాననకు గంభీరనాభి
మోహనచూర్ణంబుమొనసినబంగారు బరిణ లిల్పలగంధి గురుకుచములు
యౌపనామరభూరుహమున డిగ్గినయూడ లవిందవదనకుఁ గరయుగంబు
సౌందర్యలహరిలో సంభవించిన పాంచజన్యంబు మీనలోచనగళంబు

గీ. వదనమను తామ్రపర్ణిఁ జెల్వంబులైన
విశదమౌక్తికములు లేమ దశనపంక్తి
శంబరారాతి సామ్రాజ్యసౌఖ్యపదవి
యలికులాలక కెంజిగురాకుఁ బెదవి 446

ఉ. మారునిమోహనాస్త్రము సమస్తవిలాసవిహారభూమి శృం
గారరసంబుతేట తొలుకారుమెఱుంగులపుట్టినిల్లు సం
సారసుఖంబులేమొలక చక్కదనంబులప్రోవు కాఁకబం
గారపుబొమ్మ యాతరుణి కన్నులపండువు చూచువారికిన్. 447

సీ. దీపితకనకసందేహంబు దేహంబు పచ్చకర్పూరంపుఁబలుకు పలుకు
పల్లవసంపదాస్పదములు పదములు శోభితావర్తననాభి నాభి
కుంఠితకలకంఠకంఠంబు కంఠంబు ముకురవిడంబాభిముఖము ముఖము
సరసిజైభవాకరములు కరములు విజితనీలోత్పగవేణి వేణి

గీ. నడుము లేమికి నెప్పుడు నట్టనడుము
లోచనమ్ములు కర్ణాంతలోచనములు
పడఁతిచనుదోయి జక్కవపక్షిదోయి
యగుట నిక్కంబు నా నొప్పునబ్జవదన. 448

చ. పలుపలు గ్రొమ్మొఱుంగులను బట్టి కపంచి పసిండినీరునన్
దొలఁచి తొలంచి వెన్నెలల దోచుచసంపెఁగ తీవెయింటిలో
నలరులగద్దెమీఁద గుసుమాస్త్రివసంతులు దోడుగా పతిం
దలఁచి యొనర్పఁగావలయుఁ దామకసాసనుఁ డిత్తలోదనిన్. 449

సీ. రమణీచన్నులతోడ రాసి రథాంగముల్ రాజుచిత్తమునకు రాకదొలఁగె
నంగనముఖముతో సంతరం బెఱుఁగక పోరి రాజీవ మప్పుల ముడింగె
లోలలోచనతోడిలోచనస్పర్ధను బొలుపారి మృగములు పూరిగఅచె
కలికిపెన్నెఱి చూచి కప్పెల్లఁ గోల్పోయి తుమ్మెదదండంబు తొవలు వట్టె

గీ. నాతినడపున బెడఁగార నడవలేక
దంతు లెనిమిదియును దిగంతముల నొదిఁగె
నితరవనితల నుపమింప నెట్లువచ్చు
బొలఁతి తనుఁదానె పోలిన బోలుఁగాక. 450

ఉ. నవ్వక నవ్వునట్టివదనంబును నించుక బిగ్గ నవ్వినం
ద్రెవ్వెడునట్టినెన్నడుముఁదీవెయుఁ దామరనూలు సందునం
దివ్వగరానిచన్నులును దీర్ఘములై తళుకొత్తుచూపులం
గొవ్వినకన్నులుం గలుగుకోమలికిం సరిలేరు భూవరా! 451

సీ. కురులు కప్పు దనర్చి యిరులుగ్రమ్మకయున్నెనగవువెన్నెలమించు నిగిడెఁగాక
చన్నుచక్కవదోయి మిన్నుర్వాఁకక యున్నె పయ్యెదవల యడ్డపడియెఁగాక
కనుగండుమీలు వేకడచిపోవక యున్నె చెవు లనుకొలఁకులఁ జిక్కఁగాక
యాననాంబుజమునై నలులు పైకొనకున్నె మేను సంపెఁగతావిఁ బూనెగాక

గీ. యొప్పు కనుఁబొటుదాఁకక యున్నె చఁచ్చి
భూషణద్యుతు లొక్కొఁట బొదివెఁగాక
తలఁప నచ్చెరువైనియీతరళనయన
యవయవశ్రీలలీల లేమని నుతింతు. 452

ఉ. కన్నులతీరు జక్కనిమొగంబు మెఱుంగుల జొకళించులేఁ
జన్నులమించు నెన్నడుము సంశయలేఖయు మేనియందమున్
బెన్నెఱివేణిసొంపు కటిపెంపును దిన్ననిమోవికెంపులున్
వన్నెలు కాని కావు రవణంబులు వన్నియ లాలితాంగికిన్. 453

ఉ. చిత్తరువు ల్లిఖించి మఱి జీవము వోసెనొ రూపసంపదం
జిత్తమునం దలంచియె సృజించెనొ రెండును జర్చసేయఁగా
జిత్తరువందు నాకరణి చెల్వము గల్గ దనన్యచిత్తుఁ డై
జిత్తమునం దలంచియ సృజించెఁ బితామహుఁ డా తలోదరిన్. 454

క. సురగరుడఖచరవిద్యా ధరకిన్నరపన్నగాదితరుణీమణులున్
సరిగా రత్నన్వంగికి వరసుందరరూపరేఖ వైభవగరిమన్. 455

శా. ఆవాలుంగనుదోయి యానగుమొగం బాగుబ్బపాలిండ్ల పెం
పావేణీరుచి యారనూవిలసనం బాయొప్పునేఁ జెప్పినం
గైవారంబగుఁ గాని యయ్యెడ శరఃకంపంబుతోఁ గూడ నా
హా వుట్టింపదె యిక్షుధన్వునకు సయ్యబ్జాక్షి నీక్షించినన్. 456

గీ. ఇట్టికీర్తిప్రతాపంబు లిట్టిఘనత
యిట్టివిభవంబు కల్గి నీ వినకులేశ
యవ్వధూమణి వరియింప వైతివేని
నీదుచక్కదనం బెల్ల నిష్ఫలంబు. 457

వ. అని చెప్పి నారదమునీంద్రుండు వివాహగమనంబునకుం బురికొల్పిన. 458

గీ. మనుజపతి కమ్మునీంద్రునిమాటలెల్లఁ
గోరెఁ మీఅంగ నమృతంపుఘుటికలైన
నిభగమనసుస్వయంవరవిభవమునకుఁ
బోవ సమకట్టి కలకలస్ఫూర్తి మెఱయ. 459

— విరహావర్ణనము —

వ. అట్లుకామవశ్యాధిదేవతాపతాక మెలరాచ్చినట్ల చిత్తోన్మాదంబుపుట్టించిన నారద మహర్షి నుచిత ప్రకారంబున వీడ్కొలిపి యనంతరంబ యభ్యంజనంబునకుంజని యేకాంతం బిందుమణిసౌధంబెక్కి-చింతాభరంబున. 460

ఉ. కోలుకొనంగలేనిధృతి గూరినయుల్లము దల్లడింప నే
నేల విరాళిగొంటి విబుధేశ్వరుమాటయు నమ్మ యమ్మహీ
పాలకనూజ చేకుటనుపాయము నాకిది యెద్దియొక్కొయీ
జాలి యడంచి పుణ్యములజాడ జనంగ దయాళు డెవ్వడో. 461

మ. అని చిత్తంబున నంతకంతకు గడున్ హత్తించుచింతాభరం
బున మేనన్ విరహజ్వరాసలశిఖల్ పుట్టింప బూవింటిజో
దనుకంపాగుణశూన్యుడై లోదరి యేయంజాలుకృత్యంబులన్
జననాథుండు కలంగియొక్కెడ నిజేచ్ఛన్ నిల్వరా దెంతయున్. 462

సీ. ఆరాజముఖిముఖాంభోరుహం బెన్నడు కనుబండువుగ జూడ గలుగునొక్కొ
ఆయింతిబిగిచన్నుదోయి గౌగిటికిని గూర్ప నా కెన్నడు గూడునొక్కొ
ఆలేమనునుమోవియమృతంబు తనివార గ్రోలి నెన్నండు చేకూరునొక్కొ
ఆకొమ్మపుధురోక్తు లాలించి యెన్నడు వీనుల విన సంభవించునొక్కొ

ఆ. ఆ లతాంగితోడ ననువాసరంబును
గూడి కూర్మి యెడ్డ గొనలుసాగ
కడవఅంగరానికడలొత్తురతివార్ధి
నెలమి నోలలాడు టెన్నడొక్కొ. 463

శా. ప్రాలంబంబుల జిక్కడల్చి కపటోపాయంబునన్ చొక్కపుం
బాలిండ్లన్న కేల సంటు నెడలన్ ప్రాపించురోమాంచముల్
బాలాకల్పము భావరజ్యనుమతిన్ బైపై నిరూపింపంగా
నానీలావతికొగిటం మెలపుమై హత్తించు టింకెన్నడో. 464

ఉ. అద్దములోన మాటికి నిజాధరపాళిక మీటి నెయ్యపుం
దిద్దులు జూచుచున్నటి నే జిఱునవ్వున జేరపచ్చినన్

ముద్దియ సిగ్గునన్ జిగురుమోవికిఁగే లెడ మాటుసేయుచున్
దద్దయుఁ గన్నుగోనల నదల్పఁగ నెన్నఁడుఁ జూడఁగల్గునో. 465

ఉ. చేతివిలాసపద్మమునఁ జేడియ వ్రేసిన కంటిలోనఁ గం
జాలపరాగ మొల్కొనని సారెకు మాయలు సేసి చేరి య
న్నాతి నిజాననానిలమునన్ నయనాంబుజ మూఁద నప్పుచున్.
వాతెఱ ముద్దుపెట్టుకొనువైభవ మెన్నఁడు నాకుఁ గల్గునో. 466

ఉ. హారము లెవ్వఁడైన వెలయాడఁగఁ బిల్చిన నిన్ను నీదువా
లారునఖంబు చూచి వెఱ పయ్యెడు నప్పుడు నుండి చాలు నీ
బేరము లట్ల యుండు మని బింకపుజన్ను లలంతినవ్వుతోఁ
జీరచెఱంగునన్ బొదువుచేడియ నెన్నఁడు చూచువాఁడనో. 467

ఉ. నిక్కము నిద్రవోయె నని నేఁ గనుమోడ్చినఁజేరి మక్కువం
జెక్కిలి ముద్దుపెట్టుకొని చేడియ నాపులకించుచందమున్
గ్రక్కునఁజూచి సిగ్గువడి కన్నుల రెప్పల వ్రేలవైవ నే
నక్కరినవ్వుతో సరసిజాననఁ గౌఁగిటఁ జేర్చు నెన్నఁడో. 468

మ. అని కోర్కెల్ బహురీతులన్ మనములో నంలంత తెక్కించుచున్
వనితారత్నము మ్రోల లీల మెఱయన్ వర్తించునట్లైనఁ బై
కొని పట్టం జని మిథ్యయైన వగలం గుందున్ భయం బందు న
జ్జననాథుం డురియాడుడెంద మున హృజ్జాతోదితోన్మాదుఁడై. 469

సీ. కనుమూసి కల నిశిఁ గనుగొన్నయట్లైన చేరి సంభాషింపఁ జిత్తగించు
మేల్కాంచి సతి మ్రోల మెలఁగినయట్లైన కడఁగి సారెకు బయల్ గౌఁగిలించు
చెలువ మిన్నక దన్నుఁ జీరినయట్లైన విను నప్రమత్తుఁడై వీను లొగ్గి
కొమ్మకౌఁగిటఁ దన్ను గూర్చినయట్లైనఁ బరవశంబున మ్రానుపడుచు నుండు

ఆ. లలన దన్నుగేలి కెలయించినట్లైనఁ
జాల నెమ్మనమున సంతసించు
మనుజవల్లభుండు మగువపైవలవంక
నంతరంగతాప మగ్గలింప. 470

గీ. మనసు గుటిసేసి మరుఁ డేయుమార్గణంబు
లచట వర్తించు సతిఁ దాఁకు ననెడుభీతి
మాటిమాటికి మాటిడుమాడ్కిఁ గేలు
డెందమునఁ జేర్చు నారాజనందనుండు. 471

మ. ఁను నిద్రాసుఖసక్తుగా నెటిఁగినం దన్వంగి భూపాలనం
దన కోపాతిశయమ్మున న్నిజమనోధామంబులో నిల్ప కేఁ
గునొ యెందేనియు నన్నభీతిఁబలె గూర్కొం గంటికిం జేర మే
ల్కొని పాలుండు చలించు నాత్మ సుమసఃకాండప్రకాండాహతిన్. 472

— స్వయంవరప్రయాణము —

సీ. మురువైనచక్కనిమొగముట్టుసవరించి నవరత్నమయఖలీనం బొనర్చి
పచ్చసూర్యపుటంపుఁబల్లంబు ఘటియించి బిరుదుతలాటంబు నిరవుగొల్పి
చికిలిచొకాటంపుపికిలికుచ్చు లమర్చి యపరంజిపక్కెర లలవరించి
సమకట్లజల్లులు సమకూర్చి యిరువంక గొఱ సింగిణిపొది గూర్చికట్టి

గీ. పంచకము రొమ్మ్మివిరివియై పరిఢవిల్ల
మోడి శిరసెత్తడము గల్గు మొయిలులోని
జలము దేనోపుపాదరసంబువంటి
యుత్తమాశ్వము సాహిణియొకఁడు నిలుప. 473

వ. అంతట రాజేశ్వరుండు మణిమయభూషణాంబరములు ధరియించి. 474

సీ. పన్నీటిచేఁ గదంబపుఁదావి మించినమంచికస్తూరినామంబు దీర్చి
పైఠాణిహరుమంజిపనులజిల్లర చట్టపై పైఁడివ్రాఁతదుప్పటి ధరించి
యాడాపునీలాలతోడ జోడగుపాలకాయయొంటులు నీటుగా నమర్చి
కళకువజ్రములచెక్కడపుజొక్కపుఁగెంపునెఱితాళి యరచట్టపొరను వై చి

గీ. సూర్యపుటమున బంగారుసొగసుపనుల
రాయమేలికొమారకుళ్ళాయిఁ బూని
మేలి నపరంజిపావాలు మెట్టియపుడు
రాజకులమౌళి యంతఃపురంబు వెడలె. 475

ఉ. పచ్చలరచ్చలుం జలువపందిరులుం దెలిసన్ననున్నపుం
గచ్చుమెఱుంగుఁగోడలు చొకాటపుఁ గూటములుం పరంగిమేల్
మచ్చలు జాళువాపసిఁడిమాడుగులుం నెలరాలసెజ్జయిల్
నచ్చికతోడఁ గన్గొనుచు నాన్యపశేఖరుఁ డంతవేడుకన్. 476

వ. అంతట సాహిణీ యశ్వంబు గొనితేఁ. 477

క. తెచ్చిన గనుఁగొని తేజియు నిచ్చలరఁగ మొగిక్కి యొక్కి యిరుచక్కియలం
నిచ్చగలమదప్రభేన్గులు మచ్చికతొండములు సాఁచి మైనివురంగన్. 478

శా. రాజప్రేరితదూత లేఁగి పిలువన్ రంగచ్ఛతాంగావళీ
వాజిస్తోమమదేభయూథసుభటవ్రాతంబు సేవింప సే
నాజాలంబుల చిందముల్ మొరయ నానాదేశవర్తుల్ మహా
రాజుల్ వచ్చిరి పాండ్యజాపణయారంభంబు వీక్షింపఁగన్. 479

మ. నరనాథుం డెదురేఁగి తోడుకొని రా నానాభటశ్రేణితో
బురముం జొచ్చి నదీయమందిరమునం బూజావిధుల్ గాంచి త
త్పరిచారుల్ విడియింపఁగా విడిసి రత్యంతప్రభావంబునన్
ధరణీపాలుఁడు తత్పురీపరిసరోద్యానోపకంఠంబులన్. 480

క. నరనాథునిశాసనమునఁ బురిలోఁ జాటించి రాజపురుషులు మెచ్చన్
బురి గైసేరి పౌరులు స్ఫురితాంబరహేమరత్నభూషణతతులన్. 481

సీ. దేవగేహముల భూదేవసమ్మములను సామంతసచివులధామములను
బారివభద్రాంతభవనసీమల సభామంటపంబుల నాట్యమందిరములఁ
బ్రాసాదగోపురప్రాకారముల నశ్వకుంజరశాలల గోష్ఠరముల
రచ్చకొట్టముల వార స్త్రీలగృహములఁ జేటచేటీకుటీపాటనముల

గీ. విపణివీథుల పుష్పలావికలసరణి
దక్షకారకసదనపద్ధతుల నంతు
వాయపల్లవపాఠకవందిమగధ
గాయకాగారమార్గశృంగాటకముల. 482

సీ. కమనీయకదళికాకాండకోరు స్తంభనవ్యపుండ్రేఱుదండముల బెనిచె
మకుటతోరణముల మకరతోరణములఁ దోరంపుదర్పణతోరణముల
దప్తకాంచనమయధామతోరణముల హీరమౌక్తికహారతోరణములఁ
బరమపావనతరప్రసవపల్లవగుచ్ఛతోరణంబులఁ దెల్లతోరణముల

గీ. నందముగఁ బట్ట లలితచిత్రాంశుకముల
కలువడంబుల నిర్మించి గగనభాగ
మెడపడకయుండ బిరుదులపడగలెత్తి
జమిలి జిల్లెళ్ళసమకట్లు సంతరించి. 483

గీ. చెలువు దళుకొత్తఁ జప్పరంబులు రచించి
యందుఁ బూదండలను రత్నహారములును
బక్వఫలదామములు గానఁబడ నమర్చి
కలయఁ బట్టాంబరములమేల్కట్లు గట్టి. 484

సీ. గందంబు పన్నీరు గలపి ముంగిళ్ళను బెల్లుగాఁ గలయంపి చల్లువారు
కుంకుమజవ్వాది కూర్చి కుడ్యములను బుడిసిలిపూఁతగాఁ బూయువారు
మృగనాభిపంకంబు మెఱుఁగువేదికలను దిన్నఁగా మోఁకలు దీర్చువారు
ఘనసారపుటమునఁ గడువిచిత్రంబులు వుట్ట ముగ్గులు నిండఁ బెట్టువారు

గీ. విమలసంపుల్లకైరవవిదళనముల
ప్రసవపుష్పోపహారముల్ రమణఁ జేయు
వారునె యొప్పి యెంతయు వరుసఁబోర
తలి సమున్నతి నిల్లిల్లు దప్పకుండ. 485

క. అందఱు దివ్యాంబరములు
నందఱు మణిభూషణముల నతిమోదముతో
నందఱు బహుపరిమళముల
నందఱుఁ గుసుమములఁ దనరి రయ్యెడఁ బొరుల్. 486

సీ. వందనమాలికావరరత్నదీధితు లైంద్రచాపశ్రీల నావహింప
సౌధాగ్రవినిహితస్వర్ణకుంభద్యుతి విద్యుల్లతాలక్ష్మి విస్తరిల్ల
సరససంగీతాదిమురజరవంబులు ఘనగర్జితస్ఫూర్తి ననుకరింప
వరచంద్రశాలాగ్రవాసనాధూపముల్ జలదసౌభాగ్యంబు సవదరింప

గీ. వలభిపర్యంతలంబితలలితహార
వల్లరులు వర్షధారల వలనుమెఱయ
వెలయఁ గైసేసి యున్నయవ్వీటివిభవ
మంబుదాగమరమణీయకంబు పెనచె. 487

గీ. రాజవంశజుఁడై యుండిరానివాఁడు
కామబాణంబులకు గుఱిగానివాఁడు
సప్తసాగరమధ్యభూచక్రమునను
నృపకుమారుండు లేఁడు పన్నిదమునకును. 488

గీ. తిలలుపైనెత్తిచల్లినదిగువఁబడని యంతసందడిపెందోఁవలందుఁగలిగె
నఖిలదేశంబులందుండి యవనిపతులువైభవాలోకమునకును వచ్చుచుండ. 489

— వధూదర్శనము —

సీ. పట్టంగఁ బసలేనిపలచనిలేఁగౌను బిగువుఁజన్నుల వేఁక మెగసియాడఁ
గెలసి జెప్పలక్రిందఁ గ్రేళ్ళు వాఱుచు నున్నక్రొవ్వాఁడిచూపులు కూర్మ దెలువఁ
దీర్చినకస్తూరితిలకంబుపై వ్రాలి కృష్ణాలకంబులఁ గేలిసల్పఁ
గనకకర్ణోత్తంసకాంతులు దలకొని చెక్కుటద్దములకుఁ జెల్వునేర్ప

గీ. మెఱుఁగుఁజిఱునవ్వుపూరంబు మెఱుఁగువోలె
మొగలిరేకుల కుర్రిమ్మడి మురిపెమొప్ప
గున్నరాయంచకైవడి గునిసికునిసి
మగువ యేతెంచె నాసభామధ్యమునకు. 490

సీ. దవ్వుదవ్వుల గనుల్తనవివోవఁగ జూచి పరమాద్భుతం బాత్మఁ బాదుకొల్పి
సకలాంగకంబులు జాదుకోఁ బులకించి చే యొకించుక యె తి చి త మిడిచి
కదియ నాసాశిఖాగ్రమునఁ దర్జని మోపి మూర్ధంబుగంపితంబుగ నొనర్చి
కడతెప్ప లొరయంగఁ గనుదమ్మి లరమోడ్చి బొమదోయి యొక్కింత
పొడవుసేసి

గీ. లలనసౌందర్యరేఖావిలాసమునకు నిచ్చమెచ్చనిరా జొక్కఁడేని నరిది
యమ్మహాస్థానమున నున్నయఖిలవార్ధి వలయితాశేషమేదినీశ్వరులయందు. 491

గీ. రత్నసుంచయివ క్త్రేంపురమ్యలీల గాంచి వికసిల్లె నృపనేత్రకైరవములు
పొంగె రాగాంబుధులు నిట్ట బుష్పధన్వు నగ్గమగువారిచేష్టల నభినుతింతు. 492

క. కప్పురపుధూళి యొక్కఁడు
గుప్పుం బ్రస్వేద మొడలఁ గూరకయున్నన్
మెప్పువడఁ గుండలద్వయి
నొప్పుగ వీడ్వడఁగఁ దాల్చి నొక్కం డొజీమన్. 493

క. తరుణీలావణ్యరసాం
బురాశిఁ బనుపన్ను మనము ముసుఁగంటాఁటన్
స్మరసమ్మోహనశరములు
గురియఁగఁ దలయెత్తకుండెఁ గొండొకఁ డందున్. 494

495

వ. వేఱొకండు.

క. మంచాంచరమ్మునఁ దనపాదాంచలమున మెట్టి గర్వాహాసవికాసా
భ్యంచితవదనుండై యాడించున్ గరవాల మలపు డిగ్గంద్రోవన్. 496

క. బాలామణి క్రుమ్మరి మరు కాలోకగవిభ్రమంబు గలిగింపం గం
పాలోలగాత్రుఁడయి నక పాయఁడొకం డొజీగెఁ బాము పట్టినభంగిన్. 497

వ. మఱియు గొంద అవ్వకవర్ణినిరూపసౌభాగ్యవిలాసంబులం జూచి
యురియాడుచిత్తంబున నిట్టని ఁలంచిరి. 498

— వధూవర్ణనము —

చ. మదనుపతాకపై వొలయ మారుమతంగజఘంటికారుతుల్
వొదలఁగ నీఁబెమెమఱుపు వొంపిరివో మరుచాపటంక్రియల్
గదురఁగ వచ్చెఁ గామజయలక్ష్మి గనుంగొనుఁడయ్య భ్రూలతల్
పొదిగొనునందియల్ మణివిభూషణకాంతులు మేఖలాధ్వనుల్. 499

చ. ఇది హిమరౌప్యశైలశిఖరీంద్రము నొత్తుచుఁ బాఱుగంగ యి
య్యది హరినీలతూణమున సంగజుడాఁచినవంకఅంప మి
య్యది వనజాలకర్ణికకు నల్లన చుట్టెడుచక్రవాకి నాఁ
గదలెడు హారమున్ జడను గైతకపత్రముఁ జేతిపద్మమున్. 500

వ. వేఱుకొందఱు. 501

చ. కలువల నేలుకన్నుఁగవ కారుమెఱుంగులఁ బోలునంగముల్
చిలువల నవ్వుకీలుజడ చిందము గేరుగళంబు కప్రపుం
జలువలు కుల్కునుంబలుకు చక్కెరరా నునుమోవి దీనికిం
విలువలు సేయఁగాఁ దరమె విశ్వధరాతల మెల్ల నిచ్చినన్. 502

మ. కరికుంభంబుల మీఁదఁ జక్కవలజోకల్ మించి నీరేజభా
సురకుట్మలంబుల నవ్వి హేమకలశస్ఫూర్తుల్ నివారించి బం
ధురనూనస్తబకంబులం దెగడి తోడ్తోనిక్కెఁగ్రిక్కించి ని
ర్భరవక్షోజయుగంబు చూడఁ దగు నీపంకేజపత్రాక్షికిన్. 503

చ. నెఱిగిలమన్మథాస్త్రముల నిద్దపుఁజుక్కల సోఁగకారుకొ
మ్మెఱుఁగుల కల్వడంబులను మేలిచకోరకురంగరాజి త
త్తరపడుగండుమీల వెలిదామరరేకుల మించి తేటలై
తెఱవకుఁ జూడ నొప్పెఁ గడుదీర్ఘములై తెలుపారినేత్రముల్. 504

క. మరుఁ డీబాలారత్నము సరసవయోనవ్యరూపసౌభాగ్యరమా
శరముల లోకములన్నియు నురువిక్రమశక్తిగెలువకున్నే యింకన్. 505

గీ. కసరి లోకత్రయంబు నొక్కటజయింపఁ
జేరి సమయోచితముగఁ గై సేసినపుడు
నూనబాణాసనుఁడు నీడఁజూఁడకున్నె
తరుణీనిద్రంపుఁజెక్కుటద్దములయందు. 506

గీ. చిగురుబోఁడిభ్రూవల్లరి చిత్రరేఖ
యింతినాస తిలోత్తమ యింతనిజము
చెలువయూరుకాండద్వయీసృష్టి రంభ
మానినీమణిమధురోక్తి మంజుఘోష. 507

సీ. గంధవారణకుంభగౌరవస్ఫురణంబు కనకకుంభములకుఁ గలెనేని
లికుచకోమలకాంతిలీలావిశేషంబు చక్రవాకములందు జరిగెనేని
మాలూరసౌభాగ్యమహిమానుభావంబు దాడిమీఫలములఁ దగిలెనేని
నసకనోస్మీలితప్రసవగుచ్ఛచ్ఛాయ యబ్జకోరకముల కబ్బెనేని

గీ. గాక సరిసేయఁగారాదు వాని దాని
హారనిర్ఝరసలిలధారావధౌత
కాంచనాచలశృంగభాగంబు లగుచు
రాజితము లైనదీనివక్షోజములకు. 508

గీ. ప్రబలవక్షోజహేమకుంభములు సూచి
లలితరోమావళీరజ్జులతిక జూచి
నాభికూపంబు జూచి నానయనయుగము
తృప్తివహియించుచున్నది దీనియందు. 509

సీ. అలికులవేణిగా దరిదిమామిడిపండు పండుగా దపరంజిపసిఁడిమొలక
మొలక గా దొయ్యారిముద్దుచక్కెరబొమ్మ బొమ్మగా దమృతసంపూర్ణఘటిక
ఘటిక గా దొసపరిగుజ్జువెన్నెల సోగ సోగ కా దచ్చకస్తూరితావి
దావి గా దొడికంబు దాల్చిరత్నపురంగు రంగు గా దిదియు సామ్రాజ్యలక్ష్మి

గీ. లక్ష్మి గాదు విలాసంపులతలమీటు
మీటు గాదు మిటారిక్రొమ్మించుతేట
తేట గాదు మెఱుంగుము త్తెములసరము
సరము గాదు త్రిలోకయోషాలలామ. 510

సీ. కమ్మక్రొవ్విరిబంతి గాఁబోలు నీయింతి కా దపరంజిబంగరుశలాక
కలికిచక్కెరబొమ్మ గాఁబోలు నీకొమ్మ గాదు భారతి ముద్దుగబపుచిలుక
కందర్పుతరువారి కాఁబోలు నీనారి గాదు శోభాకల్పకల్పలతిక
ఘనరత్నమయపేటి కాఁబోలు నీబోఁటి కా దమృతంపుశృంగారసరసి

గీ. అంచ కాఁబోలు నీలేమ యంచలేమ
కాదు నిల్కడ గొన్నక్రొక్కారుమెఱుఁగు
భావరసకోటి గాఁబోలు నీవధూటి
కాదు మెలఁగంగనేర్చుచెంగలువదండ. 511

వ. అని తమమనంబులఁ దలంచునవసరమున. 512

ఉ. చందనగంధు లిద్దఱు లసన్మణికాంచనసదండచామర
స్పందనమాచరింప నడపం బొకపంకజనేత్ర పట్టఁగా
నిందునిభాననామణు లనేకులు గొల్వఁగఁ జారులీలతో
నందల మెక్కి వేడ్కఁ గమలానన చూచుచు వచ్చె రాజులన్. 513

ఉ. ఆతటి రాజమంచనివహాంచలవీథుల కేఁగుదెంచున
జ్జాతదళాక్షిఁ బల్కి నటుచంద్రనిభానన దాదిపట్టి వి
జ్ఞాతసమస్తభూరమణజాతగుణాన్వయ వేత్రదండమున్
జేతఁ దెమల్చి మోఁపుజనసింధురవం బెడలించె వేడ్కతోన్. 514

— వరవర్ణనము —

ఉ. ఇందునిభాస్య నీవదన మెత్తి తగన్ నిగిడింపు చూడ్కులన్
ముందఱివంక మిన్నక సమూహము లైనమదాలిపోతముల్
సందడిసేయ లోకములఁ జంద్రయుగంబును గల్గఁబోలె నన్
సందియముల్ సమస్తజనసంతతి కాత్మల నొందఁజేయుచున్. 515

శా. ఆలంకాపురమేరుశైలతటపర్యంతావనీనాథు లా
శాలక్ష్మీశ్రవణావతంసితయశశ్ఛాయాగుళుచ్ఛుల్ మునుల్
ప్రాలేయద్యుతిభానువంశజులు లీలాపుష్పధన్వాకృతుల్
బాలా ! నీకయి కూడినన్ రిచట నోపద్మాక్షి ! వీక్షింపవే. 516

ఉ. ఈనరనాథవర్యుల యహీనకులస్థలనామవర్తనల్
నే నెఱిఁగించెదన్ విని యనిందితసుందరు రాజశేఖరున్
మానవతీలలామ ! యనుమానము మాని భవత్కటాక్షవీ
క్షణవదామపాతపరికల్పనచేతఁ గృతార్థుఁ జేయవే. 517

సీ. కర్ణాటపతి వీఁడు కర్ణాయతేక్షణ పాంచాలపతి వీఁడు పద్మవదన
కరహాటపతి వీఁడు గంధేభనిభయాన ఘూర్జరపతి వీఁడు కోమలాంగి
కుంతలపతి వీఁడు కుటిలనీలాలక సౌవీరపతి వీఁడు సరసిజాక్షి
సింధుభూపతి వీఁడు బంధుచింతామణి కాంభోజపతి వీఁడు కంబుకంఠి

గీ. కోసలేశ్వరుం డాతఁడు కుసుమగంధి
వత్సపతి యీతఁ డాతఁ డవంతివిభుఁడు

సింహళుం డీత డాతండు చేదివిభుడు
చూడు నరపాలకుల బాల : శుభగలీల. 518

సీ. మాళవనేపాలమత్స్యభూపాలురు వీరె వీరల జూడు విద్రుమోష్ఠి
కొంకణకురుభోటకుకురావనీశులు వారె వారల జూడు వనజగంధి
తెంకణద్రవిడవిదేహబర్బరపతుల్ వారె వారె కను మంభోరుహాస్య
ఆభీరలాటబంగాళనాథులు వీరె వెరవుతో గనుగొను మెఱుగుబోడి

గీ. అంగవంగాంధ్రచోళపాండ్యత్రిగర్త
కాశికాశ్మీరయవనకేకయవరాట
విభులె యీయున్నవారలు వీరిలోన
నీకు దగురాజు వరియింపు నీలవేణి. 519

ఉ. ఏపురమున్ దశాననుడ డహీనభుజాదశయుగ్మకంబుచే
ద్రాపితఖేదుడై వికచపద్మవిభానన : దాల్చు నట్టిలం
కాపురమున్ విభీషణుడు గైకొనె లీల భుజాయుగంబుచే
స్థాపితరామభూపజయశాసన మాతడు దక్షిణాశకున్. 520

ఉ. వానితనూభవుండితడు వారిరుహేక్షణ : చూడు మీతనిన్
వీనియనన్యరూపతనువిభ్రమముల్ వివరించి చూచి కా
దా ననవింటిజోడు మను తాల్పకయుండుట క్రూరభర్గపా
లానలదగ్ధమైనతనయంగకమున్ సుర లెంతవేడినన్. 521

క. సాయంతనసమయంబున నోయింతీ! యితడు దిరుగు నువిదలుదానున్
దోయధిరభనృత్యచ్ఛఖి గేయస్ఫాయత్సువేలగిరికూటములన్. 522

క. తరుణీ : యీతనిడాపలి కుబు వెక్కొదవేని నీదుకోమలచరణాం
బుదహామలనఖకాంతులు సురకాంతలమౌళి జేరుజుక్కగజేరున్. 523

మ. శరణాయాచశరణ్య నప్రతిరథున్ క్షత్రాన్వవాయైకవి
స్తరణిన్ మాగధకల్పవృక్షు మగధక్ష్మాపున్ సితచ్ఛత్రచా
మరసింహాసనకేలనప్రథితసమ్యగ్రాజచిహ్నోధ్యు జూ
డు రమానందనురూపు గానమికి నొండుంజింత లే దీమెయిన్. 524

ఉ. వీఁడఁపె కాముఁ డేఁ జెఱకువిల్లెటు వోయె మహేంద్రుఁ డట్టి క
ట్టాఁడిమెఱుంగుఁగన్ను లెటుడాఁచె జయంతుఁడె తెప్పవాల్పు లే
పోఁడిమి నేఁచె నశ్వినియె పొత్తెటు వాయఁగఁజెట్టె నంచుఁ గ్రొ
వ్వాఁడిమెఱుంగుఁజూడ్కుల నివాళు లొనర్తురు పీని కచ్చరుల్. 525

క. రాజన్యచూళి నీతని నోజన్ వరియించి పొరయుపతీనయనాం
భోజసుఖ మొదవఁ జేయుము రాజగృహారామకల్పరత్నాంకురమై. 526

ఉ. దళకంఠక్షయధూమకేతు వగునుద్యత్సేతు వేపారెనో
శశిబింబానన ! దుష్టదక్షిణసరస్వద్రాజగాత్రంబులన్
విశదక్రోధవశాత్ముఁడై రఘుకులోర్వీనాథుఁ డాశానిరం
కుశతేజోధనుఁ డిడ్డశృంఖళిక నా షోణీధరస్ఫూర్తితోన్. 527

గీ. నప్పుఁ దత్సేతుఖండంబు నవినవదన !
దాశరథి కబ్ధిచేసినతప్పుఁ దలఁచి
సారెసారెకు వికచప్రసాదసవిధ
తటసమాసక్తనూత్నముక్తామిషమున. 528

గీ. ఆదసాతలపర్యంత మైనసేతు
మూలమాధారముగ వచ్చి ముదితభోగి
కామినీతతి చదువు మై గగురుపొడువ
నచటరఘువీరజయశాసనాక్షరములు. 529

ఉ. దానికిఁ గొంతదూరమునఁ దామరసేక్షణ ! చూడ నొప్పగుం
భూనుతవైభవంబు మఱిపూరప్రరంబు సమస్తవస్తుసం
తానసమగ్రమై సతతదానఝరీద్వారదైకవాసమై
మానవతీకటాక్షసుమనవవిభ్రమరత్నదీప్తియై. (?) 530

గీ. అప్సరంబున కధినాథుఁ డతివ ! యితఁడు
జైత్రకళనామధేయుండు జలజబంధు
పంకజుఁడు వీనినిత్యాధివాసభూమ్య
నిజయశోగంగ కీనసూతి నెమ్మినెరపు. 531

క. కేలం జాపము గైకొని, కోలుతలన్ విందు చూపు గుణనినదంబున్
పోలు నిజాధిముఖారిన్న, పాలరమాచరణకటకపటుయుంకృతులాన్. 532

క. ఏలానిలసంవాసిత, వేలాతటములను నీకు విహరింపంగా
జాలా వేడుక గల్గిన, నీలాలితమూర్తి దక్క నేలుము తన్వీ ! 533

ఉ. నెలతుక ! తామ్రపర్ణి యనునిమ్నగ యమ్మలయావనీధర
స్థలవిలసత్ప్రతీరతరుసంచితసౌరభశైత్యలబ్ధిచే
బొలిచి విలాసలీలమెయి భూరిగుణాకరవల్లభాత్వమున్
వలనుగ బూనుచుండు ననువాసరమున్ జలరాశిసంగతిన్. 534

క. పూర్ణేందువదన యత్తటి, దీర్ణఖరీనామనగరి దెలివొందు తదా
కర్ణాంతలదృగ్దీప్తులు, వర్ణితయువహృల్పతంగవాగుర లరయున్. 535

గీ. అవని వకుళాభరణయోగి యన ముకుందు
డందు జించాతలంబున నవతరించి
విస్ఫుటంబుగ నర్థముల్ విస్తరించు
ద్రవిళవాగ్విభవేదవాగ్రత్నములను. 536

గీ. అప్సరం బేలురాజులం దర్కకులుడు
పేరు లోచనచంద్రిండు భీరుమధ్య !
చల్లు నితండు దిగ్వధూస్తనభరముల
భూరినిర్మలకీర్తికర్పూరధూళి. 537

ఉ. వీనిభుజాబలప్రకరవిభ్రమముల్ విపినాధిదేవతల్
గానము సేయుచో దరునికాయము జాతిగ నొత్తు దాళముల్
కానలు దూతీ కాత్రవులు క్రన్నన బాతెడివేళ గొమ్మలన్
మానుగబట్టి గాలి బలుమాఱు జరించు గిరీటకోటిచేన్. 538

గీ. పసిడితీగల బోలునీబాహుయుగళి
తరుణి ! నల్లనివీనిపేరురము జేర్పు
దివ్యవాహినీనిజచారుతీరజనిత
కనకవల్లుల నగ్రభాగముల బోలి. 530

చ. ఇతఁడు దశార్ణభూమివిభుఁ డిందునిభానన ! వైరిధారుణీ
పతు లితఁ డన్న శైలపనపార్శ్వములందు వసింతు రెప్పుడున్
రతిపతిభాసమాను నుదురాజయశున్ మృగరాజవిక్రమున్
గుతుక మెలర్పఁగా నితని గోరి వరింపుము నీకు నింపగున్. 540

వ. ఇట్లు సఖీజనంబులుపురికొల్ప నొల్లకుండిన ముందటికింబోనిచ్చి. 541

శా. చోళద్రావిడపాండ్యరాజ్యమహిభృచ్ఛుద్ధాంతకాంతాపయః
కేలీస్తతదంగరాగితకురంగీనాభినీలీభవ
ల్లీలావాహరాభిరామమయకాళిందీసదిం బోలుచుం
గ్రాలుం భూనవవేణికావిధమునం గావేరి లీలావతీ ! 542

గీ. వేడ్కఁ బాండ్యాంగనలు కేళివేళలందు
నాల్మనలనాభిపీతంబు లైనవానిఁ
గరుణవక్షోజభరలబ్ధి గ్రమ్మరించి
తూర్పు నడపింతు రయ్యేటితోయములను. 543

ఉ. మంగళదివ్యమూర్తికి రమాకుచకుంభపటీరవాసనా
చంగితచారువక్షునకు సర్వచరాచరభూతభర్తకు
త్తుంగభుజంగశాయికిఁ జతుర్ముఖధాసికి నున్కిపట్టు శ్రీ
రంగము చూడనొప్పుఁ గురంగవిలోచన ! తత్తటంబునన్. 544

గీ. రమణి కయ్యేటి కనతిదూరంబునందు
నెట్టుకొని పొల్చు శ్రీరంగపట్టణంబు
దాని వీక్షించి సురదేవతాపురంబు
నేఁడు తప మున్నదదె మరున్నిలయమునను. 545

మ. ద్విపకుంభస్థని ! రాజు లన్నగరికిన్ విం దమ్మహీనాకలో
కపతిం కేసరికేతుఁ డందు రవనిం గల్పించె నేతత్ప్రతా
పపటంగుండు గళిందజన్ విమలరాట్పద్మాననాదృక్పుటీ
నిపతత్సాంజనభాక్సరిన్మిషమున న్నిర్యంత్రణప్రక్రియన్. 546

చ. పడతి : సవర్ణభావమహిమం దెమలించుభవత్కరంబు లీ
ప్పుడలనరారునీనృపతిపుంగవుహస్తముతోడఁ గూర్చెదేఁ
బడిబడి మానసంబులనుఁ బ్రాకెడిరాగలతామఁల్లికిన్
బొడమినపల్లవద్వితయభూతి నొనర్పదె చేయునేఁటికిన్. 547

ఉ. కాంచనవప్రదీధితినికాయముచే పసుపావధూటి క
భ్యంచితకుంకుమచ్ఛదనభంగి ముఖంబున నత్తుకొల్పుచున్
జంచలనేత్రి : దక్షిణదిశాస్థిఁ జూడఁగ నొప్పు నెంతయున్
గాంచి యనంగఁ బట్టణ మఖండమహామహిమాభిరామమై. 548

మ. ప్రవహించు న్నిరతంబు తత్పురవరప్రాంతక్షమావీథి చే
గవతీనామతరంగిణీతటి జగత్కల్యాణి ప్రాఁకుచి
ప్లవఫేలద్రవిళాంగనాకుచతటీపర్యస్తకస్తూరికా
ద్రవచర్చావిలవారిపూర యగుచున్ రాజీవపత్రేక్షణా ! 549

క. కలహాంతరితాకృతిఁ గో మలి : పొలుచుఁ దదంతికమున మజ్జద్ధ్వివిధీ
లలితఘనస్తనఘుస్మృణా విలవీచిక యగుచుఁ దటిని వేగవతి యనన్. 550

ఉ. భూపకుమారి : యప్పరి ప్రఫుల్లకుశేశయపత్రలోచనో
ద్దీపితవక్త్రపద్మములఁ దీటు మదిం దలపోసి చువ్వె తా
రాపతిరామమేరుశిఖరంబులఁ దోచుపయోధివీచులం
బ్రాపితదుష్కళంక మని పల్మరు నాత్మతనూగుళుచ్ఛమున్. 551

శా. కంపాసైకతవేదికాస్థలములన్ గ్రాలున్ గ్రతుధ్వంసి నై
లింపక్ష్మాధరచాపుఁ డైంచవకశాలీలావతంసుండు దృ
క్సంపోద్భర్జితమీనకేతుఁడు జటాజాగ్రద్వియద్వాహినీ
ధుంపావీచిభరాకులాఖిలదిశాజాలుండు లీలావతీ ! 552

గీ. అప్పురం బేలునధినాథుఁ డతివ యితఁడు
అహరహంబున వాగ్గదండవాహవీని (?)
దానవారి భజింపు సంతతము దీవ్ర
హస్తశక్తులఁ బెట్టి ముక్తావలతను.

క. సానంగశీతలం బగు నీనిరుపమదృష్టి వీని నెటిఁ జూచెవవే
మానిని ! వీనికిఁ గాంచీ మానవతీవిభ్రమములు మఱపొందించున్. 553

వ. ఆ దాదిపట్టియు నేతొకరాజసుందరుం జూపి. 554

ఉ. ఉజ్జయినీశుఁ డీవని మహోన్నతియుం బృథువిక్రమంబు సం
పజ్జయలక్ష్మి లెన్నఁడును బాయ కురఃస్థలబాహుపీఠముల్
బుజ్జన సేయుచుండుటయె పోఁడిమిగా జగమెల్లఁ జాటుఁ జం
చజ్జాలయతేక్షణ ! విశాలము వీనియశంబు చూడఁగన్. 555

ఉ. నిక్కము వానిసుందరత నేర్పును నెన్నెఁగఁజాల దెవ్వరున్
జక్కఁదనంబునఁ గెలువఁజాలు జయంతవసంతకంతులన్
ఎక్కడ నాతనిం గనినయింతులవంతలు చెప్పనేల యా
తక్కులలోనుగాఁడు పరదారల కోడఁడు చూడఁ డెప్పుడున్. 556

సీ. వదనసౌందర్యవిస్ఫారాంబుసంభూతకంజంబు లగు వానికన్నుదోయి
మదనసామ్రాజ్యసమ్యక్ప్రతిక యనంగ సరసమౌ వానివక్షస్స్థలంబు
కర్ణకుండలరత్నకాంతుల గొననిక్కువగలు మీఱెడు వానియెగుభుజములు
అతులప్రవాళసంకాశరుచిసంపద నదలించుఁ జను వానిమృదుపదములు

గీ. సింగములభంగములఁ జెందఁజేయు నడుము
చందురునియందమును గుందఁజాలునుదురు
వాసి నువుపువ్వులను నవ్వునాసికయును
గప్పుకప్పున నొప్పిన గొప్పసిగయు. 557

క. ఈనవయౌవనుఁ బొంది మ నోనయనశరీరసుఖవినోదంబుల శి
ష్టానదితరంగభంగో ద్యానంబుల విశ్రమింపు తనుతనులతికా ! 558

వ. అనవుడు నాలోకైకసుందరుం జూచి సాత్త్వికవికారంబులకుం గుటీయగుచు.

ఉ. గుట్టసియాడ గబ్బిచనుగుబ్బలపైఁ బులకాంకురావళుల్
దెట్టున గట్టఁ గోరికలు తేటలు వెట్టగ వేడుక ల్మది
న్దొట్టికొనంగ నచ్చెరువు తొంగలిరెప్పలు వీఁగ నొత్తఁగాఁ
బెట్టినదండ దీయక విభీతమృగేక్షణ సూచె నాతనిన్. 560

మ. లలనారత్నము కోర్కి పుట్టుటయు నాహ్లాదంబుతోఁ దల్లిదం
డ్రుల కానందముగా వయస్యులకుఁ జూడ్కుల్ చల్లఁగా నాత్మ నా
ప్తుల కుత్సాహము దోఁచఁగాఁ బెఱపతుల్ పొల్పందఁగా డాసి నె
చ్చెలియొలంబున నిల్వఁ దూర్యరవముల్ చెల్వంబులై మ్రోయఁగన్. 561

చ. నడపు వడంకుచూపఁ గెలసం గడకన్నులచూపు దోఁప ను
గ్గడు ఎగుసిగ్గు పైముసుఁగుగాఁ జిఱుముత్తెపుఁబార్లివోలెఁ జొ
ప్పడఁ దనుఘర్మబిందువులు పంచశరాదృతలస్తకంబుగా
నడుపుఁ చలింప మన్మథునిన ర్తిచాడ్పున నొప్పె విన్ననై. 562

వ. అంత ఛాత్రీసుర సమ్మోదిచిత్త యగుచు నవమాలికాదామం బొసంగిన. 563

చ. మనసిజమూ ర్తి కట్టెదుట మోహనముతోఁ బొడసూపె వీనిఁ జ
య్యన నిజబాణప్రపంచయహారముతోడ మలంచి పట్టినన్
పనితలపాలికిం జొరఁ డవశ్యము వీఁ డనుభంగికాంత యొ
య్యన నవమాలికాకుసుమహారము నై చె నరేంద్రు కర్మిలిన్. 564

వ. అంతట. 565

గీ. ఛారుణీపతి నిద్దంపు పేరురమున
నమఁ ర బ్రతిబింబమును దాను నలరుదండ
బాహ్యమునఁ గొంతకొంచ యభ్యంతరమునఁ
గీలుకొనియున్న మదనబాణాళివోలె. 566

ఉ. చక్కెరవింటివాఁ డిదియె సందని కెంజిగురాకుపల్లపుం
జక్కినిపచ్చతెక్కనుచక్కి చివుక్కున నెక్కి యించువి
ల్లెక్కిడి తేఁటనారి మొరయించుచు సొంపున డాసి యేసెఁ బో
చిక్కనివెన్నెలం బదను చేసినకల్వలకోరికోలలన్. 567

క. ఇక్కన్యకు మగఁడే యిత, డక్కట యీమగని కేటియా లిది యనుచుం
జిక్కొట్టవలదు చెలులకుఁ, బెక్కేటికి నూరుమెచ్చుఁ బెండిలి గలిగెన్. 568

— వివాహవర్ణనము —

సీ. రాగపల్లవితమై రాజనందనుచూపుతీగ లతాంగిమైతీగఁ బెనఁగ
లజ్జావిధూతమై లలనచూడ్కిమెఱుంగు పతిమూర్తి మేఘసంగతిఁ జరింపఁ
గౌతుకావహలీఢకాంతుచిత్తము నాతిడెంద మత్తటినున్నచంద మమర
సంక్షోభరహితమై సతినెమ్మనము పతిహృదయవికాసంబు నెఱుఁగకుండ

గీ. లోలతాలోలమానవిలోచనులును
మన్మథాధీనపరతంత్రమానసులును
నయిరి యేకానుభావభావాంగులైవ
ధూవరులు సౌఖ్యరసములదోయివోలె. 569

సీ. కార్తాంతికులఁ బిల్చి కర్పూరసమ్మిశ్రతాంబూలదానపూర్వంబు గాఁగ
జాంబూనదాంబరస్రక్చందనంబులఁ బూజించి భూపాలపుంగవుండు
సర్వలక్షణకళాసంపూర్ణమై యుదయాస్తనిర్దోషమై యతిశయిల్లు
శోభనాంశము మీరు శోధించి చెప్పుఁడా యని పల్క వారును నట్టిలగ్న

గీ. మరసి దేపట్టి యాసన్నమయ్యె దేవ
శుభముహూర్తంబు గాలసంశుద్ధి లెస్స
పిలువఁబంపుము వేవేగఁబెండ్లికొడుకు
ననిన నట్లనెకా కంచు నాప్తజనులు. 570

గీ. కువలయాక్షులు ముత్యాలచవిఁలోన
జలకమార్చిరి నిజకులాచారసరణిఁ
బసిఁడిపీఠంబుపై నుంచిపద్మనయనఁ
జెలువ మగుగన్నెరాకంబు సేతి కిచ్చి. 571

గీ. నవచతుర్విధశృంగార మవధరించి
యమ్మహాదేవి విప్రపుణ్యాంగనలకు
సకలపూజలు వేడ్కతో సలుగఁజేసి
మోడ్పుగేలెత్తి ఫాలంబు మోపి మ్రొక్కె. 572

ఉ. అంతరమెట్టిదో యని నిజాస్యముతోఁ బ్రతివెట్టి రోహిణీ
కాంతుఁబరీక్ష సేయుటకుఁగా నటుపట్టినభంగి లీల న

య్యంతి ధరించె భూషణములెల్లవహించిన యంతమీద ళు
ద్ధాంచవధూటి యొక్కతె ప్రియంబున నిచ్చినమించుటద్దమున్. 573

ఉ. అంతరమొప్ప శోభనసమాగతబాంధవభూమిపాలళు
ద్ధాంతనితంబినీనివహ మప్పు ప్రణామమొనర్చెఁ బాండ్యభూ
కాంతునికూర్మికన్యకకుఁ గౌతుకభూషణభూషితాంగి క
ల్యంతరుణాత్మ్రియాపటహహాటకనూపురపారిహార్యమై 574

చ. పరిణయమంటపంబున విభాసితమై చనరారుచున్నయ
ప్పుర మమరావతీపురముఁ బోలి తదీయవిలాసలక్ష్మి న
చ్చెరువడి తెప్పవెట్టక విశృంఖలకౌతుకమగ్నచిత్తులై
పౌరిపౌరిఁ జూచుమానవులు పోలిరి నిర్జరకోటి నత్తటిన్. 575

చ. పరిణయవేది శాస్త్రములఁ బద్ధతి గట్టి తదంతరంబునం
వరమణితోరణంబులు నవంబుగ నిల్పి తదీయకుడ్యకాం
తరములఁ బార్వతీప్రమథనాథవివాహమహోత్సవంబు సా
గరతనయాజనార్దనులకౌతుకలీలలు వ్రాసి రేర్పడన్. 576

సీ. పవడంపుచేవకంబములు నిర్మలరత్నపుష్పరాగంబుల బోదియలును
బొలుపొందుమరకతంబులబారవట్టెలు మేలినీలంబులదూలములును
దనరుకట్టాఁడిముత్యములవాచూఱులు వజ్రంపుమొగడలవన్నియలును
గోమేధికంబులఁ గొమరొప్పుకెంపులఁ బద్మరాగములసోపానములును

గీ. మెఱయుచిత్రాంబరమ్ములమేలుకట్లు
చారుసంపుల్లపుష్పోపహారములును
భాసురామోద మగుపుష్పవాసనలును
మహిమ విలసిల్లెఁ గల్యాణమంటపంబు. 577

వ. కన్యాకుమారులు ప్రవేశించి రప్పుడు. 578

గీ. తెరమఱుంగున వరసుదతీలలామ
సురుచిరాకారవిస్ఫూర్తిఁ జూడ నొప్పె
శారదాభ్రంబుమఱుగునఁ జారులీల
గరము శోభిల్లునవచంద్రకళ యనంగ. 579

చ. వెస ధవళాక్షతల్ వరుఁడు వేడుక దోయిటఁ జాల ముంచి యిం
పెసఁగ వధూముఖాంబురుహ మేర్పడఁ దప్పక చూచి మౌళిపై
యొసపరిలీలఁ జల్లె నిగురొత్తుచుఁ గోర్కులు దాఁక్కొనంగ వె
క్కస మగుదేహవల్లిఁ బులకల్ కడుదట్టములై చనర్పఁగన్. 580

చ. నలినదళాయతాక్షి మది నాన దొలంకఁగఁ బ్రాలు దోయిటం
జెలువుగ నించి వల్లభునిఁ జేరి ముదంబునఁ జల్లె మౌళిపై
వళు లనయంబు జన్నుఁగవయున్ మెడయున్ గరమూలదీధితుల్
నెలకొని కన్నుదమ్ములకు నిండినవేడుక విందుసేయఁగన్. 581

క. శృంగారంబుల కెల్లను శృంగారం బనఁగ వెలయుచేడియకుఁ దగన్
మంగళకర మగునూతన మంగళసూత్రంబు గట్టె మహిపతి వేడ్కన్. 582

త. గురుకుచంబుల హారవల్లులు గుస్తరింపఁగ వింతలై
గురులు భాలమునందుఁ దూలఁగఁ గోరి వేడుకతో వధూ
వరులు మస్తములందు సేసలు వన్నెమీఱఁగఁ జల్లుచున్
దరళనేత్రులు గూడిపాడిరి ధాతులీలలు మీఱఁగాన్. 583

ఉ. పాణితలంబునం బసిఁడివన్నియ గిన్నెలు బూని మారుపూ
బాణములో యనంగ మరుపట్టపుదంతులు నాఁగ మన్మథ
త్రాణములో యనంగఁ బ్రమదంబున సేసలు చల్లిచల్లి క
ల్యాణముపాడి రింతులు నయస్థితి వీణలు మ్రోయుసంగతిన్. 584

గీ. శాస్త్రవిధి దప్పకుండంగ సభసముగ
హోమవిధిఁ దీర్చి భూసురస్తోమ మర్చి
చేరి యాశీర్వదించి విశేషపుణ్య
భవ్యమంత్రాక్షితలు వెట్టి రవ్యయముగ. 585

ఉత్సా. రాజమండలాస్య లోలి రమ్యలీల రత్నవి
భ్రాజమాన మైనపశ్చిరంబులందు వేడ్కతో
రాజసంబు మెచ్చ లో కరంబునం జెమర్చ నీ
రాజనంబు లిచ్చిరంత రాజసంబు మీఱఁగాన్. 586

చ. తొలితొలి గట్ట నిచ్చె నతిదోర్బలవంతుఁడు చిత్రసేనుఁ డ
ర్యలఘుమదేభకుంభజనితస్ఫుటరమ్యవిచిత్రనూత్నని
ర్మలతరమౌక్తికంబులు విరాజితదివ్యమణీవ్రజంబు గో
ర్కులు దఱుకొత్త నల్లనకుఁ గూతునకుం బ్రియపూర్వకంబుగన్. 587

ఉ. అంత సమస్తబాంధవులు నాప్తులు మంత్రులు భృత్యవర్గసా
మంతులు గట్టనిచ్చిరి క్రమంబున హారపటీరహీరగో
దంతివిలాసినీకనకదానిశతాంగతురంగమాదులన్
సంతస మంద రాజకులచంద్రునికిం రమణీలలామకున్. 588

వ. తదనంతరంబ. 589

సీ. వరుసతోఁ బెట్టినవరమహాసనముల నుచితక్రమంబున నుండఁబనిచి
కర్పూరకుంకుమకస్తూరికావాసితము లైనదివ్యగంధం బొసంగి
కరగృహీతము లైనపరిమళోదకములు పలుచగాఁజిలికి సేపట్లుసేసి
రమణీయనవరత్నరజతచామీకరరచితంబు లగు పళ్ళెరములు వెట్టి

గీ. నవనవోపేతతాళవృంతములు విసరఁ
బంక్తిపంక్తికి నింతుల పంచిపెట్టి
సంభృతము లైనసకలభోజ్యములు దెచ్చి
సూపకారులు వడ్డింపఁ జొచ్చిరంత. 590

సీ. నవమైనశాల్యోదనము లొప్పుపప్పును బాయసాన్నము లపూపములు చమరు
లప్పడంబులు వడియములు తాలింపుఁగూరలు రసావళ్ళు శర్కరలు కమ్మఁ
దేనెలు వరుగులు దిమ్మనంబులు పాలు ఫలములు సిగరలు పానకములు
పానీయములు తియ్యపచ్చళ్ళు లవణంబు లూరుఁగాయలు దధు ల్లోదనములు

గీ. ఆవపుజ్జిగలాదిగా నరసియరసి
మిగుల వడ్డింపఁ జవు లని పొగడికొనుచు
నాదరించిరి సౌకర్య మతిశయిల్లఁ
బాదయాత్రకు లతులవిస్తారలీల. 591

— వరప్రయాణము —

వ. అంతటఁ గూఁతుఁ బిలిచి యిట్లనియె. 592

సీ. పాటించి కొలువుము భవనదైవంబుల సవతులఁగొనియాడు సఖులఁబోలె
నారాధనము సేయు మత్తమామలకెపు పఱిజనంబులమీఁదఁగరుణగలుగు
యలుగకు కోపించినపుడు నాథునితోడ మదిలోన నుబ్బకు మన్ననలకుఁ
దోడికోడండ్రతోఁగూడియాడిచరింపు దాసీజనముఁ బ్రోవుతల్లికరణి

గీ. బ్రాహ్మణులయందు గురులందు బంధులందు
భక్తివిశ్వాససౌహార్దపరత నెఱపు
భవ్యపతిదేవతాచారపరమపుణ్య
ధర్మ మేమఱకుండుముమీఁదల్లికాన. 593

వ. అంతఁ బ్రాజశేఖరుండు పురంబు చేరనరుగుసమయంబున. 594

చ. విమలసురాలయంబులను విప్రగృహంబుల రాజలోకస
ద్మములను గొల్వుకూటముల మంత్రితురంగమదంతినాట్యధా
మములను రచ్చకొట్టముల మాగధవారవధూవిచిత్రవే
శ్మములను వప్రగోపురసమంచసమున్నతసౌధవీథులన్. 595

క. చెలువలరుమకుటతోరణములు దర్పణతోరణములు పొలుపుగ రత్నో
జ్వలతప్తహేమతోరణములు పల్లవకుసుమగుచ్ఛములతోరణముల్. 596

ఉ. ఆణిమెఱుంగుముత్తెపుటొయారపుప్రుగ్గులు రత్నదీపికా
శ్రేణులు ధూపవాసనలు హృద్యనిరంతరవాద్యఘోషముల్
రాణఁబొసంగఁ బ్రోలు మిగులం గనువిం దొనరించు నిత్యక
ల్యాణముఁ బచ్చతోరణములై జనులందఱు నుల్లసిల్లఁగన్. 597

సీ. రవికులాంభోధినిరాకాసుధాకరుండై చెలుఁగొందుప్రఖ్యాతుఁ డీతఁడె
యఖిలరాజులను స్వయంవరమున మించి కాంతఁగైకొన్నభూకాంతుఁ డీతఁడె
మానినీమణులకు మర్త్యలోకంబునఁ గందర్పసముఁ డైనఘనుఁ డీతండె
కీర్తిమంతుం డా సుకీర్తినరేంద్రునితనయుఁ డై తనరారుధన్యుఁ డీతఁడె

గీ. రత్నసుందరీనిజమనోరమణుఁ డీతఁడె
భూమి వేడ్కలఁ బాలించుపుణ్యుఁ డీతఁడె

యసుచు మోములు విచ్చి యంతంతఁగన్ను
లారఁ జూచిరి భామిను లానృపాలు.

వ. అంత నవ్వధూవరులు ప్రరంబు ప్రవేశించి నిజగృహంబునకుఁ జేరు నవసరంబున. 599.

— సాయంకాలవర్ణనము —

ఆ. పండుచెండ ఱుణపల్లవద్యుతిమీఁద
మెండుకొనఁగ వరుణు మేడమీఁద
నుండె వెలుగు పైఁడికుండచందంబున
నెండతేఁడు గ్రుంకుకొండమీఁద. 600

సీ. ప్రాగ్వధూమణి చిమ్మఁ బశ్చిమదిక్కాంత పట్టిన చెంగల్వబంతియనఁగఁ
గాలవిష్ణుం డంధకారదైత్యునివ్రేయఁ జలమాదిఁబడిపోవుచక్రమనఁగ
దినమహీరుహమునఁ దేజోమయంబుగాఁ బండిరాలినపెద్దపండనంగ
దివినుండిదేవదానవయుద్ధకార్ధ్రి మై నేలఁ గూలు ఛిన్నాంగమనఁగఁ

గీ. బద్మినీసంగమశ్రాంతిఁ బరిహరింపఁ
నపరజలనిధి జలకంబులాడఁబోవు
కరణి నెరసంజచందురుకావిపచ్చ
డంబుధరఁబెట్టిభానుబింబంబుగ్రుంకె. 601

సీ. గగసికద్ధకరాగ్రకాదంబరీపూర్ణపద్మరాగనవీనపాత్ర మనఁగ
నప్తపర్వతశిఖరాంచితమందారకాచ్ఛచ్ఛనవపుష్పగుచ్ఛమనఁగ
యాదోగణాధీశ్వరాశావధూటీసముజ్జ్వలమాణిక్యముకుర మనఁగ
ఘనభయంకరకాలఖడ్గసంచిన్నవాసవమహిపస్కంధచక్ర మనఁగ

గీ. నమరి యపరాంబునిధి నిర్మలాంబు పూర
తరళకల్లో లమాలికాత్వరిత చలిత
మంజువిభ్రమమల్లికాగుంజభాతి
నబ్జబంధుండు మెల్లనె యస్తమించె. 602

క. ఘనతనుతాపములోఁబడ నెనసినరాగంబుతోడ నినుఁ డపరదిశాం
గనఁజేర నరిగెఁ దనప్రియ వనితం జేరంగ నరుగువల్లభుకరణిన్. 603

క. అయ్యెడ నర్కనిమండల మయ్యచలము డిగ్గి పశ్చిమాంబుధిఁ గ్రుంకెన్
వ్రయ్యందికాఁచికమ్మఁ చయ్యనఁ బదనిచ్చునుక్కచక్రముభంగిన్. 604

సీ. సర్వంకషోన్మేషచటులప్రతాపంబు మారునికరఖడ్గధారఁ జేర
నఖశిఖాగ్రంబున నర్థించుకరములు కుఱుచలై యొకచోట గుంపుకొనఁగ
భూభృద్భనాభోగపూర్ణవాసరలక్ష్మి యుదురాజుదాడికి నోడియొదుగఁ
దేజోవిశేషంబు దీనతఁ జెందినదిక్కులఁ జీకటుల్ పిక్కటిల్ల

ఆ. భావివిరహదశకుఁ బద్మిని నిదురింపఁ
జక్రవాకసమితి సంచలింప
నంధకారజలధి నఖిలజగంబులు
మునుఁగ సపరవార్ధి మునిఁగె నినుఁడు. 605

క. అప్పుడు పశ్చిమవారిధి, నప్పద్మహితుండు గ్రుంకె నరుణచ్ఛవితో
నొప్పి ఖచరాంగనలచేఁ, దప్పి పడినపద్మరాగదర్పణ మనఁగన్. 606

వ, ఇట్లు సూర్యాస్తమానం బగుటయు 607

గీ. ఇనతురంగరేఖాకృతి నెసఁగునస్త
శైలధాతుశిలోద్భూతధూళిపటల
మనఁగ నపరదిశాభాగమునకు వింత
చెలువు సేయుచు నెఱసంజ పొలుపుమిగిలె. 608

చ. సురుచిరతారకాకుసుమశోభనభోంగణభూమిఁ గాల మ
స్కరువపుసూత్రధారి జతనంబున దిక్పతికోటిముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తినకొత్తతోఁపుఁబెం
దెర యన నొప్పుసాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్. 609

గీ. రాజురాకకు మిక్కిలినోజపడిన, నంబరం బనుకొలువుసౌధంబునందు
గట్టి కెంబట్టుపట్టము కట్టినట్టి, ఘనపతాకన నెఱసంజ గానుపించె. 610

చ. ఒలసినకెంపుఁజుక్కలును నొక్కట డాఁచినసంజపొర్లిద్దుపై
యలవడఁ జూడనొప్పెఁ బదియా అగువన్నెపసిండినీర మి

కిక్కిలిగఁ దొలంచి మృత్యముఁ గీలొక్కఁ గూర్చినపచ్చడంబునం
దెలుపు వహింప మింటిసిరియింటికిఁ గట్టినమేలుకట్టనన్. 611

చ. గిరివరగహ్వరాంతరవికీర్ణతమఃపటలంబు ద్రుంప ము
న్నఱిగిన రేపు లర్కుఁ డపరాంబుధిఁ గ్రుంకినఁ దోడుదప్పి యే
వరుసను గూడలేక ఁగుపట్లను దాఁ బయనంబు సేసె నాఁ
గరము వెలింగె దీపకళికావితతుల్ భవనాంతరంబులన్. 612

చ. ఇను నసమానతేజు దివసేంద్రుఁ గసుంగొనుమాడ్కిఁ జూడఁగాఁ
జన దొరు నల్పతేజు నను చాప్పునఁ జంచలభృంగతారకా
ఘనవనజాలోచనము గ్రక్కున మీలన మొందఁజేసెఁ బ
ద్మిని సతిభక్తిసత్యమున మేలిమికిం గుచి తాన పొప్పనన్. 613

సీ. తోలునిచ్చెన సెలగోలయుఁ దొయిదల గన్నంపుఁగత్తియు గద్దగోరుఁ
గొర్రింకినారసమును గుక్కలవాట్టునంజనంబును నొంటియట్టచెప్పు
లంపకట్టును దివ్వెయార్పుఁబుర్రివ్వులకోర్వి నీలిచీరయుఁ గుఱునీలిదట్టి
బలపంబుఁ జీమలబరిణయు ములుబంతి కత్తులసిగ బొందుఁగత్తెరయును

గీ. జిలుకుబీగంబు గడియయుఁ దొలఁగఁజేయు
వేరసము రావిబదనిక దాపకట్టు
జొక్కు పొడిసంచియును గొని సురిగి సురిగి
వెక్కులనుబోలె మ్రుచ్చులు పెడలఁజనిరి. 614

— తారకావర్ణనము —

క. తమరాజు వనుప గూఢ క్రమమునఁ జని వేగు చూచుకొలరులక్రియం
గమలముల రాజు గ్రుంకినఁ గ్రమమున నొక్కొక్కచుక్క గానంబడియెన్.

మ. అలఘుప్రౌఢి మహార్భటీకలితసంధ్యాతాండవాడంబతో
చ్చలితత్ర్యంబకజూటికావివరచంచన్నిర్గతానేకగాం
గలసద్వారికణంబులో యనఁగ నాకాశస్థలం బెల్ల నిం
డ లలిం గాంతి వహించి కానఁబడియెన్ స్నిగ్ధత్రయుల్ సూటిగన్. 616

ఉ. చుక్కలు తోడుతోడఁ దలచూపఁ దొడంగె మనోభవుండు వి
ల్లెక్కిడి చక్రవాకములయిక్కలు నేయఁగఁ జొచ్చె నేల కెం

పెక్కుచు వచ్చె దివ్వె లొకయేడ్తెఱతో పెలుఁగొండె సందడుల్
దడ్కొఁ బురంబువీథుల మదం బొలసెన్ విటచిత్తవృత్తముల్. 617

సీ. రత్నాకరము దర్వ రాజు వుట్టెడువేళఁ జెదరినయమృతంపుఁజినుకు లనఁగఁ
గమలవైరిని రాహు గబళింప నంతంత తొలఁకువెన్నియలలేఁచునుక లనఁగ
నాకాశలక్ష్మి దా హరుబెండ్లి కని యిరుకేలఁ బట్టినసేసఁబా ర్కి లనంగ
నిఖిలేశునకు బ్రహ్మ నీలాంబరంబున నమరఁ గట్టినమౌక్తికము లనంగ

ఆ. వీథులేఁప్పడంగ వెలుఁగుచు మెఱుఁగుల
చిద్రుప లమరుభంగి చెలువుమిగుల
గగనవీథి నంఁ ఘనచరనిబిడాంధ
కార మొరయ నంధకారమొప్పె. 618

సీ. మృగనాభిపంఁకంబు మెయినిండనలఁదిన మాయాకిరాతుమైచాయఁ దెగడి
నవపించమయభూష లవధరించినటించు పంకజాక్షునిచెల్వు సుంక మడిగి
కాదంబనికురంబ కలితయై ప్రవహించు కాళిందిగర్వంబుఁ గాకుఁజేసి
తాపించవిటపికాంతారసంవృత యైనయంజనాచలరేఖ నవఘళించి

గీ. కవిసె మఱియును గాకోలకోలకంఠ కంఠకలకంఠకరిఘటాఖంజరీట
ఘనఘనాఘనసంఘాఁగాఢకాంతిఁ గటికచీకటి రోదసీగహ్వరమున. 619

సీ. చుక్కలో యివిగావు సురలోకవాహినీవిమలాంబుకణకదంబములు గాని
తారలో యివిగావు తారాసుధాంభోధికమనీయపులినసంఘములు గాని
యుడువులో యివిగావు మృదునంబరంబునఁ దాపించినట్టిముత్యాలు గాని
రిక్కలో యివిగావు రేచామ తుఱుముపైఁ జెరివినమల్లెక్రొవ్విరులుగాని

గీ. యనుచు లోకంబు సందేహ మందుచుండఁ
బొడిచె బ్రహ్మాండపేటికాపుటకుటీర
చారుకర్పూరపాళికాసంచయములు
మెండుకొని యోలి నక్షత్రమండలములు. 620

గీ. ఇట్లుకోపండుఁ డించువిల్లెక్కువెట్టి
యనిమిషులమీఁద నిర్జరాంగనలమీఁద

నిండ నేసినకపురపుటుండ లనఁగ
నుడుగణంబులు నుడువీథి నుప్పతిల్లె. 621

ఉ. ఱమ్ములు చిన్నవోవఁగఁ బ్రతాపముతో నెడఁబాసి గాసియై
క్రమ్మఁగ డాఁగె సూర్యుఁ డిక రాఁగలచంద్రునినైన మ్రింగెదం
బొమ్మను నట్టిచందమున భోరనఁ జీకటి వచ్చెఁ జూడఁచి
త్తమ్ములసమ్మదమ్మునకుఁ దావలమై యిలమీఁద నెల్లెడన్. 622

ఉ. రాజితతేజుఁ డైనదినరాజు తిరోహితుఁ డైనపిమ్మటన్
రా జుదయాద్రిపీఠము తిరంబుగ నెక్కెడుసందికట్టునన్
భ్రాజితసల్పథంబునకు బాధ యొనర్చు జారచోరసం
పూజితమై తమంబు గడుఁబొంగె నధర్మముతోడిచోటయై. 623

ఉ. జారులు చోరులున్ మిగుల సంతసమందఁగఁ జక్రవాకముల్
దారలుఁ దాను నశ్రుజలధారలు గ్రమ్మఁగ నుమ్మలింప నిం
డారె నజాండభాండమున నంతకశాసనకందరాంతర
స్ఫారవిశాలకాలరుచిబంధురబంధమహాంధకారముల్. 624

ఉ. నాలుగుదిక్కులందును ఘనమ్ముగఁ బర్వినచీకటుల్ జగ
ద్గోళము నిండి దృష్టికి నగోచరమై వెసఁ బర్వి యుండఁగా
నీలపటంబుమీఁద విపణిం బచరించినముత్తియంబులన్
బోలి వెలింగె నంతట నభోవలయంబునఁ దారకావళుల్. 625

గీ. హిమకర్మనిరాక మునుమున్నె యెఱుఁగఁజెప్ప
వచ్చియున్నట్టిదూతికవడువు దోఁప
కుముదినీవ్రాతమున కతికుతుక మడర
జెలుపుదీపింప షట్పదశ్రేణి నిలిచె. 626

సీ. తలఁచి రానేరక తత్తరపడి యేమి మాటకు ముందఱి బేటనంగఁ
గినుకుచుఁ బెద్దవాకిలిదాఁక గద్దించి వచ్చుచు దమయింటివారు మాట
లాడిన నెఱిఁగిరో యని గ్రమ్మఱుచుఁ బ్రొద్దు వోయె వాఁడింటకుఁ బోవునొక్కొ
యని యుమ్మలించుచు నైనట్టి దౌఁగాక యని సహనము చేసి యతిశయమున

గీ. నేఁగుచును గ్రొత్తఱంకు బ్రొద్దెఱుఁగ దనిన
కారణము నేఁడు తనుదాన గలిగె ననుచు
నెట్టకేలకు వచ్చెఁ బ్రాణేశుకడకుఁ
జంచలస్వాంత యొకనవజారకాంత. 627

ఉ. వన్నెలు చూపి చూపి చలవాకిటికై వడయాడి యాడి చే
సన్నలు చేసిచేసి సడిసన్నవిధంబున నేఁగి యేఁగి పై
కొన్నను డాఁగి డాఁగి గనుగొన్న ముదంబునఁ దేలిదేలి యా
పున్నమ మెచ్చి మెచ్చి కడుమక్కువఁ గూడిరి జారు లత్తరిన్. 628

ఆ. వలపులాఁడు మిగులవలపులవలరాజు
వలవనేర్చుపదురు వలచినట్లు
పెట్టజాలఁ డొకఁడు పెట్టినమాత్రయ
పెట్టలేక లంజ పెట్టఁగలదె. 629

చ. తమ మనునీలవర్ణపరిధానము వీడఁగఁ బూర్వశైలశృం
గము లనునున్నత స్తనయుగంబు దనర్పఁ జకోరబంధువ
ర్గము ముదమొందఁగా నిజముఖద్యుతి వెల్పగ నిందుగర్భచి
హ్నము లభిరామ మయ్యె నమరాధిపదిక్పతికిం గ్రమంబునన్. 630

ఉ. తూర్పున నీగతిం దెలుపు దోఁచె సమంచితవార్ధిఖేలనా
దర్పితగంధదిగ్గజనితాంతవిభూర్జితచుగ్ధవార్ధితుం
తుర్పముఁ బోలి పాంథజనదుస్సహవీరవిహారలోలకం
దర్పజగత్త్రయీవిజయధామసితధ్వజపట్టికాకృతిన్. 631

— చంద్రోదయవర్ణనము —

క. జడనిధి వెలువడి యెట్టగఁ బొడమెడు నాయగ్నిశిఖలఁబోలిక నిగుడం
గడగి యుడురాజువిరహుల బడబానల మనఁగ నుదయపర్వత మెక్కెన్. 632

గీ. వర్ణనకు నెక్కుదిగ్వరవర్ణినులను
గలయఁ గై సేయు సైరంధ్రికరతలమున
మురువు దీపించులత్తుకముద్ద యనఁగ
నుదయరాగంబుతోఁ జంద్రుఁ డుదయ మయ్యె. 633

సీ. మరలినవిరహులమానంబు లదలించి యిరుమేన చీకట్ల నిండ్ల కనిచి
మబి జారకులనెల్ల మడుఁగులు చెరఁదోలి నీలోత్పలంబుల మేలుకనిపి
సెలయుచకోరికావలికి విందులు సేసి నీరజాతంబుల నిద్రవుచ్చి
వనధుల సుబ్బించి వలరాజు నెగయించి మందమారుతికి నానందమొసఁగి

గీ. తనతలంబుచేతఁ దలకొని నిఖిలంబు
డెలుపు గాఁగఁ దూర్పుదిక్కునందు
జ్జ్వలఁదనము చూపి జనము లొండొరులను
మామ యనఁగఁ జందమామ పొడమె. 634

సీ. విటసేనపై దండువెడలినకందర్పగొల్లెనపై హేమకుంభ మనఁగఁ
గాముకద్యుతివల్లికలఁ ద్రెంప నెత్తినశంబరాంతకుచేతిచక్ర మనఁగ
మారుండు పాంథుల మానాటవులు కాల్పఁ గూర్చిననిప్పులగుప్ప యనఁగ
విరహిమృగంబుల వేఁటాడ మదనుండు దెచ్చినమోహంపుదీమ మనఁగ

ఆ. వింత మనువు గలిగి వృత్తమై యరుణమై
కాంతితోఁ జకోరగణము లుబ్బఁ
బొడుపుకొండమీఁదఁ బొడిచెరాకాచంద్ర
మండలంబు గగనమండలమున. 635

సీ. తిమిరభూతముసోఁకుఁ దెలియజగత్త్రయీలలన దాల్చినరక్తతిలక మనఁగ
సఖ్యంబునకు నిశాసతి యొసంగినప్రాచి ప్రాపించుగురివిందబంతి యనఁగఁ
దోయధి వెడగ్రుంకి దోఁచు పురందరుకుంభసింధూరితకుంభ మనఁగఁ
గులిశాయుధునిపెద్దకొలువున నెత్తినదీపించుమాణిక్యదీప మనఁగఁ

గీ. గుముదినీరాగరసబద్ధగుళిక యనఁగఁ
గామినీరంజనౌషధకబళ మనఁగఁ
బొడవుపెంపున బింబంబు పొలుపుమిగులఁ
జంద్రుఁ డుదయించెఁ గాంతినిస్తంద్రుఁ డగుచు. 636

సీ. శ్రీకాంతసైదోడు రాకాంగనకు సొంపు కడలపెన్నిధి సుధాగరిమప్రోపు
చుక్కలగనికాఁడు జక్కవలకుబూచి మృదులలపూవు పాల్గడలిపట్టి
పలరాయనికి మామ వగజంబువాకట్టు తిమిరంపువెలిమందు దెసలవిందు
యోగులప్రాప్తి వియోగులమదికీడు కలువలజేఁడు సౌఖ్యములపొందు

గీ. వెన్నెలపులుగులకు పంట విరహిజనుల
గొంగ మలయానిలునకును గూర్మిసఖుడు
నిండిపొడిచెను దెసతూర్పుకొండమీద
సుందరాంగుడు సంపూర్ణచంద్రుడుండు. 637

సీ. మగనిలో సగమైనమగువ లీలార్ధమై దాల్చుకర్పూరతాటంక మనగ
దేవేంద్రుగారాబుదేవి ధమ్మిల్లంబుపై జేర్చుసేమంతిబంతి యనగ
రతిరాజు మన్నించురాణివాసపుగొమ్మ సవరించుముత్యాలజల్లి యనగ
బార్శ్వీదిశాంగనపాపటనెలపున సొబగొంది వెలయుచేర్చుక్క యనగ

గీ. గాసె పాలేటివిందు జక్కవలపొందు
నంబుజముసిగ్గు నమృతరసంబునిగ్గు
కాముకులడాక పచ్చవిల్కానిజోక
చంద్రికొజాలములసీమ చందమామ. 638

సీ. పూర్వదిగ్భామిని పెరుహూతునడుగులు గడుగ నెత్తినరత్నకలశ మనగ
గులమెల్ల బొత్తున గుడువ జకోరపాళికి నిడ్డపసిడిపళ్ళెర మనంగ
నమరులునిత్యంబుననలారగ ద్రావంగ బులియనియమృతంపు జెలమయనగ
..... 639

సీ. పన్నగాధిపుశయ్యపై తూర్పువెనుకగా నిలుచున్నహరినాభిజలజ మనగ
దనపుట్టినిల్లుగావున వేడ్క వనధిలో మునిగిలేచినసిరిమో మనంగ
విభులల్క లుడిగింప విరహిణీతతి కిచ్చుదర్పకునభయహస్తం బనంగ
బలవైరిసౌధాగ్రతలమున విలసిల్లుకనకోజ్వలామృతకలశ మనగ

గీ. బయలికొలుపున సురపతిపాలబట్టి
పొలయుమరుచేతిచిగురాకుపలక యనగ
శుభగవిలసితుడై జారచోరజనుల
హృదయభయకరుడమృతాంశుడుదయ మయ్యె. 640

సీ. నెలకొని యమృతంబు నిండారబోసినకొమరారురాజతకుంభ మనగ
జిరకాలసంభృతవిరహపాండుర మైనవరయామినీవధూవదన మనగ
బాలసముద్రంబుబాశి ద్రచ్చినసుధాగురుతరసారంపుగుప్ప యనగ
వలరాజు శృంగార మలవడ వీక్షింప నలరింపదగునిల్వుటద్ద మనగ

గీ. వెలయఁ గంతునియభిషేకపీఠిఁ ద్రిదశ
కాంతుఁ డెత్తినమోక్తికకలశ మనఁగ
జీవలోకమ్మ మిక్కిలి జెలఁగుచుండ
మిగులసభమునఁ జంద్రుండు వొగడనెగడె. 641

ఉ. చుక్కలరాణివాసములసోయగపుంజనుదోయిత్రెక్కునం
జిక్కనయైనయక్కు యదుసింహుఁడు బాణపరంపరాహతిన్
వ్రక్కలుసేయఁ గాఱురుధిరంబునఁ దోఁగుచు రేవెలుంగు గెం
పెక్కినచాయ లభ్యుదయ మేదియుఁ దాల్చె రణాంగణంబునన్. 642

శా. చోరవ్రాతగజాంకుశంబు నలినీకుంభస్మదేభంబు ది
వ్వారీమౌ క్తికదర్పణంబు రజనీకాంతామనోహారి వి
స్ఫారాఁభోధితరంగకారి గిరిజాపాణిశభాస్వజ్జటా
శ్రీరమ్యాభరణంబు చంద్రిఁ డుదయించెన్ సుప్రభాభాసియై. 643

— అనుచాంద్రము —

చ. జననము దుగ్ధవార్ధి సహజస్మృలు కల్పకకామధేనువుల్
తను వమృతంబుపెంజెలమ తానక మీశ్వరమౌళి వర్తనం
బనుపమ మిట్టిరాజునుదయంబున మో మలరింపలేమి య
వ్యసజముపాప మేమి యనువారము సర్వగుణాఢ్యుఁ డాతనిన్. 644

చ. దెసలను గొప్ప లొయ్య నతిదీర్ఘము లైనకరంబులన్ ప్రియం
బెసఁగఁగ నూది నిక్కి రజనీశ్వరుఁ డున్నతలీలఁ బేర్చి నా
కస మనుపేరిభూరుహము కాంతనిరంతరతారకాసమి
త్కుసుమచయంబు గోయుటకొకో యనఁ బ్రాకె సముత్సుకాకృతిన్. 645

ఉ. దెన్నెలవెల్లి పొల్కడలిప్రేఁకదనంబునఁ బేర్చి దిక్కులన్
మిన్నున ముంచి యందు రజనీకరబింబము కుండలీభవ
చ్ఛిన్నగతల్పకల్పనము భంగిఁ దనర్చెఁ బదంతరంబునన్
వెన్నునిభంగిఁ జూడ్కులకు వేడ్క యొనర్చెఁ గలంక మత్తఱిన్. 646

చ. వడిగొని తేకు లుప్పతిల వాలినకేసరమున్ దలిర్పఁ బు
ష్పాడి దల మెక్కి తేనియలు పొంగి తరంగలుఁగాఁజెలంగి పై
బడు నెలదేఁటిదాఁటులకుఁ బండువలై నవసౌరభంబు లు
గ్గడువుగ నుల్లసిల్లె మనుకైరవషండము నిండువెన్నెలన్. 647

చ. విరహాంతాపముం జెఱకువిల్తు ప్రతాపము వర్ధమానసా
గరములపెంపు రాత్రిపతిగర్వముసొంపు చకోరికాసము
త్కరమువిలాసముం గుసుమగంధవిలాసము నగ్గలించె నా
దరశశిదీప్తిజాలము సుధారసమూలము లీల వ్రాలినన్. 648

సీ. శిథిలకైరవదళశ్రేణినొక్కులుదీఱె శశికాంతపంజ్తుల జలములూఱె
గోరికాంతులతోఁజకోరికల్ రతిగేరె వారాశిగర్వంబు మేరమీఱెఁ
ద్రోపడి యిరులు పటాపంచలై పాఱెఁ దిఙ్ముఖంబులవింత తెలివిసేరెఁ
జక్రవాకపు లంబుజకుడుంగములు దూఱెఁ గామినీకాంతులకలఁక దేఱె

గీ. మదనుఁ డంబులు నూఱె హిమంబు పేరె
జడిసి విరహిణి వగఁగూరె జారచోర
దర్పములు జాఱె రవికరతాప మూఱెఁ
జూడఁజూడంగఁ దారకస్ఫురణ దాఱె. 649

చ. కుముదము నవ్వె నత్తటిఁ జకోరము గ్రొవ్వెఁ గరావరుద్ధమై
కమలిని స్రుక్కె వారినిధి గ్రక్కున నిక్కె సమస్తచంద్రకాం
తములు గరంగె మన్మథుఁ డుదగ్రతఁ బొంగె వియోగిబృందమా
నములు దలంగె నంచలమనంబు గలంగెఁ గ్రమక్రమంబునన్. 650

చ. కుముదవనాళికిన్ బిలుపు కోకములాటకు నిల్పు దిగ్వధూ
సమితికిఁ బూఁత మేఁత నవ శాబచకోరకరాజి కిందుకాం
తములకు ద్రావకం బగుచు దర్పకశాస్త్రనిరూపితౌషధ
క్రమమునఁ బండువెన్నెలలు గాసె ధరాస్థలి మోహనంబుగన్. 651

మ. కుముదంబుల్ వికసిల్ల నబ్జిజలముల్ ఘూర్ణిల్ల ఘోరాంధకా
రము భేదిల్ల దిశాప్రరంధ్రిముఖముల్ రంజిల్లఁ బాంథప్రతా
నము భీతిల్ల నలంత జక్కవలకుం వర్తిల్ల నేణాంకర
శ్మనులన్ నీరము లుప్పతిల్లఁ బొడిచెన్ జాఁబిల్లి పూర్వాద్రిపై. 652

చ. అమరులబోనవుట్టిక సహస్రమయూఖునిజోడుకోడె సం
తమసము వేఱువిత్తు కుముదంబులచక్కిలిగింత పుంశ్చలీ

సమితికిఁ జుక్కవాలు నపసారసలక్ష్మితొలంగుబావకో
కములకు గుండెఱల్లడము కైరవమిత్రుఁడు దోఁచెఁ దూర్పునన్. 653

సీ. ఆకాశనది యని యనిమిషాంగనలెల్ల వేడుకతో జలక్రీడ సలుపఁ
బాలమున్నీరనిపంకజనాభుండు ఫణిశయ్య గావించి పవ్వళింపఁ
బాదరసం బని మోదించి సిదులు మించి ఘటంబుల నించుకొనఁగ
నమృతంపుసో నని యఖిలామరశ్రేణి చెలఁగి పానంబులు సేయుచుండ

గీ. వెల్లివిరియుచు నుబ్బుచు విశదకాంతిఁ
బొదలుచును దివ్య మగుచును భూరిమహిమ
నఖిలజీపుల కానంద మతిశయిల్ల
నచ్చ వెన్నెల విమలమై పెచ్చు పెరిగె. 654

గీ. ఆతపంబునఁ బగలెల్ల నలఁత గూరి
గోక్కమీఱంగ నున్నచకోరసమితి
పగవొ సర్పియుఁ బేర్చునాతప మనంగ
నంబరంబునఁ బర్వెఁ జంద్రాతపంబు. 655

ఉ. నేలయు నింగియుం దిశలు నిండె నఖండితభాతిఁ జంద్రికా
జాలము దద్రసంబులుఁ బ్రసారితచంచుల నంచితస్థితిం
గ్రోలెఁ జకోరబృందములు క్రోలి ముదంబున సోలి సోలి లీ
లాలలితానుపక్తిఁ జవలం బొదలె న్మదలాలసాకృతిన్. 656

చ. సరసత నిండువెన్నెలలు చంచుపుటంబులఁ జించి చించి లోఁ
గురియువినూత్నచంద్రికలు కుత్తుకబంటికిఁ గ్రోలిక్రోలి పైఁ
దొరఁగెడుకౌముదీరసముతుంపురులన్ వెస దోఁగి తోఁగి పైఁ
బొరలుచు నీదుచున్ మునిఁగిపోవుచు నాడెఁ జకోరదంపతుల్. 657

చ. ఎఱుకలుదీఁటి కంధరముఁ బెత్తి మొగిం జరలాట మున్ను గాఁ
బఱచుచు శ్వేతవెన్నెలలు పారణ సేయుచు మించి చంచుల
న్నఱికినఁ దోన పుట్టుకిరణంపుఁగొనల్గొని మోముమోముతో
నిటియుచుఁ బేర్చి ప్రేయసుల కిచ్చుచు నాడె దివిం జకోరముల్. 658

చ. అలికల కెల్లవేఁగుగ బయల్వడు వెన్నెలవోసి దీర్చుచున్
దలఁ చగువెన్నెలం దిగిచిత్రావుచుఁ దెట్టువగట్టువెన్నెలం
గలచుచు చిక్కఁగాఁ గలిడుగట్టగ వెన్నెల గుజ్జుగీఱుచున్
తులఁగలి గొన్నవేపుకలతో విహరించెఁ జకోరదంపతుల్. 659

మ. కలయం జంద్రిక సోఁకఁ గర్ణికలు పొంకం బెక్క యంతంతకుం
గలికాగ్రంబులపట్టు వాసి నెరయం గావించెఁ దోరంపుటు
గ్గులపీడ స్వేదవీఁక వీఁగ వెరిరేకుల్ నాళముల్ డాయ లో
దళముల్ బింకము చూపఁగాఁ గలువరండం బొందెఁ గ్రొత్తావులన్. 660

చ. అవిరళతారకానిబిడహారము లోలి ధరించి చంద్రికా
ధవళవినూతనాంబరము దట్టముగాఁగ ముసుంగువెట్టికై
రవమధురస్మితం బమర రాత్రివిలాసిని యొప్పె శీతరు
క్ప్రివిమలరత్నదీపమునఁ బర్వు నజాండనికేతనంబునన్. 661

చ. కమలభవాండ మొప్పెఁ బటికంపుగళంతికభంగి నందులో
నమృతము నించినట్లమఁ నారయఁ జంద్రిక తారకాసమా
జము విలసిల్లె వాసనకుఁ జల్లినప్పువ్వులరీతి నిందుబిం
బము కమనీయ మయ్యె రుచిఁ బంబినము త్తెపుమూఁకుడో యనన్. 662

—— స్మరవిజృంభణము ——

సీ. తిలకంబు కస్తూరి దీర్చితి మప్పుడ యలవడఁ గర్పూర మైన దిప్పుడు
గట్టిగాఁ గెంబట్టుపుట్టముల్ గట్టితి మప్పుడు వెలిపట్ట యైన దిప్పుడు
పెనుపొంద నీలంపుపేరులు వైచితి మప్పుడు హారంబు లైన విప్పుడు
కొలఁదిగా నూతనకుంకుమం బలఁదితి మప్పుడు చందన మైన దిప్పుడు

గీ. వేగఁ జనుదెంచి చూడు మీవిస్మయంబు
లనుచు బోంట్లను జీరుదు రంత నంత
నొప్పువేడుక వెన్నెలగుప్పలాడు
చుండి పురికన్నియలు వేడ్క మెండుకొనఁగ. 663

సీ. సౌధజాలకములు సాధించి చొచ్చి రాజాంగనాగారముల్ లొంగిచూచి
చిగురాకుఁబోఁడులచిఱునవ్వు దొలఁకాడు నిద్దంపుఁజెక్కళ్ళ నీడఁజూచి

చంచలాక్షులగుబ్బచనుదోయిమీఁదికట్టాఁడిము త్తెపుఁబేరు లంటిచూచి
రాజీవముఖులకర్ణవఁసనీలారవిందకోరకముల విప్పిచూచి

గీ. యేచి చకచక వెదచల్లునిందుకిరణ
జాలమాలాపరంగము లోలి డాయ
విరహిలోకంబు పూఁబాన్పుశరణు జొచ్చెఁ
బ్రళయ ముప్పొంగ సొరకాయ వట్టినట్లు. 664

మ. పరఁగించెం జెమటల్ వియోగులపయిన్ భామాముఖాబ్జంబులన్
విరియించెన్ స్మరసూర్యకాంతశిఖి నుద్వేలంబు గావించెఁ జె
చ్చెరఁ జాకోరకతృష్ణ గూర్చెఁ బగటిం జేయించెఁ జక్రద్వయం
బొరిమం గూడఁగఁ బర్వె వెన్నెల స్మరోద్యోగంబు చిత్రం బిలన్.

క. ఆసమయంబున వెన్నెల బాసటమునఁ దోఁచి తోఁచి పాంథులమీఁదన్
ఏసె మనోభవుఁడెంతయు గాసిలి యెలతేఁటిపెక్కగులశరంబుల్. 665

క. జారపతికడకు వెన్నెల నారఁగ సితపుష్పలేపనాంబరయుతయై
మారుఁడమృతాంకురుచిఁ బొయి గారంబునఁ బోసినడపుగతి నో ర్తరిగెన్.666

ఉ. రోయిడఁ బంచువారు దగ రోసి లతాంగులఁ జూచి మెచ్చుచున్
రోయిడువారు నగ్గలపురో యిడ లంజల నప్పురంబులో
రోయుచు వచ్చువారు గని రో యుచిఁబంబుగ నిచ్చి క్రమ్మఱం
బోయెడువారు రో యిడఁగఁ బొల్తులఁ గానఁగ రోయువారలున్. 667

చ. పలుచనిపూఁతలున్ మెఱుఁగుఁబండులు నున్ననికోరకొప్పులున్
పలుకులతీపుఁ జెన్నుఁ బొరిపొచ్చెము బొచ్చము కాఁగ మాయలన్
లలనలఁ దేర్పఁ జూచి మగలంజియలం గని వారిపొంచ పో
వలవదు రొక్కఁ మీఁగలుగువాఁడె మనోజుఁడు కూలియాలికిన్. 668

వ. అప్పుడు విటవిటీకుట్టనీసంభాషణములు వివిధవీథీకుహరాంతరాళంబులఁ
జెలంగె నెట్లనిన. 669

చ. ఎఱుఁగక చేసె నబ్జముఖి యీవిధి సైఁపఁగదయ్య కాంతనీ
కెఱుఁగియు నీదుపాదముల కిందిరఁ దాఁచినయట్ల త్రోచి పో

మఱుఁగగఁ జేసిత య్యదయమన్మథవహ్నిఁ బురాకృతంబ యి
త్తెఱఁగునఁ బట్టె శీతకరదీధితు లెట్లెలపించెఁ జూచితే. 670

ఆ. భాగ్యవతులు మున్నుఁ బ్రాణేశ్వరునిఁ జూచి వడఁకువారు నూర్పు విడుచువారుఁ
బులక లొత్తువారుఁ బోలంగ ననుఁబోటి తన్నుమఱచునదియుఁ దడవఁగలదె.

చ. ఎడపక చిత్తసంభవునియేయుసితాస్త్రము లుచ్చిపోవ నీ
నెడ నెలకొన్ననాదుహృదయేశ్వరుఁ డాఁకునొ యంచు నే భరం
పడి పడి కాంచ నట్టె నని వాలితి నీమెయిగంట్లు చూచి సి
గ్గిడియెద దోసవోలెఁ జిరిఁగెన్ మరుఁ డింకిట నేమి సేసెడున్. 672

శా. భ్రూర్విలాస్యం బిధరోష్ఠకంపము ముఖాంభోజాతసౌరభ్యమా
లోలాలోకనవక్త్ర మొక్కొకఁడ చాలున్ నొంప నీయల్క వోఁ
గా లీలావతి దీనిపై మగుడ నీకన్నీరు లింకేల న
న్నేలా యెల్లక పుష్పబాణునకుఁ బట్టీఁజూచితే నిర్దయా. 673

ఉ. వాలిక లంబుజాక్షములు వంకలు భ్రూలత లంద డెందముల్
సాలఁగ నున్పు లంద వలిసన్నులు సిక్కనిరాలు సూడఁగా
బాలస మంద చిత్తరతిఁ బ్రౌఢలు గావున నొక్కభంగిఁ బొం
చాలునకైనఁ గాంతలనిజం బిది యిట్టిది నాఁగఁజాలునే. 674

క. చంచలయై మెఱపు విభ్రమచుంచువె మాహేంద్రజాలచూళిక తరఁగల్
చంచద్భంగములే యహి యెంచఁగ జిహ్మగమె యింతయింతి యనంగన్.

ఉ. మూఁడుముడుల్ సడల్చి బొమముళ్ళ కదర్పనిమీలితాక్షులన్
వేఁడఁగనిచ్చుఁ జూడ్కులవిత్రము లల్ల వడంకనిచ్చుఁ గ్రొ
వ్వాఁడిమిఁ గొన్నదేహతరవారి గళోద్గతమన్మనధ్వనుల్
పోఁడిగఁ దెచ్చుఁ దర్జనలు భూరిఫలప్రద మంగనారుషల్. 676

క. వెలయఁగ సుజనులమనమును వెలయాండ్రురజవ్వనంబు వెన్నెలతెఱపున్
జలిగాలితనుపు నిర్ఝర జలములతెలి వెల్ల సర్వసామాన్యంబుల్. 677

వ. అనుచుండితొక్కెడ.

చ. అలరులపాన్పులం దలిరుటాకుల సెజ్జల హర్మ్యవేదికా
తలములఁ దీవెయిండ్ల సికతాశయనంబుల మున్ విరక్తిమై
నలకురువిందకందువల నప్పటికప్పటి కింపువెంపుకో
ర్కులఁ దనియాక పెట్టివడ వేడుక నాడిరి పౌరదంపతుల్. 678

క. హిమకిరణకిరణజైత్రా స్త్రములన్ దీనాంగలను దర్జించుచు మా
నమదమథనక్రియారం భము చూపె ననంగవిజయిభ్రమరాతిచేన్. 679

క. మదిరారసంబు గ్రోలిన సుదతులకంటెను శశాంకజ్యోత్స్నాంబుధిలో
వదలైనసతులకంటెను సుదయించెడుజవ్వనంబ యుత్కృం బయ్యెన్. 680

క. మదిరారసంబొ యౌవన మదమో చంద్రాతపంబొ మగలకు నావే
శదశఁ బొరయించె నొండొరుఁ బ్రిదులనికౌఁగిళ్ళఁ గొప్పుబిగిపిడికిళ్ళన్. 681

వ. అత్తఱి.

ఉ. వారణరాజయానకును వారము గుంతలమధ్యవీథిసిం
దూరము దూర మయ్యె మగతుమ్మెదప్రోడలు గోడగించుయుం
కారము కార మయ్యెఁ జెలికత్తియలం బలికించువాక్యసం
భారముభారమయ్యె మదిఁ బర్వినమూకనకామవిక్రియన్. 682

చ. విరులు శరంబు లయ్యె చలివెన్నెల యొట్టినమంట యయ్యె నుం
గరువలి వజ్ర మయ్యెఁ జెలికత్తియ యొప్పని దయ్యె హస్తపం
జరమునఁ బూనిపెంచుకుకళాబకము న్బగచాటుచయ్యె న
త్తరుణికిఁ బంచబాణుఁ డనుదైవము దాఁ బ్రతికూల మౌటచేన్. 683

చ. పులకకదంబము ల్మినిచె పుల్లముఖాబ్జవిలాససంపద
ల్లొలఁగె మరాళికాగతులు దూరములయ్యె శ్రమాంబుపూరము
ల్వెలివిరియంగఁ జొచ్చెఁ బుర మిచ్చి నటింపఁగ నెమ్మి గోరిక
న్నొలఁతుకయందు మన్మథుఁడు పూర్ణముగా శరవృష్టిఁ జూపఁగన్. 684

సీ. అలరుటేకులయలుఁగులు మీఁదఁ గురియుచోఁ జేలకొంగు ముసుంగు చేసిచేసి
చిల్కపల్కలు గాఁడి జీవంబు లెడలుచో నంగుళంబుల వీను లానియాని

యడుగులఁ బుప్పొడు లంటి చుట్టుచుచో నుస్సురు మని పెచ్చ నూర్చియూర్చి
కమ్మఁదెమ్మెరలు పై గలయంగ సోఁకుచో వల్లరియునుబోలె వడఁకివడఁకి

గీ. సాహసమె తోడుగాఁగ నచ్చపలనయన
మందిరారామవాటికామధ్యవీథి
దటిసి చని యొక్కపుష్పలతాగృహమున
ధవళకరకాంతశయ్యపైఁ దనుపు పైచి. 685

ఉ. లేనిప్రియుండుఁ గన్గొనఁగలేనివిలాసము విన్నవింపఁగా
లేనిప్రియంబుఁబై కొనఁగలేనికడంకలుఁ గౌఁగిలింపఁగా
లేనిముదంబుఁ జేకొనఁగలేనిరతు ల్మదిఁబట్టుకొల్పఁగా
లేనిసుఖంబుఁ దాల్మిఁ గబళింపఁగ సింధురయాన దీనయై. 686

ఉ. తూలినమోముచెల్వుఁ బయి దూఁకొను ఘర్మజలంబుపెల్లువం
దేలినమేను నెమ్మనము త్రిక్కులఁజిక్కులఁ జేసి వెల్వడం
దోలినతాల్మి వల్లభుఁడు దోఁచినరిత్తకు రిత్త కౌఁగిటన్
సోలినచందముం గలయఁజూచి వయస్యలు భీతచిత్తలై. 687

ఉ. ఇచ్చ హితాహితంబు గణియింపనిగోలవుగానఁ గానకున్
వచ్చితిగాక యోషధికవర్గమునొంటిఁ జరింపనిచ్చునే
యిచ్చటి యన్యపుష్పచయ మిచ్చటిమత్తమధువ్రతవ్రజం
బిచ్చటిపల్లవోత్కరము లిచ్చటిపాంసులపంకజాతముల్. 688

క. చత్తటిలువారినందఱి నత్తజీ మఱుపడఁగ నిలిపి యబ్బాలి కదా
నత్తన్విఁ దెలిపి కౌఁగిట నొత్తి కురు ల్నిమిరి యుల్ల మూఱడిలంగన్. 689

ఉ. మచ్చికగల్గునెచ్చెలులమర్మమెఱింగి లతాంగి యొంటి నీ
విచ్చటికెట్లు వచ్చితివి యీవసవాటిక దాదిప్రక్క యే
పచ్చనివింటిజోదు తగుబందుగుఁడే మఱిచిల్కలేమి నీ
నచ్చినతోడఁబుట్టుగులె నాయము దప్పుగదమ్మ యియ్యెడన్. 690

చ. హిమకరుఁ డంకకాఁడు మధు వెప్పుడు జాతివిరోధి రాజకీ
రము ప్రతిపక్షి తెమ్మెరలు ప్రాణము దాయలు కాచియుండుఁ జూ

తము గడుఁజూడఁజాలఁ దలదప్పకుఁ డింతయెఱింగియుం జెలీ
మము సభులం దొఱంగి రిపుమధ్యము మీవన మొంటిఁ జొత్తురే. 691

వ. అనుడు.

ఉ. ఏయఁ దొడంగెఁ గంతుఁ డెదయీక శరంబుల వేఁడివెన్నెలల్
గాయఁ దొడంగెఁ జందురుఁడు గర్ణపుటంబులు వీర్ఁలఁ గోయిలల్
గూయఁదొడంగె వల్లభులఁ గోరెడుకన్నెల కెల్లనిట్టిదే
నాయమొ లేక దైవ మిది నాకు ఘటించెనొ నేఁడునెచ్చెలీ. 692

క. సోలుచుఁ జెలి కెదురాడక తూలుచుఁ దనదండ సున్నతొయ్యలిమేనం
వ్రాలుచుఁ జింతాజలధిం దేలుచుఁ గనుగవయు మూసి తెలియక యున్నన్.

— మదనపూజ —

క. గుసగుసలఁ బోయివలపుల కిసమసలనిడెలిసి రసికకిసలయపాణుల్
బిసకిసలకుసుమరసములు వెసమసలక తెచ్చి శిరవిధిలాలసులై. 694

క. పన్నీటం జలకంబు లార్చి చలువల్ పైఁగట్టఁగా నిచ్చి మే
సన్నిండారఁగఁ జందనం బలఁది విన్నాణంబుగాఁ గప్పురా
న న్నామం బిడి క్రుమ్మడిన్ విరులదండల్ నిల్పి హారావళుల్
చన్నుంగ్రేవల దార్చి రప్పుడు చెలుల్ చంద్రాస్యకున్ నేర్పునన్. 695

ఉ. ఈరపుమోకమావిఁగమి యిక్కువ గొజ్జెఁగలందు జాఱుప
న్నీరులయేఁట నయ్యనఁటినిట్టలపైఁ బొరలాడి రాలుక
ర్పూరపుటీవి చెంగలువపువ్వులు గప్పినచప్పరంబులో
సారపుఁదమ్మిపుప్పొడులశయ్యకుఁ గన్నియఁ దెచ్చి నెచ్చెలుల్. 696

ఉ. సంపెఁగతేనె చిల్క ముసు జాదినపుప్పొడిదుమ్మడంచి బల్
సొంపులపూలచప్పరము లోపలికప్పుదిన్నెయందు చొ
క్కంపుమెఱుంగులేఁదలిరుగదియఁ గేదఁగిరేకుమీఁద రా
ణింపఁగ మన్మథున్ రతిని నీరజనేత్రులు వ్రాసి చెంగటన్. 697

వ. హారపటీర కర్పూర పన్నీర పల్లవ హల్లకాది శిశిరద్రవ్యంబులు గొనివచ్చి విరహాధిదైవతంబగు భావభవునాకారంబుప్రతిష్ఠించి యారాధించి యతని నుద్దేశించి. 698

ఉ. పత్రము పుష్పమున్ ఫలము భక్తి నొసంగెడువార మింతె యీ
మాత్రమునం బ్రసన్నులయి మానినిఁ గన్గొనుఁడయ్య మీక్కృపా
పాత్రముగాఁగ నంచుఁ దగుభంగిఁ బికంబులఁ దేంట్లఁ జిల్కలం
బత్రముపుష్పమున్ఫల ముపాయన మిచ్చి భజించి యచ్చెలుల్. 699

గీ. వనజముఖు లంత మరున కావాహనాది
పూజ లొనరించి పలికిరింపులు ఘటింప
సరసమాకందనవయురీచారురీతి
శాలవాచాలమాధురీసాధురీతి. 700

చ. సరసిజబాణ నిన్గడవఁ జక్కనిదైవము గాన మన్యథా
శరణ మెఱుంగ మిందులకు సాక్షివ నీవ మదీయభావమం
దిరుండవు నీమనం బెఱుఁగదే జగదేకపరాక్రమక్రియా
పరతఁ దొఱంగి నీదయకుఁ బాత్రము సేయుము మావధూజనిన్. 701

క. విరివింటివాఁడవు గదా శరణాగతు లైనపాంథజనులను రక్షిం
తురుగా కిటుల నుపేక్షిం తుఁ పైకము గూడబెట్టదొడఁగుదు మదనా. 702

సీ. బోటిమధువ్రతంబులకు దండమువెట్టి మకరంద మధుబిందమునఁ జిలికి
చెలిగంధవహున కంజలిసేసి నెత్తావిపూవుగుత్తు లురోజమున నమర్చి
నాళీబిసాహారపాళికిఁ బ్రణమిల్లి నవమ్యణాళములు బాహువుల గూర్చి
సకికెందలిరుదిండులకు వందన మొసర్చి చిగురుటాకులు పాదయుగళిఁ జేర్చి

గీ. సరగ నిటు లందఱు మహాప్రసాద మనుచుఁ
బంచసాయక దేవతాబలమునెల్ల
వేఁడుకొని లగినటు గావించి రపుడు
చంచలాక్షికి శిరోపచారవిధులు. 703

ఉ. గిల్లియ గోరఁ దీర్పుపనికి న్మఱిగొడ్డలి యొల్లకే కదా
బల్లిద మైనసాధనముఁ బట్టక మన్మథ! నీవు లోకమున్
డెల్లమిగా జయించితివి తియ్యనివింటను గమ్మఁదూపులం
జల్లనిమంత్రిచే క్రుతిరసాయన మయ్యెడుతేంట్లయార్పులన్. 704

సీ. నీవిక్రమక్రీడ నిజహృదయంగమంబై మెచ్చుశ్రీధరుం డనుఁగుఁదండ్రి
నీయాజ్ఞ కొండననేరక ముద్రితవదనుఁడై వర్తించు వాగ్వరుండు
నీతూపు కోర్వక నిటలాక్షుఁ డుమతనూఫలకంబుచాటునఁ బాయ డెపుఁడు
నీబిరుదో క్తిచిహ్నితజయజంగమ స్తంభమైయున్నాఁడుజంభవైరి

గీ. యింకఁ దక్కినబడుగుల నెన్ననేల
యిట్టినీ విట్లు పసిబాల నేఁచుఁబెట్లు
పర్వతం బెత్తుకేలన బంతియెత్తి
కడిమి నెఱపంగఁజూచితే కాయజన్మ. 705

సీ. స్వర్ణకుంభములకు వర్ణలేపనముగఁ జన్నులఁ గుంకుమం బలఁదియలఁది
వెడవిల్తునలుఁగులు దొడయుటగాఁ గన్ను లెడపక పన్నిటఁ దుడిచితుడిచి
లేఁతతుమ్మెదలకు మేఁతగా విరదమ్మిపుప్పొడిఁ గురులపైఁ బోసిపోసి
యనుఁగుజుట్టములతో నాలింగనంబుగాఁ బదకరంబులఁ జిగు ళ్లదిమియదిమి

గీ. కప్పురంబ్రధూళి మేనిపైఁ గుప్పికుప్పి
విపులకదళీదళంబుల వీచివీచి
విరహపరితాపవతి యైనవెలఁది కపుడు
చెలులు శిశిరోపచారము ల్సేయఁజేయ. 706

మ. పటికి న్నార్చినలీలఁ జందనము పైఁబైఁ బూయ నంగారక
చ్ఛటలం గాఁచుతెఱంగునం జిగురుసెజ్జం బొర్లఁగా నప్పట
ప్పటికిం జేఁగ నిచ్చిన ట్లొడలిపైఁ బన్నీరు చల్లంగ ను
ల్కట మయ్యెం బెనుఁగాఁక బంగరుసలాకం బోలునబ్బాలకున్. 707

— ఉపాలంభము —

సీ. ముద్దియయెడఁగల్గుమోహంబు మటచితే కారించెదేల రాకాశశాంక
మగువ నీకిచ్చినమాటపట్టెఱుఁగ వేయించుక కృపసేయవేల చిలుక
కోమలాంగికి నరగుత్తుకయై యుంచి కలకంఠమా కనికరము లేదె
చెలిమోముఁదమ్మిదావులు గ్రోలుచుండియు గుడిచినింటికిఁ గీడు గొలుపఁదగునె

ఆ. వాలమెల్ల పగలుగా వచ్చె నదె మీకు
గొమ్మనేఁచఁదగునె కోకయుగమ
రమణికీవె నంతరంగమైయుండియు
మలయవయ్య యిట్లు మలయపవన. 708

ఉ. పైకొని వచ్చెదేల నినుఁ బాము దినం జలిగాలి : ప్రార్థనం
గైకొన వేల చంద్ర ! నిను గామడువన్ మెలఁపేది ప్రేలె దో
కోకిల ! యేటికిట్లు నినుఁ గొర్తఁబిడం దరలాక్షి సేయు నీ
పాకము దప్పవేల నిను భస్మముగా వలరాజ యిత్తఱిన్. 709

తే. తలఁప దోషాకరుండఁటే ఁగినప్రాపు
సహచరుఁడు జాతిమాలినచైత్రుఁ డట్టె
యెప్పుడును నీవు నీయెడ లెఱుఁగ వింక
మదన ! మటియేమి చెప్ప నీమధుపగుణము. 710

ఉ. నిప్పులకుప్ప మింట నదె నెచ్చెలి కాదది చంద్రబింబ మో
యప్ప యదేల మీఁదఁ బొగయంగన కాదది పైకళంకపుం
గప్పు తపింపఁజేయునఁటె కల్వలతేఁ డతఁడేల సేయు నీ
మిప్పిరిగొన్నతాప మది మోహము నొందకువే తలోదరీ ! 711

తే. పథికసంహారనిజపాపఫలమువలన
దినదినక్షయమువలనఁ గడతేఱి పోయి
విరహిజనపాపఫలమున వీఁడు మరల
ననుదినంబున కభ్యుదయంబుఁ బొందు. 712

తే. హాలహలమునకంటె నీయమృతకరుఁడు
దుస్సహుం డనుదృఢబుద్ధి దోఁచె నాకు
మృడుఁడు హాలాహలము దక్కఁ ద్రింగెఁగాని
వీనిద్రింగియు రాహువు వెడలఁగ్రాయు. 713

క. నిజమెఱుఁగలేదు లోకము నిజగురుతల్పగుని యామినీపతి వీనిన్
ద్విజరా జనుచును బేరొక్కఁను గజగామిని నేతిబీఱకాయంబోలెన్. 714

సీ. పుట్టంద్రు గొందఱు పుట్టయే మఱి వృద్ధిఁబొందకుండఁగ హానిపుట్టవలదె
వటమంద్రు గొందఱు వటమేని యూడలువాటి మండలమెల్లఁ బ్రబలవలదె
మృగమంద్రు గొందఱు మృగమేని దిగనీక మృదుకరాంకురములు మేయవలదె
శశమంద్రు గొందఱు శశమేని దేవతాషధికుల కీరవు మార్పంగవలదె

గీ. వీనిలో నొక్కఁ డెట్టియే నైన నంక
ముండియును జెడకున్నవాఁ డువిద వీఁడు
ధర్మపరుహేతువునఁ గీడు దాఁకుఁగాని
పాపపరుఁ దాఁక దనియెడుపలుకు నిజము. 715

సీ. వలరాచ మును మానితొటలోఁ బుట్టితే కరుణలే కీముగ్ధఁ గడఁగి యేయఁ
దుహినాంశ యింతులతోఁబుట్టవే యిట్టిశీతము వాటించి చెలువ నొంపఁ
గోయిల మింటిపైనే యుట్టి పడితివే దయమాలి కూసి యాతరుణి నొంపఁ
జిలుక యెన్నఁడును నింతులమోము చూడవే పరుసముల్ పలికి యీబాల నొంపఁ

ఆ. ననుచు సఖులు రాజతనయకు శిరోప
చారవిధులు చేసి చాల రోసి
యేయుమదనుఁ గాయునిందుఁ గూయుపికంబు
బలుకుచిలుకఁ బరి పలికి రంత. 716

మ. చిలుకా పల్కకుమీ లతాంతశరుఁడా చెల్వం గృపం జూడుమీ
యలులారా మొరపఁబు దక్కఁ నిలుఁడీ యాలోలమందానిలా
కలయం బాఱకుమీ పికప్రకరమా కంఠధ్వనుల్ నల్దెసం
జెలఁగం గూయకతక్కఁ మీ యనుచు రాజీవాస్య లుద్భాష్పలై. 717

ఉ. కూయుట మానరయ్య మగకోయిలలార మొరాలకింపవే
కాయుట దక్కఁ చంద్ర చిలుకా పలుకాఁగి యొకింత నిల్వుమీ
మోర్తియకు మోమధుప్రజమ ప్రొక్కఁద మెప్పుడు నీకు భక్తిమై
నేయక కాయవేల దయ నిక్షుశరాసన పుష్పకోమలిన్. 718

ఉ. పాఱెడుకన్ననీ రుడుగఁబాఱెడునిస్వసనంబు వెల్వెలం
బాఱెడునాననంబు గరుపాఱెడునంగము తట్టుముల్పయిం
బాఱెడుకోర్కఁ లేఁచి పయిఁబాఱెడుకాయజువహ్ని యింక నే
యూఱట నిల్చి జీవమని యుగ్మలిఁ జూచి సఖుల్ భయంబునన్. 719

చ. అక్కటయేదువత్తివి గదమ్మ దురంతవిషాదవేదనం
బొక్కెడవచ్చుపాదములఁ బుప్పొడి యెత్తుచుఁ జందనంబు నీ
రక్కున మోమునం గలయ నల్కచు గోమలి మాయకాముఁడన్
తెక్కలికానిబారిఁ బడితే యని కుత్తుక నంటిచూచుచున్. 720

సీ. చనుదోయిఁ బొందిన జలజపత్రంబులు రవరవ రజములై రాలిపోయెఁ
గర్ణావతంసంబుకలువలు కన్నీళ్ల నురిసి తేకులపట్లు మురిసిపడియె
నుఁముగంధంబు చిట్టుడుకువట్టినఁ బొంగి యందు దుమారమై యావు లెగసె
హారవల్లికలుగా నమరించిన మృణాలకిసలయంబులు పచ్చిగిజ్జడయ్యె

గీ. జిగిదలిర్చినక్రొమ్మావి చిగురుఁబఱుఁపు
పెట్టుపెట్టినచందాన నట్టకట్టె
నగ్ని కొఱ్యాహుతులు వోసినట్టివయ్యె
సకియవిరహానలమునకు శైత్యవిధులు. 722

గీ. కొమ్మవిరహాగ్ని వేవనకొలఁది యెద్ది పదతలంబున నిగిడించు ప్రసవరజము
మంగలంబున వేఁచినమాడ్కిఁ దెరలెఁ బెకుసఖులకు నటచేతఁబొక్కులెగసె

ఉ. అంగనగుబ్బచన్నెఱుఁగుటద్దపుఁగాఁక పసిండికుండలం
బొంగఁ దొడంగెఁ జొబ్బిలగఁ బూసినగందపుఁదాపవహ్ని సం
పంగకటారిపీరునకు పాలును బియ్యము లేక పొంగలో
పొంగ లటంచు నయ్యలరుఁబోఁడులు సారెకు గేలిసేయఁగన్. 723

క. ఎంతెంత శిశిరకృత్యం బంతంతయ విరహవహ్ని యధికము గాఁగం
గాంత తనచెలుల చిత్త క్లాంతియుఁ బడుపాటుఁ జూచికన్నీరొలుకన్. 724

మ. విసరంజూడకుఁడమ్మ పూవుసురటు ల్విశ్రాంతమూలంబుగా
నసువుల్వోవుఁ దదంచరాంతరనితాంతా మోదహేలాలతాం
తసమాక్రాంతకృతాంచరూపపవమానప్రేంఖణప్రక్రియా
వనజోదంచితచారుసౌరభరసవ్యాలోలరోలంబముల్. 725

చ. మూఁకలు గట్టి మన్మథునిమూలబలంబులఁ జుట్టుముట్టి య
ట్లాఁకలఁ బెట్టి నొంప వగ నందెడినా కది గోరుచుట్టుపై

రోఁకటిపోటు చూపుచు సరోరుహలోచనలార తూర్పునన్
బ్రాఁకెడు జూడరమ్మ సితభానుమహోష్ణమరీచిమాలికల్. 726

ఉ. క్రొన్ననవిల్తుబాఁ బడి గుందుచు నోర్వఁగఁ జాలకున్నయే
గ్రన్నన జాజిక్రొవ్విరులకత్తులపైఁ బడఁ జావుదప్పు నీ
వెన్నెలమంట సొత్తు నరవిందదళాయతనేత్రలార ! మీ
మన్ననలెల్లఁబోఁదలఁచి మక్కువ న న్నొఁక మర్వకుండుఁడీ. 727

ఉ. ఎప్పుడుఁ బ్రాచియంద యుదయించెడుచల్లనిచందమామ నే
డిప్పుడు చొప్పుదప్పి యెదయెట్టనిమంటలు మింటనంటె నో
యప్ప మహోగ్రవేష మదె యల్లదె చూడుఁడు తూర్పుకొండపై
నిప్పుల గుప్ప దోఁచెఁ బయి నెక్కొనియున్నవి ధూమరేఖలున్. 728

ఉ. ఉల్లముతాల్మిపొత్తు మన మొల్లదె చల్లదు గాక నాయెడన్
బల్లిదుఁడైన కంతునకు బాసటయై చనునిల్చిరోహిణీ
వల్లభుఁ డేమి చెప్పుఁ బగవారికి దైవము చుట్ట మయ్యె నీ
వెల్లలు చూడరమ్మ యిదె వెన్నెల మిన్నులమీఁదఁ బ్రాకెడున్. 729

చ. మనముసఁ బొంగి రేపు మునుమాపును డాయుచు రామ రామ ర
మ్మని చదివింప నాకె ఁమయాగ్రహభాషలు చూపి చూపి యేఁ
ప నని తొడంగె నింఁయును బాములకూనలఁ బాలువోసి పెం
చినకథ వచ్చె నీకలికిచిల్కలఁ బ్రోచుటలెల్ల కోమలీ. 730

ఉ. కూయఁగనిమ్ము కోయలలఁ గోపము దీరఁగఁ బువ్వుఁదూపు లి
ట్టేయఁగనిమ్ము మన్మథుని నీయెడదూఱఁగ నీకు నేఁటికిన్
బ్రాయఁగనిమ్ము తుమ్మెదలఁగ్రూరతమై నను నేఁచుకొల్లఁ దా
రీయుదయించువెన్నెల పయింబడునంతకుఁ గాదె కోమలీ. 731

సీ. విరహులపైఁ జల్ల విషపుఁజూర్ణము నించిపట్టినదంతంపుబరిణయనఁగఁ
దెప్పించి పాంథులఁ దెగటార్ప శశికాంతశిల ఘటించినవధ్య శిలయ పోలెఁ
గాంతాపరాధులఁ గౌముదిం దొడికింపఁ బెట్టిన పటికంబు బిందె యనఁగ
వెసవియోగులఁ దెగ్రవేయఁ బుల్గడిగించి నిలిపిన గంధ్రగొడ్డలియనంగ

గీ. ముదురువెన్నెల గిన్నెల ముంచవచ్చు
కరణి నుత్పల్ల కాశనీకాశమగుచు
దెల్ల వాటి మధ్యందినాదిత్యు డనగ
దనరు శశిజూచె నబ్జలోచనభయమున. 732

క. పుడమిజనంబులు వెన్నెల వడవడు ననుమాట నిక్కువంబై యుండన్
ఉడురాజదీధితుల దిరుగుడువడి తపియించి పలికె గోమలి యెంతన్. 733

సీ తనరశ్మినొల్లక తనవారిలో మను తమ్ములఁ జెఱచు పాతకుఁడు వీఁడె
చదువంగఁ బోయి యాచార్యుని కులభామ కడుపుచేసిన దోసకారి వీఁడె
హరిణాంక మనుపేర నపసహం బగు నల్ల గుట్టువట్టిన చెడుగొట్టువీఁడె
పదునైదు దినముల బ్రతుకుకై సరివాని దిననాథు నాసించు తిరిప వీఁడె

గీ. తనదుకాంతకుఁ గాఁగఁ గాతరత నొంది
విరులబోరియలడాఁగిన విరహిజన్మఁ
జొప్పుఁబడి పట్టుకొనిచుఱచూళ్ళుచూఁడఁ
గుసుమబాణుండు తెచ్చినకొఱవి వీఁడె. 734

క. విషధియట జననభూమియు విషధరమౌళియట దనకు విడిదియును మహా
విషమతరహాలహలదు ర్విషమట తోఁబుట్టు వితఁడు విషమగు టరుదే. 735

సీ. తనకు బాడబమహాదహనసంతతఘోరమకరాకరంబు జన్మస్థలంబు
తనసహోదరులు కాదంబరీనామహాలామహాభీలహాలాహలములు
తనశరీరముఁ బోర్చుకొనుట తీవ్రకఠోరహరిదశ్వకిరణభిక్షాటనమునఁ
దనకు సంతతపాంథజనహర్త పాపిష్ఠి యంగహీనుఁడు కూర్మసంగడీఁడు

గీ. పద్మినికిఁగీడొనర్చెడు పాపజాతి
చక్రివాకవియోగాగ్ని సామిధేను
విరహిజనములపాలింటి వేరువిత్తు
దురితములకేల వాయోడుఁ దుహినకరుఁడు. 736

సీ. భద్రకాళీభర్త పదతలాహతి బల్లి పరవోలె నవ మారభ్రామడఁయ్యె
దక్షకోపజమైన యాక్షయవ్యాధి నిర్జీవిగ నాశిలఁజేయదయ్యె

నమృత మంతయుఁద్రావి యంకసారంగంబు బింబమెల్లనునిండఁబెరుఁగదయ్యె
నాచార్యుఁ డనక భార్యకుఁ దప్పినప్పుడు పొడవఱి నీఱంకుఁ బొడువడయ్యెఁ

గీ. బ్రథమకళయారగించుడుఁ బావకుండు
మీఁగడయుఁబోలెఁగడిచేసిమ్రింగఁడయ్యె
నేల యిటు సేయుఁ బాంథులఫాలవీథి
వసజగర్భుండు వ్రాసినవ్రాఁతఫలము. 737

మ. జనసంబొందితి దుగ్ధవారినిధి నాసర్వేశుజూటంబుపైఁ
జనులేప్రొద్దు బ్రశంససేయ సవతంసంబైతి నీప్రాభవం
బునకుం బాంధజనాపకారియగు నాపూవిల్తునింగూడి వా
రనిదుష్కృతిగఁ దిట్టునంబడకు చంద్రా : రోహిణీవల్లభా : 738

గీ. మతివిహీనవ మున్నన్నమాటలెల్ల
యెగ్గువెట్టక నన్ను మన్నింపుమనుచు
కన్నె వెన్నెలవేలుపు కడు నుతించి
తన్ననలయించుకంతుని దలఁచి పలికె. 739

పీ. వావిఁ దప్పిఁచితి వనజానునియంతవానికిఁ గూఁతురువలపుఁగఱపి
దోషంబుగట్టి తిందునియంతవానికిఁ బరకళత్రంబుపై మరులుగొలిపి
బలుగోడిఁజేసితి పాకశాసనునంతవాని నహల్యకై వాసి చెఱచి
నెరసుపెట్టితి పరాశరులంతవాని నట్టేటఁ బామరకన్యగాటువఱపి

గీ. నీప్రతాపంబు లెన్ని యెన్నికకు లేవు
తొడిఁబడితి నాఁటదాన నీతోయమునను
నన్నుమన్నింపు రాజేంద్రునకు ఘటింపు
మయ్యవెఱతును మదన : జోహారునీకు. 740

సీ. పాఁపకన్నెలు మేఁతపట్టి పోవిడుచుచో వెసగాడ్పు తెక్కలువిఱిగెనేని
గలకమామిడిపండ్లఁగలజీడి మధుకరపోతంబు నాలుక పొక్కినేని
జంపకప్రసవవాసన సోఁకి యెలదేఁటికాల విజ్జునఁ దన్నికొనియెనేని
నిగురుమేఁతలనొగరెక్కిఁ గోకిలకును సడితొమ్మి గడిసిలఁబడియెనేని

గీ. దీయవిలుఁ జీమగమి దొల్చి తినియెనేని
బొదలునావేఁడియూర్పులఁ బువ్వుఁదేరు
కమరెనే బట్టబయ లగు గర్వరేఖ
విషమసాయక విచ్చేయు విడిదలకును. 741

సీ. ధూర్జటికోపాగ్ని ధూళిగాఁ గ్రాఁగిననాఁ డేల నీయమ్మ వాఁడిలేదు
వాఁడికోఅల రాహు వడఁ ద్రోలి కఱచిననాఁడేల నీరశ్మి వేఁడి లేదు
శాపంబు శ్రీరామభూపాలుఁ డిచ్చిననాఁడేల కూయరో పోఁడిగాను
జనుపకముల కర్గి కనుకని డుల్లిననాఁ డేల మ్రోయరో నేఁడుమీరు

గీ. మగువఁ బాయు టెఱిఁగి మగటిమి వాటించి
యేయఁ గాయఁ గూయ మ్రోయనగునె
మదన చంద్ర పికమ కొదమతుమ్మెదలార
నాఁడు నాఁడు నాఁడు నాఁడు లేదె. 742

ఉ. నీవిలు నేలపాలుగను నీశరముల్ తలవిచ్చిపోను నీ
సేవకులెల్లఁ గాఱడవిఁ జెందను నీధ్వజ మబ్ధిలోఁ బడన్
నీవలిదేరు పాముఁ దిన నీమెయి భగ్గున మండిపోను యీ
కావరమేల కొమ్మఁ గసికండలు సేయకురోరి దర్పకా. 743

చ. ననవిలుకాఁడ మన్మథ యనాథవధూవధపాఠకంబు నిన్
గొని మునిఁగించు క్రూరహఠకోపకటాక్షచికిత్సనంబులో
మనమున నిట్లు నిర్భయత మానవు నీవొగినేముహూర్తవే
ళను జనియించితో యకట ! లచ్చికి నమ్మధుకైటభారికిన్. 744

గీ. అనుచు ననవింటి పెనుదంట నంటరాని
గంటసము లాడి మఱియు నమ్మంటమారి
గలయ నెక్కించుకొని వచ్చుమలయనగభు
జంగవిషదిగ్ధశరముపై చలముపొడల. 745

క. తెమ్మెర నీ కెంతెమ్మెర గమ్మనివిల్లుకానిదొరంపుగ మ్మని నెలఁ బై
రమ్మని యళిపికకుకనిక ర మ్మనగా నిలిపి ముందరగ వచ్చితివా. 746

క. వల పెక్కడ లేదాయీ యలికుంతలచలనె వేఁగెనా యావలికిం
జలిగానఁ ద్రోచి విడువుము చెలి మిక్కిలి మనసుపేద శీతలపాదా. 747

చ. కిసలయశయ్యడిగ్గి యొకక్రేవ వధూమణీ నిల్చియుండఁ ద
త్కుసుమ మపాంగ మంటుకొని క్రొత్తవిరుల్ గనుపెట్టె నెంతయున్
మొసలిసిడంబువానిపువుములక్కలు నాటినఁ బోటుగంటులన్
రసగిలి పేరఁ బడ్డ రుధిరంబులయోడికచందమో యనన్. 748

వ. ఇట్టిమదనవేదనాదూయమానమానసయగుచున్నంత నెచ్చెలులు. 749

చ. పలుకదు చూడ దీయబలప్రాణము సందియ మంచు న్మాతలం
బలుకులు మానుఁడీ చెలులు ప్రాణవిభుండు నృపాలరత్న మీ
చెలువకు నాతఁ డున్నకడ చేరిన నీలలితాంగి ప్రాణ మా
చెలువుఁడు పచ్చెనేని సరసీరుహనేత్రకు వచ్చుఁ ప్రాణముల్. 750

ఉ. సంగడితోడినాడు నృపసత్తము వన్నెలు దీని విన్న ము
న్నంగడి పైపఁజూతు రనునా వెఱపింతయుఁ జాల దానిపై
నంగజుఁ డొప్పుఁ డేమఱకుఁ డమ్మ తలోదరిచొప్పు మాధవీ
సంగతమల్లికాభవనజాలకపాటలచంద్రరోచులన్. 751

వ. అని రత్నసుందరికిం ప్రాణం బగుచిత్రరేఖ యనుచెలిక త్తె రాజేంద్రునవసధ
మునకుం జని తదవసరంబు గని కొండొకప్రొద్దు ముచ్చటించుచు. 752

క. అనుమానమేల చెప్పెద వినుమానలినాక్షితెఱఁగు వేమఱు మదిలో
ననుమానవాధినాయక నినుమానక చలఁచుచుండు నిశ్చలవృత్తిన్. 753

గీ. చెలువ నినుఁ బాయుటయె తప్పు సేసి మరుఁడు
చెఱకుసింగిణి గొనయంబు చిఱుతతేంట్ల
నారి యెక్కించి పుష్పబాణంబు లేసె
సుముఖి నంచంతకును భోగవిముఖిఁజేసి. 754

సీ. పూఁబోడి తనువునఁ బూయదు మృగనాభిచంద్రమిశ్రితసాంద్రచందనంబు
సరసీరుహాక్షి కుచస్థలిఁ బూనదు విమలముక్తాహారసముదయంబు
రాజాస్య కబరీభరంబునఁ దుఱుమదు సురుచిరనవ్యప్రసూనములను
మదగజగామిని చదివింపనొల్లదు నిద్దంవువేడుకముద్దుచిల్కఁ

గీ. బ్రోదియంచల నడిపింపఁబోవ దబల
నెచ్చెలులఁ గూడియాడదు నీలవేణి
వీణ వాయింపనొల్లదు విద్రుమోష్ఠి
మించుటద్దంబు చూడదు మించి యబల. 755

గీ. భామినీమణినఖరాగ్రభాగములను
సలలితములైన కేతకీదలములందు
వరుసమన్మథరేఖలు వ్రాయు వ్రాసి
చెలులచేతను బంచ లజ్జించి మాను. 756

గీ. కమలవదనఁ బగలెల్లఁ గన్నుమూయ దుత్పలేక్షణ నిశి నిద్రనొంద దెపుడు
మనుజనాయక నీయాన మందయాన యమిత మైనట్టివిరహానలమున మునిఁగి.

క. ఉరమునఁబెట్టినహారము లరుచుగ నీలంపుఁబేరు లయ్యేను సతికిం
గురుకుచములపై మెత్తిన గరమొప్పెడిచందనంబు కస్తురి యయ్యెన్. 758

గీ. ఆలోలమలయపవన
ప్రాలేయకరాంశుజాలపాటవమునకుం
జాలక నీలాలకగృహ
జాలకములమూయఁ బనుచు సహచారికలన్. 759

చ. చిలుకకుఁ బిల్క కోయిలకుఁ జెన్నగురీతి సుధామరీచి కు
జ్జ్వలముఖకాంతి నంతయు నవారణ జూఱఁగ నిచ్చి మారుఁ డే
పలరఁగ బాల గెల్చి యడియాసల జీవము దక్షిణానిలుం
గలయకమున్న తన్విఁ గృప గాచుట మేలు నృపాలనందనా ! 760

చ. సలలితమానినీకుసుమసాయక మోహనరాయ! నేఁడు నీ
వలనిరలంపునం దగిలి వందినబాలకిఁ గూయుఁ గోకిలల్
సొలపునఁ దమ్మివైచుటయుఁ జూఱగ నుద్ధతిదూఱి పాఱి య
ప్పులుగు గరంబునం దగిలి పోయిన నీ కెఱిఁగింప వచ్చితిన్. 761

ఉ. తీపులవింటివాఁ డనఁగ తెక్కలికాఁడు సమీరుఁ డందమా
లోపలివేఁగు రాచిలుక లోక మెఱింగినపక్షపాతి యు

ద్దీపితచంద్రచంద్రికలతీవ్రత డైవమొ మెండెఱుఁగు నో
భూపకుమార నీతపము పొల్తుకభాగ్యము వేయునేఁటికిన్. 762

చ. సరసిజలోచనాకుసుమసాయక రాజకుమార యిప్పు డా
తరుణి భవద్వియోగపరితాపమునన్ శశికాంతవేదిపై
బొరలఁగ నింద్రనీలరుచిఁ బొల్చెను వేదిక యెంతమోహమో
హరహర నమ్మకున్న చెలి నంటినచేతులకందు చూడుమీ. 763

చ. ఉడుగనికాముబారి నిలుపోపక భూపకులేంద్ర యక్కటా!
విడిచిన బాలప్రాణములు వేఱొకయిట్టిశరీర మిమ్మెయిం
బడయుట దుర్లభం బనుచుఁ ప్రాణము లాలలితాంగిమేనిలో
విడువక పోరుచుండఁ గని వేగమె నీ కెఱిఁగింపవచ్చితిన్. 764

క. మరుచేఁ దొడిఁబడకుండం గరుణించి సరోజనేత్ర గావు మహింసా
పరమో ధర్మ యనంగాఁ బరమాత్మనిరూపణంబు భావించి దగన్. 765

వ. అనుటయు నాన్యపాలకుమారుండు.

సీ. కుంతలమ్ములపేరికొదమతుమ్మెదలును గ్రాలుకన్నులపేరిగండుమీలుఁ
జన్నుగుబ్బలపేరిచక్రవాకములును హస్తద్వయముపేరియబ్జములును
దివళిరేఖలపేరిసవడివీచికలును నవనాభిపేరినెన్నడిమిసుడిని
గటిమండలము పేరిఘనశైకతములును గోమలాంఘ్రుల పేరికూర్మములును

గీ. రుచిర మైనవధూటికరూపసరసి
నీఁదులాడింపకుండిన నెట్లువాఁయు
దర్పితానంగశరజాతదావదహన
తప్తమన్మానసమరాళతాపభరము. 766

ఉ. ఆనగుమోముచెన్ను శశియందును బంకరుహంబునందు లే
దానయనప్రభాతి మదనాస్త్రములందు మెఱుఁగులందు లే
దానును మేనికాంతి లతికావలియందుఁ బసిండియందు లే
దానలినాయతాక్షిలలితాకృతి నామదిఁ బాయనేర్చునే. 767

వ. అనుచుండె నంత.

— వరోపసర్పణము —

క. ననవింటితేఁటనారిని జన నెక్కఁడి యొయ్యనొయ్య సారించి గుణ
ధ్వని సేసి పువ్వుటమ్ముల మునుకొని వెస నేసె మరుఁడు ముదితన్ విభునిన్.

క. అల పులక లయ్యె సిగ్గులు గులఁగులలై ధృతులు గలఁగెఁ గులశీలంబుల్
పలపలనయ్యె మనంబులు తలతలమనదొడఁగెఁ వగలఁదగ నిరువురకున్.

ప. అంతం జిత్రరేఖ లననెచ్చెలికత్తెకుం బ్రాణదానంబు సేయంజాలిన మదను
నకుం జేమోడ్చి కేళీగృహోచితంబులగు వివిధమణిమయోపకరణంబులు
సకలంబును సమీచీనఁబుగాసమకూర్చి సఖీజనంబులచ్చట నవంతీశ్వరు
నిలిపిన సంభ్రమంబుగాఁ జనుదెంచి. 770

మ. సవిలాసాలసయానచాతురి నురోజద్వంద్వభారంబునన్
కవునుందీగె వడంకఁగా నడచునాకన్యాలలామన్ మనో
భవకేళీసమయోచితాభరణ శుంభత్కాంతరారంభఁ బాం
డ్యవధూటిన్ ధవదత్తచిత్తపృథులజ్జాకుంచితాస్యాంబుజన్. 771

శా. లీలందోడ్కొనివచ్చి నెచ్చెలులుకేళీసౌధవీథిన్ మహీ
పాలగ్రామణిమ్రోల నిల్పి పనిపెంబశ్నేర్పడం జెప్పి యో
బాలా పోదుమె యంచుఁ బల్కఁగఁ ద్రపాభారాచలద్దృష్టితో
నాళీకాస్యగదల్చెఁజెక్కుల లేనవ్వొల్కఁ దాటంకముల్. 772

ఉ. ఒగ్గక నుండ నింతవడి నొయ్యన మెల్లనఁ బట్టితెచ్చితిం
బిగ్గన గౌఁగిలించి వెటుపింపకుమీ తనగండుగౌఁగిటన్
డగ్గిరి నప్పుడే పదరి తానకముల్ నివురంగఁ బోకుమీ
సిగ్గడికత్తె మాయబల చెప్పితి నీకు నృపాలశేఖరా ! 773

ఉ. దీనిమొగంబు చందురుఁడు దీనికనుంగవ నీలకంజముల్
దీనికుచంబు లబ్జములు దీనికరంబులు సన్మృణాళముల్
దీనిమృదూరు లచ్ఛకదళీతరుకాండము లెన్నిచూడఁగా
దీనిని గౌఁగిలించి తనుదీనతమన్మథతాపమార్పుమీ. 774

వ. అనిపరిహాసవచనంబులాడుచున్నంత. 775

చ. నెలకొనులజ్జ నప్పు డపనీధవనందన గొంగుబట్టినన్
సెలవుల లేతన వ్వోలయఁజేయుచు నెచ్చెలికత్తె భూపతుల్
బలయుతు లందు రింద నరపాలకనందన యంచు నిచ్చె చే
చులుకనగాఁ బెనంగునృపసూతికరంబు నృపాలుచేతికిన్, 776

గీ. కరముకరమున కిట్లిచ్చి కరము వేడ్కఁ
నుండుఁ డని పల్కఁ సఖి వోవుచుండ ధరణీ
విభుఁడు మృదులోపగూహనవిధిఁ దెమల్చి
బాలఁ గొనివచ్చి యంకప్రతోళిఁ జేర్చె. 777

— నిధువనవిహారము —

ఉ. భావము పల్లవింపఁ బువుపానుపుమీఁదికి నేర్పునన్ వయ
స్యావలిదార్వ నెంతయును నర్మిలితోఁ గుసుమాస్త్రశాస్త్రవి
ద్యావిదుఁ డొయ్యఁ బైదిగిచి యక్కునఁ జేర్చె భుజాయుగాంకపా
శీవలయంబులోనఁ దవిలించి కురంగవిశాలలోచనన్. 778

చ. పడఁతి కుమారచంద్రుకరపల్లవముం దనచన్నుదోయిపై
నిడి పులకించి కన్నుఁగవ యించుక యించుక మోడ్చి వెండియుం
జిడిముడిపాటుతో నతనిచెక్కులు నొక్కుచు మోము వ్రేఱులం
బుడుకుచు నుండెఁ దాల్మి గడివోయిన నించుక లజ్జలావునన్. 779

చ. ఒదికిలి పాన్పుపైఁ బతికి నొయ్యన కేలు దలాఁపి చేసి క
ట్టెదురఁ గవుంగలించుకొని యెత్తుచు నొత్తుచు మోము మోముతోఁ
గదియ నమర్చి పేర్చి పయిఁ గాలిడి నేరిమి లేని నేర్పులం
బొదలెడియూర్పులం గరువు వోసినభంగి లతాంగి యుండఁగన్. 780

సీ. కడలఁ లందంద కామపాశంబుల నదిమి బంధించుచున్నట్లుబిగియ
నొదవఁ బేర్చిందులబదనైనపూఁత లంగములకు వజ్రలేపములు గాఁగఁ
బులక లొండొరులమేనుల నుచ్చిపోయి డగ్గఱి మొల లిచ్చినకరణి గాఁగఁ
గనకంపుఁబ్రతిమలు గాఁచి యంటించిన ట్లొడగూడి తనువు
లొండొంటిఁ గదియఁ

ఆ. దగఁగ నొక్కఁలకు మొగములు రెండైన
పగిదిఁదలలు మాఱుమొగ్గము వడఁగ

గీఱి మేనుమేను దూఱి గాఢాలింగ
నంబు సేసి రంగనయుఁ బ్రియుండు. 781

సీ. తెమలించికురు లొయ్యఁ దివియ లేకటమున్న కదిసినకెమ్మోవి గమిచి కమిచి
వెడవెడ సోఁకి పైనడర లేకటమున్న యలవడ్డకౌఁగిట నదిమి యదిమి
వలు వెడలింపఁ జేవాఱ లేకటమున్న పైకొన్న జఘనంబుఁ బ్రాఁకిప్రాఁకి
తమకించి కొసరుపంతంబు లేకటమున్న కరఁగిసచిత్తంబు గరఁచి కరఁచి

గీ. తుది మొదలికంటెఁ దుదికంటె మొదలఁజాలఁ
జవులకనుపైనరతులకుఁ జనువులిచ్చి
పూవిలుతుచేతిజంత్రంపుబొమ్మఁజేసె
మానినీతిలకంబుఁ గుమారవరుఁడు. 782

మ. అవిలాసాలసవిక్రమం బక్కటగాఢాలింగనం బప్రవీ
ణవచోగుంభన మస్ఫుటత్తరుణదంతచ్ఛాయ మాపీడితో
ష్ఠవిశేషామృత మప్రకృష్టరతిచేష్టం బయ్యె నబ్బాలమౌ
గ్ధ్యవికారంబది రాజుడెందమునకుం గావించె నానందమున్. 783

సీ. అన్యోన్యసంప్రీతి నలవరించుచునుండ వలరాజు కూఁటఁ గలుగనయ్యె
రమణీయనూతనరతిరహస్యములకుఁ గామశాస్త్రంబులు కడమలయ్యె
నుద్వేల మగుచుఁ బెల్లుబ్బెడు రాగవార్ధులు లేశమైనను దొలఁక వయ్యె
నితరేతరప్రీతి నెడలింపఁ దలఁకిన ధృతికి రాఁదెఱపి సిద్ధింపదయ్యె

గీ. మమతలును దత్తరింతలు మక్కువలును
జొక్కులును గౌతుకములును సోలములును
బ్రియములును గాముకతలుఁ దబ్బిబ్బులుగను
సతియుఁబతియురతిక్రీడ సలుపునప్పుడు. 784

చ. కుతుకమునం గురంగమదకుంకుమచర్చ వహించి నీలలో
హితరుచులై స్వయంభులయి యీహితసౌఖ్యవిధాయు లైనయ
య్యతివపయోధరంబులకు నర్ధనిశాసమయంబున న్నమం
చితనఖకింశుకార్చనము సేసె మహీపతి భక్తి యేర్పడన్. 785

క. తరుణీమణికిని విభునకుఁ బరిచుంబనవేళ దంతపరిపీడన మి
క్షురసంబు పానకములో మిరియప్రఁగారంబువోలె మెచ్చొదవించెన్. 786

చ. సురఁతము సేసిసేసి పతి నోలుచుఁ జాలక యూరకున్న యా
సరసిజనేత్ర యున్నురని సయ్యన దక్కి చలింప కర్ధితో
వరునియురంబుమీఁది కతివైళమునం జని క్రీడసల్పెఁ బో
కురులు కుచంబులుం గదలఁ గోమలి జంత్రపుబొమ్మకైవడిన్. 787

పీ. ఒఱపులై కప్పారు మెఱుఁగుఁజన్నులదీప్తి విరచించి ముత్తెంపుసరులఁ బెనఁగ
దళుకులై ప్రసరించుతాటంకరోచులు గండస్థలంబులఁ గౌఁగిలింప
నాణిము త్తెపుఁబేర్లు వేనీభరంబుపై కన్నె చెంగల్వలకాంతి గెలువ
నలకంబుపై వ్రాలి లలితకస్తూరికాతిలకంబుపై నాడి తిరుపుగొనఁగ

గీ. మెఱసి తొలఁగనితొలకరిమెఱపుఁబోలి
తెఱవకెమ్మోవి సగపులు తిరిగికొనఁగ
గుఱుకుఁ బలుకుల నమృతంపుమొలక లొదవ
నుపరికేళికఁ బానాట్య ముపిద సలిపె. 788

ఉ. ఇంచినవేడ్కఁ గోర్కి లెలయించినసిగ్గు తిరస్కరించి లోఁ
గాంచనమేఖలారవము గానము తానము నై చెలంగ లీ
లాంచితతారహారము కుచాగ్రతలం బనురంగభూమి నా
డించెఁ గురంగనేత్ర పతిడెందము రాగరసాబ్ధిఁ దేలఁగన్. 789

ఉ. సన్నము నేకముం శకలసంగతియు త్తము నైనకామినీ
సన్నుతకంఠకూజితము సారెకు సన్నముగాకనేకమై
మిన్నక దీర్ఘమై మిగుల మించినయమ్మొలనూలిమ్రోఁతతో
నున్నతిఁ బాయకే చెపుల కొప్పఁగ విందులు సేసె నయ్యెడన్. 790

చ. సురతము పెక్కుభంగులను సొంపుగఁ జేసి విభుండు నిందుసుం
దరముఖియున్ బరిశ్రమము తారు వహించుట సేదదేరఁగా
సరసతఁ గౌఁగిలించు టల శయ్యలమీఁదట నప్పు డెంతయున్
దిర మలరన్ ద్వితీయరతిదీపనకారణ మయ్యె మిక్కిలిన్. 792

సీ. కుటిలకుంతలములు నిటలకస్తూరికాతిలకంబుపై నాడి దరుపుగట్ట
నంకించి రత్నతాటంకరోచులు గండపాలికావీథి వాహ్యాళి సేయ
మంచిముత్తెపుసరుల్ మించి చన్నులమీద రమణతో వడి నుప్పరంబి పాఱ
నరవిరిసేమంతివిరులతో వెనువెంట కబరికాభర మంటి గంతు లిడగ

ఆ. దంతనఖముఖాదిదంత్రంబులను గళా
స్థానముల నెటింగి తడవి తడవి
తఱమి పూపుబోడి తాండవవిధచిత్ర
గతుల నుపరికేళి కడరె మెఱసె. 793

గీ. కుసుమసమగాత్రికుచముతాకులకు వీడ
బాపురే యోర్చె నని మెచ్చి పంచశరుండు
గురియుపువ్వులవర్షంబుకరణి నపుడు
హారమౌక్తికమణిసమూహంబు దొరగె. 794

క. మగవాడు వీడు రతులకు దెగె మన కీక నూరకుండ దీరునె యనుచుం
దెగె హారంబులు దండలు తెగె మరుడుం దిగిచె నారి తెగ నిండంగన్. 795

చ. సురతపరిశ్రమాంతమున సుందరిలేచి నితంబబింబమున్
బురుషుడు చూచునో యనుచు బొల్పగువామకరంబు గప్పె నా
మరులనయింటివాకిలికి మాఱుభుజంగము జేరనీనియ
య్యురగఫణామణీద్యుతుల నొప్పెడునాగకుమారుడో యనన్. 796

చ. ఆరగొనుచూడ్కి లుల్లముల నర్మిలి డాగినసవ్వ జల్పిత
స్వరము నకాండరోషకరచండిమ ముద్భుకతర్జనంబు సం
గరహితచర్యయున్ గృతకకైతవ మింపొనరించె గామికిన్
హరిణవిలోచనాసురత మంతము నాదియు నొక్కరూపయై. 797

సీ. అంత గామిని కన్ను లరవిచ్చి సురతసంక్షుభితవేషము పతి చూడకుండ
తనదుచెక్కిలి మొగంబున కడ్డముగ జేర్చి పొరిబొరి దానును బులకితముగ
గెంగేక నలనికొగిలి యాని యెడగొంచు చేలాంచలము పెఱచేత దడవి
తెచ్చి పాలిండ్లమీదికి జొనుపుచు నితంబాదృతి యరసి రెండవచెఱంగు

గీ. కటిలటం బెత్తియెత్తి క్రిందటికిఁబఱపి
లోనుగా దానిపైయంచుతోన సరగ
పొక్కిలి గడించి పట్టిమూపుననుజెరివి
వదలివరుమూరుకొనుచు లేవంగఁగడఁగె. 798

గీ. ఇపుడు కెమ్మోవి చిఱుకొటు నెపముగాఁగ దామరసనేత్రగోపింపఁ దగవుగాదు
ఫలరసాస్వాద మొనరించుచిలుకమీఁద బింబవల్లి మఱల్లిగోపించుఁబెట్లు. 799

గీ. చూడ వేటికి నిడువాలుసోగమీల చూడు చల్లంగ జాలినచూపుగముల
పలుకుపలుకున కమ్మఁదంపుమొలకలొదవ పలుకవేటికిఁజిలుకలకొలికియిపుడు.

ఉ. వారిజలోచనాహృదయవల్లభవై చను నీవు లేనిచో
నారయ నాకు నేల లసదంశుకమున్ శుకమున్ వినూత్నశృం
గారము గారమున్ భటనికాయముఁ గాయము జీవనోచితా
హారము హారమున్ మధుసమంచితపుష్పవనీవిహారమున్. 801

మ. వరబింబాధరమున్ బయోధరములున్ వక్త్రాలకంబుల్ మనో
హరలోలాక్షులుఁ జూప నొల్లక పిఱుందైవత్తె నేమయ్యె నీ
యురుభాస్వజ్జఘనంబుఁ గ్రుమ్మఁడియు నాకుం జాలదే గంగ యి
ద్దరి మే లద్దరి కీడు నాఁ గలదె యుద్యద్రాజబింబాననా. 802

చ. వెనుకటినుండి డాసి యరవీడినయాచపలాక్షికేశబం
ధనమున నొప్పుక్రొవ్విరులతావికిఁ జొక్కుచు మేనుమేను నిం
పున గడియించినం దెలివి వొంది కనుంగవ వాడు దేర నొ
య్యన చరితార్థుఁ జేసె హృదయాధిపతిం గడకంటఁ జూచుచున్. 803

గీ. అలుక డిగఁద్రావి కుచముల నంటి విభుని
గౌఁగిలించుచు మిగుల సీత్కారమెసఁగ
జుంబినంబుల నలరించి పంబికొనిన
నిద్ర లేఁ గన్నుఁగవ మోడ్చె నీలవేణి. 804

సీ. తలగడగా లీల మెలఁగినకేలిపై కరమూలరోచులు గ్రమ్మఁదేర
సుకుమారదృగ్దీప్తులకుఁ దెరచీరలై కరమొప్పుఁజెప్పుల కప్పుదనర

వామస్తనముమీఁద ప్రేపుంబు గలభంగి నాదిక్కు ప్రాలినహార మమర
వరునిపై చేర్చినపెఱచేతిముద్దియ మణిదీప్తి దివ్వియ మాయఁజేయఁ

గీ. జందురుని జక్రవాకలఁ గుందసేయు
చందమున ముద్దుమోమునఁజన్ను గవయుఁ
జెన్ను దలుకొత్త నొదికిలియున్నవాఁడు
దెఱవయును దాను నలసి నిద్రింప విభుఁడు. 805

చ. సకినలకీలుమంచములుఁ జంద్రశిలామయకుట్టిమంబులుం
శుకకలహంసశారికలు సున్నపుచిలుంగులు గాజుటోవరుల్
మకరపతాకునద్దములు మంజిటిపట్లును హేమపీఠికల్
ముకురము తాళవృంతములు మున్నుగ నొప్పెడునాగృహంబునన్. 806

గీ. సురతపారవశ్యంబులఁ జొక్కిచొక్కి కేళినిద్రాసుఖంబులఁ దేలితేలి
మేలుకొని బాహ్యరతికేళి మించిమించి దంపతులు క్రీడసల్పిరి తనివిసనక. 807

—ప్రత్యూషవర్ణనము—

సీ. ఉదయాచలేంద్రంబుతుది సరోవరమున మొలచిననవరత్నజలజ మనఁగ
నురుతరపూర్వపయోరాశిలోనుండి వెడలెడుబడబాగ్నిషిడుగు రనఁగ
గగనయోగీంద్రుఁ డాకర్షింపఁగా వచ్చుఫణిరాజుశలమీఁదిమణి యనంగ
వృత్రారి చెండాడువేటున మీఁదికిఁ దూలినరత్నకందుక మనంగఁ

ఆ. గళలు లేక చానగతులచే వాయగ
విభవరాగమున నలరందియున్న
విరహిబృందమును కొంతకొంత
పంతిగురియును దెలుపారి చొక్కమైనవేగుఁజుక్కపొడిచె. (?) 808

ఆ. నేల దెలుపెక్క జక్కవల్ నింగికెక్క
విధుఁడు రుచిదక్క మదనుండు వెనుకద్రొక్క
గమలములు నిక్క సౌగంధికములుస్రుక్క
విరహిణులువొక్క నుదయించె వేగుఁజుక్క. 809

వాసరాంగనమదికి సుల్లాసమొదవ
వల్లభునిరాక యెఱిఁగింపవచ్చినట్టి

కాలరియుఁబోలె మిక్కిలికాంతిదోఁచె
విరహిజనములు వెగరెక్క వేగుఁజుక్క. 810

ఉ. నారులఁబ్రాణనాథుల ఘనంబుగ నాపురిలోన రేయి దా
నేరుపు మీఱ శయ్యల ననేకగతిన్ రతికేళిలీలలం
బోరఁగఁజేసి వేఁకువను బొల్పగుకుక్కుటకంఠకాహళిన్
మారుఁడు తమ్ముఁదార రయమారఁగ వే మొరయించె నొక్కెఁడన్. 811

ఉ. పోయె విభావరీమహిమ పొల్పెసలారె నహర్ముఖంబు భ
ద్రాయితనిత్యకర్మనిరతవ్రతు లేఁటికి నిద్రగూరలే
రో యిటవేగ మేలుకొనరో యని తెల్పెడుభంగిఁ గొక్కురో
కో యని కూయఁజొచ్చెఁ బురికుక్కుటవర్గము మిక్కుటంబుగన్. 812

ఉ. రోయకరోయుఁడీ ప్రియల రూఢిగ జక్కవలేమలార మీ
పాయుటలుం సరోజవనభంగములుం దలపోసి యుద్భవ
శ్రీయుతుఁ డయ్యె భానుఁ డని చెప్పెడునట్లునువోలెఁ గొక్కొరో
కో యనురావముల్ చెలఁగెఁ గుక్కుటపంక్తులయందు నెల్లెడన్. 813

ఉ. ఏయఁగలేక మన్మథుఁడు నిక్షుశరాసన మెక్కు డింపగాఁ
గాయఁగలేక వెన్నెలలగర్వము డిందగఁ బువ్వుశయ్యలం
బాయఁగ లేక దంపతులు భ్రాంతిపడన్ నిశి వేగఁ గొక్కురో
కో యని కూయఁజొచ్చెఁ బురికుక్కుటసంఘము లక్కుజంబునన్. 814

గీ. ఎట్టకేలకు నలుక రేయెల్లఁ దీర్చి
యువిదయధరామృతముగ్రోలుచున్ననాకుఁ
బానవిఘ్నంబుగా భ్రమోసెఁ బాపజాతి
జాతిచండాల మెనవేసడపుఁగోడి. 815

ఉ. తోయజపుష్పబాంధవుఁడు తూరుపుఁగొండకు రాఁదలంచె భూ
నాయకుఁడున్ వధూమణి మనం బలరం జనుదెంచుఁ దుమ్మెద
ల్మోయకుఁడీ భుకంబులు నెలుంగులు సేయకుఁడీ పికంబులుం
గూయకుఁడీ ప్రమాదమని కూకలువేసినభంగిఁ గొక్కురో
కోయని బిట్టుభ్రమోసెఁ ధొలుకోడి నికుంజకుటీరవాటికన్. 816

మ. లలనా యేఁటికిఁదెల్లవాఁ తె రవి యేలా దోఁచెఁ బూర్వాద్రిపై
గలకాలంబు నహంబు గాక నిశిగాఁ గల్పింపఁడా బ్రహ్మయుం
వలతేఁడుం దయలేఁడు కీరములు దుర్వారంబు లెట్లో కదా
కలదే మాపటికాలమందు నిఁక నోకంజాక్షి సంభోగముల్. 817

క. తెలతెల వాఁగవచ్చిన వెలవెలఁ బాఱుచును దొగలు విలవిలఁ బడియెం
బలపల నయ్యెను జుక్కలు కలకల నగె దిశలు పక్షికలకల మెసఁగెన్. 818

మ. సురతారంభపులం విజృంభితకళాక్షుంభత్పరీరంభని
ర్భరకేళి న్నొకరుండు కాంతపటముంబాయంగఁ బోవైచె ను
ద్ధురుఁడై వేఁకువ బండికంటికరణిం దోరంబునై వక్షనై
బరఁగెం దజ్జఘనంబు చూచుటకునై భావించి తా నెంతయున్. 819

చ. వెలవెలనయ్యె దీపములు వెన్నెల నిక్కె నభస్థ్సలంబునం
బలబల నయ్యె జుక్కలటఁ బద్మిని లో నగుచుండెఁ దూర్పునం
బొలిచె ననూరురేఖ మెయిపొందులు శీతము లయ్యె ముత్యముల్
చెలువల ప్రాణవల్లభులఁ జేర్చి కవుంగిట నంతనంతకున్. 820

మ. సరసస్నేహఘనంబు లాయతదశాసంస క్తముల్ కజ్జల
స్ఫురితోపాంతము లిష్టభూరివిషయంబుల్ కామినీనేత్రభా
సురరోచుల్ దము నేలుదెంచుకరణిం సుస్నిగ్ధరాగంబులై
పరఁగంగా వెలవెల నయ్యె గృహదీపవ్రాతముల్ వేఁకువన్. 821

ఉ. చల్లనివాఁడు గావున నిశాకరప్రాపున దీప్తిలీలమై
నెల్లజగంబులు న్మిగిలి యిమ్ములనుండితి మింతయెంతయున్
దెల్లము తీవ్రమూర్తి యెరుతేజము సైఁపడు భానుఁ గూడి వ
ర్తిల్లఁగవచ్చునే యనుగతిన్ దివిఁ జుక్కలడంగెఁ దోడుతోన్. 822

సీ. లెక్కింపఁ జాలుకనైచుక్కలాకసమునఁ బ్రాఁత ముత్తియములపగిది నుండ
నొదవెడుకెంజాయ నుదయాచలము మీఁద మాణిక్యవేదితో మచ్చరింప
నాకాశనదిక్రేవ నమృతభానుఁడు మేని మించుఁ గోల్పడి ముదియంచఁ బోలఁ
జలిగాలి సోఁకునఁదెలిసి కొండొకవడి కవలెల్ల జక్కవ కవలఁ బెరయ

గీ. వెలుఁపువాఱుచు గృహదీపవితతియొప్ప
విరులపై నళులు గోరంటవిరుల దొరయ
నలినములు కుముదముల నవ్వ నలుదెసలను
జాలఁబెరయంగఁ బ్రత్యూషవేళ యయ్యె. 823

చ. ఇనునిసమాగమంబున నిజేశుఁడు వొందెడిదీనభావమున్
గనుగొనఁజాల కేఁగెడుప్రకారమువం జనేఁ దారలున్ నిశా
వనితయుఁ దద్వియోగపటువహ్నిఁ గృశింపఁగ నోర్వలేక య
వ్వననిధిఁ బడ్డచందమున వారిజవైరియుఁ గ్రుంకె నంతటన్. 824

చ. మునుకొని తమ్ములన్ వగల ముంచితి నొంచితిఁ జక్రవాకలన్
దిన మనుపేరు మాన్చితి నదించితి రాజస మింత చాలు న
య్యనుఁడు ప్రతాపి వాఁ డెటిగెనేని పగల్ జనియించు నంచు డాఁ
గినక్రియఁ బశ్చిమాచలముక్రేవ నడంగె శశాంకుఁ డత్తటిన్ 825

క. పలప లని తారకంబులు తెలతెలనై తోఁచుతూర్పుదిక్కును విలస
త్కలకలకలవింకంబులు వెలవెల నగుదీపవితతి వేకువ దెలిపెన్. 826

క. తెలతెలవారెడివేళను గలకల మని పల్కుఁ బక్షిగణ మెల్లెడలన్
మిలమిలని ప్రొద్దురాకకు లలతల మని వెలిఁగె దిగ్వితానం బెల్లన్. 827

క. అంతఖగంబులు మేల్కని యెంతయు నెలిగింపఁ దొడఁగె నింపార రతి
శ్రాంతిన్ నిద్రించినతమ కాంతలఁ గాముకులు మేలుకనిపెడుభంగిన్. 828

సీ. కమలగర్భునిఁబుత్రికాకాముఁ గావించి కౌశికు వెలయాలి గవయఁబనిచి
యిందిరావిభు గొల్లయిల్లాండ్రఁ దగిలించి రజనీశు గురుసతీరతు నొనర్చి
రుద్రుని నర్ధపౌరుషునిగా నియమించి శుకునితాతకు రతిసుఖము మఱపి
కులిశాయుధునిఁ బట్టి కోడాటలాడించి ఋష్యశృంగునిఁ బోరితి చెఱిచి

గీ. విషమశరునకుఁ ద్రైలోక్యవిజయ మొసఁగ
నిట్టివాసంతుమహిమంబు లెఱిఁగి నరుల
విజితకాముల మనుమాట విడువుఁడనుచు
బలుకుగతిఁ బల్కఁ దోఁటల చిల్కగములు. 829

— సూర్యోదయవర్ణనము —

సీ. ప్రాచీవధూచారుఫాలపట్టమీఁదఁ బొసఁగుకుంకుమచుక్కబొట్టనంగ
సురరాజుదేవి భాసురలీలఁ దనహస్తమునఁ దాల్చుమాణిక్యముకుర మనఁగ
వేడ్కనైరావణద్వీపకంఠమున వ్రాలగట్టినరత్నంపుఘంట యనఁగఁ
బూర్వాబ్ధినడుదీవిఁ బూచినకింశుకమంజులనవపుష్పకుంజ రనఁగ

గీ. సకలజనలోచనోజ్జ్వలజలజమునకు
మేదురామోదవికసితశ్రీ దొలంక
నిండుతేజంబు దిక్కుల మెండుకొనఁగ
మిహిరబింబంబు పూర్వాద్రిమీఁద వెలిఁగె. 830

సీ. కామితఫలము జక్కవలకు నొసఁగెడుసాంద్రపల్లవపారిజాత మనఁగ
రంజిల్లఁ గెందామరలకు వన్నెవెట్ట నలువకూర్చిన కెంపుఁగులిశ మనఁగ
నుదయశైలంబున నున్నతగంధహస్తికి నిడ్డసిందూరతిలక మనఁగ
బహుళతఁ బూర్వాద్రిపై దోఁచునవపద్మరాగపుంజప్రభారాశి యనఁగ

ఆ. యామినీభుజంగి యడరినఁ బారవ
శ్యంబు నొందుసకలజంతువులకు
బోధమావహింపఁ బూని యేతెంచిన
వెజ్జనంగ దివసవిభుఁడు దోఁచె. 831

సీ. పొలోమి తనబాహు పాన్పుపై కనుపట్టఁ బన్నినపవడంపుబంతి యనఁగ
నాయురర్థంబులఁ బ్రాయ మెత్తినచాటుకాలజాంఘికుచేతిఘంట యనఁగ
ఘనజంతుజీవికాకాలరాసుల విధి గొలువనెత్తినపైఁడికుంభమనఁగ
పశ్చిమదిక్కాంత పరఁగఁగై సేయుచు ముందఱ నిడుకొన్నముకురమనఁగఁ

గీ. గోకతాపోపశమదివ్యఘుటిక యనఁగఁ
బద్మనీకాంతనోములఫల మనఁగ
మూఁడుమూర్తులసారంపుముద్దయనఁగ
మిహిర మండల ముదయాద్రిమీఁద నెలిసె. 832

సీ. కుంకుమ హత్తించి కొనగోరఁ దీర్చినపురుహూతునిల్లాలిబొట్టనంగఁ
జక్రవాకములకుఁ జల్లగా మందుద్రాగించినచంద్రంపుగిన్నె యనఁగఁ

పార్వతీపతికిఁ బ్రభాఁభూపతి గొన్నయలరుఁగెందమ్మికోహళియనంగఁ
దొలిదిక్కుతొయ్యలి చెలులపైఁ జల్లంగ నిండ ముంచినపైఁడికుండ యనఁగ

గీ. మేరుధరణీధరంబుతో మేలమాడ
నుదయగిరిరాజు తలయెత్తెనో యనఁగఁ
గ్రమముతో నించుకించుక గాననగుచు
భానుబింబంబు కన్నులపండువయ్యె. 833

ఉ. కంజము లుల్ల సిల్లకవికాంతములందులవహ్నికీలముల్
గెంజిగుత్తఁ గైరవము కేలి దొఱంగఁ దమఃప్రకాండముల్
పుంజము వీడ జక్కవలు పొందు వహింప ఖరాంశుఁ డొప్పె ది
క్కుంజరకంఠభాగమున గ్రుచ్చినరత్నపుబొమ్మకైవడిన్. 834

ఉ. మ్రొక్కులయిక్క వేదములమ్ద్ర త్రిమూర్తులయాటపట్టు పే
రెక్కినపెంగ్రహంబు నుతి కెక్కినదృష్టపువేల్పు చీకటిం
జెక్కెడుకత్తి తామరలచెన్ను నభోంగనకంఠరత్న మా
చుక్కలరాజుతోడిదొర సూర్యుఁడు తూర్పునఁ దోఁచె నెంతయున్. 835

సీ. ఉర్వీధరంబుల నొప్పెడుజేవురుచఱులకాంతికి ననుమెఱుఁగు వెట్టి
ధరణీజగుల్మలతావితానము పల్లవములకుఁ గట్టెవన్ను వొసఁగి
యరుణాంబుజంబుల నంతర్జలంబుల ధళధళయనుజిగి దళముగొలిపి
చక్రవాకద్వయీసంతతి యటకులఁ గొమరారుకెంజాయ గ్రొత్తసేసి

గీ. తఱదుఱాలిచి మనుపమేయప్రభా
పటలజటిలగగనభాగ మగుచు
నుల్లసిల్లె జగములెల్లను వికసిల్లఁ
బూర్వశిఖరిమీఁదఁ బొడిచె నినుఁడు. 836

సీ. ఘనలమిత్రోద్ధతకరక్తజలములఁ జెలువారఁ దోఁగినసింహ మనఁగ
పూర్వపయోరాశిఁ బొందుద్రుంగగ నెడవచ్చు బాడబమహావహ్ని యనఁగ
బ్రథమాద్రిశృంగంబుపై దెచ్చి పెట్టినఘనపద్మరాగైకకలశ మనఁగఁ
బ్రాచీవధూకరపల్లవతలమున్నఁ గొమరారువిద్రుమగుచ్ఛ మనఁగ

గీ. భానుఁ డుదయించె దేదీప్యమానహృదయ
భవతపఃక్రియాతరుపక్వఫల మనంగ
భూరితేజంబు వెలుగంగ భువనభవన
తిమిరహతిఁ జేయఁజాలినదీప మనఁగ. 837

సీ. వరవధూరతిఖేదహరములై ముత్యాలసరము లంరంతకుఁ జలువలెక్క
వస్తుదర్శనవిధివ్యావృత్తలై దీపకళిక లొయ్యొయ్యనఁ గాంతిదొరుఁగ
బరిమితసంఖ్యానుబంధబంధురములై క్రమమున మింటఁ జుక్కలు మడంగ
దరదరజ్జలజాతపరిమళాన్వితములై మృదురీతిఁ గమ్మఁదెమ్మెరలు వీవ

గీ. శీతకరకాంతిమణిశిలల్ సెలలు గట్టఁ
దరణి కాంతంబులను వెచ్చదనముసోఁక
గోకమిథునంబులొండొంటిగూడఁబాయ
రజనిభరియించెగట్టిజరాభరంబు. 838

— మేలుకొలుపులు —

వ. ఆసమయంబున వైతాళికాజసంబు ప్రాగ్ద్వారసమున్నేధసౌధంబున నిలిచి
తారస్వనంబున.

మ. జననాథోత్తమ ! నిద్రమేల్కనుము దోస్తంభంబు విశ్వంభరా
వనజాతాక్షికిఁ గేలిసౌధముగ నిర్వర్తింపు శేషానిలా
శనదిగ్వారణగోత్రశైలములకున్ సంధింపు మానందమున్
దిననాథారుణదీప్తిపుంజ మిదిగో దీపించెఁ బూర్వాద్రిపై. 839

మ. అరవిందంబు వికాస మందెడి విహారారామలీలాసరో
వరమధ్యంబున సింహృగబ్జముల దేవా ! విచ్చి వీక్షింపు తాఁ
దరుణీరత్నము పాండ్యరాజసుత నిద్రంగూడి నీయున్కికిన్
గరమర్థి న్నెలకొల్ప చుద్ద్మకుటిరేఖన్ గ్రోధకౌటిల్యమున్. 840

మ. ఇను నిద్రాసుఖలీలనాపరవశుం డీక్షించె రే ఖండితాం
గనయుంబోలె రమావధూటి కడువేడ్కం గూడి వర్తించె నె
వ్వనితో నాహిమరోచి పశ్చిమదిశావ్యాలంబియై పోవఁగా
జననాథోత్తమ ! చేరె లక్ష్మి యిదె భాస్వత్తావకాబ్జాస్యమున్. 841

సీ. అశ్వముల్ మాణిమాంధాళఖండంబులమాపుచున్నవి ముఖమారుతములు
నొప్పుచున్నవి వెలి నుభయపక్షవినీతనిద్రాసుఖంబులై భద్రకరులు
కవగూడిపాయుచున్నవి జక్కవలు రమ్యవనకేలిదీర్ఘికావాటికలను
గ్రోల్చుచున్నవి మంజుఘోషంబులను సౌధవళభికోణములపై వాయసములు

గీ. మెలఁగుచున్నవి నవనవోన్మేషజలజ
సౌరభంబుల కుసుమమంజులలతాలి
మక్కళించుచుఁ బ్రాభాతమారుతములు
నిద్రమేలుకొమ్మ వైభవోన్నిద్రసదన. 842

క. భూమీశ ! నిద్ర మేల్కను మామకకంఠానుసరణి మణిమయలీలా
ధామంబు లెక్కి యివె వర్ణాముదముఁచూపఁదొడఁగెషట్పదకృతులన్. 843

మ. అని యీరీతిఁ బ్రగల్భచాటుపరవాక్యారంభగంభీరగుం
భనమొప్పన్ నుతిపాఠకారవమునం బల్కంగ మేల్కాంచి య
జ్జననాథాగ్రణి తల్పమున్ విడిచె నంచల్‌వల్క మేల్కాంచి మె
ల్పునలేఖిద్విరదంబు గాంగపులినంబుం బాయుచందంబునన్. 844

చ. వరుఁడు చెఱంగువట్టినను వల్వదొలంగినఁ గాంచ లజ్జప
ట్టురురత్నముద్రికల నొప్పగుడాపలికేల మూసినన్
గర మమరెం గరాబ్జరుచి కామనిధానము గాచియున్నవి
స్ఫురితఫణామణీద్యుతులఁ బొల్పగునాగకుమారుఁడో యనన్. 845

ఉ. తోటలగంధ మేల్కని ప్రభాతమునం దనజీవితేశు లా
లాటమునందు లత్తుక గళంబున నంగజముద్ర వాతెఱన్
గాటుకతమ్మిలంబు కడకన్నుల నుండఁగఁ జూచి యంగుళీ
స్ఫోటనఁ జేసి యూర్పు దగఁబుచ్చె గరాంబురుహంబె యూఁతగన్. 846

ఉ. క్రొక్కఱిచన్నుదోయి యిరుక్రేవలకాంతియుఁ బంచబాణు క్రొ
వ్వెక్కఁగఁ జేయుహస్తయుగ మెత్తి విహారభరంబు పేర్మిఁ గం
పెక్కఁ బ్రసూనముల్ గురియ వేనలి వీడిచి కొప్పు పెట్టుచోఁ
జొక్కులఁబెట్టె భూవరుని చూపులఁ గోమలిబాహుమూలముల్. 847

మ. అకలంకామృతపూర మైనమణీయాస్యంబు నాపాటియే
సకలంకుండ నటంపు సిగ్గువడి ప్రాక్పశ్చిలంబుపై నుండి కొం
కక సానుస్ఖలి(బడ్డచంద్రశకలాకారంబులుంబోలె నా
ళుకవాణీకుచపార్శ్వమందు నమరెన్ సొంపై నఘంకావళుల్. 848

సీ. ప్రాణేళునొసలిలాక్షాంకంబు పొడగని ముసిముసినగపుతో మోము పంచు
నేల నవ్వితి చెప్పు మిప్పు డం చడిగిన నధిపుచేతికిమించుటచ్చ మిచ్చు
పటువెట్టి చనుదోయి మచసాంకిపులు చూచి ఒనునవ్వువిభునిఁజూపుననపల్చు
రాజుచే(జికురభారపు సెజ్జ మోవంగ మ్రొక్కించుకొను పాచములకు నలిగి

గీ. రుద్రమూర్తి కిఁదొగిభానురూపు(డగుచు
నతనుఁదేకాదశాకృతి యైనభంగి(
జరణనఖదర్పణములఁదు జనపసుతుఁదు
లీల ప్రతిబింబితుఁడగాక లోలనయన. 849

ఉ. అద్దములోనఁ(జూచె(జపలాననసాధునఖక్షతంబులన్
బిద్దము లైనయట్టినఁబింకపుఁజన్నులఁ(దూర్పుగొండపై
ప్రొద్దుదయించె నా(గలువపూవుల సచ్చనచేసినట్లు పై
నిద్దము లైననేత్రములనీడలు వాని నలంకరింపఁగన్. 850

ఉ. మిన్నక చేఁవచ్చి యొకమేలఁపుమేవడి పుప్పొఁబోఁడి క్రాల్
గన్నులు మూసి పాఁడి రహలంబుల భూపతి గప్పుచున్నయా
సన్నసఖీజనంబు గనుసన్న సచల్చుచు సవ్యధూటి వా
ల్గన్నులు చేఁలం గొలుచుకైవడిఁ గన్నుల సవ్వు దేర(గన్. 851

గీ. ఒక్కపూఁబోడి భ్రూసంజ్ఞ నొయ్యఁబిలిచి
యాత్మహస్తాధికార మయ్యబ్జవదన
హస్తముల కిచ్చి యెఱుఁగనియట్ల దాను
వసుమతీశుండు దగునవ్వు పచ్చినట్లు. 852

క. రేయి చకోరస్థి గని పాయక జక్కవలభంగి వగలు మిధునమై
బాయక రేయుం బవలును నాయవనిపతి సుఖియించె నతివఁదా(దాన్. 853

చ. మదగజరాజకుంభముల మచ్చరకించునుకోజకుంభముల్
గదిసి కలంతమేరయును గైకొని యున్నవి యెల్లవారికిన్
విదితము గాఁగ నిట్టిరటి వేమఱు నీచెలిడెందమందునం
గదలక మాకు నుండ నవకాశము లేదుగదే మదాలసా. 854

క. అని నగుచు నట్ల పలికిన జననాయకతనయఁ జూచి సంభ్రమున న
వ్వనజాస్య రత్నసుందరి వినుచుండఁగ నిట్టు లనియె విశదప్రీతిన్. 855

— నాయికోపాలంభము —

గీ. రమణీహృదయంబునను మహారాజ వీపు
కరము విచ్చేసియుండిన కారణమున -
దీనివక్షోరుహంబు లాలోన నుండ
నెడము లేకున్నమఱిగాదె పెడలె వెలికి. 856

ఉ. వంచన యింపలేక కరవాఁడినఖంబుల నొక్కి నొక్కి నొం
ప్పించితి రెండుచేతులను బెద్దయు లావున నొత్తి నొత్తి పీ
డించితి విట్టరాయిడికి డెందము పా డవు నీకుఁగాక మా
చంచలనేత్రయొప్పులకుచంబులు పయ్యదలోన డాఁగెడిన్. 857

శా. క్ష్మాభృత్తమఁ డైనభూపతికిఁ దేజోరాశికిన్ రాణియై
యేణీలోచన రత్నసుందరి తగన్ హేలామనోహారిక
ల్యాణాకారసరోజగంధి కుచభారానమ్రతన్వంగి య
క్షీణప్రౌఢవివేకమాన యగుచుం జెల్వొందె నందంబుగన్. 858

ఉ. ఆనరనాథభామినిసమంచితవర్తన మింపయొప్పనే
మానిత మైనయచ్చెఱఁగుమాసినవల్వ గృహంబువెళ్ళినన్
హీన మటంచుఁ దా రజకునింటికిఁ బంపక కీలి కిచ్చె న
మ్మానవతీలలామ కభిమానము చాలదె చీరయేటికిన్. 859

శా. లీలావతితోడ నవ్విభుఁడు కామాసక్తరాగక్రియా
లోలుండై విహరించు నెప్పుడును సంలుప్తావనీకామ్యుఁడై
కేలీపర్వతరత్నకందరములన్ గ్రీడానివాసంబులన్
లీలోద్యానమఠాలి సంతమసవల్లీగేహమధ్యంబులన్. 860

చ. పొరిఁబొరి కోర్కులుం దమకముల్ దయివాఱఁగ చిన్నియల్కలన్
బ్బర మగుచుండ మోహములు పొంగెడిమన్మథసౌఖ్యలీలలం
బరవశులై సలీమణియుఁ బార్థివుఁడు న్నిజభావవీథులం
దరయఁగ నేక రక్కు నుదయంబును మించుట లస్తమించుటల్. 861

చ. నిడుపులు గాని యల్కలును నిండి తొలంగుచునుండు కాంక్షలున్
దడఁబడుగామతంత్రములఁ దప్పులెఱుంగని దత్తరింతలన్
గడపటలేని కూటములఁ గప్పెడు చొక్కులఁ గానఁజెన్నఁడున్
బడఁతియు మేదినీశుఁడుప్రభాతమురాకలు రాత్రిపోకలున్. 862

సీ. అంగనాకుచమండలాసక్తియైబుద్ధి భూమండలముదెసఁబోవదయ్యె
లలనభ్రూచాపవిలాసంబు మనమునఁ బెనగొనఁ బట్టెడుధనువు మఱచె
భామినీరుచిరాంగపరిరంభణములచే సప్తాంగరక్షణస్మరణ మెడలె
దరళాక్షిచూడ్కులఁ దానాజ్ఞపడియున్కి ధరనాజ్ఞ చెల్లించుతలఁపు మఱచె

గీ. రమణితోడిసతతరతిరాజతంత్ర
మోహమునరాజతంత్రవిముఖ మయ్యె
ధరణివిభునికూర్మి తనరి
నానాటికి కట్టువడక నాటి కెట్టిపడగ (?) 863

చ. సుకవులు కోవిదోత్తములు జ్యోస్యులు మంత్రులు బంధువందిసై
ణికులును నాట్యకౌశలులు నీతికళాయుతులున్ విలాసినీ
నికరము నింగిటజ్ఞులును నేర్పరులున్ నృపులు న్నవీనకౌ
తుకమునఁ గొల్వ వైభవముతో ధర యేలుచునుండె నెమ్మదిన్. 864

— ఫలశ్రుతి —

సీ. వర్ధిల్లుదురుగాక వసుమతీజనులెల్ల వెసఁ బుత్రపౌత్రాభివృద్ధి నొంది .
మేల్మొందుదురుగాక బాలగోబ్రాహ్మణుల్ ధాత్రిలో నాచంద్రతారకముగఁ
బాలింపుదురుగాత పరమధార్మికవృత్తి రాజు లన్యోన్యవైరంబు మాని
యారగింతురుగాత చేసి బృందారకుల్ క్రతుపురోడాశభాగములవిందు

గీ. సకలజనులకు సౌఖ్యంబు జరుగుగాత
కవుల కభ్యుదయంబులు కలుగుఁగాత
యవధరింతురుగాత విద్యావిశేష
తారతమ్యంబు తెలిసి వదాన్యవరులు.

సీ. ఆలోలకల్లోల మగుమగ్గనిధిఁ ద్రచ్చి దేవామృతముతేటఁ దేర్చుపగిది
గంధకారుఁడు మున్ను గలవస్తువులు జోక గూర్చి సుగంధంబు గూర్చినట్లు
అడవిపువ్వులతేనె లన్నియు మధుపాళి యిట్టలంబుగ జున్ను వెట్టుభంగిఁ
దననేర్పు మెఱసివ ట్టకుఁడు పుత్తెము లీడుగూర్చి హారంబు తాఁగ్రుచ్చుకరణి

గీ. గృతులు మునుచెప్పి నట్టిసత్కృతులు ద్రవ్వి
కొంచుకంకెను నొకచోటఁ గానఁబడగ
సకలకవిభాగ్యవాఙ్మణుల్ సంగ్రహించి
గ్రంథ మొసఁగితి లోకోపకారముగను. 866

ఉ. మెచ్చుఁడు మెచ్చవచ్చునెడ మెచ్చకుఁ డిచ్చకుమెచ్చురానిచో
మెచ్చయు మెచ్చుమ్రింగకుఁడు మెచ్చకమెచ్చితి మంచుఁగ్రుచ్చలై
మెచ్చకుఁ డిచ్చమెచ్చుగని మెచ్చుఁడు మెచ్చొకమానమైనచో
మెచ్చియు మెచ్చుకుండకయు మెచ్చుఁడు సత్కవులార మ్రొక్కెదన్. 867



150

Check List

Book Number	SymROIB192	Date	23/8/22
Front Cover	YES	Back Cover	YES
Blank Pages	i, D, 194, ii, 149		
Missing Pages	NO		
Prepared By	Sruthi	Cutting By	Sruthi
Scanned By	Arun	Pages	263